UNIVERSAL
LIBRARY
OU_204710
UNIVERSAL
LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No 181 V465i Accession No 7860

Author వెంకటాచలశాస్త్రి

Title శివరామస్వామయ్య

This book should be returned on or before the date last marked below

శ్రీ శుకశ్యామలా రామలింగేశ్వరగ్రంథమాలా ద్వితీయపుష్పము.

శ్రీ శివాయ గురవే నమః.

శ్రీస్కాందమహాపురాణాంతర్గత

శివరహస్యఖండము

(ద్వితీయసంపుటము)

బాలసరస్వతీ
కోనుఁదిచేంకటాచలనివాసీ
పరిశోధితము.

౩ వీరమాహేంద్రకాండము.
౪ యుద్ధకాండము.
౫ దేవకాండము.

నిగమాగమవిశారద
ముదిగొండ వీరభద్రేశ్వరారాధ్యులచే
పరిశోధితము.
నందిగామ - కృష్ణాజిల్లా.

PRINTED BY
K. KODANDA RAMAIAH GARU,
AT ANDHRA GRANDHALAYA PRESS, BEZWADA.


[రెటు] 1021

ప్రార్థన.

ఈ గ్రంథమును మొదట తాళపత్రప్రతులనిచ్చి సహాయమొనర్చిన బ్రహ్మశ్రీ శివపురపు వీరయ్య అయ్యవార్లుగారికిని వేమనారాధ్య ములుగు అయ్యవారులింగంగారికిని శరణు జొచ్చి నమస్కరింపుచు, తాళపత్రగ్రంథసంపాదనకు సహాయపడిన వారికిని ముద్రణద్రవ్యసమాగ్రహణమునకు పలువురు బ్రహ్మణులకు తెలియజేయుటకు సహాయపడినవారికిని, తెలియచేసినంతనే ముందుగా ద్రవ్యమొసంగిన మహానుభావులకును, ద్రవ్యమొసగినను శీఘ్రముగా త్వరలో నచ్చొత్తించి యందజేసిన ఆంధ్రగ్రంథాలయపెయిన్ వారికిని, ముందుగా గ్రంథముల నందజేయుగనే తిప్పకుండగ వెంటనే చందాల నొసగుచున్న యుభయులకును, సర్వపరివారమునకును యిట్టి సద్గుణముల భోగభాగ్యముల కొసగ నా దేవదేవుని ప్రార్థింపుచున్నాను.

ఇంతెట్టి ప్రమాదములున్నను దయతో తెలిపినచో సవరించుకొనుటకు సంసిద్ధుల మని ముందుగనే విన్నవించుచున్నాము.

ప్రకాశకులు.



కేశవవిలాసము. పరమేశ్వరవిలాసము.

రాజీవమై భేద◆రాజిని దెచ్చితి
కూర్మి మొగిచితి వపి◆గూర్మ మగుము
భూదార మైతివి◆భూదారతను బొందితి
మానవవాలీల◆మాన వెపుడు
వటువై రసాతల◆మటు వైరి జేసితి
పరశు చే ధరించితి◆పరశుధరుఁడు
రాజసందనుఁడవై◆భూజి జయించితి
వాలము బూనితి కరుణాలమున దనర

బుద్ధమూర్తివి కావె పో◆బుధపటిమ
గల్కి వౌదువు రణరంగ◆కర్కశముగ
దశవిధాకృతులను మహా◆దశకు జెలంగి
మహిమ నిక్షితి గత్తు వీపా◆వహివమీర.

—సంభవకాం. ౧ ఆశ్వా.

సీ పాణిగ్రాహ్యమనాయు◆భవపాశనాశాయు
మఖవిదారాయు నమ◆శివాయు
కాలకూటహరాయ◆కాలసంహరణాయ
మదరిపుఘ్నాయు నమ◆శివాయు
త్రిపురసంహారాయ◆ధృతశూలహస్తాయ
మహితే భవాయ నమ◆శివాయ
కల్యాణఫలదాయ◆కరుణానిధానాయ
మాధవాస్త్రీయు నమ◆శివాయు

మానిబృందార్చితాయ నమ◆శివాయు
మహితవిభవోజ్జ్వలాయ నమ◆శివాయ
మదనదర్పహరాయ నమ◆శివాయు
యనుచు సాష్టాంగ మెరగుచు◆వినయు మలర.

—సంభవకాం. ౨ ఆశ్వా.

దండంబు నీ కిదే◆తతదయారసపూర, భరితమనోంభోజ◆భవ్యతేజ
జోహారు నీ కిదే◆సుమనోమనోరథ, పరిపూర్ణమందార◆భవవిదార
వందనం బిదె నీకు◆వాణీనితంబినీ, పరిరంభసుఖలీల◆భవ్యశీల
సాష్టాంగ మిదె నీకుఁ◆జాపుతల్యీనామ, సుందరీమణిభాస్య◆సుందరాస్య
ప్రణుతిఁజేసెదమిదె నీకుఁ◆ప్రణుతిగర్భ, పరమపూరుషపరమాత్మ◆ప్రణవరూప
శరణు నీ కయ్య యిందిరా◆జలధిశయన, గర్భకలశాంబురాశిరా◆కాశశాంక.

—సంభవకాం. ౧ ఆశ్వా.

క॥ హరిహరవిధిరూపంబులఁ, బరగఁగాఁ దాల్చి నీవ ♦ పలుమరు జగముల్
బరిపాలింతువు ద్రుంతువు, వరుస సృజింతువు నితాంత♦వైభవ మొప్పఁ.

—సంభవకాం. ౧ ఆశ్వా

ఉ॥ ఎవ్వనివల్ల బుట్టు జగ♦మెవ్వనిలోన సంతతమ్ము బ్రోవర్తనం
బెవ్వనివల్ల లీన మగు ♦ నెవ్వనియందు ధృవం బమోఘగ్రహం
బెవ్వనివల్ల సర్వ మిది ♦ యెవ్వనివల్లఁ దిరోహితంబు నౌ
నవ్వభు దేవదేవు నిను ♦ నాత్మ భజించెద మేము భక్తితోఁ.

—సంభవకాం. ౨ ఆశ్వా.

క॥ అందక మడికిఁ వాకుల్ల, కందక జ్ఞానేంద్రియముల ♦ కందక బరమా
నందంబ్ర తెగు నెవ్వఁడు, వందన మగు నట్టి నీకు ♦ వాంఛిత మొదవన్.

—సంభవకాం. ౨ ఆశ్వా.

క॥ తత్త్వం పదార్థ మీవే, తత్త్వాతీతంబు నీవె ♦ తత్త్వము నీవే
తత్త్వోపదేష్ట వీవే, తత్త్వజ్ఞుల మదిని దగులు ♦ తత్త్వం బీవే.

—సంభవకాం. ౧ ఆశ్వా.

భగవంతుఁ డొకఁడే యని బోధించు గ్రంథములలో నిది యొక గ్రంథరత్నము. ఈ మహాకవి యీ సద్గ్రంథమున శృంగార హాస్య కరుణ రౌద్ర వీర భయానక బీభత్స అద్భుత శాంతములను నవరసముల నపార ముగ మ్మగుపుర్రలని వచించియున్నారు.

శివమహాపురాణము.

సాధన అసుర సీరమ మందర్థి యున్న దేవ దక్ష ఉపదేశ అను సప్త కాండములచే నలరారు గద్యపద్యాత్మక ప్రబంధరాజము. బాలసరస్వతీ కోమ్మూరి వేంకటాచల కవిచే నాంధ్రీకృతము.

ప్రకాశకులు:—

నిగమాగమశారద ముదిగొండ వీరభద్రేశ్వరారాధ్యులు అయ్యనారు,
నందిగామ, కృష్ణ.

కథాసంగ్రహము.

1. సంభవకాండము.

పార్వతీదేవి తండ్రియగు దక్షునింటఁ బరాభవము నంది భర్తృయాగమును సారము శరీరము వదలి హిమవత్పర్వతమున జన్మింప హిమవంతుఁడామెను జూచి-

సీ॥ పాలితశివాశీర్వచనవ్యయమునాఁటి, శర్వాణి శుకవాణి ♦ శరణుశరణు
భక్తకల్పకవల్లి ♦ పుట్టినటభాగ్యమునల్లి, జగములేలెడుతల్లి ♦ శరణుశరణు
మధురోపజీవ్యాంబ ♦ మహిసన్నిభనితంబ, సరసవాక్యకదంబ ♦ శరణుశరణు
చంపకసుమనాస ♦ చారుతరోల్లాస, సలలితదరహాస ♦ శరణుశరణు
వనజభవముఖ్యసురబృంద♦వంద్యమాన, చరణపంకరుహద్వంద్వ ♦ శరణుశరణు
ఆదిశక్తి పరంజ్యోతి ♦ యఖిలజనని, శంభురాణి మహేశ్వరి ♦ శరణుశరణు.

—పద్యమాశ్వాసము.

అని యిట్లనేకవిధములఁ బార్థించి యామెను తనగృహమునఁ బూజింపు చుండఁ. ఆమె పరమేశ్వరుని వివాహమాడ ఘోరతప మాచరించుచుండఁ.

పరమేశ్వరుఁడు కైలాసమున దక్షిణామూర్తిరూపమున సనకాది మహాము లకు యోగరహస్యముల నుపదేశింపుచు వైరాగ్యమున నుండ బ్రహ్మాండభాండ ములు చూరఁబట్టి సింహవట్టి తారకాది దనుజులు నశపరచుకొని దేవతల నెల్లర బాధింప వారి లాభాధల కోర్వక బ్రహ్మరుద్రులు శ్రీమహావిష్ణువుపాలికిఁ జని-

మా॥ సకలాజాండపిచండిలాయ దివిష♦త్సంస్తుత్యపాదాంబుజా
యకరాభ్యంచితశంఖచక్రియుగళ♦వ్యాపూర్ణాయ వేద్యాయ మో
హపరాయాఖిలయోగినాం హృదిగతాయ ♦ కల్యాణదా యుర్వ్యా తీ
ర్థపదాయాగ్నిసధిష్ణ్యసమోహనాయ యఖిల♦ మ్రోక్షప్రదాయాస్తుతే.

—పద్యమాశ్వాసము.

విష్ణుముల మొఱఁబెట్టుకొని, వంతి నా శ్రీమహావిష్ణువు యాగమున సర్వాంగ శంకరుని గామ్యులనఁ జేయ కాముని వ్రేల్మిపించియు, కంపయోగవిద్యమును జేయు మన్మథుని చూశంకరుఁడు ఫాలనేత్రాగ్నిలంబున దగ్ధుఁజేసి తనకొఱకై తపమా చరించు పార్వతిని మాయావేషములఁ బరీక్షించి వివాహమాడి కైలాసముల నుండ దేవతలు రాక్షసుల జయింప నొకమహానుభావుని సృజింపవేసిన శ్రీమహా రుద్రస్వామిని స్మరించి పిలుపులకు సహాయముగ నంప నామహానుభావుఁడు జేరి తారకా సురుని, కుంభాసురుని జయించి పుణ్యతీర్థముల సేవించి శంకరు నాసేవకులలు లింగరూపమునఁ బ్రతిష్ఠించి వచ్చినఁ శంకరుఁడు ప్రత్యక్షమై పార్వతీదేవి

స్త్రీముల నొసంగి శూరపద్మాదిరక్కసుల నుక్కడంచు నాజ్ఞనొసంగిన బయలుదేరి యొకచో రత్నసింహాసనమున నిశ్చింతుడై యుండె.

2. అసురకాండము.

బృహస్పతి దేవపాత్రతుడై కుమారస్వామి దరిజేరి—

"రాక్షసులు దేవతలచే నశించుచుండుటఁ గాంచి, రాక్షసగురువగు శుక్రుఁడు మాయయను రాక్షసస్త్రీని బిలిచి, రాక్షసుల క్షేమముకొఱకు కశ్యపునివలన సంతానము గనవలసినదిగ నాజ్ఞనొసంగ నామె.

సీ॥ కటిసీమ నవరించు ♦ కనకాంశుకచ్ఛాయ, లరుణాంఘ్రి రుచికి జో♦హారుసేయఁ
దపనీయమయవజ్ర♦తాటంకదీధితుల్, తళుకుఁ జెక్కులకుఁ దై♦దండ నొసఁగ
రమణీయకుచకుంభ♦రత్నహారద్యుతుల్, మేఖలాప్రభలతో ♦ మేలమాడ
ముక్కునఁ జేర్చిన ♦ ముత్యంపు ముంగర, దరహాసదీప్తి కు ♦ త్కళికఁ బెనుప
మేన నలదిన ఘనసార♦మిళితలలిత, గంధసారంబు మైతావి♦ బాంధవంబు
నెరప త్రిభువనమోహన♦నిరుపమాన, భవ్యశృంగారవిభవంబు ♦ భాసిలంగ.

—పరిణామశ్వాసము.

ఆకశ్యపుని యుశ్చిమము నేరిన యువిరాగి సరాగియై యామోహనాంగి పరిజేరి యతిమోహంబున సనేకవిధంబులఁ బరితపింపుచు దాని తళుకు-బెళుకులకు బేలయై,

చ॥ అలికులవేణి, చారువికచాబ్జవిలోచన, కీరవాణి, కో
మలి, వెలలేనిమానికము, ♦ మారుని పట్టపుదంతి, కామినీ
తిలకమ! వీల దాచెదవు? ♦ తియ్యని వాతెఱతేనె లీయవే
కులుకుచు నంబుగుబ్బలను ♦ నంగిచ్చి కొంగిలిం జేర్చి నన్నుఁ.

—పరిణామశ్వాసము.

అని పల్కి యా నారీ [illegible] యిచ్చి చేసి యాసేవ సలుపుచుండ నాకశ్యపుఁడు రతి చేసి సంతసిల్లి, తనకు, అజవక్త్రాది ద్విలక్షవాహినీసంఖ్యాకంబైన రాక్షససమూహంబులు జన్మించినఁ జూచి కశ్యపుఁడు పశ్చాత్తాపతప్తుఁడై తెఱమీఱిన కేగినంతి శూరాదిరాక్షసులు ఘోరమైన తపమాచరించి పరమేశ్వరుని కృపకుఁ బాత్రులై లోకములహింసించుచు దేవతాస్త్రీల చెఱలఁబెట్టి మి యయితాది దేవతల బాధీగృహములయందుంచుచు బాధ లిడిరి." అని యిట్లు రాక్షసులవృత్తాంతము దెల్పెను.

ద్వితీయసంపుటమునందలి కథాసంగ్రహము యీదిగువవిషయసూచికయే తెలియజేయఁగలదు.

———

విషయసూచిక.

ప్రథమాశ్వాసము—ఏకాశ్వాసము.

విషయము.	పుట.
కుమారస్వామి వీరబాహుని శూరపద్మవృత్తి నరయుట కంపుట	1
వీరబాహుఁడు సూక్ష్మరూపంబున శూరునిపురంబుఁ జొచ్చుట	4
వీరబాహుఁడు బందితు లగు జయంతాదులకు ధైర్యముఁ జెప్పుట	7
వీరబాహుఁడు కుమారస్వామియాజ్ఞ శూరునకుఁ దెల్పుట ...	9
వీరబాహుఁడు నజ్ఝిజ్ఝ్వాది రక్కసుల నుక్కడంచుట ...	11
వీరబాహుఁడు శూరునివృత్తాంతము కుమారస్వామికిఁ జెప్పుట	14
శూరుఁ డాప్తులతోఁ గుమారస్వామిని జయించువిధ మాలోచించుట	16
సింహవక్త్రుఁ డన్నయగు శూరపద్మునకు నీతి గరపుట ...	19
కుమారస్వామి శూరుని జయింప త్రిమూర్తులకు వెడలుట ...	20
శూరుఁడు భానుకోపు ననిఁ గనుపుట ...	23

యుద్ధసంధిప్రథమాశ్వాసము.

భానుకోపుఁడు యుద్ధసన్నద్ధుఁ డగుట	...	25
వీరబాహుఁడు యుద్ధమునకు వెడలుట	...	27
అసురసైన్య భూతసైన్యముల యుద్ధము	...	28
సింహాస్య చండుల యుద్ధము	...	28
మధ్వజముఖుల యుద్ధము	...	30
భానుకోపుని పరిఘమయుద్ధము	...	32
భానుకోపుని వీరబాహుఁ డడిరించి పోరుట	...	37
భానుకోపుని పరాయణము	...	42
ఉగ్రుఁడు ననేకుని సతిశూరు హతమొనర్చుట	...	45
అసురసంహారుఁడు రక్కసాదుల కదనంబునఁ గడతేర్చుట	...	48
వీరబాహుం డసురేంద్రుఁ జంపుట	...	50

యుద్ధసంధిద్వితీయాశ్వాసము.

శూరపద్మాసురుఁడు భూతవీరులఁ బోఁదీయుట	...	52
వీరబాహుండు శూరపద్మాసురు నెదిరించుట	...	55
షడానన శూరపద్మాసురుల యుద్ధము	...	57
కుమారస్వామి విడిచిన శూరుఁడు పలాయితుఁ డగుట	...	60
భానుకోపుఁడు వీరబాహు నెదిరింప మాయను వేఁటు	...	63
వీరబాహు భానుకోపుల ద్వితీయయుద్ధము ..	...	64

విషయము. పుట.
భానుకోపుఁడు వీరబాహ్వాదుల మోసముచే సముద్రమునఁ ద్రోయుట 68
కుమారుఁడు వీరబాహ్వాదుల సముద్రమునుండి లేవదీయుట ... 69
వీరబాహ్వాదులు శూరపద్మని పురంబు ధ్వంసముఁజేయుట ... 70
హిరణ్యుఁడు తండ్రి యగు శూరునకు హితంబు సెప్పుట ... 71
హితము వినని జనకుఁడు హిరణ్యుండు యుద్ధమున కేగుట ... 73
హిరణ్యుఁడు వీరబాహుల కోడి సముద్రమున డాగికొనుట ... 76
సేన పం జయమున కోర్వక అగ్నిముఖుఁడు వీరుల నెదుర్కొనుట 78
అగ్నిముఖ వీరబాహుల యుద్ధము 79
వీరబాహుఁడు అగ్నిముఖుని సంహరించుట 81
వీరబాహుఁడు కైలాసమునుండి వచ్చిన తమ్ములఁ జూచి సంతసించుట 83

యుద్ధసంధి – తృతీయాశ్వాసము.

దనుజుఁడు వీరబాహులని భాషించుట 84
శూరపద్మని త్రిసహస్రికుమారుల యుద్ధము 85
విజయుఁడు త్రిసహస్రికుమారుల జయించుట 87
ధర్మకోపుఁడు వీరబాహు నెదిరించి పడియుట 89
భానుకోపుఁడు నీతివినని తండ్రియాజ్ఞ నని కరుగుట ... 91
భానుకోప వీరబాహుల తృతీయయుద్ధము 93
వీరబాహుఁడు భానుకోపుని యాకసంబున చిత్రవధసేయుట ... 96
శూరపద్మాదులు భానుకోపుని మరణము విని విలపించుట ... 98
సింహాసనస్థుఁడు శూరునకు హితంబు సెప్పి యని కరుగుట ... 99
వీరముఖాసురుఁడు సింహాస్త్రితో యుద్ధముసేసి పడియుట ... 102
సింహాముఖుఁడు భూతసేనల చిత్రగతుల వధించుట ... 103
వీరబాహుఁడు సింహవక్త్రి లెక్కఁగొనకి ధనుర్యజ్ఞముసేయుట 106
సింహాసనస్థుఁడు వీరబాహ్వకుల యుదియాదిని బడఁదోయుట 109
ఎదిరించిన కుమారసేనల సింహవక్త్రుఁడు మింగుట ... 110

యుద్ధసంధి—చతుర్థాశ్వాసము.

సింహాసనస్థుఁడు మింగినసేనల కుమారస్వామి వెలికిఁదీయుట 114
కుమారుఁడు సింహవక్త్రి బాహువుల శిరములఁ ద్రుంచుట 117
కుమారస్వామి సింహవక్త్రి హతంబుసేయుట ... 119
శూరపద్ముఁడు కుమారస్వామిని జయింప నని కరుగుట ... 121
కుమారస్వామి విజృంభించి దనుజుల దునుమాడుట ... 125
కుమారస్వామి ఫాలనేత్రంబుచే రాక్షసశరంబుల దహింపఁజేయుట 128

విషయము.		పుట.
కుమారస్వామి శూరపద్మాసురుల యుద్ధము	...	129
శూరుడు కుమారస్వామితో మాయాయుద్ధ మొనరించుట	...	131
కుమారస్వామి శూరుని మాయను హరించుట	...	133
శూరపద్ముడు చచ్చిన రాక్షసుల నందఱఁ బ్రతికించుకొనుట		135
కుమారస్వామి శూరపద్ములు నిగినమున యుద్ధముసేయుట		137
కుమారస్వామివిశ్వరూపసందర్శనము	...	139
కుమారస్వామి శూరపద్ముని చెట్టఁజే రొనరుతునియలుగఁ జేయుట		142
శూరపద్ముండు కుమారస్వామికి వాహనకేతనములై సేవించుట		143

పదునాఱవసర్గము—లక్ష్మీవిలాసము.

కుమారస్వామి బంధితులగు జయంతాదుల విడిపించుట		145
ఇంద్రుఁడు కుమారస్వామికిఁ గుమారత్వ మిచ్చి పెండ్లిసేయ నుద్యమించుట		148
కుమారస్వామి యిందుశేఖరయను బాలికయాఁడఁ బరిణయమొందుట		150
ఇంద్రుఁడు కుమారస్వామికిఁ గన్యాదానముసేయుట	...	153
కుమారస్వామి దేవసేనతోఁ గృతోద్వాహమున సుఖించుట	...	154
దేవతల కిష్టములకుఁ గారణము సురగురుఁడు సెప్పుట	...	157
లవలీకన్య పొందుకు నిషాగునింటఁ బెరుగుట	...	159
కుమారస్వామి లవలీకన్యను వివాహమాడ యిచ్ఛించుట		161
కుమారుఁడు వృద్ధభూసురుఁడై లవలిని మోసగించుట		162

పదునేడవసర్గము—ద్విపదాకృతిమయము.

కుమారుఁడు నిజరూపమున లవలితోఁ సుఖించుట	...	165
కుమారుఁడు రాకుమారరూపమున లవలిఁ గలియుట	...	168
కుమారస్వామి లవలీదేవితోఁ జేసిక్రీడావిహారంబుల సుఖించుట		171
భిల్లుఁడు లవలిని గుమారున కిచ్చి వివాహముసేయుట	...	173
భిల్లుఁడు లవలిని కుమారునివెంట నత్తవారింటి కంపుట	...	175
కుమారస్వామి లవలీదేవసేనలు విష్ణుపుత్రిక లగుటఁ దెల్పుట		176
కుమారవ్రతముల సూతుఁడు శౌనకాదులకుఁ జెప్పుట	...	179
శ్రీమహావిష్ణ్వింద్రాదిదేవతలు శివపూజ లొనర్చిన విధము		181
ముచికుందుఁడను రాజు శివలింగప్రతిష్ఠ మొనర్చిన విధము		184

తృతీయ సంపుటమునందలి వృత్తాంతము.

ఈ శివరహస్యఖండము నాంధ్రీకరించిన బాలసరస్వతీ నామాంకిత కోడూరి వేంకటాచల మహాకవివరేణ్యులను గురించిన జీవితచరిత్రయు, నిందలి ఛందో రహస్యములును, నిందలి చరిత్రలఁబఠించుటవలన లోకమున కేమి యుపయోగమో యదియు విపులముగా వ్రాసియుండు పీఠిక యుండును. తరువాత దక్షకాండము -

నందలి కథాసంగ్రహము.

దక్షుఁడు శంకరునిగురించి తప మాచరించి అష్టైశ్వర్యములఁబొంది తన కుమార్తె నిచ్చి వివాహముచేయుటయు, శంకరునితో కలహించి యజ్ఞము ప్రారంభించుటయు, నంత వీరభద్రుఁడు జన్మించి యజ్ఞమును ధ్వంసముసేయుటయు, అటుపై సాయన దక్షాభిషేకము జరుగుటయు నుండును.

చతుర్థ సంపుటము.

ఉపదేశకాండము.

ఇందు భస్మరుద్రాక్ష దేవతార్చనాది సకలధర్మముల గురించి పూర్వము భక్తులెట్లాచరించి యే యే ఫలములఁబొందిరో వారి వారిపుణ్యకథలు, నానేకవ్రతముల నిర్ణయములు కలిగియుండును.

ఈ శివరహస్యఖండమునందలి సంభవ, అసుర, వీరమహేంద్ర, యుద్ధ, దేవ, దక్ష, ఉపదేశ యను సప్తకాండములు బాలసరస్వతీ కోడూరి వేంకటాచల కవివరేణ్యులచే జక్కని మృదుమధురశైలిని వ్రాయఁబడి తాళపత్రములయం దొకకొంత శీర్ణింపుచుండ నుగాంచి మొత్తమొకేపర్యాయమచ్చు వేయించుటకు శక్తి చాలక నాలుగు సంపుటములుగా విభాగించి చేతనైనంతవర కచ్చొత్తించి పెద్దల సేవింపుచున్నాము. ఇట్టి గ్రంథమును పూర్తిచేయించగల భార మాంధ్రమహాశయుల యందే యుండి యున్నది. సంస్కృతము (మూలము)కూడా అచ్చువేయయత్నింపుచుంటిమి. సోదర సోదరీమణు లెల్లరు నీగ్రంథమునం దభిమాన ముంచి సహాయము చేయ ప్రార్థింపుచున్నాఁడ.

—ప్రకాశకులు.

శ్రీ వాయు దేవాయ నమః.

శ్రీ స్కాంద మహాపురాణాంతర్గత

శివరహస్యఖండము

వీరభద్రోత్పత్తి కాండము.



ఏకాశ్వాసము.

ముని వాగలు పార్థివ
కామితసాధాననిపుణ కరుణాపాంగా!
కామమదభంగ! మస్తక
సీమాధృతగాంగభంగ శ్రీ శివలింగా! 1

వ॥ అవధరింపుము సూతుండు శౌనకాదిమహామునుల కిట్లనియె. 2

క॥ ఆ సురగురుండు వల్కిన, యాసురవృత్తాంతమెల్ల నాలించి భవా
నీసూనుఁ డతనిఁ గని యనె, నాసీనుఁడ వగు మటంచు నాదరమొప్పన్. 3

వ॥ అంత బృందారకులం జూచి, 4

గీ॥ వినుఁడుహరిపురందరముఖ్యవిబుధులార!, భ్రాతృసహితంబుగా శూరపద్మనతని
బంధుజనముల నందఱ భండనమునఁ, గూల్చి మీమనోరథముఁ జేకూర్తునెలమి.

క॥ వానిబలాబలములు మఱి, వానిసమున్నతియు లోతు నైభవ మరయన్
మానితబలాఢ్యుఁ డెవఁడో, మానుగ నిపు డనుపుఁ డతని మర్మజ్ఞులవెసన్. 6

వ॥ అనిన సేనాపతివచనంబులు విని సకలదివిజులు జితారాతిసమూహుం డగు
వీరబాహుం డని నిశ్చయించి తారకార్యమనుజ్ఞ వడసి యతనిం జేరి యిట్లనిరి. 7

గీ॥ అతులవిక్రమ! దేవకార్యార్థ మిపుడు, శూరపద్మనినగరంబుఁ జేరఁబోయి
యరసి యచ్చట వానివృత్తాంతమెల్ల, వేగ రానగు నీశౌర్యవిభవమెసఁగ. 8

—* కుమారస్వామి వీరబాహుని శూరపద్మపురికి సరయుట కంపుట *—

వ॥ ఇట్లు సురగణంబులచేఁ బ్రార్థితుండై దేవసేనానిమోల నిలిచిన, నతండు కూర్మి
సోదరుం డగు నవ్వీరబాహుం జూచి, నీవు శూరపద్మనిపురంబునకు సత్వరంబు

గాఁ జని వానితోడ మద్వచనంబులుగా నిట్లనుము. 9

శా॥ ఓరీ! శూర! భవన్మదం బుడిగి నీ ♦ పుర్వి న్జయంబొందుల
ధీరస్వాంతుల నప్పగించి పిదప ♦ న్నీ పట్టణం బేలు మిం
పారన్నీ కిది గాకనో మరుఁడు బా♦హావిక్రమశ్రీగణో
దారబాధిమ నిన్ను నీతనుజసో♦దర్యాదులం దుంచెదన్. 10

వ॥ ఇది మదీయప్రతిజ్ఞ యని మహామూర్ఖుం డగు నద్దానవున కెఱిఁగింపు పొ మ్మని యానతిచ్చిన మహాప్రసాదం బని నిజస్వామి యగు పార్వతేయునిపదంబుల కెరగి నిఖలరిపుదుర్నిరీక్ష్యమాణశౌర్యనివార్యబాహుం డగు న వ్వీరబాహుండు,

క॥ చనియెన్ శూరపురంబున, కనుపమగతి నట్లు జనుచు ♦ నధ్వంబంద్
గని గంధమాదనంబును, ఘనతరధృతి నెక్కి శౌర్య♦కలన దలిర్పన్. 12

వ॥ అవ్వీరబాహుండు భీకరాకారంబు గనంబడ బ్రహ్మాండకటాహపర్యంతంబు దేహంబుఁ బెంచి నిఖలపూర్వగీర్వాణసమాకీర్ణంబును, ననంతరత్నగోపురవిరాజమానంబును, ననేకమంటపప్రాకారమండితంబును, లంకాద్యష్టపురపరివేష్టితంబును నై మనోహరం బగు శూరపురంబుఁ జూచి, సముద్రంబు వీక్షించి, పర్వతంబులుఁ గనుంగొని, నానాదేశంబులు గాంచి, యే నిప్పురం బసురసహితంబుగఁ దిలలను దిలయంత్రంబుఁబోలెఁ గరతలంబున నులిపెద; నట్లగునేని సర్వగీర్వాణులు నిందు వానందింతు రని డెందంబునం దలంచి యట్టహాసంబులు సేసి చరణఘట్టనంబుల సప్తపర్వతంబు గుంగఁ దగ్గుహాంతర్వాసులయిన తారకభటులుగొందఱు విగతప్రాణులుగా మ్రిగ్గ నగ్గిరివరంబునుండి యప్పుడు, 13

సీ॥ పర్వతసంఘము ♦ ల్బహుతూలములలీల, గగనభాగంబున ♦ కెగయఁ బాఱఁ,
బవనభూతంబున ♦ బొడబేయానల, జ్వాలిక లత్యంత♦శాంతి నొందఁ,
గమలాప్తముఖనవ♦గ్రహములు మేఘము, ల్చీకాకు నగుచును ♦ జెదరి పఱుల,
సలిలసంచరమహా♦జంతుసంతతికిని, దోష్టో భయంబు పా♦దుర్భవింప,

గీ॥ స్వామిపాదారవిందముల్ ♦ సంస్మరించి, వీరబాహుండు నిజగో♦దవ్రీ త్తియెఱయ
నలరకుప్పించి లంఘింప ♦ నంబురాశి, క్రుంగినది లేచె మునువలె♦ గుధర మపుడు.

వ॥ ఇట్లు రత్నాకరంబు లంఘించి రత్నాంగనానూనుండు లంకాపురసమీపంబున కరుదేర నాసమయంబున వ్యాళీవక్త్రునిసేనాపతి యగు వీరసింహుండు వాహినీపంచశతంబుల సైన్యంబులు కొలుప సత్వరంబుగాఁ బురంబు వెడలి యంబరగతుం డగు వీరబాహుం గని సి వెవ్వఁడ వెచ్చఁ బోయెదు వని పల్కిన నతండిట్లనియె. 15

గీ॥ వీరబాహుఁడు నాపేరు ♦ శూరకడకు, నేను జనియెద నడుగంగ ♦ నేల నీకు?
ననుచుఁ బోఁబూన దానవు ♦ లంపగములఁ, గురిసి రవ్వీరుపై నతి♦ఘోరముగను.

వ॥ అంత వీరబాహుండును గృపాణపాణియగుచు శతవాహినీసంఖ్యాకు లగు నయ్య సురభటుల నసమం బగు సమరంబునం బడనడంచెఁ; దక్కినబలంబులు పలాయి తంబులయ్యెఁ; నప్పుడు వీరసింహుండు కులిశశూలంబులు వీరబాహుపైఁ బ్రయో గించిన, నతండు ఖడ్గంబున నా రెంటినిం దునిమి యసురమస్తకహస్తంబులు ఖండితంబులు గావించి, యంత నభ్రంబున కెగసి, యనేకదానవులం గెడపి, లంకా పురంబుపై దుముకినఁ, దత్పతనవేగంబున నప్పురం బధఃపాతంబు నొందిన సకల దితిసుతులు విదళితహస్తులు, విఖండితచరణులై దెల్లిరి. కొందఱు సముద్రం బునం బడిన వారలఁ దిమితిమింగిలములు మింగె. తదనంతరంబ, 17

క॥ అతిపీనుఁడు వ్యాళీముఖసుతుఁ డది యేమొకో యటంచు ♦ భూరిత నగరం బతిశీఘ్రమ్ము వెడలి భట,పరితతిని గవియించె వీర♦బాహుని మీఁదన్. 18

వ॥ అప్పు డాదైత్యభటులు మేఘపటలంబుఁబోలె శరవర్షంబులఁ గురిసిన వీరబా హుండు తచ్ఛిలీముఖంబు లన్నియుం దునుమాడి వారలనందఱఁ దూలించెనంత,

క॥ అతిభయదం బగు శక్తియు, నతిపీనుఁడు బూని యేయ ♦ నాహవమందున్ ధృతిశాలి వీరబాహుఁడు, బ్రతిహతముం జేసె దాని ♦ బటుఖడ్గమునన్. 20

వ॥ వెండియు నద్భుతవీరుండుఁ బ్రచండకోపంబున నుద్దండం బగు గదాదండంబు వీరబాహుపైఁ బరపిన, నదియుఁ దదస్త్రశస్త్రంబులం దాకి భగ్నంబయ్యె; నంత నద్దానవుం డాభీలంబగు శూలంబుఁ గేలంగొని యతిరయంబున నేసిన, 21

ఆ॥ వీరబాహుఁ డదియు ♦ వేగఁ గేలనుగొని, దోర్బలంబుమెఱయ ♦ దుమురుఁ జేసె నంత బ్రహ్మదత్త ♦ మగు మహాకరవాల,మసుర కేలఁబూని ♦ యనుపమముగ.

వ॥ తత్ప్రభావంబుఁ బేర్కొని నలుదెసలఁ జరింపుచు మండలాకారగతుల విహ రింపుచుండె; వీరబాహుండు నవ్విధంబునఁ దారసిల్లెఁ; నప్పు డయ్యిరువురు యుద్ధ మందు లగుచు బహువిధంబులఁ బోరిరి. 23

కీ॥ అంత నవ్వీరబాహుఁ డత్యంతశౌర్యకలన శోభిల్లు నతిపీరు♦కరము దునిమె నిశితకౌక్షేయధారను ♦ విశిఖమునను, దైత్యశిరమును దెగటార్చె♦దక్షిణంబ.

వ॥ మఱియు నిట్లు లంకాపురవాసు లగు దానవుల నసేకుల ఖడ్గంబునం బరిమార్చి వీరబాహుం డట్టహాసం బొనర్చుచు సహస్రయోజనాయామం బగు పరిఘ మతికర్కినించి, యప్పురికోట యుత్తరద్వారంబుఁ జేరి యం దతిభయంకరులైన ఘోరాఘోరు లనెడు ద్వారపాలకులను, సహస్రవాహినీసంఘంబు లగు ద్వార దంబులను, నన్ని యరదంబులను, ద్విసహస్రవాహినీపరిమితంబు లగుహయం బులను, తావత్సంఖ్యాకంబు లగు సైన్యచయంబులం గని యివ్వార్గంబునం

బోయినఁ గార్యహాని యగు ననని తలంచి, పశ్చిమద్వారంబునకుం జని మహిషాశ్వ వీర భానులనియెడు దౌవారికులను, నుత్తరద్వారంబున నున్నకరణి జతురంగబలం బును వీక్షించి, దక్షిణద్వారంబున కరిగి యచట సహస్రవదనంబులును, ద్విస హస్రకరంబులును, శుండాదండసహస్రంబులుం గలిగి సేనాసమేతుండై యున్న పురపాలకుం డగు గజవక్త్రునింగనియె నప్పుడు, 25

తే॥ గజముఖుండను గనుగొని ♦ కదనవీరు, వీరబాహున కిట్లనె ♦ యోరి! నిన్ను నెవ్వఁడంపించె నిచటికిఁ♦గ్రొవ్వుమీఱి,రాఁగతం బేమియనుచు దు♦రాగ్రహమున.

వ॥ అభ్యున్నతం బగు నొక్కపర్వతంబుఁ బెకలించి యేమరియున్నయతనిపైఁ బ్రయో గించిన దాని నవ్వీరబాహుండు గరంబునఁ బట్టె పట్టినమాత్రంబున నమ్మహీ ధరంబు చూర్ణంబగుటయు, నద్దానవుండు మఱియుఁ గోపోద్దీపితుండై శుండాదండం బున గిరిసహస్రంబును గొని హయిం బరపిన నవియు దదీయాంగసంస్పర్శనంబునం బూర్వంబట్ల బొడిపొడియయ్యె నయ్యెడ. 27

క॥ కరిముఖుఁడు మఱియు గదఁగొని, యురుతరకోపమున వైవ ♦ నుజ్జ్వలలీల్ల వరబలుఁడు వీరబాహుఁడు, సురుచిరఖడ్గమున దానిఁ♦జూర్ణముఁ జేసెన్. 28

వ॥ మఱియు నద్దనుజాండు భూరుహంబులు శుండాదండసహస్రంబునం గొని త్రిప్పి వైచిన వాని నన్నింటిని వీరబాహుండు ఖడ్గంబున భగ్నంబు గావించె; నంత గజ వక్త్రుఁడు వీడంబోక ముష్టియుద్ధంబు సేయ సన్నద్ధుండై జవంబున గరంబులెత్తి యెదిరించిన, 29

తే॥ బాహుబలమొప్పనవ్వీర♦బాహుఁ డతని,తుండములు వేయిచెండిదో♦ర్దండములను రెండువేలును ద్రుంచె ను♦ద్దండపటిమ,మూలమంటఁగ నద్భుత♦లీల మెఱయ. 30

మ॥ మఱియున్ ఖండితబాహుతుండుఁడు నిలిం♦పద్వేషి యుద్వృత్తి నే డైతి నేనెంచినఁ గాంచి బాహుబల ము♦ద్దీపింప యుద్ధోర్వి గ మ్మనుఁ వీరాగ్రణి వీరబాహుఁ డురుశుం♦భత్పౌరుషి పాదాహతిన్ దొఱఁగన్ దన్నిన వాఁడుఁ గూలె ధరయం♦దు న్నిర్గతప్రాణుఁడై. 31

—* వీరబాహుఁడు సూక్ష్మరూపంబున శూకసేచరంబుఁ బొచ్చుట *—

వ॥ ఇవ్విధంబున గజవక్త్రునిహతుం గావించి వీరబాహుండు కార్యవిలంబనం బయ్యె నని మనంబునం దలంచి సూక్ష్మరూపంబున నత్యున్నతం బగు పశ్చిమద్వార గోపురంబునకు సత్వరంబునలఁఘించి యందు నివసింపుచు నత్యంతకాంతి నిస్తంద్రచంద్రోపలఫలకనిబద్ధసమిద్ధరాజవీథీవిరాజమానంబును, నజాండభిత్తి పరిస్పర్ధిబంధుర వైజయంతికావిభ్రాజమానసౌధజాలంబును, పరిసరపరిశోభిత విమలజలకాసారభాసురంబును, ననవరతలసత్కిసలయకుసుమఫలభరితకలిత

లితోద్యానహృద్యంబును, విచిత్రమణిగణవిరచితనానామంటపప్రాకారగోపుర రమణీయంబును, బ్రతిసదననకలాభీష్టదకామధేనుకల్పభూరుహమనోహరం బును నై రంభాస్తంభసంభాసమానగృహద్వారావళులును, నలికులముఖరిత మత్తవేదండగండస్థలనిష్యందమానదానధారాపరివాహంబులును, దానధారా పరివాహంబుల నభ్యాగతభూసురబృందంబుల నానందింపఁజేయు మహావితరణ శూరులును, మహావితరణశూరబృందంబు లగు రథవాజిసందోహంబులును, వాజిసందోహంబుల కలకలంబుల నభిరామంబు లగు నారామంబుల నెసఁగ మెసఁగ కుసుమలతాలవాలంబుల నిజకరాంబుజంబుల పరిభృతశాతకుంభకుం భికాంభోధారలు నించు బాదీకృతబృందారకసుందరీజనంబులును, సుందరీజన సురతంబులవలని నిజశ్రమంబు లపనయింప నింపలర సుధానిధిం గొని నారికేళ ఫలవిధంబున విదళించి తత్సుధారసంబులఁ గ్రోలుచు గీడించు మహోన్నత పాసాదభాగభోగశీలభోగినీభోగులును, భోగుల నెనయు జడ లడర రాయంచ నడ లడంచు సుకుమారపల్లవజనంబులయుల్లంబులు రంజిల్ల మెలంగు వారపల్లవా ధరులును, మఱియు దివిజసుందరబృందారకమునిబృందంబురతికేళిని ధర్షించు కుటిలకుంతలాంగనాజనంబులును గలిగి, యరవిందబాంధవు రథం బందుకొని క్రీడార్థంబుగా నధిరోహింపుచు నాదు బాలకజనంబులం జూపట్టి, ఘనీభవణందు రేణుజాలసమ్మార్జనంబుఁ గావింప, సోమసూర్యాగ్నులు స్వకర్మనిరతులై యను వర్తింప నమేయమహిమోజ్జ్వలంబై వెలయు నప్రేరమహేంద్రపట్టణంబుఁ గాంచి యుదంచితకుతూహలంబున, 32

క॥ అరు దగు నిప్పరిభాగ్యం, బరయఁగఁజాలవు దృశాసహస్రంబు లొగిన్
హరివిధిపురందరాదుల, పురములు విభవమున దీనిఁ బోలంగలవే? 33

వ॥ అని యిట్లుఁ గొనియాడుచు గోపురంబు డిగ్గి నగరంబుఁ బ్రవేశించి పరితీవీధిని నానావిధవిచిత్రంబులు లోచనగోచరంబులుగాఁ జేయుచు క్రమంబునం జని యొక్కయెడ, 34

గీ॥ దర్పమెసఁగ హిరణ్యాదిదనుజవరులు, దివిజగణములఁ గనుగొని దేవనాథుఁ
డెచట కరిగెఁ బులోమజ యెచటఁ డాగెఁ, జెప్పు డిప్పుడు నిజముగఁ జెప్పరేని. 35

వ॥ మిమ్మునందఱి వధించెద మని శ్రవణపుటకఠోరంబుగా భర్జించుటయు నది విని దివిజాలు శోకాక్రాంతులై, 36

గీ॥ హా, మహాదేవ, శంకర యభ్రకేశ, శివ యుమానాథ మమ్ము నుపేక్షింపఁదగునె
త్రిపురసంహారమునరించి తీవ్రమైన, గరళము హరించి మును మమ్ముఁ గావలేదె. 37

వ॥ మఱియు గజాంధకాసురులను మదం బణంచి మమ్ము రక్షింపలేదె; పూర్వంబు నెండియు మత్స్యకూర్మవరాహనృసింహవామనత్రివిక్రములం బరిమార్చి మీ

నంబు నేత్రంబు, కమఠంబు కర్కశాస్థియు, వరాహంబు దంష్ట్రియు, నృసింహ చర్మంబును, త్రివిక్రముని వెన్నెముకయుం గొని మమ్ము బ్రోచితివిగదా? మఱియు జలంధర పంచమేఘుల సంహరించి సురలనెల్లర గరుణించుటయు మఱచితే? దుర్మార్గాసక్తచేతస్కులకు సన్మార్గప్రదర్శకుండవు; భ్రాంతులకు నజ్ఞాననివర్తకుండవు; భవదాజ్ఞాధ్యతంబును నస్మత్కృతంబు నైన కర్మంబున నిబ్బాధ ననుభవించెద; మిప్పు డిద్దానవోపద్రవంబులు పరిహరింప నీకు భారంబొకో! నీవు జాగరూకుండవై సుప్తంబైన జగంబు రక్షింతువుగాదె! భయగ్రస్తులమైన మమ్ముం గటాక్షింపుట కాలస్యం బేటికి యని బహువిధంబుల మొఱలిడుచు నాత్మగతంబున,

సీ॥ విభవంబు లెంతయు ♦ వీడ్కొని విబుధేంద్రుఁ, డువిదతో నెచ్చోట ♦ నుండునొకొ యిప్పుడు సురపురి ♦ యేరీతి నుండునో, యభ్రగజేంద్రి మెట్లయ్యెనొకొ సర్వర్తువులను బు♦ష్పసమృద్ధి బొలుపొందు, నందన మేగతి ♦ నొందెనొకొ వైజయంతము కాంతి♦వాసి యెట్లయ్యెనో, యెంచ మాతలివిధ ♦ మెట్లులొకొ

గీ॥ ఆరయసుధర్మమెబ్భంగి♦యయ్యెనొక్కో, యెఱుఁగునొకొవజ్రిమనగాసి♦యెఱిగెనేని యరిగెనొకొ హరిబ్రహ్మాది♦సురలతోడ, బృథుతరం బగుకైలాస♦కుధరమునకు.

చ॥ అరిగి మహేశువాకిట స♦మంచితలీల వసించు నందితో గరము వచించెనో యచటఁ ♦ గష్ట మొగి న్విని యాతఁ డింపుశే ఖరునకుఁ దెల్పెనో మఱియుఁ ♦ గన్నడఁ జేసెనొ లేక యెవ్విధిన్ బరఁగెనొ యమ్మహాద్రిని సు♦పర్వవరేణ్యుఁ డొయుంగ మక్కటా! 40

వ॥ ఇవ్వా పాత్మ్యంబైన శూరపద్మాం డెప్పు డేమిసెప్పె నప్పు డప్పనియు దప్పు కేము సేయుచుండినను మానభంగం బొనర్పం దలంచుచుండు; మాచేయు దమ్మకర్మం బేమి? పిపీలికాదిజంతువులకు సంరక్షకుండైన యీశ్వరుండు మమ్మేల రక్షింపండని శోకపరవశులై నిద్రఁ జెందిన,

సీ॥ మార్తాండసంకాశ♦మణికిరీటము లొప్ప, భాసురషణ్ముఖా♦బ్జములు దనర, ద్వాదశభుజ బాహు♦దండముల్ జెలువొంద, పసిడి జన్నిదములు ♦ బ్రస్ఫురిలఁగఁ గనకమయంబైన ♦ కటిసూత్రముఁ జెలంగ, నురమున ముత్యంపు♦సరము లలర సుకుమారరూపంబు ♦ చూపట్టుబేడుక, బర్హివాహనమునై ♦ బరగ నెక్కి

గీ॥ భవతనయుఁడు జయంతాది♦దివిజగణము, స్వప్నములయందు నపుడు సా♦క్షాత్కరించి చెప్పులఁ గడురసాయనములు ♦ చిలికినట్లు, నాదరోక్తుల నిట్లని ♦ యానతిచ్చె. 42

క॥ లోలఁగకుడు భేదము మనములఁ, గలుగునుఁ గుశలంబు మీకుఁ ♦ గ్రక్కున నింక జెలువొందు నిపుడు సురగిరి, బలరిపుఁడు సుఖాప్తి యాత్మ♦భామినితోడన్. 43

క॥ సానుజుని శూరపద్మని, సేనాసహితంబుగాఁగఁ ♦ శీఘ్రం బాజిన్ నే నిఁక మదమణఁగించెద, మానుఁడు మదిలోనఁ జింత ♦ మామకకరుణన్. 44

వ॥ పూర్వపరికారంబుల మిమ్ము మీపదంబుల నునిచెద; మదీయదూత మీకడ కిప్పుడ రాగలం డని శరజన్మం డెల్లసురలస్వప్నంబులఁ జెప్పి యూరడించి యంత ర్హితుం డగుటయు నంత జయంతాదిసురగణంబులు మేలుకని విస్మయం బంది సంతోషభరితు లగుచు నిజస్వప్నంబు లన్యోన్యంబు నుపవుమండ నచ్చోట వీరబాహుం డరుదెంచి సురలచేత కృతవందనుండగుచు, 45

—* వీరబాహుఁడు బందితు లగు జయంతాదులకు ధైర్యము చెప్పుట. *—

గీ॥ వివిధబాధల నొందెడు ♦ విబుధతతిని, గరుణఁ గన్గొని వారల ♦ గాసిమాన్ప దండకావలియున్నట్టి♦దనుజభటుల, మోహితులఁజేసి యిట్లను♦ముదముదనర

క॥ జయము గు జయంతనీకును, భయము మది న్మాను మింక ♦ బ్రహ్మకులతో రయమున నీతఁడి శచీ, ప్రియుఁ డారజతాద్రి కరిగెఁ ♦ బృథుతరభక్తిన్. 47

వ॥ అగు మహేశ్వరునకుం బ్రణమిల్లి సంస్తుతు లొనర్చి శూరపద్మునివలని యుపద్రవంబులు విన్నవించిన, 48

క॥ ఆజగదీశుఁడు విని నగ, రాజసుతారమణియందు ♦ గల్గోవరదో స్తేజం బణఁచు కుమారుని, రాజిల్లం గాంచి సంగ♦రంబున కనుపన్. 49

గీ॥ అక్కుమారుఁడు భుజశౌర్య ♦ మతిశయిల్ల, సకలనిర్జరసందోహ♦సహితుఁడగుచు శాంతినగరంబునకు వచ్చి♦చక్కనన్ను, నిటకుఁబొమ్మంచె శూరుని♦వృత్తమరయ.

క॥ మీతండ్రి శునాశీరుఁడు, నాతో నిట్లని పలికెఁ ♦ నాతి శచి మదిన్ భీతి నొలయఁ సురాదిని, కేతనమై యున్న దనుచు ♦ గిరిధన్వి కృపన్. 51

వ॥ ఇందుండిండు నిష్పటు సుఖంబున నున్నవాఁడు వినుండు. 52

గీ॥ కాంచకారకదుర్వార♦గర్వహరుఁడు, గుహుఁడుమత్సాన్నిధిశ్రీ♦ర్వ్రణంచు శూరపద్మాదిదనుజుల♦సొంపుమీఱ, పాలనముసేయు మిమ్ము కృ♦పానిధీ. 53

వ॥ మనంబున శోకింపవల దనిన నప్పలుకులు విని జయంతుండునునిఖలదేవతలును సంతోషించి నిజస్వప్నంబు లతనికిం దెల్పిన విని యానందంబున, 54

క॥ అట కదలి వీరబాహుఁడు, ఘటుతరగతిమీఱి యసుర♦పట్టణవీథిం బటలీ గనుగొనుచుఁ జనె న, చ్చటమేల్కొనె నంత దితిజ♦సందోహంబుల్. 55

వ॥ అట్లు చని కృమంబున నతిమనోహరంబైన శూరపద్మభవనంబు సూక్ష్మరూపంబున జేరి యుగ్రమయూరాఖ్య లగు ద్వారపాలకులకు, అనేకదైత్యభటులకు నగోచరుఁడై యరిగి లోపల నాస్థానమంటపంబు డాయంబోయి, 56

సీ॥ కర్ణకుండలరుచుల్ ♦ గండస్థలులు నిండ, మణిమయకోటీరఘృణులు వెలయ స్మితచంద్రికావళు ♦ ల్జెలువొంద మోమున, దివ్యాంబరము మేన ♦ దేజరిల్ల

వలికభాగమునందు ♦ నలరఁ దిప్పుండ్రాళి, సకలదానవభట్టో♦చ్చయముఁ గొలువ
ముందఱ నచ్చర ♦ ల్మురువుగా నటియింప, భాషావిశేషములో ♦ బ్రోషిమీఱ
గీ॥ సమరకాంతలు సీరాజ♦నము లొసంగ, ననుపమసహస్రయోజనా♦యామమంట
పమున మణిభద్రపీఠిని ♦ రమణమీఱ, శూరపద్మునిగనియె న♦ప్వీరవరుఁడు. 57
క॥ పరికించి వీని కెదురుగ, సరిగద్దియపై వసింపఁ ♦ జను, లేకున్నఁ
సరకుంగొనునే న న్నని, హరసూనుని దలఁచె నాత్మ ♦ ననుపమభక్తిఁ. 58
వ॥ శరజన్ముండు దదభీష్టంబు సమకూర్ప నానారత్నవిచిత్రితంబును, నభ్యున్నతంబు
ను, ననేకారక్రప్రతీకాశంబును, నభూతోపమంబును, నిజప్రభాపటలనిరసితభూర
సింహాసనంబు నగు సింహాసనంబుఁ బ్రసాదించినఁ దత్ప్రతంబున నిజస్వరూపంబు
తోడ వీరబాహుండు శూరపద్మునెదుట నధిరోహించి మహాప్రభావంబునఁ
జూపట్టిన నతనిం గనుంగొని దనుజు లందఱును విభ్రాంతులై తమలోన, 59
ఉ॥ ఎవ్వఁ డొకో యితండు భయ ♦ మించుక లేక మనంబులోనఁ బల్
గొవ్వున ద్వారరక్షకులఁ ♦ గొబ్బున మోసముఁజేసి వచ్చె లే
కవ్వనజాతసంభవుఁడొ ♦ యాహరియో త్రిపురాంతకుండొ వీఁ
డివ్వగ నెంచ కెవ్వరిని ♦ నింతమదోన్నతి నుండ నొప్పునే? 60
వ॥ అనియాలోచించుచుండ శూరపద్ముం డప్వీరబాహున కిట్లనియె. 61
ఉ॥ ఎవ్వఁడ వోరి నీవు? మఱి ♦ యిచ్చట రాఁగత మేమి యిప్ప డీ
వెవ్వరిదూత వెందు వసి♦యింతువు బాపురె యెందు నేర్చితో
యివ్విధి నిందరిజాలమును ♦ హేమమణీమయభద్రపీఠ మి
ట్లెవ్వనిచేతనైన నృ♦జయింపఁగ వచ్చునె నాదుముందటన్. 62
వ॥ నీవిప్పుడు సాహసంబున ముక్తభయుండవై నామోల నలంకారంబుఁ జూపట్ట
సింహాసనం బధిరోహించితివిగావున, 63
క॥ భాగమ్యె నీదువిద్యా, పరిగల్బ్యం బిప్ప డీవు ♦ బహుమతి, ప్రాణ
త్యాగముఁ గోరెదవో భవ, దాగమనం బేమి చెప్ప ♦ మనుడు నతండున్. 64
వ॥ అద్దానవేందుని వచనంబులువిని విస్మయమానముఖాబ్జుం డగుచు నిట్లనియె.
క॥ వినుశూరపద్మ! చెప్పెద, మనమున మద ముడుగు మింక ♦ మనియెదవేనిన్
వనరుహసంభవలక్ష్మ్మ, వనితావల్లభులు దేవ♦వర్గముతోడన్. 66
వ॥ నీవలఁ యుపద్రవంబులు సహింప నోపక సకలాభయప్రదుండును, సర్వలో
కోపకారుండును, శాంతుండును, సకలపురుషార్థప్రదుండును, సాక్షాత్కైవల్య
దాయకుండు నగు కైలాసవాసునిం జేరి కృతప్రణాములై స్తుతించి వినయాన్వి
తులై యిట్లనిరి. 67

గీ॥ శివ! మహాదేవ! నిర్జర శ్రేణి నెల్ల, శూరపద్మాండు బాధించు ఘోరముగను
తద్వధార్థంబుపర్వతతనయయందుఁ, గాంచుముకుమారునుకుమారుఁగరుణఁదనర.

వ॥ అనినఁ బరమేశ్వరుం డంగీకరించి దనుజకులవిదారకుండగు కుమారు నవ్విధంబు
నంగాంచి యతనితో నిట్లనియె. 69

గీ॥ పుత్త్రి! దేవసేనానివై బోవు మిపుడు, గాంచిశీకత గను మరుద్గణమునెల్ల
శూరపద్మాదిదానవశూరతతుల, నాజిఁ బరిమార్పు నాయాజ్ఞ నవధరించి.

—* వీరబాహుండు కుమారస్వామియాజ్ఞ శూరసకుఁ దల్పుట *—

వ॥ అని యిట్లు జగత్పతి యగు నీశ్వరుం డానతిచ్చినఁ గుమారుండు త్రైత్రయాతోత్పత్తి
కుండై కడలి మాగధమధ్యంబున మహాదురితాత్ముం డగు క్రౌంచాసురుం దగ
టార్చి భవతోనదరుం డగు తారకుని వధించి విజయంబు చేకొని శాంతినగరంబున
కరుదెంచి సకలసుపర్వులు గొల్వ నందు నివసించి యద్దేవవల్లభుండు దయాళుం
డగుచు నీకడకు నన్నుఁ బుత్తెంచిన కార్యంబు వినుము జయంతపరిముఖులగు దివి
జుల విడిచి నీదుపురంబున సుఖంబుననుండు మట్లకాక గర్వంబున ద్రుహ్యదవేని
సంగరాంగణంబున సకలబంధుసహితంబుగ నిన్నుఁ బరిమార్తు; నీయర్థంబు
నందు సంశయంబు నలదని యిట్లు నీకు బుద్ధిసెప్పమనియె. 71

గీ॥ ఇవ్విధంబున నున్నది యీశ్వరాజ్ఞ, విబుధతతినెల్ల నోశూర విడువుమిపుడు
సుఖముగవసింపుమనుచువి స్ఫుటముగాఁగ, వీరబాహుండువచియించి యూరకుండె.

ఆ॥ శూరపద్మాఁడంత వీరబాహుని గాంచి, కోపవీక్షణములు ఘూర్ణిలంగ
నుర్వి నాదుశౌర్యమొక్కింతయెఱుఁగఁ డా, బాలకుండువిడునె బాల్యచేష్ట.78

క॥ వినినప్పుడ తారకవధ, మును బహుకోపమున బాలుపొగరు నణంపఁ
మనమునఁ దలంచి పట్టణ, మును వెడలితి నంతలోన బాడమినలజ్జ. 74

వ॥ అజ్ఞుం డగు నర్భకుం బరిమార్ప నుచితంబుగాదని యుపేక్షించిన దోషంబువలన
నింతకార్యంబు వొడ్డెఁ; నట్లనియు నెల్లి మదీయు బగు నెల్లసేనలం బనిచి తదీయ
దర్పం బణంగించెద ననిగర్వోద్రేకంబున దానవేంద్రుండు నలికిన విని వీర
బాహుండు కోధోజ్వలితహృదయుం డగుచు నిట్లనియె. 75

క॥ అరివిపినదావపావకు, హారనందను మహిమ నాత్మ నరయక గుమతీ!
ధర నతని నర్భకుం డని, యురుతరదర్పమున బలుక నుచితమె నీకున్? 76

వ॥ వినుము పరమేశ్వరునకు స్కందాఖ్యయగు మూర్తి యతం డతనివలన బ్రహ్మాం
డంబు లుత్పన్నంబు లగు;నతనియంద లయంబు నొందు నతని మహామహిమంగొని
యాడ బ్రహ్మాదులకు నగోచరం బగు నిష్ప్రతీ నతనిచే ధైర్యంబున నియు
క్తుండనై చనుదెంచితిం గావున దురాత్ముండవగు నీ కవమానంబుఁ జేయక
యూరకున్నవాఁడ నని పరుషవచనంబుల నవ్వీరబాహుండు భర్జించిన, 77

శా॥ శూరుండంత నమర్షమొప్ప దనుజస్తోమంబుఁ బ్రేరేపిఁగా
వారెంతే ద్విసహస్రబాహువులు భాస్వద్వక్త్రిసాహస్రిను ల్
భూరిస్ఫూర్తిని రాజలంగ విజయశ్రీహాసన్నద్ధు లై
ఘోరాకారతఁ జుట్టిరాతని గడుం గోపంబు దీపింపగన్. 78

వ॥ అంత వీరబాహుండు దానవేంద్రుండు గనుఁగొనుచుండ వారి నందఱు వజ్రనిష్ఠురం బగు కరంబునం బట్టి నిట్టట్టు చనసీక బిట్టగ కేలంగొట్టి నిమిషమాత్రంబున విగతప్రాణులం జేసి యయ్యాస్థానమంటపంబు విడిచి వెడలెఁ దత్సింహాసనంబు తిరోహితంబయ్యె నంత. 79

క॥ శూరుండు మఱియు శతముఖు, నారూఢిగ నతనిమీఁద నరిచిన వాఁడన్
ఘోరములగు సేనలతోఁ, బోరికి రాఁజూచి వీరపుంగవుఁ డలుకన్. 80

వ॥ సారవంతంబు లగు సైన్యంబులపై వింశతిసహస్రకలశమండితంబగు గోపురంబు బెకలించి యతివేగంబునవైచిన నతనిసైన్యంబంతయు హతంబయ్యె; నంతశతముఖుండు నితాంతజనితామర్షుం డగుచు ననేకశరవర్షంబులు గురిసిన. 81

గీ॥ ఉరుబలుని వీరబాహునియొడలుదాఁకి ♦ తచ్ఛరంబులుఁ జూర్ణమై♦ధరణిఁ వ్రాలె
దండియును వీరబాహుండు ♦ వేఱొకండు,గోపురంబును బెకలించి♦కోపమునను. 82

క॥ శతముఖుని మీఁదవైచిన, శతధా భిన్నం బొనర్చె ♦ జయ్యన దానిన్
శతసాయకబృందంబుల, శతముఖుఁ డఖలాస్త్రశస్త్ర ♦ చతురుం డగుచున్. 83

వ॥ మఱియు శతముఖుండు కోపాటోపంబున వీరబాహునిపైఁ బ్రాసతోమరశక్తి నారాచాదిసకలాయుధంబులు బఱపిన నవియన్నియు వీరబాహుండు భగ్నంబు గావించి మఱియు నతని ధనుర్బ్రహ్మంబుఁ;నగ్నిోపాచరుండును మగుడిరోషభీషణుఁడై చలంబు రెట్టింప ద్విశతంబు లగు కరంబుల నతనిఁబట్టుకొనఁ దలంచినం గనుఁగొని వీరబాహుండు లీలామాత్రంబున వానిం బడఁదోచి యొక్కపాదంబునఁ దద్వక్షస్థలంబు ద్రొక్కి రెండవపాదంబున శిరంబులన్నియు మత్తదంతావళంబు నారికేళంబులు డుల్చువిధంబునుంబోలె సదమదఁబుఁగావించె. 84

తే॥ శతముఖు నిట్లుఁ జంపి పటుసాహసమొప్పఁగ వీరబాహుఁ డ
ద్భుతముగ నున్నతాకృతియుఁ ♦ బూని పదంబున ధాత్రి వేగ ను
ద్ధతగతిఁ దన్నినం బగిలె ♦ ధారుణి యప్పు మహాజలౌఘ ము
ద్ధతమయి ముంచె నశ్వముల ♦ దైత్యబలంబుల నాశ మొందగన్. 85

వ॥ మఱియు బంచాశద్వాహినీసంఖ్య గల దనుజవరు లెదిర్చి నిశితశరపరంపరలు వీరబాహునిపైఁ గురిసిన నతని శరీరంబు రుధిరంబునందొయ్యొఁ నంత వీరబాహుండు కోశలంబు మొఱయఁ గరచరణంబుల విసరి కరకుటసురులఁ బాఱఁజేసి యమరి పరిసరంబున నెనఁగు నగరసంరక్షకు లగు రక్షోవిసరంబులం దూలించి పంచోత్తరశత

యోజనవిశాలంబును, సహస్రయోజనోన్నతంబును, నియుతశాతకుంభకుంభ సంభృతంబును, మనోహరంబు నైన యొక్కగోపురంబు పాణితలంబునం గీలించి శూరపద్మ నాస్థానమంటపంబుపై వైచినఁ దత్పతనంబున మంటపంబు శిథిలంబై నేలంగూలె నిట్లు తక్కినమంటపంబులును బాహ్యకారవలభిగోపురాట్టాలక సౌధంబులును గండశైల స్తంభభూరుహాంబులును బెరికి దనుజబలంబులంగూల్ప నలుగడలం బడవైచియు నట్టహాసం బొనర్చుచు నటించె; నప్పు డింద్రుఁ జూచిన గోపురంబులపయిఁబడియు, బాహ్యకారంబులమీఁద నొరిగియు, సౌధంబుల గెడ పియు నాట్టాలకంబుల దొరఁగియుఁ, గొందఱు ముక్తకేశాంబరులగుచు పలా యనంబు నొందిరంత. 86

గీ॥ మహిఁదొరంగిన యాస్థాన♦మంటపమునుఁ, బట్టణక్షోభమును శూర♦పద్ముఁడరసి పంచశతసక్తులు సహస్ర♦బాహులునగు, నసురవీరుల రావించి ♦ యనియెనిట్లు.

క॥ భటులారా! పొండు వేగము, పటుగతినావీరబాహు ♦ బంధింపుఁడనన్ జనుల మహాభుజబలు లు, ద్భటవృత్తిఁ శూరుతోడఁ ♦ బలికిరి వరుసన్. 88

గీ॥ మీరు చెప్పకపూర్వంబ♦మేము వేల, సంఖ్యతోఁ వాని బంధింప♦శక్తిలేదె యిమ్మదాజ్ఞనపేక్షించి ♦ యుంట గాక, ననినశూరుండుభటులకు ♦ నాజ్ఞయొసఁగె.

వ॥ ఇట్లు శూరపద్మచే ననుజ్ఞాతులై కదలి కదనంబునకు విదళితారాతిసమూహుండగు వీరబాహుఁ జుట్టిముట్టి నిశితంబు లగు నిఖలాయుధంబులు వఱపిన నప్పీరాగ్రేసరుండు సరకుసేయక సవిధంబున నొకసమున్నతంబగు సాలవృక్షంబు బెరికి దాన నయ్యస్త్రంబులన్నియుఁ జూర్ణంబుఁ గావించి వారలనందఱ విగత జీవులం జేసి నంతఁ దూతముఖంబున దదవృత్తాంతంబు విని కోపంబు దీపింప శూరపద్ముండు నిజాత్మజుం డగు వజ్రబాహుం బంచిన నతండు సకలదివ్యాభరణ భూషితగాత్రుండును, గవచధనుస్తూణీరాద్యలంకృతుండును నగుచు దశసహస్ర తురంగంబులు గట్టిన రథం బధిరోహించిన, 90

—* వీరబాహుఁడు వజ్రబాహ్వాది పుత్రసుల నుపక్రమించుట *—

సీ॥ మహిమతో మంత్రికు♦మారులు సేనాధి, పకుమారులును వెంటఁ♦బలసి కొలువ తగ వాహినీపంచ♦దశకముల్ మదసింధు,రంబులు నల్లన ♦ రథము లలర నెలమి సాహస్రవా♦హిను లొప్ప మారుత, జవయుతహయములు♦సందడింప ద్విసహస్రవాహిను♦లెసఁగుసైన్యంబులఁ, బటుహకాహళమహా♦ర్భటులు మొరయ

గీ॥ జామరంబులు ధ్వజములు♦ఛత్రములును, దాల్చి పరిజనములు దండఁ♦దనరుచుండ శపథమున వజ్రబాహుండు ♦ సారెవెడలె, వీరబాహునిమీఁద దో♦ర్వీర్యమడర.

గీ॥ అప్పుడాకస్మికంబుగా♦నవనియందు, బడియె నుల్కానలంబులు♦భయదములుగఁ గాకములుఁగూసెనుష్ట్ర వృ♦క్షములనిలిచి,వినఁ బడియెశివారవములు♦వివిధముగను॥

వ॥ మఱియు రక్తమాల్యాంబరధారిణీయు, రజస్వలయు, విశ్వస్తయును, త్రైలోక్యశిరస్కురాలును, విచ్ఛిన్ననాసాబాహుపాదులును నెదురైన దుశ్శకునంబులు గనుంగొనియు మనంబున శంకింపక నద్దానవాగ్రణిరణాంగణంబున వీరబాహుని గడిసె నంత, 93

గీ॥ వీరబాహుండు తత్సైన్యవితతిఁ గాంచి, సైన్య మిద్రుంచి పోవుదుశరజుకడకు,
దుర్మద కరిగిన మన్ముఖదూత నేను, గానటంచును శపథంబుఁబూని వేగ. 94

వ॥ అ య్యమేయబలుండు నభంబున కెగసి మేఘగర్జనంబు లొనర్చిన, 95

క॥ విని తద్గర్జారవము లు, ననయం బావజ్రిబాహుఁ డాశ్చర్యమునన్
దనసారథి యగు విజయుం, గనుగొని యిది యేమియనుడు గడుసూతుండన్. 96

వ॥ తద్విధంబంతయుఁ జెలియఁ జెప్పిన నంత నద్దనుజుండు యుద్ధసన్నద్ధుం డయ్యె, నట మున్ను సకలసైన్యంబులు శౌర్యంబులు మెరసి యనేకశరవర్షంబులు వీరబాహుపయిం గురిసిన నిజకాయంబు రక్తసిక్తంబగుటకుఁ గోపోద్దీపితుండై వీరబాహుం డసదృశబలుం డగుచు, ననేకు లగు రక్కసుల నొక్కవెట్టునం గేలం గొని బ్రహ్మాండపర్యంతం బెగయవైచియుఁ, గొందఱఁ జరణంబులఁ గేలం గీలించి బిఱబిఱద్రిప్పి నేల బడిపియు, గొందఱఁ బట్టి దిక్కులఁబాఱవైచియు, గొందఱ కిపోలతాడనంబుల ప్రాణులంజేసియుఁ, గొందఱ కేశపాశంబులఁ బట్టి త్రిప్పి సముద్రంబుల నంతర్ద్వీపంబుల లోకాలోకంబులం బడఁజిమ్మియుఁ, గొందఱ పాదహతులఁ గూల్చియుఁ, గొందఱ ముష్టియుద్ధంబున బడలువడ నడచియుఁ, గొందఱఁ గరంబుల నొడిసిపట్టి కాళ్ళు వేళ్లు చీల్చి లీలామాత్రంబున నింగికిఁ బాఱవైచియుఁ, గొందఱ ముష్టిఘాతంబుల నుదరంబులు శిరంబులు బదంబులు వ్రక్కలుఁజేసియుఁ, గొందఱ నురస్థలంబుల నొక్కపాదంబునం దన్నిపట్టి యొండుపాదంబున నుత్తమాంగంబులు నలినలిఁజేసియుఁ, గొందఱఁ గరంబులు నులిమియుఁ, గొందఱఁ బదంబులం బట్టి యూర్ధ్వంబున కెగురవైచియు, వారలు మగుడి ధగణిం బడునంతలోన నద్దనుజుల వేఱె గొందఱఁబట్టి వారిని లక్ష్యముగాఁ జూచి వైచియు నివ్విధంబున నఖిలదానవులఁ బరిమార్చి తనివి చనక యొక్కవటంబుఁ బెరికి సేనాపతికుమారులం జదియఁగొట్టి విగతప్రాణులం జేసె నంత.

గీ॥ వజ్రిబాహుఁ డమర్షంబు వర్ధిలంగ, నారిఁగూడిచి ధనువున నారసములు
బహుసహస్రంబులుదఱిబరపనవియు, వీరబాహుండుద్రుంచె దోర్వీర్యమెసఁగ.

వ॥ మఱియు నయ్యసుర ఘోరనారాచంబులెన్నియుం బరపిన నవియన్నియు వీరబాహుఁడు ముసలంబున విదళితంబులు గావించె; వెండియు నద్దానవుండు బాణసహస్రంబులు వర్షించిన నవ్వీరుం డయ్యంబకాస్త్రంబులు కరంబునంగొని తునియలు జేసె. 99

గీ॥ వజ్రబాహుండు మఱియును♦వాడిశరము, లతనిశిరమున నురమున ♦ నంఘ్రులందు
నుమట బాహుల జానుల♦నుదరమునను, వేలసంఖ్యలునాటించె♦విజయమెసఁగ.

వ॥ ఇట్లు నాటించిన వీరబాహుండు నించుకతడవు మూర్ఛితుండై యంతటఁ దెలివి
నొంది రోషం బగ్గలంబుగా నత్యంతసుందరం బగు తదీయస్యందనంబు నిజపదా
ఘాతంబున నూరువ్రయ్యలు జేసె; నిట్లు రథంబు విదళితంబగుటయు, వజ్ర
బాహుండు వేఱొక్క తేరెక్కి యుక్కు మిగుల బాణసహస్రంబులు లలాటంబునం
బ్రయోగించిన వీరబాహుం డవియన్నియుఁ గరంబునఁ దట్టియు, దనుజులతోడ
నూడఁ దదర్ధంబు లక్షయోజనపర్యంతంబు నూర్ధ్వంబున కెగయఁ జిమ్మిన శతాం
గంబు విశీర్ణాంగంబై ధరాతలంబునం బడియె; నట్లు వజ్రబాహుండు నరదంబు
తోడఁగూలియు బూలిలోని ధైర్యంబున లేచి రోషభీషణుండగుచు, మహోన్నతం
బగు చాపంబుఁ గీలించి యుద్ధసన్నద్ధుండైన, 101

ఆ॥ వానిధనువుఁ ద్రుంపఁ ♦ వడి వీరబాహుండు, ఖడ్గ మసురుఁ డంత ♦ కరముఁబూని
కోపమడర నెగయ ♦ గొబ్బున వీరుండు, ఖడ్గముష్టితోడఁ ♦ గరము ద్రునిమె. 102

వ॥ ఇట్లువిదళితకరుండై వజ్రబాహుండు గదాదండంబు వేఱొకకేలంగొని వీరబాహు
పయిం ద్రిప్పివైచిన, 103

క॥ కరవాలంబునఁ దద్గద, పరిభూతమొనర్చి వీర♦బాహుఁడు కడిమిన్
బరిమార్చె వజ్రబాహుని, శిరములు నిశితాసిధార ♦ శిక్షింపంజన్. 104

వ॥ ఇవ్విధంబున నిఖలదానవసైన్యంబుల సంగరాంగణంబునం బాఱిగొని మహా
విజయలక్ష్మీవిరాజమానభుజుం డగుచు నిరతిశయకుతూహలంబున నిజస్వామి
సన్నిధి కరుదేర దలంచె; నంత నాదిత్యుం డస్తమించె. 105

క॥ స్కందుని మహిమలు వలుమఱు, నిందించుటకున్ ఫలంబుఁ ♦ నేఁడు నిజముగాఁ
బొందెను శూరుం డని ముద, మందుచు మది వీరబాహుఁ ♦ డరిగె జయమునన్.

వ॥ ఇట్లరిగి నిరర్గళపరాక్రమధుర్యుం డగు నవ్వీరబాహుండు మార్గంబున నద్భుతం
బులఁ గనుంగొనుచుఁ, బరిఘోల్లంఘనంబుఁ జేసి నిమిషమాత్రంబున లంకా
పురంబుసేరిన, 107

గీ॥ అచట వ్యాళీముఖుండు త♦దాగమంబు, శీఘ్రముగ నెఱిఁగి సహస్ర♦శిరములలర
భాసురంబుగ ద్విసహస్ర♦బాహులొప్పఁ, దత్కృతంబైనపు త్రివ♦ధంబుఁ దలచి.

క॥ ఉరురోషంబున సేనా, పరివృతుఁడై యెదిరి వీర♦బాహునితోడన్
వరశౌర్యుఁడు వ్యాళీకం, ధరుఁ డిట్లనియెన్ని తాంత♦దర్పం బెసఁగన్. 109

చ॥ నిలునిలు మోరి యెచ్చటికి ♦ నీ విఁకఁ బోయెదు మున్ను మత్సుతుం
గలన వధించి తీ వటులఁ ♦ గాన మదం బుడుగన్ భవద్భుజా

బల మణఁగింతు నే నిపుడు ♦ భండనమందున మత్పరాక్రమో
జ్జ్వలతనుఁ జూడు మంచు ననిఁ♦వారణనిష్ఠురభాష లాడినన్. 110

వ॥ వీరబాహుండు జిఱునగవు నగుచు నద్దానవున కిట్లనియె; నహంపరిముఖంబులు ద్విసహస్రకరంబులునుం గల మహాభయంకరుండ వీవు; నే నేకశిరస్కుండను; సంగరాంగణంబున నీవలసినది చేయు; మనునంతలోన వ్యాళీముఖసైన్యంబు లురవణించి, యిరుదెసలఁ గప్పి యబ్బలుమగనిమీఁద నిశితశరపరంపరలు గురిసిన,

కీ॥ వీరబాహుండు ఖడ్గంబు ♦ వేగఁ బూని, యవియు నన్నియు విదళించెఁ♦నాక్షణంబ
యంతవ్యాళీముఖుండుసహస్రబాహు, వులనడఁచెఁదద్భుజాంతర♦మలఘుపటిమ.

కీ॥ ఆమహాసురబాహుసహస్రి మపుడు, వీరబాహుండు నిశితాసి♦ధారఁ దునిమె
మఱియు నితరకరంబుల♦మనుజభోజి, కుర్విస్థుఁడై పర్వతంబులు ♦ గొనిరయమున.

కీ॥ వీరబాహునిమీఁదను♦ వేగవైవ, నవియుఁ జూర్ణంబులై రాలె ♦ నతనిదాఁకి
యంత నాదైత్యునితరబాహుసహస్ర,మద్భుతంబుగఁదునుమాడె♦నలఘుపటిమ.

వ॥ ఇట్లు కరంబులన్నియు విదళితంబులైన నయ్యసురుండు కోపవిహ్వలుం డగుచు శుండాసహస్రంబున మగుడి బంధింపం దొడరిన, వీరబాహుం డనివార్యశౌర్యం బునఁ దచ్ఛుండాసహస్రంబును గరవాలంబునం దునుమాడి సంగరాంగణంబు నెల్లెడ నెరపె. 115

క॥ దానవసంఘము నీగతి, మానితశౌర్యుండు సమర♦మండలి విగత
ప్రాణులఁ జేసి పయోనిధి, మానుగ లంఘించి గంధ♦మాదన నగమున్. 116

—*వీరబాహుండు శూరసేనవృత్తాంతము కుమారస్వామికిఁ జెప్పుట *—

కీ॥ చేర యవ్వీరబాహుండు♦శిష్యమంత, పూర్వరూపంబుననుశాంతి♦పురమునకును
వచ్చిరవ్వీరుఁగనుగొన ♦ వనజభవుఁడు, హరియు వజ్రియు నాదిగా♦నఖలసురలు.

వ॥ మఱియు నష్టాధికలక్షగణవర్యులును పరిమృష్టాంతరంగులగుచుఁ బ్రణామస్తో త్రంబుల నతనికిఁ బ్రియంబొనర్చుచుఁ గృతాంజలులై రయ్యవసరంబున వీరబాహుండు వారల నాలింగనసంభాషణంబుల నాదరింపుచు వారలకుఁ దద్వృత్తాంతంబంతయు విశేషించి యింద్రునకుఁ జెలిపి సకలబృందారకసమేతుం డగుచు నిందుకళాధరునందనుం డందిగంబునకుం జని, 118

క॥ సురసేనావిభుఁ డాగుహుఁ, చరణాంబుజయుగళమునకు ♦ సాష్టాంగనతు
ల్విరచించి నుతిశతంబుల, గరము ల్గొనియాడె స్వస్తి♦కారుం డగుచున్. 119

వ॥ నిజస్వామిచేఁ గృతాజ్ఞుఁడై.

కీ॥ వీరబాహుండుగుహునకు ♦వినయ మొప్ప, దనుజవృత్తాంతమంతయుఁ♦దగవచించె
దేవ! మీరానతిచ్చిన ♦ లెఱుఁగు శూర,పద్మతోడను జెప్పితి♦ బహువిధముల.

క॥ వినఁడయ్యె నించుకేఁయు, దనుజుఁడు నీయాజ్ఞ మాఱొఁ ♦దప్పయు నది గా
కను సేనలఁ బురికొల్పెను, దనపై నిశితాస్త్రశస్త్ర♦తతులు గురియఁగఁ. 122

క॥ నీకరుణవలన దనుజా,నీకంబును దునిమి యాజి ♦ నిస్తులమహిమన్
నీకడకుఁ జేరఁగంటిని, భాగ్యకటగుణరత్నహార ! ♦ భర్గకుమారా! 123

వ॥ అని పల్కి వినయనమ్రుండై దండ నిలిచిన వీరబాహుం గనుంగొని షణ్ముఖుం డిట్లనియె. 124

క॥ మాకొఱకు గాసిబొందితి, నీకంటెను స్వామికార్య♦నిపుణుఁడు గలఁ డే
లోకంబున్న నని యంతట, లోకేశ రమేశ దివిజ♦లోకేశ్వరులఁ. 125

వ॥ మఱియు నెల్లదివిజులం గనుంగొని దేవసేనావిభుం డిట్లనియె. 126

క॥ అంగీకరింపఁడయ్యె న, భంగమదోన్నతిని శూర♦పద్మునకు మత్సా
క్షిం గరుణింప నిఁ కేటికి, సంగరమున సేన బాహు♦శౌర్య మెసంగఁ. 127

వ॥ మీ రందఱుఁ గన్గొనుచుండ భ్రాతృ పుత్త్రి మితి బాంధవసమేతంబుగా శూరపద్ముని జేపె పరిమార్చెద నని శపథంబు బలికిన సుబ్రహ్మణ్యుని వచనము లును విని హరిబ్రహ్మాదిసకలదివిజులు సంతోషభరితాంతరంగు లైరి. 128

గీ॥ నిఖలదానవవిధ్వంస♦నిపుణుఁడైన, వీరబాహునిచరితంబు ♦ నేను లలర
విని మహీసురపుంగవుల్ ♦ విస్మయంబు, నొంది రాత్మను నిర్భరా♦నందులగుచు. 129

వ॥ మఱియు సూతుండు శౌనకాదిమహామునులం జూచి కర్ణరసాయనంబుగ నిఁక చెప్పెద సావధానంబుగ వినుం డని యిట్లనియె. 130

క॥ అంతట శూరుండు పుత్త్రుని, యంతిమదశ నాలకించి ♦ యసురావళిచే
సంతాప మొందె నలినిభ, కుంతల యగునట్టి పద్మ♦కోమలతోడఁ. 131

వ॥ ఇవ్విధంబున పుత్త్రవియోగసంజాయమానవేదనాదోదూయమానమానసుం డగు శూరపద్మునకు మంత్రివర్యుం డగు ధర్మకోపుం డత్యంతసాంత్వవచనంబుల నూరడింపుచు నిట్లనియె. 132

క॥ అతులైశ్వర్యయశోధృత, మతిశాలివి శౌర్యనిధివి ♦ మహనీయజయా
న్వితుఁడ వురుతంత్రవిదుఁడవు, భీతి నజ్ఞుఁడో లె నేల ♦ భేదం బొందఁ? 133

క॥ నీ విట్లు శోకమొందిన, నీవేల్పులు నిన్నుఁ జూచి ♦ యిప్పుడు నగఁరే?
కావున శోకము విడువుము, భావంబున దూతసేయు ♦ పని కింతేలా ? 134

క॥ వరశౌర్య ! నీకుమారున, కరయఁగ నాయుష్య మల్ప♦మగుఁ గాకున్నఁ
దురమునను దూతచే న,య్యరివీరమదాపహారి ♦ పాతుఁ డెట్లు లగుఁ. 135

వ॥ అని యిట్లు మంత్రిచేత బోధితుండై దానవేంద్రుండు పార్శ్వవర్తులగు దనుజులం గని యద్దూత యిప్పు డున్నవాఁడో చనియెనో తెలియుం డనిన పారందఱు

నసురులకుఁ బరాభవంబు గావించి దూత వోయిన తెఱం గతనికి విన్నవించిన,

గీ॥ అంత నబ్జజు డోడితే ♦ నసురవరుఁడు, దూత ననిపిన నతఁడు దో♦డ్తోడ నరిగి
పఁ్రందుసన్నిధి నుండెడు ♦ కమలభవుని, విబుధులను గాంచి వెసవచ్చి♦విన్నవించె.

క॥ శూరుఁడు విని తద్వార్తయు, వారిజగర్భాదిదివిజ♦వర్గమునెల్లన్
సారెకు మదిఁ గోపించి య, వారణ నన్యాండవిభుని ♦ వనరుహగర్భున్. 138

గీ॥ దూతముఖమున రావించి ♦ ప్రీతిఁ జేసి, పట్టణంబును బూర్వంబు ♦ పగిదిమెఱయ
శిల్పిమ రచింపు మనవుడు♦జెలువెసంగ, నతఁడునిర్మించిమునుపటి♦యట్లుపురిని.

గీ॥ ఆత్మసన్నిధి కరుదేర ♦ నతినిబనిచె, బహుమతి యొనర్చి శూరుఁడు ♦ భటులతోడ
దండమున కంతవార ల♦జాండమునకు, నవల నలువ వీడ్కొనివచ్చి♦రాక్షణంబు.140

వ॥ అంత మున్ను బనిచినదూత లరుదెంచి రత్నసింహాసనారూఢుండైన శూరపద్ముం
గని కరంబులు మొగిడ్చి వినయాన్వితు లగుచు నిట్లనిరి. 141

గీ॥ దేవ! మీయాజ్ఞనటఁబోయి♦తెలిసి సకల, మిపుడువచ్చితి మొంతయు♦నీశసుతుఁడు
శాంతినగరంబున వసించి♦సకలభూత, వితతిదివ్యసహస్రవాహినుల్♦వేడ్కఁగొలువ.

వ॥ మఱియు మహాబలు లగు సేనాపతు లష్టోత్తరశతంబును, నమేయపరాక్రము
లగు నవసంఖ్యాధికలక్షవీరనరులును బరిచర్యాపరులై హరిబ్రహ్మేంద్రసురలు
పరివేష్టించియుండు రమ్మహామహసన్నిధానంబున, 143

గీ॥ సాహసమెసంగ సంగర♦స్థలమునందు, తారకుని ద్రుంచి నీదువ♦ర్తనము నరయ
వీరబాహునినమ్మహా♦విభుఁడుబనుప, నతఁడుసనుదెంచియిచ్చట♦కతులమహిమ.

వ॥ నిశ్శంకుం డగుచు బహుపరాక్రమంబున మెరసి లంకాపురాధిపతి యగు వ్యాళీ
ముఖుని కృతాంతపురాభిముఖునిం గావించి యక్షయబలు లగు రాక్షసుల ననే
కులం బారిఁగొని సుందరంబైన యప్పురంబంతయు నిర్మూలంబు సేసి మేటివీరుం
డగు వజ్రిబాహునిం గీ టణఁగించి భవదీయబలాబలంబు లరసి చయ్యన మరలి
యతని సన్నిధిం జేరి యిచటివృత్తాంతం బంతయు విన్నవించిన, 145

క॥ హరసూనుఁ డమర్షంబున, హరిముఖ్యసుపర్వగణము ♦ నారసి శూరుం
బరిమార్తు తోపె యనవుడు, నురుతరకౌతూహలంబు ♦ నొందిరి దివిజుల్. 146

—* శూరుఁ డాప్తులతోఁ గుమారస్వామిని జయించువిధ మాలోచించుట *—

వ॥ అని యివ్విధంబున దూతలు పలుకుటయుఁ జెవులకు ములుకు లగుచు, నులికిపడి
శూరపద్ముండు నిజకుమారవర్గంబును సోదరుం డగు సింహవక్త్రుని, సకలసేనాధి
పులను, మంత్రికోవిదులైన మంత్రివరులను, మర్మజ్ఞులను రావించి విచారపరుం
డగుచు వారల కిట్లనియె.

గీ॥ వింటిశే యిప్పు డీవా ర్త ♦ విధిహరిముఖ,దివిజసందోహములు మహా♦దేవుఁ జేరి
శూరపద్మ్నుండు వేధించు♦సారెమమ్ము,లోపుమనుచును బహుభయం♦బునను వేడ.

వ॥ అప్పరమేశ్వరుండు ప్రసన్నుండై నిలింపులవచనంబు లాలించి కుమారుఁ గాంచి సేనాసమేతంబుగా నబ్బాలునిం బంచిన నతండు చనుదెంచి శాంతినగరంబునకు హరిబ్రహ్మాదిదేవగణసహితుండై మనతోడ తోపె యుద్ధంబుసేయ నిశ్చయించి సన్నద్ధుండై యున్నవాఁ డని పల్కి వెండియు నిట్లనియె. 149

క॥ తారకుని దునిమినప్పుడ, వారింపనె వానిమదము ♦ వసుధ శిశువుతో
శూరుఁడు సరిబోరెను నా,సారె నపయశంబుఁ బొందఁ♦జాలక యుంటిన్. 150

వ॥ ఇత్పరం బెద్ది కార్యంబు చెప్పం డనిన శూరపద్మునకు మయూరుం డిట్లనియె.

క॥ తారకనిహంత నాతని, నీరీతిఁ బాలుఁ డంచు ♦ నెంచఁగ నగునే?
ఘోరాజి వజ్రిబాహు,వి,దారుని మది దూత యనుచు ♦ నలఁపఁగ నగునే. 152

క॥ బలమంతయు హతమయ్యెను, దలఁపవు తన్మహిమ యిదియుఁ♦దగునే నీకుం
బలుమాట లేల నీక నీ, తలపెట్టను నట్ల నడువు ♦ దానవనాథా! 153

వ॥ అని పలికి యతం డూరకుండె;నంత దుర్గణుం డిట్లనియె. 154

క॥ బాలుని భూతగణంబుల, దూలింపఁగ నీకుఁ దగదు ♦ దోర్బలమెసఁగన్
బాలుని గర్వ మణఁపఁగ, నాలమునకు సైన్యపతుల ♦ ననుపు మఘీశా! 155

వ॥ అనిన యతనివాక్యంబులు విని యనంతరంబ ధర్మకోపుం డిట్లనియె. 156

క॥ దానవనాథ! భవత్సుతు,లైన హిరణ్యాగ్నివక్త్రి ♦ లయ్యిరువురిలో
మానుగ నొక్కఁడ చాలఁడె, వానిం గూల్చుటకు నామ♦వంబునఁ గడిమిన్. 157

క॥ బాలుఁడు గావునఁ దారకుఁ, డాలంబున నతనిచేత ♦ నపహతుఁ డయ్యెం
జాలక పిత్యస్త్రవిధా,నాలోచనకలన దాన♦వాన్వయతిలకా! 158

వ॥ మఱియుం గొంచుం డగస్త్యశాపంబువలన విదళితుం డయ్యె; వజ్రిబాహుం డును సుగరంబున సాధనంబులైన రథశరాసనాదు లేమరి దూతచేత వృథా నిహతుం డయ్యె; దీన నేమి కొఱంత యగు; సత్వరంబుగ హరిబ్రహ్మాదినిఖిలదేవ సైన్యంబులతోడ నబ్బాలు జయించుటకు మనదెసలంగల సేనాధిపతులఁ బను పనగునని పల్కి యూరకుండె; నయ్యవసరంబునఁ గాలజిత్తుఁ డిట్లనియె. 159

క॥ వారివిధిపురందరాదుల, సురలను బూర్వంబు గెలిచి ♦ శుంభత్త్రైశిఖ
బరగిన నీ కిపు డేటికి, కరము విచారంబు వైరి♦గంధేభహరీ! 160

వ॥ అక్కుమాయనిమూఁడ సైన్యంబుల బనుపు మొండె, కాదేని వన్నఁబనుపు; మిప్పు డేను గదలి సీమనంబునకుఁ సంతసంబుగ నఖర్వగర్వధూర్వహుం డగు నయ్యర్భకుని దర్పం బణంచెద; నని పలుకు నెడ శౌర్యప్రచండుం డనువాఁ డసురులంగూర్చి యిట్లనియె. 161

క॥ డింభకునొక్కని సంగర, కుంభిని భూతములతోడఁ ♦ గూల్చుటకై చిం
తాంభోధి మునుగ సగునే, గంభీరత మాని దనుజ♦గణవరులారా! 162

వ॥ అంత నతండు శూరుం గని యిట్లనియె. 163

గీ॥ అతనికి సహాయమైవచ్చు ♦ నఖలభూత,గణములజయించి♦యగ్గకుఁగడిమిమెఱయ
నేనుదోతెంతు నీదుస♦న్నిధికినిపుడు,ననుమతినొసంగుదనుజేంద్ర♦యనుచుబలికె. 164

వ॥ అంత నలుండు చండుండు చెప్పిన విధంబున నిట్లనియె. 165

ఆ॥వె॥ చింతసేయఁజనునె ♦ యెంతయు నీమది, నర్భకునకు నిట్లు ♦ నసురవర్య!
యిమ్ము నా కనుజ్ఞ ♦ నిల భూతతతిఁగూల్చి, బాలుఁబట్టితెత్తు ♦ ప్రౌఢిమెఱయ. 166

వ॥ అంత సింహుం డనువాఁ డిట్లనియె. 167

క॥ సురపతికి సహాయుండై, యరుదెంచిన బాలు నతని ♦ యూహవకేఁ
సురుచిరభుజపరిశాప,స్ఫురణం గెల్చుటకు చింతఁ♦ బొందఁగ నేలా? 168

ఆ॥ కమలజాండములను ♦ గల యోధులందఱు, నతని కొగి సహాయు♦లైన నేమి
వానిగర్వమెల్ల ♦ వారించి వెస బాలు, గెలిచివత్తు నాకు ♦ సెలవొసంగు. 169

వ॥ అని యివ్విధంబున మంత్రులు, సేనాధిపతులును, బలికిన విని యనంతరంబ
భానుకోపుం డిట్లనియె. 170

తే॥గీ॥ తారకక్రౌంచు లనుమహో♦దారబలుల,నాజిఁగూల్చినయపుడు♦నన్ననుపవైతి
బాలు దూతను దొడ్డగఁ♦ బ్రస్తుతించె, దేల భవదీయబలముల ♦ నెఱుఁగ కకట. 171

వ॥ బహుశూర్తు లింకేటికతని జయించుటకు నా కనుజ్ఞ నొసంగు మనిన నంత హిర
ణ్యుం డిట్లనియె. 172

క॥ బాలునిదర్ప మణంపఁగఁ, జాలవిచారమును బొందఁ ♦ జనునే యోహో
యీలా గైనను నగరే, వాలాయము జనులు దైత్య♦వంశాధీశా! 173

తే॥గీ॥ భానుకోపుని బనుపుము ♦ బాలుమీఁద, నతనిబంపిన జయమగు ♦ నట్లుగాక
నన్ను బొమ్మన్నఁబోయి సై♦న్యములతోడ, నర్భకుని నాజి నిర్జించి♦యరుగుదెంతు. 174

వ॥ అంత నగ్నిముఖుండు జనకుం గనుంగొని యిట్లనియె. 175

ఆ॥వె॥ తండ్రి వినుము నీదు♦తమ్ముని దారకు, నర్భకుండు దునిమె ♦ నాజిలోన,
వానిదూత వచ్చి ♦ వడి నస్మదనుజుని, వజ్రిబాహుఁ దునిమి♦వైచెఁ గడిమి. 176

వ॥ తద్గర్వం బే నిట్లు సహింపఁజాలువాఁడ నా కనుజ్ఞనొసంగుము; త్రికరణంబుగా
సైన్యంబులతోడ వాని బరిమార్చికాని సీసముఖంబున కెట్లు రానేర్తు? మున్ను
మహాప్రాకారసంపన్నంబైన బలిసద్మనివాసుల జయించుట నీ వెఱుంగవే!
బ్రహ్మదత్తంబులగు కవచకార్ముకనానాదివ్యాయుధంబులు నాకుం గలవుగావున
నన్ను రణంబునకు నియోగింపనగునని బలికె; నిత్తెఱంగున నందఱు బలుకు నవ

సరంబున సర్వార్థవిదుండగు సింహవక్త్రుండు వారలనందఱనివారించి శూరపద్మునింజూచి తథ్యంబులైన వాక్యంబుల నిట్లనియె. 177

—* సింహవక్త్రుఁ చెన్న యగు శూరపద్మునకు నీతిగరపుట *—

క॥ బాలేందుమౌళితనయుఁ, లీలామహిమాఢ్యు బాహు♦లేయుఁ ద్రిలోకీ
పాలకు దానవనాయక!, బాలుం డని మదినిఁ దలపఁ ♦ బాడియె నీకున్. 178

క॥ వర మొసఁగె నీకు నెవ్వఁడు, పరికింప నతండ కాదె ♦ బాలుం డితఁడున్
బరగు దదాజ్ఞను జగముల, కరయఁగ నుత్పత్తిలయము ♦ లనవరతంబున్. 179

క॥ విశ్వేశుఁ డతఁ డొసంగిన, యైశ్వర్యం బనుభవించి ♦ యతిగర్వమునన్
విశ్వమున నూరకుండక, శశ్వద్బాధలను బెట్టఁ ♦ జనునే సురలన్. 180

వ॥ నీవు బ్రహ్మేంద్రాదుల బాధించుటయు నింద్రతనయు జెఱనిడి విడువకుండుటయు నివి మొదలైన వృత్తాంతంబులు విని భగవంతుండగు శంభునంభవుండు దేవతలయందు దయాళుండగుచు మనల జయించుటకు శాంతిపురంబునుజేరి యిచటికి నందికేశ్వరగణంబులలోన వరిష్ఠుండైన యమ్మహాబలునిఁ బనిచిన నతనియండు దూతఁబుచ్చిజేసి తన్మహామహిమం బెఱుఁగనైతి. మఱియు నీ కీశ్వరుం డష్టోత్తరశత మహాయుగంబు లాయు వొసంగె నదియు సన్నిహితంబయ్యె; శక్త్యాయుధంబున మరణం బొసంగె నదిగావున శక్తిధరుండై సుకుమారుం డగు కుమారుండు సనుదెంచె నిటు ఘటనాఘటనసమర్థుండైన మహాదేవుమాయ నీ వెఱుఁగవైతి, వేతాదృశబుద్ధి నీ కేల పరిబలంబయ్యె; వివేక విశారదుండవై. 181

క॥ బందీగృహసంస్థితు లగు, బృందారకవరుల విడిచి ♦ ప్రియమొప్పఁగ న
య్యిందుకళాధరసుతునకు, వందన మొనరించి యతని♦వచనమువలనన్.182

ఆ॥ వె॥ నిర్భయుండవగుచు ♦ నిఖలభోగంబులు, బొందియుండు మాత్మ♦పురమునందు
పుత్రమిత్రబాంధు♦పోషణపరుఁడవై, దానవేంద్ర! మేరు♦శైర్యసాంద్ర! 183

వ॥ అని యథార్థంబుగా సింహవక్త్రుం డాడిన వచనంబులు విని దోషాచరేంద్రుండు రోషఘూర్ణితరక్తలోచనుండును, విస్ఫురద్దశనవసనభాసమానుండును, స్వేదక్లేదకణసంవృతగాత్రుండును నగుచు నిట్లనియె. 184

క॥ భ్రాంతుఁడ! యేమి వచించె దొ, కితయు మది లజ్జదొలఁగి ♦ యెదుటను నీవ
త్యంతము భూతముల శిశు, స్వాంతగఁ బొగడెదవు వంది♦విధమున నాతో. 185

క॥ బాలునకు మ్రొక్కుమనియెదు, నీలక్షణమెల్ల దెలిసె ♦ నిలువుము కుమతీ!
నాలాపుబలము దొలఁగెనె, నీలగళుం డొసఁగు వరము ♦ నీ వెఱుఁగవొకో. 186

క॥ చను మెందైనను నాయొ, ద్దను నీవుండంగవలదు ♦ తద్దయు ననుఁడున్
విని శూరుని కఠినోక్తుల, ననుజుఁడు సింహాస్యుఁ డప్ప ♦ దలిఖన్నుండై. 187

కం॥ ఏ నెంత హితము సెప్పిన, వీనులఁ జేర్పం డితండు ♦ విపరీతముగా
మానసమునఁ దలపోయును, మానుగఁ దదభీష్టసరణి ♦ మతి బలుకఁదగున్. 188

వ॥ అని నిశ్చయించి యతం డిట్లనియె. 189

కం॥ నానాదివ్యాయుధములు, దానవవర! నాకు గలవు ♦ తథ్యంబుగ నీ
వానతి యిచ్చిన నీక్షణ, మేనుం భూతములతోడ ♦ నీశుకుమారుఁ. 190

వ॥ ఆహవంబున నిహతుంజేసి భవత్సన్నిధి కరుదెంచెద నని పలికి సింహాముఖుండు
సమరసంభ్రమవిజృంభితభయంకరాకారుం డయ్యె నంత. 191

కం॥ శూరుఁడు విని సింహాస్యుని, మీఁదితముఁ బ్రీసన్నబుద్ధి ♦ నెంతయు ముద మిం
పారఁగ ననుజునితోడను, సారతరోక్తులను బలికె ♦ సభలో నెలమిన్. 192

కం॥ నాధైర్యము నాబలమును, శోధింపఁ దలంచి యనిన ♦ సూక్తు లివి వృథా
క్రోధముఁ జేసితి నీపై, సాధుతరం బగును నీకు ♦ చరితము జగతిన్. 193

కం॥ బాలకునికొఱకు నిష్టరి, నాలం బున కరుగ నీకు ♦ నర్హంబగునే?
కాలుం డిట వచ్చినచో, నాలాగునె నిన్నుఁ బిలుతు ♦ నతని జయింపన్. 194

వ॥ కావున నిప్పుడు గృహంబున కరుగు మని తమ్ముని వీడ్కొలిపి యచ్చటనుండు
నందతనిఁ బనిచి శూరపద్మ్ము డంతఃపురంబునకుం జనియె; నంత నారాతి
చునిన మఱునాఁడు. 195

—* కుమారస్వామి సింహాసురుని జయింప సైన్యయాత్రకు వెడలుట *—

మ॥ చెలువుగ మీఱ సుమాకుమారుఁడు మణీసింహాసనాసీనుఁడై
జలజాతోద్భవమాధవాదివిషత్సంఘంబు సేవింపఁగా
నలరన్ వీరగణంబుమ్రోల నవసంఖ్యాధిక్యలక్ష్మోన్నతిం
గొలువై వేడుక వీరబాహుసమరోద్యుక్తిం గాంచి భవ్యంబుగన్. 196

ఆ॥వె॥ రథముఁ దెమ్ము వేగ రణమున కరుగఁగ, వలయు ననుఁడు స్వామి నచనమపుడు
వేడ్క నాలకించి వీరబాహుఁడు సెప్పెఁ, బవనుతోడ నతఁడు పటిమమెఱయ. 197

వ॥ సత్వరంబుగఁ జని నానారత్నవిచిత్రితం బగు రథం బాయత్తంబుఁ జేసి తెచ్చిన
సన్నిధికిఁ జని వీరబాహుండు విజ్ఞాపనం బొనర్పఁ గుమారుండు సింహాసనంబు
డిగ్గి రథంబు నధిరోహించె నంత. 198

కం॥ క్రమలాసనకమలేశ, ప్రముఖామరసంఘమెల్ల ♦ భాసుర లీలం
దమతమవాహనములపై, నగ్రమముప్పఁగ నెక్కి రంబి ♦ కాసుతునాజ్ఞన్. 199

కం॥ గరుడాయుధుఁ డయ్యెను, హరి పద్మజుఁ డంచ నెక్కి ♦ నమరేందుండున్
గరమలర విమానంబును, నరదంబులపైఁ జెలంగి ♦ రిల సైన్యపతుల్. 200

ష॥ ఘట్లు సమరసన్నాహసముత్సాహభరితులై వాహినీద్విసహస్రంబు లగు భూతగణం

బులతోడ, ప్రళయార్ణవకల్లోలమాలికాఘోషంబుల ననుకరింపుచు, బృందారక దుందుభులును, కర్కశకాహళికాపటహడిండిమాదిఘోషంబులు మొరయ, సురలు విరులవర్షంబులు గురియఁ బిట్టగ నట్టహాసంబులు సెలంగ నభంగవికీ మంబులఁ బారావారతీరంబుఁ జేరిరి. 201

ఆ॥వె॥ అపుడు బహుశతాంగ♦హయసింధురపదాతి, చరణధుతపరాగ♦చయముచేత
పంకిలత్వమొంది ♦ పాథోధి దాటంగ, నలవియయ్యె నిఖల♦బలములకును.

వ॥ ఇట్లు షణ్ముఖుండు సేనలతోడ నంభోనిధి దాటి పుటయుత్తరద్వారపరిసరంబున విడిసె; నప్పుడు, 203

క॥ హరివిధులు శంభునందను, చరణంబుల కెరగి యనిరి ♦ జగదీశ! మహా
కరుణామతి! విను దానవు, పురము నిపుడు నీవు చేరఁబోల దనీశా! 204

గీ॥ ఇచట మీరున్నచో నిది♦యెఱిగి వాఁడు, పోరికరుదెంచునప్పుడు ♦ శూరపద్మ
గర్వ మణగింపు మనవుడు♦కొంచనేది, హరివిదులుసేయు పార్థన ♦ మాలకించి.

వ॥ ఈక్షణంబ విశ్వకర్మను రావించి యొకపురంబు నిర్మింపు మనవుడు నతఁడు నానారత్నగోపురప్రాకారమంటపపరిశోభితంబును వివిధ, విచిత్రగృహాలంకృత రాజవీథీ మనోహరంబును, సకలవిభవాభిరామ బును, హేమనిర్మితం బగుట హేమాఖ్యంబును నగు నగరంబు నిర్మించి విజ్ఞాపనంబు గావించిన కుమారుండు దానిం గనుంగొని సంతోషించి రథంబు డిగ్గి యం దొక్కదివ్యభవనంబునఁ బ్రవేశించె; నంత హరిబ్రహ్మాదులును నఖలసేనాపతులును బ్రత్యేకంబ యథార్హస్థానంబుల నివసించిరి. 206

ఆ॥వె॥ శివకుమారుఁ గొలుచు ♦ సేనాపతులపేరు, లేర్పరింతుఁ జెవుల ♦ కింపుగాను
వినుఁడు శౌనకాది♦విబుధపుంగవులార!, సావధానచిత్త ♦ లగుచు నిపుడు. 207

వ॥ అని సూతుం డిట్లనియె; నమ్మహావీరులు శుభ్రుండును, మేఘమాలియు, శ్వేత శీర్షకరుండును, కపాలియు, అపస్మిరుండును, చితాంగుండును, జ్వలత్తాలుఁడు, వజ్రభీముండును, ఉగ్రుండును, పిప్పలుండును, ఉగ్రోభుండును, నందిసేనుండును, బ్రహ్మజుండును, బ్రహ్మసేనుండును, పద్మకుండును, కరాళుండును, దండుండును, పత్త్రికుండును, పరిపనేమియు, హుతవహుండును, పుష్పదంతుండును, రుద్రాకారుండును, హరుండును, మతిజిత్తును, కేతుమాలియు, వక్త్రుండును, బ్రహ్మకేశుండును, నదీపతియు, కళింగుండును, ఘోరుండును, అచ్యుతుండును అచలుండును, శాతుండును, చిత్రసేనుండును, భూరియు, శీలకుండును, మాజయుండును, మానవుండును, సింహుండును, ఉత్తరసింహుండును, ఉపశిష్యుండును జయుండును, శౌచుండును, మత్తకుండును, మతంగుండును, చండియు, మహాబలుండును, శ్వేతుండును, నీలవక్త్రుండును, సుబాహుండును, అండాభరణసఖుం

ఁను, కాకపాదుండును, పింగళుండును, సమాయుండును, మాధుండును, నికుం భుండును, కుంభశీకుండును, పాలకుండును, విశిఖుండును, శతశాలుత్రును, హాయగ్రీవుండును, అయుశాతుండును, సహస్రిబాహుండును, అనంతుండును, వాముండును, మంగళకేశుండును, సోముండును, వజ్రిమాలియు, చండుండును, అజముఖుండును, శరభుండును, కర్దుండును, ఆఢకుండును, కబంధుండును, మేఘుండును, విజయుండును, విద్యుమ్ముండును, శాలికుండును, దండుండును, వ్యాఘ్రిండును, కాలపాశుండును, నిష్ఠురుండును, దశముఖుండును, కుముదుం డును, భానుండును, ధనంజయుండును, వృషభరూపకుండును, శుచిముఖుండును అనలకేశుండును, సువక్త్రిండును, మత్తుండును, ఉన్మత్తుండును, నందియు, మనోభ వుండును, వాయువేగుండును, సహస్రిభాక్షుండును, భానుకంపుండును, పతం గుండును, శుష్ణుండును, అనీకుండును, అసితుండును, సునాదుండును, సుమాలియు, మాలియు, అత్రియు, అసురకాలుండును, హరికేశుండును, జ్వాలాకేశుండును, వీరంద అష్టోత్తరశతసంఖ్యం బరగుదురు. 208

ఉ॥ అంత మురారిముఖ్యదివిజాళి నవాధికలక్షవీరు ల
త్యంతము షణ్మహాస్త్రులును ♦ దండ భజింప నుతుల్ ఘటింపుచున్
వింతఁ జెలంగు భాసురన♦వీనమణీమయ భద్రపీఠిపై
సంతస మొప్పనుండె గిరి♦జాప్రియసూనుఁడు వైభవోన్నతిన్. 209

ఉ॥ నారదమాని యంత కద♦నప్రియుఁ డాటను వేగ వచ్చి యా
శూరునిఁ గాంచి నీగురువు ♦ శుక్రిఁడు మత్సఖుఁ డెన్నఁ గాన నీ
కారయ సేమముం గలుగ ♦ నాప్తతమం బగు నొండుమాట నీ
తో రహిఁ జెల్వవచ్చితిని ♦ దోయధిదాటి పరాక్రిమోన్నతిన్. 210

తే॥గీ॥ శంభుసూనుఁడు నీతోడ♦సమరమునకు, వచ్చె నతనికి భయపడ♦వలదుమదిని
సంగరమొనర్పనీకును♦జయముఁగలుఁగఁ, దపమొనర్చెదననివేల్పు♦తపసిచనియె.

క॥ శూరుఁడు తదీయవచనము, సారెకు విని యలిగి నాకు ♦ సమరమొనర్పఁ
భారంబొకొ యని చొచ్చెను, ఘోరాఘోరులనుజూచి ♦ గొబ్బున మీరల్. 212

చ॥ జలనిధిఁ దోడితెం డనినఁ ♦ జయ్యన వారలుఁ బోయి వాని ను
జ్జ్వలగతిఁ దోడితేర నట ♦ వారిధిఁ గన్గొని శూరుఁ డిట్లనుం
దలఁపక యస్మదాజ్ఞ సు♦పథంబున నర్భకుభూతసైన్య మి
వ్వల విడువంగ వచ్చునె ల♦వంబు వివేకము లేక నీమదిన్. 213

వ॥ అనిన సముద్రిండు శూరపద్మున కిట్లనియె. 214

క॥ ఏలా నాపైఁగోపము, బాలుని వారించునట్టి ♦ పటిమయ నాకుం
జాలునె? యతఁడు సురేశుఁడు, తూలితి తద్భూతసైన్య♦ధుతధూళితతిన్. 215

గీ॥ అనుడు వనరాశివచనంబు ♦ లాలకించి, యరిగె షణ్ముఖుమీఁదన♦య్యసురమాళి
యింతలో దూత లఖలవృ♦త్తాంత మరసి, వేగఁజనుదెంచి పలికిరి♦విబరముగను.

మ॥ దనుజాధీశ్వర! బాహుశౌర్య మిరవొం♦దఁ ఖ్యాతిఁ జూపట్ట యం
బునిధిం దాటి సమస్తభూతతితోఁ ♦ బొల్పొంద నక్కాంచభే
దనుఁ జేతెంచి పురాంతికంబున విచి♦త్రం బొప్ప భాస్వత్పురం
బును నిర్మించి హరీంద్రముఖ్యదివిష♦త్పుంజంబు సేవింపఁగన్. 217

—* శూరుఁడు భానుకోపు నని కనుపుట *—

వ॥ సకలవిభవంబులం జెలంగుచు సీతోడ యుద్ధంబునకు సన్నద్ధుండై యున్నవాఁ డని
విన్నవించిన వారలవచనంబులువిని వీరభాసునివలన దగ్ధంబైనలంకాపురంబును
గనుంగొనుచు, శూరపద్మాసుఁ రోషభీషణాకారుండై కనుగవ కెంపుసొంపార
నాక్షణంబ నిజాత్మజుండగు భానుకోపుఁదోడితెమ్మని దూతలం బనిచిన వారలరిగి
తదవృత్తాంతంబు నతనికెఱిఁగించిన, 218

క॥ బలము లసంఖ్యంబులు తను,గొలువగ రథమెక్కి భాను ♦ కోపుఁడు శౌర్యో
జ్జ్వలతన్ శీఘ్రిమ శూరుని,నిలయద్వారంబునందు ♦ నిలిపి రథంబున్. 219

వ॥ ఆస్థానంబున రత్నసింహాసనాసీనుండైన శూరపద్మునిసన్నిధికిం జని నమస్కా
రంబుఁ జేసి చెంత నిలిచిన, 220

క॥ శూరుండు సుతునిఁ గనుఁగొని, వారక వృత్తాంతమెల్ల ♦ వచియింప మహో
దారుఁ డలభానుకోపుఁడు, సారెకునాలించి దనుజ♦చంద్రున కనియెన్. 221

క॥ జనక! చని యాక్షణంబున, ఘనసాహసమొప్ప భూత ♦ గణముల నెల్లం
దనుమాడి కలనఁ బాలునిఁ,గొనితెత్తు న్నీదుకడకుఁ ♦ గుతుకం బెసఁగన్. 222

వ॥ అనిన తనూజనివచనంబులు విని సంతుష్టహృదయుండై రణంబున కతనిం బనిచె
ని సూతుండుచెప్పిన విని శౌనకాదులు కుతూహలభరితులై తరువాతివృత్తాం
తం బెట్లయ్యె నని యడుగుటయు, 223

ఉ॥ రాజతశైలధామ! సుర♦రాజముఖామరపూజ్య! యామినీ
రాజకళావతంస! నగ♦రాజసుతాపరిరంభలోల! గో
రాజవరాధిరూఢ! ఫణి♦రాజసముజ్జ్వలభూష! వాహినీ
రాజలసన్నిషంగ! రతి♦రాజవిభంజన! భక్తరంజనా! 224

క॥ సవనాశసమృత్తామర, సవనాంచచ్చంచరీక ♦ సర్వేశ హరా
సవనాశనకృతినాట్య, తనవనానాదురితదూర♦సకలాధారా! 225

పంచ॥ ధరాధరాత్మజామనోజ్ఞ ♦ ధామ! ధామసన్నిధా!
సురాసురార్చితాంఘ్రిపద్మ♦సోమ! సోమశేఖరా!

చరాచరాదివిశ్వైకసార ! సారసాస్త్రసం
హారా! హరా త్రియాశిఖావిహార హారనిర్మలా! 226

గద్యః

ఇది శ్రీమదిందుధరసుందరపాదారవిందార్పితహృచ్ఛుతపతి సకలసుకవి
జనానుగ్రహపాత్ర సుగుణస్తోత్రపవిత్రచరిత్ర కాశ్యపగోత్ర కోడూరి
యెల్లనామార్యపౌత్ర శంకరామాత్యలక్ష్మ్యంబికాతనయ
వినయనిధేయ బాలసరస్వతీనామాంక వేంకటాచల
కవిప్రణీతంబైన శ్రీస్కాందమహాపురాణాంతర్గత
శంకరసంహితయందలి శివరహస్య
ఖండంబున నీరమహేంద్ర
కాండంబునందు సర్వంబు
నేకాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ

శ్రీ స్కాం ద మ హా పు రా ణా ం తి ర్గ త

శివరహస్యఖండము.

యు ద్ధ కా ం డ ము.



ప్రథమాశ్వాసము.

గౌరీప్రియ! భక్తా
లీ గోదుగ్ధిమ ! భైరకూరి ♦ లింగాత్మజము
శ్వాగలున్నపవాంఛాప్రద,
శ్రీగళ! కరుణాంతరంగ! ♦ శ్రీశివలింగా! 1

వ॥ అవధరింపుము సోమహ్వర్ణతనయుం డగు సూతుండు శౌనకాదిమహామునుల కిట్లనియె. 2

—* భానుకోపుఁడు యుద్ధసన్నద్ధుఁడగుట *—

సీ॥ భానుకోపుఁడు తండ్రిపనుపున శీఘ్రంబ, యాత్మగృహంబున ♦ కరుగుదెంచి
వజ్రనిష్ఠురమైన ♦ వర్మంబు మ్రోఁదాల్చి, మణికిరీటముఁ బెట్టి ♦ మస్తకమున
వివిధభూషణములు ♦ వేఁడుక ధరియించి, పీరపట్టంబును ♦ వెలయఁ గట్టి
మండలాగ్రము భుజా♦మండలిఁ గీలించి, చాపతూణీరముల్ ♦ సంగ్రహించి
యంగుళీత్రాణ మలర గో♦ధాజినంబు, చెలువుమీరంగ మణిబంధ ♦ సీమఁ గట్టి
మోహనాస్త్రంబులద్భుత♦బులుగ మెరయ, భీకరాకారుఁడగుచును♦ వెంపుమీర.

వ॥ మఱియుఁ దప్తజాంబూనదభాసమాన పీతాంబరధరుండును, ద్రోణపర్వసూన మాలికాప్రభావిభాసురకంఠుండును, కటితటీఘటితకరవాలుండును, నసేకశస్త్రా స్త్రసృధరితరథకోటిసమన్వితుండును నగుచు చానవేంద్రసూనుండు త్రిలోక్ష హాసగితురంగసంయుతంబును, మహోన్నతంబును నగు రథం బధిరోహించి దుముకు గెలఁకుల జామరథతిపాణులును, తాంబూలపేటికాధారులును, కరజాలఘటక ధరులును స్వాదూదకపరిపూరితభృంగారధరకింకరులును, కశానూచికాహస్త హస్తులును పరివేష్టించికొలువ నిట్లు భూరాత్మజుండు పురంబు వెడలెఁ; బలని

వెంట విజయుండును, దుర్జయుండును, నలుండును, సైన్యుండును, మాయుండును, ముసలియు, గంటకుండును, ఖరమూర్ఖులును, దశముఖుండును, మునలాభుండును, మహాబలియుఁ, బిచండుండును, జండుండును, భీమముఖుండును, మహిషుండును, నుగ్రబాహుండును, విష్ణుసేనుండును, విజయసేనుండును, నసుర సేనుండును, సోమకుండును, మధూచ్ఛిష్టుండును, శశిభిత్తుండును, శితియును, శూన్యకేతుండును, సూచీవక్త్రుండును, విమోకుండును ననుపేరులంగల సేనాధిపతులును, నియుతసంఖ్యాకవాహినులును నన్నియ రథగజాశ్వంబులును, శీఘ్రంబ నిర్గమించునపుడు. 4

సీ॥ పటహడిండిమభేరి ♦ చటులనిర్ఘోషముల్, తురగహేషారవ ♦ స్ఫురణములును
గంధేభసందోహ ♦ ఘనబృంహితంబులు, రథచక్రనిష్ఠురా♦రావములును
గజహయకంధరా ♦ ఘంటానినాదముల్, ఘనతరసైనికా ♦ క్రందనములు
సంవర్తసమయాబ్ధి ♦ జనిత ఘోషములట్లు, భూనభోంతరముల ♦ భోరుకొనియె
సైన్యపదధూతబహురజ♦స్సంఘమెల్ల, నబ్జబాంధవమండల ♦ మాపరించె
వందిమాగధసంస్తుతి♦ధ్వనులు మించె, వాహినీభారమునను ను♦ర్వర చలించె. 5

వ॥ ఆసమయంబున. 6

క॥ ఊర్జితబాహుపరాక్రమ, నిర్జితభానుఁ డగు దైత్య♦నిర్గమనంబున్
నిర్జరమాని యెఱింగి గు, ణార్ణవనిధి గుహునికడకు ♦ నరుదెంచె వెసన్. 7

క॥ చనుదెంచి శైలకన్యా, తనుసంభవుచరణములకుఁ ♦ దద్దయు నతుఁడై
వినుతి నొనర్చుచు సిట్లను, ఘనతర సంగ్రామకౌతు ♦ కంబు దలిర్పన్. 8

ఉ॥ స్వామి! నావిన్నపమువిన♦నలయునిపుడు, కరుణతోడనుయుష్మదా♦గమనమెఱిగి
శూరపద్మ్నుండుదనసుతుఁ♦బోరికనిచె, బాల్యజితభాస్క్ర♦రాటోపు♦భానుకోపు.

ఉ॥ సైన్యములతోడఁ జనుదెంచె♦సత్వరమున, కదనభూస్థలి సమోహ♦కారకుండు
భటుపరాక్రమధుర్యుండు భానుకోపు, డతఁడుసామాన్యుడనియెంచ♦నగు నెమదిని.

వ॥ పూర్వకాలంబున హరి, బ్రహ్మ, యమ, వరుణుల గదనంబున మదం బణంచి బ్రహ్మవిష్ణుల బ్రహ్మాస్త్రచక్రంబులు దక్కఁ బ్రిచేతసుపాశంబును, దండధరు దండంబును, బలాత్కారంబునఁ గొనియె. అట్లురాత్మ్ర వధించుటకు నీ పసమర్థుండ వగుదు వనిన నారదువచనంబులు విని మహామహుండైనగుహుండు ముండస్మిత వదనారవిందుండై యిట్లనియె. 11

క॥ శరభముతోడ మృగేంద్రము, కరికేసరితోడ, జంబు♦కము బెబ్బులితోఁ
గర మెదిరించిన చాడ్పున, చరమున నాతోడ వీడు ♦ దొడరుట యెల్లన్. 12

క॥ అని పలికి చెంగట మహా, ఘనబలుఁడగు వీరబాహుఁ ♦ గని యిట్లనియెన్
జని వేగ నీవు దుర్మదు, మనుజాశను భోరిలోన ♦ మద ముడుపనగున్. 13

వ॥ మఱియు వీను మష్టాధికలక్షవీరులును, సహస్రవాహినులగు బలంబులతోడ నద్దురాత్ముని పురంబు నిరోధించి, సాలంబు నిర్మూలంబుసేసి, తత్సైన్యంబుల నుక్కణఁగించి మహాజిత్వరుండవై సత్వరంబున మత్సముఖంబున కరుదేరవలయు; ననవుడు విని వీరబాహుండు మహాప్రసాదంబని యతని యనుజ్ఞఁ బడసి, 14

—* వీరబాహుఁడు యుద్ధమునకు వెడలుట *—

సీ॥ వీరలక్షణము లు ♦ ద్వేలమై కనుపట్ట, రత్నకోటీరంబు ♦ రాజిలంగ
కంఠంబునందు ము♦క్తాహారము లెసంగ, శ్రవణకుండలదీప్తి ♦ రహిఁ దలిర్ప
కాంచనసూత్రంబు ♦ కటితటి మెరయంగఁ,గంకణాంగదములు ♦ గరిమదనర
పద్మరాగప్రభా ♦ భాసమానోర్మిక, లంగుళీదళముల ♦ రంగుమీర
దండధరుఁ డొగి దండంబుఁ♦దాల్చినటుల,ఘనభుజామండలంబున♦ గదవెలుఁగఁ
బురహరుండు పినాకంబు ♦ బూనినట్లు, చండకోదండ మలర ను♦ద్దండ పటిమ.

వ॥ మఱియు శరపూరితతూణీరబద్ధపార్శ్వుండును, కరవాలతోమరాద్యాయుధ భాసమానుండును, మేరుమందరకైలాసమహోన్నతరథారూఢుండును, శంఖ కాహళ నిస్సాణపటహరవాన్వితుండును, వీద్యమానలసచ్చామరపరిశోభితుం డును, నభ్రంకషవైజయంతీపతాకాభిరాముండును, పూర్ణిమాసుధాకర విమల ముక్తాతపత్రుండును, వీణావేణుమృదంగధరపరీవృతపార్శ్వుండును, వందిమాగధ జేగీయమాన నిజశౌర్యాదార్యాదిగుణవిచక్షణుండును నగుచు యుద్ధసన్న ద్ధుండై వెడలె, నయ్యవసరంబున మహావీరులగు సేనాధిపతులు రథారూఢులై తమతమ సేనలతోడ నతనివెంబడి చనిరి. మఱియు భూతసంఘంబులు సహస్ర వాహినులతోడఁ జనియె నిట్లు చనునెడ ద్వైన్యపదఘట్టనోద్ధూతపరాగనిచ యంబులు సేనానిసమరాగమనంబు నుడువుటకుఁ బరతెంచుటంబలె బలంబు లావరింపకయమున్న దనుజపురంబుగప్పె నంత. 16

చ॥ అలఘుతరాట్టహాసము ♦దగర్జితరార్భటు లుగ్రహుంకృతుల్
వెలయఁగ ధావనంబు లతి ♦ వేగముగా నితరేతరంబు వీ
రులు గడుమండలాకృతుల ♦ రూఢిఁజెలంగుచుఁ బోయి కొంద ఱు
జ్జ్వలగతి దైత్యరాట్పురము♦వాకిలిఁ గమ్మరి దొమ్మి మీరగన్. 17

ఆ॥ వారికన్న మున్ను ♦ వడి భానుకోపుండు, శంభుసుతుని శూరు♦సముఖమునకుఁ
బట్టి తెత్తుననుచు ♦ బ్రతినఁ బన్ని పురంబు వెడలి చనియె సైన్య♦వితతితోడ.

వ॥ అంత నయ్యసురసైన్యంబులు భూతసైన్యంబులంగనియు, పరకుఁగొనక కిలకి లార్భటుల నొనర్చిన విని భూతగణంబులును సింహనాదంబులు సెలంగ దైత్య పంక్తుంబులపైఁ గదిసిన. 19

—* అసురసైన్య భూత సైన్యముల యుద్ధము *—

సీ॥ తనుజవీరు లపుడు ♦ దారుణాకారులై, యధికరోషవశత ♦ నంపగములు
నిష్ఠురంబులైన ♦ నిఖలాయుధంబులు, బరపి రఘుసు భూత♦బలముమీఁద. 20

వ॥ ఇట్లు పరపిన వార లసూనాయుధభూతంబుల భూతంబులకరంబులు ఖండితంబు లయ్యుఁ బదంబులుఁ దెగియుఁ గాయంబులు విచ్ఛిన్నంబులయ్యు నట్లు బహు విధంబుల బడలువడి మూర్ఛఁజెంది రంత, 21

కం॥ కర మలిగి మగుడి భూతము, లురువడి నార్చుచును దైత్య ♦ నొగి దైత్యునిచే,
మరిచే మరి, ద్విరదముచే, ద్విరదము, రథమున రథంబు♦వెసఁ దునుమాడఁ.

వ॥ ఇవ్విధంబున భూతగణంబులచే నసురసైన్యంబులు హతంబగుటఁ గనుంగొని భానుకోపుని సేనావిభుఁడు నలుం డనువాఁడు సత్వరంబుగా భూతసైన్యంబుల మీఁద రథంబుఁబరపికోదండంబునఁ గొనయంబెక్కిడి నిశితశరపరంపరలఁగురిసె.

సీ॥ తచ్ఛరాహతి భూతజా♦తంబులోనఁ, గొంద ఱుర్విని మూర్ఛనుఁ ♦ జెంది పడిరి
కొంద ఱరిగిరి వేగ ది♦క్కోణములకు, నదియుఁ గన్గొని పటురోష♦మొదవమదిని.

శా॥ సింహాస్యుం డను భూతనాథుఁడు సము♦జ్జృంభత్ప్రతాపంబునన్
సింహంబట్లు చెలంగుచున్ బటుగదా♦జేబూని రథ్యంబులన్
సంహారం బొనరించె దండధరు నో♦జన్ బోరి యాదైత్యుఁడున్
సంహారోగ్రుఁడువోలె నగ్గన శిఖ♦జ్వాలావళుల్ గ్రక్కుచున్. 25

కం॥ నీరణంబున నెదిరి య, నూనపరాక్రమము మీర ♦ నురుమాడి జయం
బేనుం గొనియెద నట్లల, గానియెడలఁ గేలఁ గార్ముకము బట్టుదునే? 26

వ॥ అని ప్రతినఁ బన్ని శరములు వర్షించిన, 27

కం॥ అంతట సింహముఖుండు దు,రంతతదీయాస్త్రసమితి ♦ కభిముఖుఁడై య
త్యంత మతనియరదము దు,ర్దాంతపటిమ నెక్కి దునిమెఁ ♦ దచ్చాపంబున్. 28

సీ॥ దనుజుఁ డార్చుచు మగుడి నుద్దండలీల, వజ్రనిష్ఠురమగు సింహ♦వదను మేను
దండతాడిత మొనరించె ♦ ఖండనమునఁ, బ్రకటతరసాహసోద్దండ♦పటిమ దనర.

వ॥ అంత సింహముఖుం డలిగి యన్నలునివహ్నిస్ఫులిం బతినిష్ఠురబాణములగు ముష్టిప్రహా రంబుల నొప్పించి పదంబుల నవలీలఁ గేలంగొని జిఱజిఱాద్రిప్పి నేలంజిదిపి మూరుపర్యంతలఁ జేసె నయ్యవసరంబున. 30

—* సింహాస్య చండుల యుద్ధము *—

కం॥ చండుఁ డరుదెంచి కుదిసెను, కాండసహస్రములు సింహు♦కాయమునను సిం
హుండును మృతుఁడో యన్నలు, దండముఁగొని చండునడచె ♦ దర్పమణంగన్.

వ॥ అంతఁ జండుండును దండధరుండునుంబోలె నిజభుజాదండంబున దండంబుఁద్రిప్పి సింహాస్యు నడచె; నిట్లన్యోన్యదండతాడితు లగుచు నిర్వురు మూర్ఛాక్రాంతులై ధరాస్థలిం బడుటంగనుంగొని రోషభీషణులగుచు రౌద్రంబున నీలమాయు లిర్వురు దలపడి రయ్యవసరంబున. 32

క॥ నీలుం డుద్ధతి దండముఁ, గేలంగొని మాయుమీఁదఁ ♦ గినుకను వైవఁ
దూలుచు బలంబు మాయుఁడు, నేలంబడి మూర్ఛనొంది♦నిమిషార్ధమునన్. 33

వ॥ అంత మూర్ఛఁదెలిసి కోపోద్దీపితుండై మాయుండు మహాబలుండగు నీలు మీఁద శూలంబు వైచిన నతండు గొంతతడవు మూర్ఛాక్రాంతుఁడై యంతలోన దెప్పిఱిల్లి కోపోద్దీపితుండై యారాక్షసువక్షస్థలంబు కరతలంబులం బెట్టడచి కట్టలుక వానింబట్టి పెడకేలు గట్టి నిష్ఠురదంతఁబుల నతనిగళఁబుఁగఱచి తత్క్షుధి రంబులఁ గ్రోలి విగతజీవుని జేసె నంత. 34

క॥ పూర్వము మూర్ఛగతుఁడై, యుర్విఁబడిన చండ సింహు ♦ లురుతరసంజ్ఞన్
బర్వి ధృతదండు లగుచున్, గిరోన్నతి మెరయు మగుడఁ ♦ గదనోత్సుకులై. 35

వ॥ ఇట్లొండొరు లుద్దండత దండంబులుఁ ద్రిప్పుచుఁ బాదంబుఁ జూపిశిరంబును, శిరం బుఁజూపిపాదంబును, నొప్పించుచు, దప్పింపుచుఁ, జలంబు, బలంబు, నేర్పు, నోర్పు, ధైర్యంబు, శౌర్యంబు మెఱయఁ బోరుచు, 36

గీ॥ భూతగణపతిసింహుండు ♦ భూరిపటిమ, దండ మొగిత్రిప్పి వేసె ను♦ద్దండలీల,
తోడనెతదీయదండంబు ♦మునిమి వైచె, దనుజుఁడునిరాయుధుండయ్యు♦ ధైర్యమహిమ. 37

వ॥ మఱియు ధృతదండుండగుచు నతఁ డోడ నిజభుజాబలంబుఁ జూపుచు. 38

క॥ కరమునను సారెసారెకు, నురువడి మర్దించెఁ జండుఁ ♦ డొగి సింహాస్యున్
గర మలుక నతఁడు చండుని, కరము విఖండితముఁజేసె ♦ ఘనదండమునన్. 39

వ॥ ఇట్లఖండితంబైన తత్కరంబు భూరుహమునుండి శాఖయుంబోలె భూతలంబునం బడియె; నవ్విధంబునఁ బడిన నిజకరంబుం గొని వేఱొక్కకరంబునఁ జండుండు ప్రచండంబుగసింహనాదం బొనర్చుచు, సింహాస్యవక్షస్థలంబునం బ్రయోగించిన నమ్మహామహుండు భయంకరంబున వానిపాదంబునం దన్నె;నది గనుఁగొని వియచ్చరులు హర్షోత్కర్షంబునఁ బొదలుచు నిట్లనిరి. 40

గీ॥ సింహ! దానవకుంజర♦శ్రేణిలోన, బహుబలాధికుఁ డితఁడు దో♦ర్బల మెసంగ
నిద్దురాత్ముని బడిమార్పు ♦ మిమ్మణంప, యనెడు దివిజులవాక్యంబు♦ లాలకించి.

వ॥ అతులభుజారంభుండగు సింహుండు మాతంగంబుపై కురుకు సింగంబు లెఱుంగునఁ, బన్నగంబు నొడయు వైనతేయువిధంబున, వృషభంబుపై లంఘించు శార్దూ

లంబు చాడ్పున, నద్దనుజుపైఁ గవిసి వానికపోలంబుఁ బగుల నడచి విగతప్రాణుం
జేసి నయ్యెడ. 42

తే॥ విగతచైతన్యుఁడైనట్టి ♦ విమతుప్రాణ, పవనములుఁగొనిపోవఁగా♦భయము బొంది
యమభటులు సింహనడిగి త♦దాజ్ఞవడసి, యంతఁజేర్చిరి నిజనగ♦రాంతికంబు. 43

వ॥ ఇట్లు చండుండు దండధరాలయంబునకుం జనుటనెఱింగి యజముఖుండను దాన
వుండు వికృతముఖుండగుచు నెదిర్చి సింహాస్యుని నిలు నిలు మని గర్జింపుచుఁ
దారసిల్లిన వానిం గని మహాబలుండగు మధుండను భూతసేనాపతి, యెదిరించె,
నాసమయంబున, 44

—* మధ్వజముఖులయుద్ధము *—

క॥ అజముఖుఁడు వానిమీఁదను, నిజభుజశౌర్యంబు మెరయ ♦ నిష్ఠురబాణ
వ్రజముం గురియ మధుఁడు మద,గజమట్లల దచ్ఛరాళి ♦ గణియింప కొగిన్. 45

వ॥ నికటస్థితం బగు నొక్కవటంబుఁ బెకలించుకొని ధరాతలం బద్రువ సింహనాదం
బొనర్చుచు గిరికి నెగురు సింహకిశోరంబు చందంబున నజముఖునిరథంబుపైకి
లంఘించిన, 46

గీ॥ అమ్మహాధ్వని విని గుండెలవిసి భీతి, దైత్యుఁడయ్యెడఁ దనచేతి♦ ధనువు విడిచి
వేఱుమానాంగుఁడగుచును♦వికలుఁడయ్యె, వానిఁగన్గొనిమధుఁడొక్క♦వాక్యమనియె.

క॥ నీవొకశూరుఁడవే యో హో, వెరచెద వాజిలోన ♦ నుండకుమింకన్.
వేవే చను మని పలికి మ,హోటవమటువైచి విడిచె ♦ నతనిరథంబున్. 48

వ॥ ఇట్లుల్లసంబులాడి మధుం డజముఖునిరథంబు వోవిడచిన నతఁడు శిబిరంబునకుం
జనక శోకాకులుండై, 49

క॥ దురమున గవిసిన పగతుం, బరిమార్పఁగఁజాలనైతి ♦ మద్బాహుబల
స్ఫురణం బేటికి? నీగతి, ధరఁ బ్రిదుకుటకంటె మేల్గ♦దా నిధనంబున్. 50

వ॥ అని మనంబునం దలపోసి యద్దనుజుండు చలంబు నూలుకొల్పుచు యుద్ధసన్న
ద్ధుండై సింహనాదంబు సేలంగ ననర్గళంబుగా మార్గణంబులు వర్షింపుచు సత్వ
రంబుగా నమ్మధుని వెనుఁదగిలిన. 51

క॥ అతఁ డజముఖుఁగని నవ్వుచు,ధృతిమీరఁగఁ దిరిగి భూరితేజుండై యు
ద్ధతి వారించెను దచ్ఛర,వితతి నిరాయుధుఁజనయ్యు ♦ విస్మయలీలన్. 52

వ॥ మఱియు నవ్విధంబున నయ్యజముఖుం డనేకశరపరంపరలు పుంఖానుపుంఖం
బులుగాఁ బరపినఁ గనలి మధుండు మునువలెఁ దచ్ఛరంబులు వారించి, తదీ
థంబు కేలంగొని దనుజసహితంబుగాఁ ద్రిప్పి సముద్రంబునం బడవైచిన, నయ్య

సుర నడుమ నమ్మహీతలంబునంబడియు ధృతిసెడక లేచి రోషంబున మధుని వక్షస్థలంబున ముష్టిఘాతంబుఁ గావించె; నంత, 53

క॥ పరిఘోజ్జ్వల మగు భుజమున, నురుతేజుఁడు మధుఁడు దనుజనురువడి నడచెఁ
సురనాథుఁడు వజ్రిహతి, ధరణిధరముఁబోలె భూరితరకోపమునన్. 54

వ॥ మఱియు నయ్యిరువురు భుజశౌర్యంబు లవార్యంబులై మెరయఁ గేశాకేశియు, బాహాబాహియు, మొదలైనసమరంబులఁబోరుచు,మల్లులంబోలె భూతలంబునం బడుచు, లేచుచు, బహుప్రకారంబులఁ దమతమవిక్రమంబులఁ జూపి; రంత. 55

క॥ ఘనబలుఁడు మధుఁడు కపటం, బున ధారుణిఁ బడి నిజాంకమున నిడి దైత్యున్
ఘనమండలపర్యంతము, దనపదమునఁ జిమ్మె నద్భుతంబుఁ దలిర్పన్. 56

వ॥ అజముఖుఁడు ధరాతలంబునం బడి దిగ్గనలేచి యమ్మహావీరున కభిముఖుండై సత్వ రంబుగా రౌద్రోద్రేకంబడరం జనుదెంచి యమ్మహావీరుండగు మధుండు లేచునం తలోన నతనియురంబుఁ గరతలంబున జరచి మాయచేత నదృశ్యుఁడగుచు వైష్ణవచక్రంబుఁ బ్రయోగించిన. 57

క॥ అదియు నిరాయుధు మధునిం, గదసంబునఁ జెనక నీతి కాదని వేగన్
గదియుచు నేసిన వానిన్, విదళించెన్ దత్కరంబు విస్మయ మొదవన్. 58

వ॥ ఇవ్విధంబున నిజాయుధంబుచేతఁ గరంబుఁ జెగి యమ్మహాబలుండగు నజముఖుం డు హతుండయ్యె; నంత, 59

గీ॥ అసురసేనాధినాయకులందఁ అలుకఁ, బూడమఁ బెల్లార్చి మధునిపైభూతగణము
పైని శరవృష్టిగురిసి రెంతే నిదాఘ,జలదములఁబోలికను మహాశౌర్యమెసఁగ. 60

వ॥ అయ్యవసరంబున భూతసంఘంబులు భయాకులంబులగుట గనుంగొని మహా యుద్ధుఁడును, నియతవీరాగ్రగణ్యుండును, శాత్రవదండకుండును నగుదండకుం డనువాఁడు నిశితశరజాలంబు లాభీలంబులుగా నిగుడింపుచు, గోపాలుండు గోవ్రజంబులపోలిక నసురబలంబులఁ బారదోలె; నప్పుడు, 61

ఉ॥ వానినిశాతబాణములు వాడిగ నాట దురంబులోపలన్
దానవవీరులందఱు విదారితపాణులు భిన్నపాదు లెం
తేని విశీర్ణవర్మలును నిర్ధనితాంగులు నై మహార్తిచే
బ్రాణములం దొలంగిరి, విపద్దశ గూడునె యెంతవారికిన్? 62

వ॥ మఱియు విగతప్రాణులంబోలె నుస్మీలితనయనులై నేలంబడియుండువారును, మహాంభోనిధిస్వనంబులకైవడి నార్తరవం బొనర్చువారును, కర్ణనాశికాచ్ఛేదం బులవలన దుఃఖించువారును, దరిమిలినివచ్చు నరిబలంబులం గని భయాకుల చిత్తులగుచుఁ బరుగులెత్తువారును, నొక్కొకయెడ రిపుయోధులు గవిసిన భీతిఁ గుదుచుచుఁ జేయునది లేక యూరకనిశ్చేష్టితులై తెరబొమ్మలతెఱంగున నుండు

వారును నై యెల్లెడల దనుజబలంబులు పరాజయంబు నొందిన, 63

క॥ కనియదియు భానుకోపుఁడు, మనకోపముతోడ నవ్వుఁ ♦ గఱచి బలురయం
బునఁ గోదండము సజ్యం, బొనరించి దిశేల్ జలింప ♦ నుగ్గిం డగుచున్. 64

వ॥ ఆత్మగతంబున మదుపేక్షం జేసి యించుక తడవైనకతంబున, 65

—* భానుకోపుని ప్రథమ యుద్ధము *—

సీ॥ ద్విసహస్రవాహినుల్ ♦ వెగటారి రసురులు, ఛిన్నభిన్నాంగులై ♦ చెలువుదక్కి
పాఱిరి కొందఱు ♦ పరికింప దానవుల్, సాహస్రవాహినీ ♦ సంఖ్య లిపుడు,
నిలిచిరి గావున ♦ నే నిబ్బలముతోడ, సంగరం బొనరించి ♦ జయముఁ గాంతు
జయముఁగాంచకయున్న ♦ జగతి శూరున కేను, తనయుఁడగానని ♦ తగఁబ్రతిజ్ఞ
జేసి రణక్షేరవపోషి ♦ భాసిలంగ, జవనసైంధవ బంధుర ♦ స్యందనంబు
సారథినిదోలుమనుచును ♦ జటులతరప, టిమునియోగించెఘనపరా ♦ క్రమముమెరయ.

క॥ ధృతల స్తకముష్టికుఁడై, యతులితగుణరావ మెసఁగ ♦ నన్త్రవితతు లు
న్నతి వర్షించెను భూత,పతితపయిఁ ఘర్మజలద ♦ పటలియుఁబోలెన్.

వ॥ అంత భూతసైన్యంబులు జన్యంబున మహాప్రతాపుని భానుకోపునిపైఁ గవిసి, భూధరంబులును, భూరుహంబులును, మహాశిలలును, అతిఘోరంబులగు నాయుధంబులును నొక్క పెట్టునఁ బట్టిదంబుగ నైచి సింహనాదం బొనర్చిన, నమ్మహామహుం డతినిశితంబులగు నంబకకోటుల నవియన్నియు దూర్ణంబ జూర్ణంబు గావించి. 68

తే॥ కుండలీకృతకోదండ ♦ కాండుఁ డగుచు, భానుకోపుఁడు మఱియును ♦ బహుశరంబు
లాజిగురిసెనుశౌర్యవి ♦ రాజియగుచు, భూతతతిమీఁదఁ బుంఖాను ♦ పుంఖములుగ.

వ॥ అతిరయంబున నభ్రాజాలంబు నీహారంబువిధంబున భాణిపాదాద్యవయవంబుల విదళితంబులుచేసె. 70

తే॥ భుజబలపోషి భానుకో ♦ పుండు మఱియు, నట్టహాసం బొనర్చుచు ♦ నంబకముల
సారె వర్షించె నబ్భూత ♦ సమితిమీఁద, నంబువృష్టి నిదాఘమే ♦ ఘంబుకరణి.71

న॥ అయ్యవసరంబున భిన్నభిన్నాంగంబై రుధిరంబులు దొఱఁగ భూతసైన్యంబు
సైన్యంబు నొంది ఫలాయితంబయ్యె నయ్యెడ. 72

తే॥ భూతచమూపరాజయము ♦ పోరఁ గనుంగొని భూకోపసం
జాతవిలోచనాగ్నిమ ♦ సర్వదిశావళిఁ గాలపునింప వి
ఖ్యాతబలోగ్రుఁ డుగ్రుఁడు భ ♦ యంకరదండముఁ గేలఁ దిప్పుచున్
భీతిల భూతవ్రుల్ నినద ♦ భీషణుఁడై చనుదెంచె నేడ్తెఱన్ 73

వ॥ అసమయంబునఁ దదీయప్రతాపాటోపంబును గనుంగొని దనుజవర్యుం

డవార్యపరాక్రమధుర్యుండై సింహనాదం బొనర్చుచుఁ గోటికోటిసాయకంబు లతనిశరీరంబునం బఱపె; నంత, 74

క॥ దండంబున నుగ్రుఁడు ద,ర్కొండావళి విదళితంబుఁ ♦ గావించె సము
ద్దండత, వెంటనె దనుజుఁడు, దండముఁగొని యుగ్రుమీఁదఁ♦దద్దయు వైచెన్. 75

వ॥ ఉగ్రుండును శౌర్యసమగ్రుండును మహోగ్రుండును నై తదీయదండంబు నిజ దండంబున విదారితంబుఁ గావించి వెండియుఁ దశ్చారథిని తురంగంబుల రథం బును నేలంగూల్చె; నిట్లు దానవధ్వాంతమార్తాండుండును, శౌర్యసముగ్రుండును నగు నుగ్రుచేత రథంబు భగ్నంబగుటయు నీడంబోక దానవేంద్రుండు మహో జ్వలం బగు వేఱొక్కరథం బెక్కి రణోత్సుకుండై, 76

ఆ॥ నిశితబాణపరంపర ♦ నించి యతని,చేతిదండంబు దళితంబుఁ ♦ జేసి మఱియు
తీక్ష్ణనారాచచయముఁ ద♦ద్దేహమందు,మిగుల నాటించె వికర్తనోగ్రుఁ మలర.

ఆ॥ ఉగ్రుఁ డయ్యంబకముల మ♦హోగ్రపటిమఁ,గేలవిదళించియటమీఁద♦లీలనెదిరి
భానుకోపునిరథముతో♦భానుబింబ, మంట వడిఁజిమ్మినమ్మయి♦నాహవమున. 78

వ॥ అయ్యవసరంబున రథంబుతో నెగసివచ్చు భానుకోపుం గని భానుండు భయ విహ్వలుం డగుచు, నిజాపరాధం బేమొకో యని చింతాకులస్వాంతుండయినంత లోన నద్దనుజుండు రథంబు భగ్నంబుగా నేలంబడి లేచి యతిరయంబున, 79

ఆ॥ ఉగ్రునురముఁబొడిచి♦యుగ్రతమెఱయంగ, నంఘ్రియుగముఁబట్టి♦యంబరమున
జవమెసఁగఁజిమ్మె♦సత్యలోకముదాఁక, భానుకోపుఁ డతుల♦బాహుబటిమ. 80

వ॥ అంత నయ్యుగ్రుం డూర్ధ్వలోకంబునుండి సుకృతక్షయంబువలన సుకృతియుం బోలె ధరాతలంబునం బర్వతంబు కరణిఁ బడునంత నభ్భానుకోపుండు బ్రహ్మ దత్తం బగుశక్తిం బ్రయోగించిన దానిచేత నుగ్రుండు బాధితుండై మూర్ఛిల్లి పడియె. 81

క॥ ఉగ్రుఁడు భువి పడుటం గని, యుగ్రబలుండైన దండి ♦ యుర్వీధర మ
త్యుగ్రహమునఁ గొని దానవు, పగ్రహమున నేసి యార్చె ♦ వికర్తనలీల. 82

వ॥ అంత భానుకోపుండు కోపోద్దీపితుండై యఖర్వం బగు న ప్పర్వతంబు సహస్ర సాయకంబుల నూరువయ్యలుగా ఖండించిన, 83

సీ॥ వెండియు దండి పఁ♦చండరోషంబునఁ, జయ్యనఁ జూతవృ♦క్షంబు వెఱికి
స్యందనస్థితుఁడైన ♦ సారథి మర్దింప, జనియె వాఁడు కృ♦తాంత♦సదనమునకు
భానుకోపుం డంత♦బటురోషమునఁ దీవ్ర,శరములు పదివేలు ♦ గురిసి మేఘ
గర్జన లలరంగఁ ♦ గడు దండినుదుటను , దచ్ఛరాహతి వాలె ♦ ధరణి పతఁడు
దత్పతనఁ మాజివీక్షించి ♦ తగఁబినాకి, నెట్టన నెదిర్చి తోడఁదోడ♦దట్టుకొనుచు
గరములనుబట్టి గమకించి ♦ గదియువేళ, భానుకోపుంబరోపించి♦బాహుబటిమ.

వ॥ నిశితవిశిఖసహస్రంబులు పినాకి యురఁబుపయిం బరపిన నవియు నతని వక్ష స్థ్సలంబు గాడి సనియె; నంత, 85

గీ॥ వసుధపై వ్రాలె నాతఁడు ♦ వజ్రిచేతఁ,గూలునగమట్లు నయ్యెడ ♦ గుంపుఁ గూడి
భూతగణములు విక్రమ♦స్ఫూర్తిమెఱయ, భూధరంబులు భూజముల్ ♦బూని వడిని.

చ॥ కురిసిరి భానుకోపుపయి ♦ ఘోరతరంబుగ సింహనాదముల్
శరనిధిఘోషమట్లడర ♦ సంగరధారుణి నంత దైత్యుఁడు
దుర్ధరగతి వానినన్నిటినిఁ ♦ దోడనె భూరిశరాళిఁ ద్రుంచె భీ
కరపటుసాహసస్ఫురణఁ ♦ గర్ణుని వేల్పులు బిచ్చలింపఁగన్. 87

వ॥ మఱియు నమ్మహాబలుండు నిశితమార్గణంబుల ననగ్గళంబుగాఁ బరపినఁదచ్ఛరాహతులకు నిలువంజాలక భూతగణంబులు పలాయితంబులయ్యె; నదియుం గనుంగొని సుకుమారాంగులును, సర్వాభరణభూషితులును, సర్వలక్షణసంపన్నులును, ధనుర్విద్యావిశారదులును నగు నఖండరుద్రదండార్క-నిరంజనకపాలకాండలో చనులాదిగాఁ గల లక్షవీరులు పంక్తిగా రథంబులపై నాలీఢచరణు లగుచు విజృంభించి కార్ముకంబు లెక్కుపెట్టి గుణధ్వనులఁ గావింపుచు నట్టహాసంబు సేయంగ నొక్కపెట్టున దానవేంద్రుమీఁద శరవర్షంబులు వర్షించి; రప్పు డబ్బాణంబుల నతండుఁ గొన్నింటిని నిజశరంబులం ద్రుంచుమాడ్చఁ; గొన్ని వాడిములుకులయ్యసురగాత్రంబు గాడి సనియె. 88

గీ॥ మఱియుననురుండురోషంబు♦మదిఁజనింప,శరసహస్రకోటులుమహా♦శౌర్యమొప్ప
వానినందఱఁ గుఱిఁజేసి ♦ వైచె వీర,వరులు నేడుమారులు భుజా♦వైభవమున. 89

వ॥ మఱియు వారికంటె నధికంబులైన శరంబులఁ దొడిగి ప్రయోగించి వానిన న్నిటిని గ్రమ్మఱ నంతికంబుఁ జేర్చి; రంత నవార్యశౌర్యుం డగు నద్దైత్యవర్యుం డనేకకోటిసంఖ్యాకంబులైన సాయకంబులఁ బఱపి యప్వీరుల శరాసనంబులఁ దునియలుఁ గావించె; నంత, 90

కం॥ వీరులు చాపాంతరముల, దారుణవిశిఖములఁ గూర్చి ♦ దైత్యునిమీఁదఁ
వారకఁ గురిసిరి తిచ్చర,వారము వారించుకొనుచు ♦ వరశౌర్యమునన్. 91

వ॥ ఇట్లు కురిసి సహస్రశరంబులఁ దదగ్రభంబును, నన్నిబాణంబుల సారథిని, నూఱు వాడితూపులఁ దురంగంబుల, నసేకశీలీముఖంబుల ధ్వజంబుల నేలం గలిపిన,

గీ॥ భానుకోపుండు కోపంబు ♦ భాసిలంగ, వేగ వేఱొక్క రథమెక్కి ♦ వివిధమార్గ
ణము లనేకసహస్రముల్ ♦ నాటనేసె,వీరబృందంబుమీఁదను ♦ విజయమెసఁగ.

వ॥ అప్పు డయ్యశ్వపీరులును గంటకితాంగులునుంబోలె బాణావృతసర్వాంగులునై విగతోచ్ఛ్వాసులును, విగళద్రుధిరప్రవాహులును నగుచు బఱచి; రంత, 94

గీ॥ వీరసింహుండు వారలవిధ మెఱింగి, సమరకోలాహలస్ఫూర్తి ♦ సంఘట్టిల్ల
నస్త్రవితతులఁ గురియుచు ♦ నరుగుదెంచె,నతులసంగ్రామభీమసాహసమెసంగ.

క॥ అతని శిలీముఖవితతుల, నతిరయమునఁ ద్రుంచివైచె ♦ నాహవముఁదగ
ధృతిశాలి భానుకోపుఁడు, శతకోటిసహస్రవిశిఖసంఘముల వెసన్. 96

వ॥ మఱియుఁ గోపంబు గదుర నద్దనుజుండు దంభోళిసదృశంబు లగు శరంబులఁ
బఱపిన, 97

గీ॥ వీరసింహుండువికర్ణోద్వేలుఁడగుచు, నవియునన్నియుఁ దునిమి సహస్రవిశిఖ
ములనుమఱిపూనిపటుశౌర్యకలనమెఱయ,ఁదనుజునురముననిగుడించె♦ దారుణముగ.

వ॥ ఇట్లు భానుకోపుండు తదీయసాయకంబుల జర్జరితాంగుఁడై రుధిరంబునొఱుఁగ
నించుకసేపు కొల్లంబోయినమనంబునఁ గోపంబు దీపింప సకలశత్రుసంహార
కం బగు నారాయణాస్త్రంబు నారింబోసి సమంతర్కిరంబుగాఁ బ్రయోగించిన
నదియు ననేకరూపంబుల సకలభువనభయంకరంబై, సముజ్జ్వలప్రభాభాసితదశది
శాంతరాళంబై సముద్రఘోషఘూర్ణితరోదసీకుహరంబై చనుదెంచునవసరంబున,

క॥ దానికిఁ బ్రత్యస్త్రము సం, ధానము గావింప నతఁడు ♦ దలఁపఁగ నది యా
లోనన వఱ్ఱస్సలి నెం, తేని వడిం దానికి యతని ♦ నేలం గూల్చెన్. 100

వ॥ ఇట్లు వీరసింహుండుఁ గూలుటం గని వీరమార్తాండుండు కోపవిహ్వలుం డగుచు
గుణధ్వనిం జేసి యెసరొక్కినఁ నతనిం గని దనుజేంద్రుండు ప్రచండకాండంబుల
నిగుడించి తత్కాండంబు ఖండించి నిటలతటంబుఁ శరపటలంబు నించిన
నతఁడు వేఱొండు చాపంబుఁ గొని సజ్యంబుసేయునంతలో నసురుం డనే
కాస్త్రంబులఁ దత్కార్ముకరథరథ్యంబుల ఖండించి నేలఁ గూల్చి మఱియుం బెడి
దంపుటంపము లేకనూర్లు గాడనేసి యార్చి పేర్చిన, 101

మ॥ అతిరోషంబున భీషణధ్వనులతో ♦ నవ్వీరమార్తాండుఁ డు
ద్ధతిచే నాత్మరథంబునుండి వెస న♦ ద్దైత్యేంద్రునివక్షంబుపై
ధృతి లంఘించి తదీయకార్ముకము నెం♦ తే ద్రుంచివైచి రణ
క్షితి దూరంబుగ ఘాతనిస్తులసము♦ జ్జృంభత్ప్రతాపోన్నతిన్. 102

వ॥ అప్పు డప్పలలాశివర్యుండు ధైర్యంబు సెడక యమస్పోత్కర్షంబునఁ గటికీలితం
బగు కరవాలంబుఁ బెరికి వీరమార్తాండు నురంబు రుధిరంబుదొఱుఁగఁ బొడిచిన
వానికవచంబు విదళితం బయ్యె. 103

గీ॥ అపుడు వీరమార్తాండుఁ డుదగ్రవృత్తిఁ, గేలదండంబుఁ గీలించి ♦ కినుకమెఱయ
రక్కసునురంబు సేయదు♦ ర్వారలీలదానఁ, దుమురయ్యెఁగవచంబు♦ దైత్యునకును.

వ॥ అంత నద్దానవుం డొగసి మఱియుఁ గోపంబు గమర గరవాలంబునఁ దత్ఫాలంబు
సేసిన నవ్వీరమార్తాండుండు నేలం గూలె; నదియుం గన్గొని గోమయాహ్వయుఁడు

డగుచు వీరరాక్షసుం డతిరయంబున జనుదెంచి యద్దనుజుపై సునిశితాస్త్రంబు లనేకంబులు నిగుడించిన, 105

కం॥ దానవుఁ డయ్యస్త్రంబు ల,నూనప్రౌఢిమను ద్రుంచి ♦ నూఱుశరంబుల్ బూని దునిమెఁ దత్సూతుని, భూనభముల సింహనాద♦ములు బిక్కటిల్ల. 106

ఆ॥ వీరరాక్షసుండు♦వేగొక్కనూతుని, రథమునందు నిల్పి ♦ రభసమొసఁగ భానుసదృశ్యవైన ♦ భానుకోపుకీర్తి, మవని గడపె శరస♦హస్రములను. 107

వ॥ దాన లజ్జాన్వితుండై భానుకోపుండు, 108

కం॥ అపరిమితబలుఁడు దనుజుఁడు, నిపతిత మగు దివ్యరత్న♦నిర్మితమకుటం బపుడు శిరంబున నిడుకొని, విపులక్రోధానలంబు ♦ వెలయఁగఁ గడిమిన్. 109

వ॥ వీరరాక్షసుబాణాసనంబు నిశితశరసహస్రంబుల ఖండించె; నంత నవ్వీరరాక్షసుండు నొండొకవిల్లు నందుకొనునంతలోన భానుకోపుఁడు కోపాటోపంబున బ్రహ్మాండకటాహంబుఁ బగుల ఘ్వేడారవం బొనగ్చుచు నిష్ఠురంబు లగు శిలీముఖంబులఁ దదీయధనుర్భంగంబుఁ గావించిన, 110

ఆ॥ వీరరాక్షసుండు ♦ వేఱొక్క రథ మెక్కి, ధనువుఁ గేలఁగొనుచుఁ ♦ దారసిలఁగ నపుడు భానుకోపుఁ ♦ డతనిశరాసన, మధికతీవ్రకోప ♦ మడరఁ దునిమె. 111

మ॥ అసదృక్ప్రౌఢిమ నంత విస్ఫురితకో♦పాటోపుఁడై వీరరా
క్షసుఁ డుద్యద్దతి శక్తి నైచి గరిమ♦ గర్జాధ్వనిన్ జేయ రా
క్షసనాథుం డగు భానుకోపుఁ డదియు♦ ఖండించె వేగంబునఁ
దెస లల్లాడఁగ నార్చుచుఁ♦ సునిశితో♦ద్దీప్యచ్ఛరాఘంబులన్. 112

ఆ॥ అంత రథముఁ డిగ్గి ♦ యావీరరాక్షసుఁ, డసురు రథము♦నోడ ♦ నభ్రమునకు నెగయఁజ♦మ్మి నతఁడు ♦ గగనతలంబున, నిలిచి యట్టహాస♦నినదమొప్ప. 113

వ॥ అవ్వీరరాక్షసునట్టహంబున మహాఘోరం బగు శక్తిం బరపె;న త్తత్తీ దదీయఘట్ట నంబున మూర్ఛాగతుండై నేల నొరగంబడె; నిట్లు పడుటఁ గనుంగొని వీరాంతక, వీరమాహేశ్వర, వీరపురందర, వీరమహేంద్ర, వీరధీరులు ఘనాఘనంబులట్లు నిబ్బరంబుగాఁ బెడబొబ్బిలిడుచు శరాసనంబులఁ గొనయంబు లెక్కించి ఘోర నారాచంబులు భానుకోపునిపైఁ గురిసిన, 114

మ॥ అలఘుప్రౌఢిమ భానుకోపుఁడు మహో♦ద్యద్దివ్యరత్న ప్రభా
విలసత్స్యందన మొందు నెక్కి పటుదో♦ర్వీర్యంబు శోభిల్ల ని
స్తులనారాచపరంపరల్ గురిసె దో♦స్తో వీరబృందంబుపై
బలమొప్పారఁగ భూరిసంగరకళా♦పాండిత్య మేపారఁగన్. 115

వ॥ ఇట్లు భానుకోపుం డవ్వీరులు నొండొరుం గడవ నద్భుతంబుగాఁ బోరునెడ వ

య్యసురవర్యుతీవ్రనారాచంబుల నిర్వురు భగ్నమనోరథులును, మఱి యిద్దరు నిర్దళితరథాశ్వులును, నొకండు మూర్ఛాగతుండు నైరి; పిమ్మట, 116

క॥ గతతేజం బగు భూతపతితిం గని దనుజసేన ♦ పటుసింహములట్
వితతాట్టహాస మొలయఁగఁ, గుతుకమున నటించె నోగి నకుంఠితగతులట్. 117

వ॥ మఱియుం గొండఱు శరాసనపాణులును, ఖడ్గఖేటకధరులును నై నెల్లెడలం బేరెంబులు వారుచు సంతసంబునఁ జెలంగిరి. 118

—* భానుకోపుని వీరబాహుఁడెదిరించి పోరుట *—

క॥ ఈకరణి దైత్యయోధా,నీకము సెలగుటయుఁ గాంచి ♦ నిస్తులశౌర్యో
ద్రేకుఁ డగు వీరబాహుఁడు, శ్రీకరునిఁ శివకుమారు ♦ శ్రీతముందారుఁ. 119

వ॥ నిజహృదయకమలంబున నిడుకొనివేదాంతవచనంబుల వినుతింపుచుఁ బినాకంబు శంకరుండుపోలె సముద్దండకోదండంబుఁ గేలంబూని నిస్సపత్నభుజగభయంకరంబగు సింజినింగూర్చి యాస్ఫాలనంబుఁ గావించిన, 120

మ॥ పరిఖయాభోధిమహోర్మికాజనితశుఁ♦భద్భోషమో కాక నిర్దళదంభోజభవాండభాండచటుల♦ధ్వానంబొ నా దిక్కులఁ
జెలఁగెఁ దద్ధనుఘోషముల్ గిరిగుహా♦శ్రేణిఁ బ్రతిధ్వానముల్
వెలయఁ సర్వజగద్భయంకరము లై ♦ వేమారు దుర్దాంతతఁ. 121

వ॥ అప్పు డన్నృహరిధ్వని విని శరభనిర్ఘోషంబు లని సింహంబులును, సింహనాదంబు లని గజవ్యాఘ్రింబులును, గజవ్యాఘ్రధూర్జటి యని మృగంబులును, భయాకులంబు లై గుహాంతరంబుల విడిచి దిగంతంబులకుం బారె. 122

చ॥ అది విని భానుకోపుఁడు మహాగ్రహమొప్ప గుణధ్వనిఁ భయ
పరిదముగ నిట్లు చేసి కటు♦భాషల నిట్లను వీరబాహుతోఁ
గదనమొనర్ప వచ్చి తిటు ♦ కంజభవుండవొ? మాధవుండవో?
త్రిదశేశ్వరుండవో? నను నెదిర్ప గుహుండవొ? యేమి చెప్పుమా? 123

మ॥ ఒకనింగొల్చిన దూత వీ వకట గర్వోద్వృత్తి నీ కేల? వా
రక మాయాబల మొప్పఁ బూర్వ మసుర♦వ్రాతంబు మర్దింపఁ జూ
చి కటాక్షించితి నిన్ను దూత వనుచున్ ♦ శీఘ్రింప నేఁ డాజిలోఁ
బ్రకటింతున్ నిజవిక్రమస్ఫురణశుం♦భత్పౌరిమం జూడుమా. 124

వ॥ నిమేషమాత్రంబునం దొలంగక చక్క నిటుల నిలుతువేని భవన్మదం బణఁచి దివిజలనందఱఁ బట్టి శృంఖలాబద్ధులఁ జేయుదు నని భానుకోపుండు గర్వోక్తులాడిన విని వీరబాహుం డిట్లనియె. 125

క॥ ఏ మును పలికెదు దానవ, తామసమున నిపుడు పండితతమన్యుఁడవై
వేమరు నీతోడను సం,గామార్థిని నన్ను దూతగా నెన్నకుమీ. 126

క॥ బలశౌర్యంబులు దూతకుఁ, గలుగవొకో నీకు దేల కడు నభిమానం
బలఘుపౌష్టిమ నాతో, బలుమఱు సమరం బొనర్పు భాసురలీలన్. 127

వ॥ అని వీరాగ్రగణ్యుండును మహాబలుండును నగు వీరబాహుండు వలికిన భానుకోపుండు రౌద్రోద్రేకంబునఁ బదిశరంబులేసిన నతం డన్నిశరంబుల వానిని ఖండించె; నయ్యెడ, 128

క॥ శతసాయకములు దివిష,త్ప్రతిరోధి నిగుడ్చి, వీరబాహుఁడు తావ
ద్ధితశరములనవియన్నియుఁ, బ్రతిహతములొనర్చె బాహుబలము దలిర్పన్.

వ॥ మఱియు దనుజుండు శరసహస్రంబులఁ బఱపిన వీరబాహుండన్నియుఁదనబాణంబులఁ ద్రుంచి దైత్యునిమీఁదసహస్రమార్గణంబులుఁబ్రయోగించె; నయ్యసుర వర్యుండును దశసహస్రమార్గణంబులఁ బ్రయోగించిన వియన్నియుఁ ద్రుత్తుమురుఁ జేసి వీరబాహుపై లక్షనారాచంబులు నిగుడించె; సుపర్వోత్తముండును తావద్విశిఖంబుల ఖండించి యసురమీఁద దశలక్షశిలీముఖలఁ గురిసె; నసురవైరియు దశలక్షబాణంబుల వాని వారించి వీరునిపై శతలక్షలబాణంబులు వర్షించె; నవ్వీరపుంగవుండు నంబకశతలక్షల నవియన్నియు భగ్నంబు గావించి దానవుని మీఁద శతసహస్రకోటిబాణంబులఁ బఱపె; శూరసుతుం డన్నియపశిఖంబుల వాని దునుమాడి ప్రళయమేఘంబుపైవడి దేవవల్లభుమీఁద నసేకశరపరంపరలు గురిసె; గుహానుజుండు నట్టహాసం బొనర్చి రోషభీషణుండై సంవర్తఘనాఘనంబుపగిది శూరాత్మజమీఁద శతవర్షంబులు వర్షించె; నిట్లయ్యిరువురు సమరంబు సలుపు నెడ నతివిచిత్రంబుగా ధనుర్గుణారవస్తనితభయదంబును, గరవాలప్రభాఘటలసౌదామనీపరివృతంబును, శరాసారపిహితాశేషదిగంతార్కమండలంబును, నకాండధ్వజాతపత్రఫేనలాలక్ష్యమాణశరవాహినీమధ్యపరిభ్రమదగ్రిమహీధరజాలంబును, తిర్యక్ప్రసారితబాణవిభావిలోకితపరస్పరముఖంబును నై దుర్దినంబు సూపట్టె. 130

క॥ అనిమిషులయ్యను దివిజులు, సనిమేషతఁ జూచి రపుడు సమరక్రీడన్
ఘనబలుఁడు భానుకోపుఁడు, గని యాశరమర్దనంబుఁ గడురోషమునన్. 131

వ॥ విజృంభించి వీరబాహునివివిధాస్త్రంబులును, శరాసనంబును ఖండించి నిదాఘమేఘంబు కైవడి గర్జారవం బొనర్చిన, 132

ఆ॥ వీరబాహుఁ డంత వేఱొక్కవిల్లొని, యస్త్రతతులఁ దునిమె నసురవిల్లు
దానవుండు నొండుధనువుఁ గైకొని వేగ, మహార్వీరవము దెసలఁబర్వఁజేసి. 133

వ॥ అనేకబాణసహస్రంబుల నతనివక్షంబు గాడఁగొనిన, 134

క॥ కోపమున వీరబాహుఁడు, దీపించుచు గడిమి సప్తతీవ్రశరములన్
బాపాత్ము దనుజుమకుటము, భూపతిత మొనర్చి యార్చె ♦ భుజబల మెసఁగన్.

ఉ॥ దానవమౌళి వేఁడొక యు♦దంచితరత్నకిరీటముం దలన్
బూనఁగ నంతలోఁ గవచ♦ముం దునిమె న్నిశితాస్త్రపంక్తి నెం
తేనియు వీరబాహుఁ డతి♦తీవ్రపరాక్రమ మొప్ప నప్పు డా
భానుఁడు భానుకోపునివి♦పద్దశఁ జూచి చెలంగెఁ బ్రీతుఁడై. 136

మ॥ అంత భానుకోపుం డలుక వొడమ శరాసనంబు సజ్యంబు గావించి గుణధ్వనిం
జేయుచు నిస్తురనారాచసహస్రంబులు వీరబాహులలాటంబున నాటించిన. 137

క॥ నాటినఁ దద్బాణంబులఁ, బాటవమునఁ బెరికి వీర♦బాహుఁడు మతియున్
మేటిగ పూర్వీరవములు, బాటిలఁ గను నట్టహాస♦భాసురుఁ డగుచున్. 138

క॥ దనుజుని శిరమున వక్షం,బున బాహాసంధులందు ♦ భుజములయందున్
సునిశితశరసంఘంబులు, ఘనవహ్నిజ్వాలలట్లఁ ♦ గడువడి బరపెన్. 139

వ॥ ఇట్లు పరపిన దనుజుండు నుల్లంబు తల్లడిల్ల శరాసనకోటి విన్య స్తహస్తుఁడై మూ
ర్ఛాగతుం డయ్యె. 140

కీ॥ పాపపుంజస్వరూపుఁడౌ♦భానుకోపు,తనువుఁ గడుర క్తధారాప్లు♦తంబు నగుచు,
పుష్పితంబైన కింశుక♦భూజమట్లు, చూడఁ దనరారె సంగర♦క్షోణి నపుడు.141

వ॥ మఱియు నిమేషమాత్రంబున రాక్షసబలంబుపైఁ గవిసి వీరబాహుఁడు త్రిపురం
బులఁ బురాంతకుండునుంబోలె రౌద్రోద్రేకంబున విజృంభించుచు సహస్రకోటి
సంఖ్యాకంబు లగు నస్త్రంబులఁ బుంఖానుపుంఖంబులుగాఁ బ్రయోగించి సకల
దనుజబలంబులఁ బొరిగొనియెఁ; నయ్యవసరంబున. 142

సీ॥ సంగ్రామధారుణి ♦ శరదళితంబులై, దానవవీరుల♦తలలు వరుసఁ
గనుపట్టె బాణభ♦గ్నంబులై కొన్నియుఁ, బాథోధిలోపలఁ ♦ బడియెఁ గొన్ని,
పర్వతశిఖరను ♦ భాసిల్లె మఱికొన్ని, బహునదీనదములఁ ♦ బడియెఁ గొన్ని,
యంతరిక్షమునందు ♦ నలరారెఁ గొన్నియు, బ్రహ్మాండగతములై ♦ పరఁగెఁ గొన్ని
తనరెమఱికొన్నియాత్మకాం♦తాజనముల,మోహనత్యంతసంతాప♦మూలమగుచు
భయదముగ నాడెమిఁటఁ గ♦బంధసమితి, యెల్లెడలఁ బ్రేతసంఘంబు ♦ లుల్లసిల్ల.

వ॥ మఱియు నయ్యవసరంబున మేదోమాంసకర్దమభూయిష్ఠయుఁ, గేశశైవాలా
భీలయు, నిర్దండధవళచ్ఛత్రఫేనమండలమండితయు, లుఠద్విపులశీర్షోపలదుర్గమ్యయు,
ననేకకీకసవిసరశుక్తిపేశిసంయుక్తయు నగుచు రక్తనది ప్రవహించె; నవ్వేళ
నుపరిభాగంబునఁ బరిభ్రమించు కాకకంకంబులును, బిశితంబును మెసవనుండించు
ఘోరవంబులును, గోలాహలంబులఁ జెలంగు పిచాచనిచయంబులును గలిగి సంకు
లంబుగ సమరాంగణము చూపట్టె. 144

క॥ ఆరీతి వీరబాహుని, నారాచమహోగ్రబంబు॥నఁ దితిసుతులుఁ
బోరిన్ మృతులై కూలఁగ, వారలఁ గని శూరసైన్య॥వరు లవ్వేళ. 145

ఆ॥ విగతమూర్ఛలగుచు ॥ వేగంబ లేచిన, భూతవితతితోడఁ ॥ బొలుపెసంగ
నృత్తగీతవాద్య॥నిపుణత ననోన్య, మలరి రపుడు లసిత॥హసితు లగుచు. 146

వ॥ అంత నభ్యానుకోపుఁడు విగతమోహుండై బహుప్రకారంబుల హతంబులైన నిజసైన్యంబులం గనియు, నృత్తగానవినోదంబులం జెలంగు నశేషదివిజసైన్యంబుల నవలోకించియు నత్యంతచింతాకులస్వాంతుండై, 147

క॥ నాతోఁ బోరినవారలు, భూతలమున నపజయంబుఁ ॥ బొందుదు రోహో
యీతఁడు మహాబలాఢ్యుం, డీతనితోఁ బాటియగునె ॥ యితరజనుఁ డిలఁ. 148

క॥ అని నిమిసంబున నితనిఁ, దనుమఁగలేకున్న ధను॥వుతో జ్వలదనలం
బునఁ బొత్తునని పరిచ్ఛఁ, దనరంగావించి కినుక ॥ చైత్యేద్రిఁ డొగిఁ. 149

వ॥ మహోన్నతంబైన సింహంబుఁబోలె గర్జింపుచుఁ దిగ్విశిరస్కశరసహస్రంబులు వీరబాహుపయిఁ గురిసిన, 150

గీ॥ వీరబాహుఁడు తాదృశ॥విశిఖవితతి, ఖండితంబు నొనర్చి ద॥త్కాండసమితి,
మతీయనిగుడించెనిష్ఠురాం॥బకసహస్ర,ములుత్రిదశ వైరిపైశౌర్య॥మునమెఱయఁగ.

క॥ బలశాలి భానుకోపుఁడు, చలమొప్పగ నయ్యశేష॥సాయకతతులఁ
బలుతునియలు గావించెను, విలసద్విశిఖములఁ గోవ॥విహ్వలుఁ డగుచున్. 152

వ॥ మతీయ నిష్ఠురంబు లగు దశసహస్రాస్త్రంబులు నిగుడించి యతని రథాశ్వంబులను, సూతుని బరిమార్చిన నంత భూతసేనాధ్యక్షుండు కోపాటోపంబున వేఱొండు రథం బధిరోహించి యిన్నూరుబాణంబుల రథాశ్వంబులను, నన్ని శరంబుల సారథిని శరాసనంబును ఖండించివైచిన, 153

గీ॥ రాక్షసేంద్రుండు వేఱొండు ॥ రథమునెక్కి, భాసురముగ శరాసన॥పాణి యగుచు
సప్తశరములు కులిశాభ॥సాయకములు, పటుపె నవ్వీరబాహుపైఁ ॥ బ్రేరిదనర.

వ॥ వీరబాహుండు దద్బాణఘట్టనల నించుకవిషాదంబు నొందియుఁ జలంబు నూలు కొల్పుకొని రాదోద్దేకంబునఁ బదునాల్గుశరంబుల శరాసనంబు విదళితంబుఁ జేసి యద్దనుజకుంజరుండు గంపంబునొంద సింహనాదంబొనర్చుచుఁ గ్రిమ్మర సహస్రవిశిఖంబులం దద్రథంబును దురంగంబుల సారథిం దెగటార్చి భూగతంబులం గావించి యంత నిలువక నిశితశతశిలీముఖంబుల నతనివక్షస్థ్సలంబు భేదించిన,

గీ॥ దాన నెంతయుఁగోపించి ॥ దానవుండు, వేఱొకమహోన్నతరథంబు ॥ వేగ నెక్కి
నంతలోనన దునుమాడ ॥ నతనిఁ బెనుక, నలరుఁదూణీరముల సహా॥స్రాంబకముల.

వ॥ అంత నద్దానవేంద్రుం డలనితోడఁ బవరంబుసేయ శక్తుండుగాక విభ్రాంతుం

డగుచు నతని శరకౌశలంబునకు నాశ్చర్యంబు నొంది వీనిశరంబులకు మాఱు ప్రయోగింప నెవ్వ్డి యని చింతించి, సర్వవ్యామోహకారకంబును. నఖలభువన భయప్రదంబును, నంధీకృతసకలలోకలోచనంబును, మహామాయాకరంబును, మోహకమోహకంబును, భీషణభీషణంబును,నగుసమ్మోహనాస్త్రంబు సమంత్రకంబుగాఁ బ్రయోగించె నంత. 157

గీ॥ అఖలభూత సేనాధిపుల్ ♦ స్వాయుధములు, దారుణంబుగఁ గుసిరి♦దానిమీఁద నదియుకొక్కింత లెక్కింప ♦ కస్త్రసమితి, వేగజనుదెంచెనాభూత♦వితతియద్రువ.

వ॥ అంత నవ్వీరభాహుముఖ సమ్మోహాస్త్రంబుఁ గనుంగొని, సకలశస్త్రాస్త్రంబులాకర్షించి మించి మహాభయంకరంబై యెవ్వరికిం దేరిచూడ నలవి గాక యనివార్యంబగుచు నభ్భుతంబుగా వచ్చుచున్నయది యిది యేమొకో యని వ్యాకులచిత్తుండగుచు నుండె; నంతలోన నరుదెంచి యమ్మహాస్త్రం బమ్మహామహునితోడంగూడ సకలభూతసైన్యంబుల నత్యంతమూర్ఛాగతులం జేసిన, 159

గీ॥ స్తంభములవోలెఁగొందఱు♦సైన్యనాథు, లరదములమీఁద నిశ్చేష్టు♦లగుచునిలిచి రవనిఁగొందఱుతమతమ♦యాయుధములు, చేతనిడుకొనిమూర్ఛనుఁ♦బొందిరొగిని.

వ॥ అప్పు డవ్వీరులు భాలుర కేనియుఁ జయింపశలవియై యుండిరి. 161

గీ॥ భానుకోపుఁడు సంతోష♦భరితుఁడగుచు, భూతసేనాధిపతులపై ♦ భూరివిశిఖ తతులు వర్షించె సంగర♦ధరణియందు, రక్తసిక్తాంగులుగఁజేసి♦రహిఁజెలంగ. 162

వ॥ అదియఖిలం బెఱింగి సకలభూతహృదయనివాసుండును, దయాపయోనిధియు, సచ్చిదానందవిగ్రహుండును సుకుమారాంగుండు ననఘు కుమారుండు హేమకూట పురంబున సకలసురగణంబులు పరివేష్టించి కొలువ దివ్యసింహాసనాసీనుండై యుండి, యమ్మోహనాస్త్రంబు నివారింపఁదలఁచి మోహనాశంబును మహా ఘోరంబును నగు నమోహనాస్త్రంబుఁ బ్రయోగించిన, 168

సీ॥ ప్రళయకాలాంభోద♦పటలధ్వనులువోలె, బటుతరచటచట♦ర్భటులు నిగుడ సంవర్తమార్తాండ♦చండప్రభలసోలి, నుజ్జ్వలధగధగ♦ద్యుతులు పెలుఁగ కల్పాంతసమయాగ్ని♦ఘనకీలలట్లను, మంటలు బురఁబుర ♦ మింటి కెగయ విలయానిలంబుల♦వీఁక గరుదాత్త, విసరంబుఁ బిసఁబిస ♦ దెసల విసర పటుజవోద్వృత్తి బ్రహ్మాండ♦భాండ మవియ, సకలభువనంబు లెల్లను♦ సంచలింప

నసదృశోద్ధతినరుదెంచి♦యలయమోహ, నాస్త్రమమ్మోహనాస్త్రంబు♦నవనినణఁచె.

వ॥ అప్పుడు వీరబాహుప్రముఖనిఖలభూతసేనాధిపతులు నిదురమేల్కొనినవిధంబున విగతమోహులై లేచి రిట్లు సమ్మోహనాస్త్రంబు నివారించి యయ్యమోహనాస్త్రంబు మఱల గుహుఁతికంబుఁజేరె నయ్యెడ; 165

క॥ వీరవరులెల్ల లజ్జా,పూరితహృదయులగుచు మన♦భుజబల మేలా ఘోర బ్రహ్మాస్త్రక్రియ, నేరకపోయితిమి గుహుఁడు ♦ నేడు కరుణతోఁ. 166

వ॥ మనలనండఱు రక్షించె నని సంతోషంబున వేదాంతగుంభితంబులైన స్తోత్రంబుల నప్పార్వతేయుని వినుతించి, భూతాధిపతులు మగుడ నద్దానవేంద్రునితోడ యుద్ధంబున కుపక్రమించిరి. 167

క॥ దురమునను భానుకోపుని, బరిమార్పఁగఁదలఁచి చటుల ♦ భాసురశౌర్య స్ఫురణం బాశుపతాస్త్రముఁ, బరగం గ్రక్కొనియె వీర♦బాహుం డలుకన్. 168

—* భానుకోపుని పలాయనము *—

క॥ అది చూచి భానుకోపుఁడు, మఁడలో భయమంది దీని♦మారుకొనంగన్ గదనములోఁ బాశుపతాస్త్రం, బదిసేఁ దేనెతి నెటులఁ ♦ నాజి నొనర్తున్. 169

వ॥ అని సత్వరంబుగా నగరంబున కరిగి, పాశుపతాస్త్రంబుఁగొని యితనితోడఁ బవరంబుసేయ మగుడివచ్చెద నని నిశ్చయించి, సూక్ష్మరూపంబున రథంబు విడిచి నానాదైత్యసమాకులం బగు పురంబుఁ బ్రవేశించి, రాజవీథుల నందందు నలరు నిందుకాంతోపలవేదులందు నెరవొందుచు శ్రుతిమధురధ్వనులుగా నభినవగానంబులు విను దానవసందోహంబులను, ద్యూతక్రీడావినోదధ్వనుల మోదంబునొందు రథ్య వీరులను వీక్షించుచు దివ్యరత్నవిచిత్రితంబగు నిజసుందిరంబు సొచ్చి, మనోహరగాత్రులగు సుందరీజనంబులచేతఁ గృతోపచారుం డయ్యు సయ్యసురవర వల్లభుండు రణపరాభవంబువలన విన్నై విన్నాణంబు దక్కి-యుండె. 170

క॥ అల భూతపతులు గోలా, హలరవము లొనర్చి రమరు ♦ లంబరవీథిఁ జెలువుగ విరులం గురిసిరి, పలుమారుఁ జెలంగె దివిజ♦పటహధ్వనులున్. 171

వ॥ ఆసమయంబున భూతగణంబులు వీరబాహునిం గని మన మిప్పుడు సని పురంబుఁ జొచ్చి వధూసమేతంబుగా దైత్యపతిం బట్టి తేవలయు నిదియ సమయం బని విన్నవించిన వీరబాహుం డిట్లనియె. 172


క॥ విదితముగ నెవ్వఁడేనియుఁ, గదనమునఁ బరాజయంబుఁ ♦ గాంచినచో వా నిదెనగ మగుడఁ జని భయ, పడుచుఁ డగుట యధర్మ మండు♦ పండితు లుర్వీ.

వ॥ ఆతండు మగుడ యుద్ధమునకుం జనుదెంచెనేని నేన సంహరించెద నిదినిశ్చయంబని వీరబాహుండు పలికిన విని భూతసేనాధిపతులు ప్రహృష్టాంతరంగు లగుచు నిజపురంబునకుం జనిరి. 174

సీ॥ భానుకోపున కగు పరాభవము గాంచి, భానుఁడ స్తాద్రి ఛాయఁ జేబలెను వ్రాలె భూతసైన్యంబు జితదైత్య♦పుంజమగుచు, స్వఁచమసన్నిధిఁ జేరె నా♦నంద మొంది.

వ॥ ఇట్లు చేరి వీరబాహుప్రముఖనిఖలసేనాధిపులు కార్తికేయచరణారవిందంబుల కెఱఁగి నెంస్తుతించి సకలవృత్తాంతంబును విన్నవించిన, 176

క॥ పరిపూర్ణకృపాదృష్టిన్, శరవణభవుఁ డిఖలభూత♦సైన్యాధిపులం బరికించి నిజగృహంబుల, కరుగనియోఁగించె నిరుప♦మాదర మొదవన్. 177



భానుకోపుని . . యుద్ధము.

వ॥ వారు కుతుకంబు దనర భాహులేయుని యనుమతి వడసి నిజగృహంబులకుం జని రక్కడ, 178

చ॥ సుతుని పరాభవంబు విని ♦ శూరుఁడు దూతముఖంబున న్మహో
గ్రత దనరారఁ నేన రణ♦రంగములోన సమస్తభూతసం
తతులను దద్విభూ విశిఖ♦ధారల గీటణఁగింతు నంచును
న్నతధృతిఁ బల్కి యాత్మసద♦నంబులు సేరఁగ బంచి దూతలన్. 179

వ॥ అద్దానవేంద్రుండు చింతాకులస్వాంతుం డగుచు నాత్మేయుఁ గడపి తదనంతరంబ యుష్మత్కాలం బగుచు లేచి కాలోచితకృత్యంబులు నిర్వర్తించి, 180

తే॥ అనుపమం బగు రత్నసిం♦హాసనమున, దానవేంద్రుండు నివసించి ♦ తనబలంబు
నెల్లఁ దోఁపేర వేగ న♦నేకకోటి,దూతలనుఁ బంచె నిఖల♦దిగ్వీతములకు. 181

వ॥ అంత నద్దూతలు సని తత్ద్వీపంబులఁబర్వతపదేశంబుల నుండు సకలసైన్యనికా యంబుల వేగంబఁ దోడ్కొని వచ్చిన, 182

గీ॥ శూరపద్మాసు వైభవ♦స్ఫురణ మెఱయఁ, గనకనిర్మితగోపురా♦గ్రంబు నెక్కి
సరస వీక్షించె నుత్కాంత♦శతసహస్ర, సంఖ్యవాహిను లగు నాత్మ♦సైన్యములను. 183

వ॥ ఇట్లు చూచి సంతోషభరితుండై గాంగేయమయం బగు నయ్యుత్తుంగగోపురా గ్రంబు డిగ్గి యంత, 184

సీ॥ ఇంద్రిచాపపరిభ♦వెనయు మేఘముమీఁ లె, రత్నచిత్రితధను♦ర్ధారి యగుచు,
విద్యుత్ప్రభాస్ఫూ ర్తి♦వెలయు నభ్రము లీల, సౌవర్ణదీప్తిని♦మంగుఁ డగుచు
శుభ్రిఖగావళి ♦ సొంపొందుఘనమట్లు, దోరణమాల్యాలంకృ♦తుండు నగుచుఁ,
గైలాస మందర ♦ కనకాద్రుల జయింపఁ, దగునింద్రలోకర♦థంబు నెక్కి,
పాసతోమరకరవాల♦పరశుదండ, భింది వాలాదిసాధన♦బృంద మలర,
ధ్వజము లభ్రగంగోర్మికా♦వళుల నొరయ, దానవేంద్రుండుగదలెసో♦దరులతోడ. 185

వ॥ ఇట్లు త్రైలోక్యయాత్రాసముత్సుకుండై నిఖలమంత్రులును మహాబలపరాక్రమవంతు లగు సేనాపతులును రథారూఢులగుచు వెన్నెంటఁ జనుదేర రాజమార్గంబుఁ దాటి, గోపురద్వారంబు జేరి సింహవక్త్రతారకసుతు లగు నసురేశానాది శూరకులను, సేనాధిపతులనుం గాంచి ముందఱి నరుగ నియోగించి భేరీ,పటహ, కాహళ, డిండిమ, జర్ఝరాది ఘోషంబులును, వీణా, వేణు, శంఖ నినాదంబులును, తురంగసంఘహేషారవంబులును, మత్తమాతంగబృందబృంహితంబులును, రథచక్రనేమిధ్వనులును, సేనాభటసింహనాదంబులును, వంది మాగధకోలాహలంబులును, పరిఖయకాలార్ణవకల్లోలనిస్వనభయదంబు లగుచు మెరయ, నసేకసేనాసమేతుండై నానారత్నవిచిత్రితంబు లగు ఛత్రీభం క్తులనీడ శూరపద్మాసు సంగరాంగణంబున కరుగు నంత, 186

క॥ సేనాపాదోదితమై, మానుగ ధూళీచయంబు ♦ మహినెగసి దివిన్
భానుని గప్పిన తమ మొ, కేనియుఁ గనఁబడె నకాండ ♦ దీపితమగుచున్. 187

వ॥ అప్పు డిందుధ్రంపు తదాగమనంబు సేనానికి విజ్ఞాపనంబుఁ జేసి నమస్కరించి యిట్లని ప్రార్థించె. 188

క॥ కరుణార్ద్ర! భక్తనగ్నల! శరవణసంభూత! సకల♦జగదారాధ్యా!
దురితాత్ముం డగు శూరుని, బరిమార్పుము వచ్చెనిపుడ♦భండనమునకున్. 189

వ॥ అనియిట్లు పురందరప్రార్థితుండై స్కందుండు శూరసంహారంబున కుద్యోగించి సింహాసనంబు డిగ్గి సారథియైనసమీరణుంజేరి సత్వరంబుగారథమ్ముఁదెమ్మనవుడు,

క॥ పవనుఁడు పర్వతసదృశము, వివిధమణిసోజ్జ్వలంబు ♦ విభవాఢ్యంబున్
జవనాశ్వసంఘకలితం, బవురథమున్ దెచ్చి నిలిపె ♦ నాక్షణ మెదుటన్. 191

తరల॥ హరివిరించిపురందరాదుల ♦ లక్ష్మిసేవకులై మహా
పరమభక్తిని వెంటఁ గొలువ వి♦పంచికాయతపాణియై
సురమునీంద్రులు సారె బాడఁగ ♦ సాంపుమీర మహోత్సలున్
వరుసఁ జేరి భజింప భాసుర♦వైభవోన్నతి రంజిలన్. 192

సగ్ధర॥ సూర్యన్నిస్సానఘోరీ♦స్ఫురదురుమురజా♦స్తోకతూర్యస్వనంబుల్
భర్జింప న్వార్ధివీచీ♦పరికటపటురవ♦పౌష్కిమ న్నిండి దిక్కుల్
నిర్జాడ్యప్రజ్ఞనంద్య ♦ ల్మిజగుణకథలున్ ♦ నిర్భరాంభోదశశ్వ
ద్గర్జానాదంబు లొప్ప ♦ స్ఫరిమఁబొగడఁగా ♦ గాయకు ల్మ్రోలిరఁ బాడన్. 193

వ॥ మఱియు ధవళాతపత్రచామరధ్వజపాణులై గీర్వాణులు సకలోపచారంబు లొనర్ప సుబ్రహ్మణ్యుఁడు స్యందనారూఢుఁడై వెడలె, నపుడు, సకలసేనాధిపతులును, సర్వాభరణభూషితు లగుచు వివిధాయుధభరితంబులగు తేరు లెక్కి చనిరి; భూతగణంబులును సింహనాదంబు లొనర్చుచుఁ గొడనఁ జనిరి. 194

గీ॥ సకలసైన్యాంఘ్రిధృతధూళి♦సముదయంబు, లజ్జబాంధవమండల ♦ మావహించె
వేగ సన్నద్ధ లగుచును ♦ నీరు లెల్ల, భండనస్థలిఁ జేరి రు♦ద్దండపటిమ. 195

వ॥ అంత నంభోధిచేత బాడబానలంబుఁబోలె భూతసైన్యంబు లసురసైన్యంబులచేత నావృతంబు లయ్యె. 196

క॥ భూతంబు లపుడు భూజ,వ్రాతంబులు భూధరము ల♦వారిగ శిలలున్
వైతేయగణంబులపై, నాతతభుజశక్తి వైచి ♦ రద్భుత మొగఁగన్. 197

క॥ అల వైత్యనరులు కోపో,ద్భవులై యాస్ఫుచు మహోగ్రశస్త్రప్రతతుల్
బలిమిమెఱయఁగఁ గురిసిరి, చలమున బాటిం భూత♦సంఘములపయిన్. 198

వ॥ మఱియు భూతాగ్రణ్యులపై నానావిధాయుధంబులఁ బ్రయోగించినఁ బ్రళయకాలంబున్ గణంబులు రౌద్రోద్రేకంబున నసురబలంబులపై కురికి యనివార్య

శౌర్యధైర్యంబు లడరఁ గాల్బలంబులచేతఁ గాల్బలంబులను, సైంధవంబులచేత సైంధవంబులను, గజంబులచేత గజంబులను, నరదంబులచేత నరదంబులను, బదియు నూర్వేయుసంఖ్యల నొక్కపెట్టఁ జక్కడంచి, నెక్కుడు చలంబున నుక్కు మిగుల మఱియు నేనుంగులఁ దురంగంబుల నసురుల పాదంబులఁ గీలించి దిర్ఘ రం దిప్పి దెప్పరంబడరఁ బుడమిం జదిపి రంత, 199

క॥ భూతగణంబులు బఱపు మహాతవృష్ఠాదిశిలలు ♦ నసురవరేణ్యుల్ స్మీతనిశాతనిజాయుధ,ఘాతంబులఁ దునియలుగను ♦ గావించి రొగిన్. 200

వ॥ మఱియు నసురులు మహాసంహారభీషణులై భూతగణంబులపై నానావిధాయుధంబులఁ బ్రయోగించిన భూతగణంబులు హరిభూతంబు లగుచు భీతిం జెంది పఱచియు మగుడ ధైర్యం బవలంబించి తాదృశంబులగు దండఖడ్గాద్యాయుధంబులఁగొని యారక్కసుల ముక్కులుం జెక్కులుం గాళ్లను వ్రేళ్లను శిరంబులును గరంబులును నురంబులును నురుమాడి, రప్పు డప్పనుజకబంధసంబాధ ప్రవాహినీభూత శోణితకబంధంబులతోడ స గరాంగణంబు సూపట్టె; నంత, 201

గీ॥ అది గనుంగొని యతిశూరుఁడలిగి వెంట, రాగద్విసహస్రరథములురథమునొకటి దశసహస్రాశ్వయుతమును ♦ దనర నెక్కి, దశదిశలు నిండ సింహనాదంబొనర్చి.

—* డుగ్గుఁడు నేప్పున నతిశూరు హతమొనర్చుట *—

వ॥ భూతగణంబులపై ఘోరనారాచనిచయంబులఁ గురిసె నప్పు డుగ్గుం డను భూతాగ్రగణ్యుండు ప్రళయకాలోగ్రుం డగుచు మహాఘోరంబుగా నార్చి దండంబు గొని ప్రచండరోషంబున నతిశూరునివక్షంబు బిట్టడచి కవచంబు విదళించె; నంత, 203

క॥ అతిశూరుఁడు హృదయంబున, నతిశయకోపంబు గదుర ♦ నంబకతతులఁ శతసాహస్రిము లేసెను, ధృతి నతనిశరీరమున రుధిరము దొఱఁగఁ. 204

వ॥ అంత నయ్యుగ్రుం డాగ్రహంబున నభర్వం బగుపర్వతంబుఁ గొని దనుజనరదంబు పై నేసినఁ దత్పతనంబున నది శతథా భగ్నంబయ్యె; నంత దైత్యుండు సమున్నతం బగు నొండొకరథం బధిరోహించునంతలోన నద్దనవర్యుండు పాదభూతంబుల నప్పవనజవంబు లగు తదశ్వంబుల నేలఁగూల్చె. 205

గీ॥ అంత దైత్యుండు పటునిశితాస్త్రశతము, లుగ్రుపై నిగుడించె నత్యుగ్రుఁడగుచు వానిశరముల నతఁడు దుర్వారమహిమ,దండమువఁ జెండివైచె నుద్దండలీల. 206

వ॥ వెండియుఁ దదశ్వంబు భగ్నంబుఁ జేసిన దాన నద్దానవుండు పూర్వపరిచారంబున మహోన్నతంబైన వేఱొండు రథంబు నెక్కి ప్రళయాగ్నిసమప్రభంబును మహాఘోరంబు నగు నాగ్నేయాస్త్రంబుఁ బఱపిన, 207

మ॥ అది కల్పాంతఘనాఘనోత్కరసము ద్యద్ఘోషము జ్వేయుచుం
జదలుల్ దిక్కటులు న్విభాసిలఁగ భా స్వద్దీప్తిఁ జూపట్టుచుం
జెదరన్ గ్రిక్కుచు విస్ఫులింగతతులన్ శీఘ్రంబ యాయుగ్రినిన్
గదియం గన్గొని దాని వాఁడు నిజహృత్కంజాతపీఠంబునన్. 208

సీ॥ గుహునిభజియించి తత్కృపా మహిమవలన
మ్రింగె నయ్యస్త్ర మదియట్లు మ్రింగఁజూచి
యలిగి దనుజేంద్రుఁ డొగి వాయుణాస్త్ర మపుడు
జలమయాంబుఁ బ్రయోగించె శౌర్య మెసఁగ. 209

క॥ భయదంబగుచుఁ దదస్త్రము, రయమునఁ జనుదెంచె బహుళరంగ ఘయుతం
బయినచ్చు జలధిశైవడి, జయ మలరఁగ నుగ్రుఁ డదియుఁ జయ్యన మ్రింగెన్.

మ॥ బలురోషంబున దానవేంద్రుఁడు మహీయున్ బ్రహ్మాస్త్రముం బూని యు
జ్జ్వలలీలన్ బఱపన్ దదస్త్రము చతుర్వక్త్రుంబు లింపొంద ది
క్కులు వెర్గొంద నిజప్రభావభులచే ఘోషంబులున్ మీఱ ని
స్తులవేగంబున నాస్యమున్ వెఱచుచున్ శుంభద్గతిన్ వచ్చినన్. 211

క॥ దానింగైకొని యుగ్రుఁడు, సేనానిన్ సంస్మరించి శీఘ్రమ్మిం గెన్
మానుగ పూర్వం బట్లన, నానాస్త్రము లిట్లు మ్రింగినన్ నగ్నియలుకన్. 212

వ॥ దానవుండు సర్వసంహారకారకంబును, సమరపరాజితశత్రునికరంబును, సము
గ్రనినదపూరితదిగంతరాళంబును, నెందు నప్రతిహతంబును నగు నారాయణా
స్త్రంబు నుగ్రునిపైఁ బ్రయోగించిన, 213

సీ॥ అదియు బహుఘోషములతోడ నఖలదిశలఁ, దేజరిల్లఁగఁజేయుచు దీప్తియెసఁగ
బ్రళయపటుఘోరసంరావభయదమగుచు, మీఁదనరుదేర వెఱవక మేటికపిమి.

వ॥ భూతసేనాగ్రణి యగు నుగ్రుండు గుహుని సంస్మరించుచు సింహానాదంబుఁజేసి
గర్జించుచు నవైష్ణవాస్త్రంబును గబళించె; నంత, 215

క॥ దానవనాథుఁడు గనుఁగొని, వానిపరాక్రమము వీఁడు వనరుహగర్భుం
డో నారాయణుఁడో?, నగజానాథుఁడో? యీతఁ డస్త్రసమితికి నిలువన్. 216

వ॥ ఇమ్మహావీరుం డొక్కఁడ దివ్యాస్త్రంబులన్నియు నవలీలం గబళించె; నిట్టివీర్య
ధైర్యంబు లెండైనను గంటినే? యని యాశ్చర్యంబు నొందుచు నద్దనుజవర్యుండు
భయకంపితవిగ్రహుం డయ్యె; నిఖలదనుజులును భీతిం బొందిరి. 217

సీ॥ గగనముననుండి నిర్జరగణములెల్లఁ, దత్పరాక్రమమహిమఁ జిత్రముగఁ జూచి
మదిని హర్షించి పద్మసంభవునితోడ, నితని కీ వీర్యధైర్యంబు లెట్లుగలిగె? 218

వ॥ అని యడిగినఁ గమలగర్భుండు దనిజుల కిట్లనియె. 219

గీ॥ భర్గునాశ్రితగణములో౦ బ్రభుఁడితఁడు, ప్రియుఁడుసతతంబుఁ బార్వతీ ప్రియునకొప్పు
కలుగునతనిపైగుహుకటా॥ హ్యం బితం డ, జాండములనన్నిక్షణములో ఁనణపఁజాలు.

వ॥ మఱియు నాహవంబున విష్ణుచక్రంబుఁ గైకొన్న గణవర్యునకంటె నితం డధికుం
డగు; నితని పరాక్రమంబు గణింప నలవికాదు; వినుండు సురాసురపూజ్యులును,
పవిత్రీకృతసకలభువనులును, మహాదేవకుమారాస క్తిహృదయులును నగు మహా
మహుల కెయ్యది యశక్యం బని పద్మగర్భుండు వలికిన సర్వసుపర్వులు శ్రోత్రై
పర్వంబులుగా విని నిజహృదయాంబుజంబుల గుహుని సంస్మరించుచు, నేత్రాం
బుల సంతోషబాష్పంబు లొలుకఁ బులకాంకితదేహులై యితని కితోధిక
బలం బొగాత మని యాశీర్వదించిరి. 221

గీ॥ అంత దానవవల్లభుఁ ♦ డాత్మయంచు, నేయుపాయంబుచే నాజి ♦ నితని గెల్తు
నకట సంధింతు నితనిపై♦నస్త్రమెద్ది, యనుచుఁ జింతాభరాన్వితుఁ♦డగుచు నపుడు.

వ॥ అత్యంతభీషణంబును, మహాసంహారకారకంబును నగు పాశుపతాస్త్రంబు నారిం
బోసి మనంబున నర్చించి, సమంత్రికంబుగాఁ బ్రయోగించిన 223

సీ॥ ప్రళయకాలోదగ్ర♦భర్గట్టహాసభీ, షణమహానిర్ఘోష♦సహిత మగుచు?
జవసముద్ధూత♦తోరు♦ఝంఝూనిలధ్వన, త్కులధరాధరగుహ♦కుహర మగుచు,
నుధ్వాంతయమభట♦పోద్యద్విషానల, విధధూమరాయుధా♦స్వీత మగుచు,
కంపితానేకలో♦కవ్యాప్తసంస్థిత, సకలచరాచర♦జాల మగుచు,
భూతసైన్యాధిపశ్రేణి♦భీతిఁజెంద, గరిమ నేతెంచు నయ్యస్త్ర♦వరముఁగాంచి,
నేలదండంబుబడవైచి♦కేలుమోడ్చి, యగ్రుఁడత్యంతభ క్తిన♦య్యగ్రుఁదలఁచి.

క॥ మనమునఁ బంచాక్షరినిఁ, ఘనమతి జపియించుకొనుచుఁ ♦ గావుము కరుణాం
బునిధీ! శివ! శంకర! హర!, యనుచుఁ శరణంబు నొందె ♦ నతిభీతిమెయిఁ.

వ॥ ఇట్లు శరణంబు నొందిన, 226

గీ॥ హరునననుజ్ఞను బాశుప♦తాస్త్రమంత, నుగ్రునంటక మఱలె న♦య్యుగ్రుకడకు
ననుఁడు సూతునివచనంబు ♦ లాలకించి,యఖలమును లద్భుతంబంది♦యతని కనిరి.

గీ॥ సూత! యెందును ప్రేవత♦నాథమునకు,వంద్యమగుచును సర్వాస్త్ర♦వరము నగుచు
నలరు పాశుపతం బేల ♦ నతని నంట,కవలఁ జనియెను?వినిపింపుఁ♦డయ్య మాకు.

వ॥ అని యిట్లడిగిన సర్వజ్ఞవినుం డగు సూతుం డమ్మునీంద్రుల కిట్లనియె. 229

క॥ పురహరుఁడు పాశుపతము, గరమొసఁగుచు నతని కనియెఁ ♦ గదనస్థలిలోఁ
బరఁగ నిరాయుధుమీఁదను, బరపిన నది మగుడ నాదు♦కజ్జ జేరున్. 230

వ॥ అని యీశ్వరుం డాజ్ఞాపించుటం జేసి యమ్మహాస్త్రంబు శంభునికటంబుఁజెందె.

గీ॥ వ్యర్థమైనట్టి పాశుప♦తాస్త్రమహిమఁ, గాంచి యతిశూరుఁడాదిగా♦గల సురారు
లధికభయకంపితాంగులై ♦ హతమనోరథులునగుచునుండిరత్యంత♦దుఃఖములను.

క॥ కోలాహలములు సెలఁగెను, చాలగభూతముల, దేవ♦సంఘము విరుల్
లీలం గురిసెను మొఱసెను, సైలింపమృదంగపటహ♦నాదములు దివిన్. 233

వ॥ ఆసమయంబున నతిశూరుఁడిత స్తతోధావనంబులఁ జెలంగు నఖలభూతఁబుల నవ
లోకించి విశీర్ణంబుగై విఫలీకృతంబులైన నిజాయుధంబుల నేవగించి రథారోహ
ణంబు మాని పాదచారియై దండంబు కేలం గీలుకొల్పి మహాభయంకరగర్జారా
వంబుల భర్త్సింపుచు నుగ్రుపై గవిసి వక్షస్థలతాడనంబుఁ గావించిన, 234

క॥ కుపితుఁడయి భూతనాథుఁ, డపుడు మహోద్దండలీల ♦ నాహవకేళీ
నిపుణుఁ డగుచు దండంబున, గపటాత్ముఁ దనుజు గెడపె ♦ ఖచరులు మొగడన్.

వ॥ ఇట్లతిశూరుండు హతుండైనఁగనుంగొని భూతసేనలు సముద్రంబు ఘూర్ణిల్లు
కరణిఁ గోలాహలధ్వని మొనర్చిన, 236

—* అసురేంద్రుఁడు కనకాసుల వధసంబునఁ గడతేర్చుట *—

క॥ అసురేంద్రుఁడు డపుడు రోషం, బెసఁగ శరాసనముఁబూని ♦ యేకడరఁ బయో
దసమధ్వనులం జేయుచు, నెసఁ వచ్చుటఁ జూచి భూత♦వితతి చలించెన్. 237

వ॥ అప్పుడు, 238

గీ॥ కనకుఁ డనుభూతగణపతి♦కడిమిమెఱయ, నసుర నెదిరింపఁ దెలియక♦నతనిబలము
దనుజుఁడుద్ధతిమీఱఁద♦త్తనున్ననంచు, బాణ మొక్కటిబఱపెను♦దృఢవిరూఢి. 239

మ॥ కనకుం డంతఁ గరంబునం బెలుఁచఁ దత్కాండంబు ఖండించి చ
య్యనఁ దత్స్యందన మొక్కి సూతుని సముద్యత్ప్రేషమ న్మల్చి సిం
హని దంతంబుల నానఁబట్టి శతధా ♦ భిన్నంబుఁగావించి గ
ర్కుక్కున నుద్యత్పటుసాహసం బుడర బ♦ల్లోకంబు దీపింపఁగన్ 240

క॥ అనుపమబలుఁ డుద్ధతిచే, ఘనపర్వతమొండు వెసకి ♦ కదనావని న
మ్మనుజాశనుపై వైచిన, దనుజుఁడు వేఱొండు ధనువు ♦ ధరియించి వెసన్. 241

క॥ ఎనిమిది శిలీముఖంబుల, దునుమాడి ధరాధరంబు ♦ దురమున మతియుఁ
సునిశితసహస్రశరములఁ, గనకుని ధరఁగూల్చె శౌర్య♦గరిమ దలిర్పన్. 242

వ॥ ఇట్లు కనకుండు వడిన దానవేంద్రుండు వేఱొక్కసూతు నమస్కరించి శతాంగంబు
భూతంబులమీఁదఁ దోలిన, 243

ఉ॥ మత్తగజంబుమీఁదఁ వడి ♦ మాఱొకఁ డింహముపోలె సాహసో
ద్వృత్తి సెలంగ గర్జలుచు ♦ వేగమ పర్వతముం బెగల్చి యు
న్మత్తుఁడొకండు భూతగణ♦నాథుఁడు తద్దిశసైంధవంబులన్
దుత్తుమురై పడం బఱపె ♦ నోర్చలమొప్ప రణాంగణంబునన్. 244

వ॥ అంత నసురేంద్రుండు గట్టలుక రెట్టింపఁ బిడుగులంబోని వాడినారసంబు
లతనిపైఁ బరపిన నతఁడు తద్బాణఘట్టనల నిలువంజాలక రుధిరంబుఁ గ్రక్కుచు

నిమేషమాత్రంబున మూర్ఛావరంబొండగుటయు, 245

క॥ అంతన్మత్తాహ్వయుఁ డొకఁ, డెంతయు ఘనరోషభీషణోద్రేకముఁ దగుచుఁ
జెంతనొకపృథుఘనగదఁ ని, తాంతబలస్ఫూర్తిఁ గొనుచు ♦ దానవు నెదిరెన్. 246

వ॥ ఆసమయంబున దానవుం డుక్కుమిగిలి పదిశరంబులతనియురంబు నుచ్చిపోనేసిన
రక్తసిక్తాంగుఁ డగుచు, బాలివోని వీరంబున భూతవీరుండు రోషభీషణుఁడై బొబ్బ
లిడుచుఁ బర్వతంబు సుపర్వాతిథయిం బరపిన, 247

క॥ వానియురంబును దాఁకి మ,హానగము విశీర్ణమగుచు ♦ నవనిఁ దొరఁగెఁ
దానవుఁ డంత మహోరో,షానల మడరంగ నంగ♦రాంగిణమందున్. 248

వ॥ భూతోత్తముఁ డగు మత్తునిపై నిశాతంబు లగు సహస్రాంబకములఁ బ్రయో
గించిన నతఁడు జర్జరితాంగుఁడై సొమ్మసిలుటఁ గనుంగొనిమహాపరాక్రమసిం
హుం డగు సింహుండుసింహనాదం బొనరుచు నేతెంచి యొక్కమహోన్నతంబగు
మహీధరంబు నతిజవంబునంగొని దైత్యుపై నేసిన, 249

క॥ దనుజుం డాపర్వతమును, సునిశితబాణమున ఁ ద్రుంచె ♦ సుస్థిరశౌర్యం
బునతోడ సింహుం డత, డనుపమదండంబుఁ బూనెఁ ♦ నసురునిమీఁదన్. 250

మ॥ అసురేంద్రుండు దదీయదండము నిశా♦తాస్త్రంబులం ద్రుంచి యే
పెసఁగఁ సింహుని మూర్ఛిలం గెడపి తా♦నెంతేని భూతావళిఁ
దెసలం బారఁగఁ దోలె గోపకుఁడు పృ♦థ్వీ గోపులం దోలు న
ట్లసదృక్ప్రౌఢిమ సంగరోర్వి నిజశౌ♦ర్యాటోపముల్ మీఱఁగన్. 251

వ॥ అంత నియుతసంఖ్యాకు లగు స్వేదోద్భవులలోన దండకుం డను నొక్కబలుమ
గండు గండుమిగిలి మహారవభయంకరుండై కోపము దీపింప శతసహస్రశర
బులు దైత్యవర్యునిపైఁ గురిసిన, 252

క॥ అసురుం డురుకోపంబున, నసదృశబల మలర నిష్ఠు♦రాంబకతతులఁ
వెస నొసలఁ జొనిపియాతని, వసుకుతి మూర్ఛిలఁగఁ జేసె ♦ వరశౌర్యమునన్. 253

వ॥ అంత సోమకుం డనువాఁడు బవరంబుర కరుదెంచిన, 254

క॥ దానవుఁడు బహుశరంబుల, వానిపయిఁ గురియ దివిజ♦వర్యుం డపు డెం
తేనియ బాణసహస్రము, దానవునిపైఁ గురిసె దైవ♦తతులు నుతింపన్. 255

వ॥ మఱియు సోమకుండు మహాసాహసంబునఁ గిరవాలంబుఁ గొని యదగ్రథంబుఁ దుని
యలుగావించి సూతుం బరిమార్చి యార్చి పేర్చిన, 256

ఉ॥ దానవుఁ డంత వేఱొకరథంబు రయంబున నెక్కి కోపదై
శ్వానరకీలలు న్నిగుడ ♦ శక్తిని దైచినఁ దాన నొచ్చి యో
తేనియ సోమకుండు జగ♦తీస్థలి మూర్ఛిలి వాలె నంతలో
భానుసమానతేజుఁ డరి♦భంజనుఁడై విజయాఖ్యుఁ డుద్ధతిన్. 257

శా॥ చనుదెంచి శరసహస్రిము, లనుపమగతిఁ బఱపి దానఁవాధిపు నుద్య
ద్ధనువున్ సారథిఁ బారిగొ నె, ఘనశౌర్యస్ఫూర్తిమెఱయ ♦ గదనంబందుఁ. 258

మ॥ దనుజుం డంత నుదగ్రరోష మడరఁ ♦ దండంబు సైఁ దిప్పివై
చిన దానఁ విఫలాస్త్రజాలుఁ డగుచుఁ ♦ శీఘ్రంబ వాఁ గుర్వి మూ
ర్ఛను జెందంగని వీరులందరు మహా♦సంరంభముల్మీఱఁగ
ఘనకోలాహలరావము ల్నెలగ సం♦గ్రామైకపారీణులై. 259

వ॥ అతనిపైఁగవిసి వివిధాయుధంబు లొకుమ్మడిం గురిసిన నద్దానవేంద్రుండు సరకుఁ
గొనక రౌద్రోద్రేకంబున గొదమసింగంబు మదగజంబులఁ గదుమునెఱంగున
వారల నందఱఁ బోరిలోనఁ బారందోలుటయు, 260

—* వీరబాహుఁడు దనుజసేనల్ సంహరించుట *—

మ॥ కని యాదైత్యుని బాహువిక్రిమము వేఁగ న్వీరబాహుండు సిం
జిని కోదండముతోడఁ గూర్చి గరిమఁ ♦ సింహధ్వను ల్మీరఁగా
సునిశాతాస్త్రపరంపర ల్బఱపె వి♦స్ఫూర్జద్ధతిఁ దోడనే
దనుజుండుం గురిసెఁ శరావళులు త♦ద్ధాతల్గిం బ నిండారఁగఁ. 261

వ॥ మఱియు నసురేంద్రాఖ్యుండుసప్తశరంబుల నమ్మహామహుశరాసనంబు దుత్తునియలుసేసిన, 262

ఉ॥ ఒండొకవిల్లుఁ బూని సమ♦రోద్ధతి మీఱఁగ వీరబాహుఁ డు
ద్దండసహస్రిముల్ గురిసెఁ ♦ గర్కుఁడు వాని మహారథంబుఁ గో
దండము సైంధవంబులును ♦ ధారుణిపైఁ బడఁగూల్చె సాహసో
ద్దండత సింహనాదములు ♦ దద్దయు దిక్తటు లెల్ల నిండఁగఁ. 263

ఉ॥ అంత ససంభ్రమాస్ఫురణ ♦ నయ్యసురుండు రథాంతరంబుపై
నెంతయు నెక్కి విల్లుఁగొని ♦ యేయ శరవ్రజముల్ రణోర్వి న
త్యంతము వీరబాహుని ర♦థంబు విఖండితమయ్యె నంబర
ప్రాంతముఁ జేరి వీరవరుఁ ♦ డాత్మ నుమాత్మజునిఁ భజింపుచుఁ. 264

వ॥ కోలాహలరవంబుల నసురసైన్యంబులుజూచి భయంపడఁ బాణిం గృపాణంబుఁ
గీలించి వేగంబున దానవురథంబుపై కురికి తత్సారథిం దలితంబొనర్చినంత రక్క
సుండుక్కుఁబోడక ధైర్యంబు వాటించి వామహస్తంబున దండంబుఁగొని వీర
బాహు నురం బణఁచిన నమ్మహావీరుండుఁ గినుకమీఱఁదమినమనంబున నద్దనుజ
శిరంబుఁ జరణంబునఁ దన్ని మహాఘోషణభీషణుఁడై ఖడ్గంబు రుళిపించుచు,
నరుగుచుండ నవ్వీరబాహు వెనుఁదవిలి కరవాలంబుఁగొని ఘోరాకారుండై
యసురేంద్రుం డరుగుదెంచిన, 265

క॥ కరవాలముఁ గొని వీరుఁడు, సురవైరిశిరంబుఁదుంచి ♦ సూర్యజుకడకుఁ
గర మనిపె వీరబాహుని,వరసాహస మెన్నఁదరమె ♦ వాక్పతికైనఁ. 266

క॥ అసురేంద్రుఁడు దిట్లు నీల్గుట, నసదృశకోలాహలంబు ♦ లడరఁగ దివిష
ద్విసరము మోదిఁచెను రా,క్షసగణము పలాయనంబు ♦ గాంచెను వేగఁ. 267

వ॥ అనిచెప్పి మఱియు, 268

శా॥ దీప్యచ్చంద్రికళావిభూషణ! జటా♦దీవ్యత్సురవంతీ! మహా
కాప్యగ్నివశరాస! గోపరివృఢ! ♦ వ్రజవేయభోగీంద్ర! సా
రూప్యాపాదక నైజనిర్మలతనుఁ♦ప్రోద్యత్ప్రభాలోక సం
తృప్యత్త్వాశ్రితభక్తలోక విలస♦న్నిశ్శ్రేయసశ్రీకరా. 269

క॥ భూ,కాండ,కృశాను, సమీ,రాకాశ, రవీందు, సోమ♦పాంగ! యపాంగా
లోకనపూరితభక్తా, నీకామితకామితార్థ! ♦ నిఖలాధారా! 270

ఇంద్రవజ్ర॥ కోదండకాండీకృత♦గోత్రిగోత్రా!
వేదండదైత్యారిప♦వితతివిత్రా!
పాదాంబుజాప్యామర♦పాద్యపాద్యా!
వేదాంతవేద్యేతర♦వేద్యవేద్యా! 271

గద్య:

ఇది శ్రీమదిందుధరసుందరపాదారవిందార్పితహృచ్ఛతపత్ర సకలసుకవి
జనానుగ్రహపాత్ర సుగుణస్తోత్రపవిత్రచరిత్ర కాశ్యపగోత్ర కోడూరి
యెల్లనామాత్యపౌత్ర శంకరామాత్యలక్ష్మ్యంబికాతనయ
వినయవిధేయ బాలసరస్వతీనామాంక వేంకటాచల
కవిప్రణీతంబైన శ్రీస్కాందమహాపురాణాంతర్గత
శంకరసంహితయందలి శివరహస్య
ఖండంబున యుద్ధకాండంబునందు
పృథమాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ

శ్రీగణాయ గురవే నమః.

శ్రీ స్కాం ద మ హా పు రా ణా ం త ర్గ త

శివరహస్యఖండము

యుద్ధ కాం డ ము.



ద్వివిధమంగళాశ్వాసము.

లావణ్యోజ్జ్వల ! పార్వతీ
కూలాసురశమన ! హర॥కుటిలింగితాత్మ
పాలితనూభవపాలన
శీలా ! నిర్మలశుభాంగ ! ॥ శ్రీ శివలింగా ! 1

॥ అవధరింపుము శౌనకాది మహామునులకు సూతుం డిట్లనియె. 2

—* శూరపద్మాసురుఁడు భూతసేనలఁ బొడిసేయుట *—

సీ॥ శూరవర్యుండైన ॥ శూరపద్మాఖ్యుఁడంత, భండనస్థలి గతప్రాణులైన
యతిశూరుఁడసురేంద్రుఁడను భ్రాతృసుతులను, రణపరాజితులగు॥ రాక్షసులను
గనుగొని శీఘ్రంబు॥గా రథంబునుదోలి, కోదండమున మార్వీ॥గూర్చి కడిమి
కృతల స్తకంజగు ॥ కేల తాడనఁజేయ, నిజతాడనంబేల ॥ నీవు సేసె
దిట్ల నీకును ఘటియించు ॥నిది యథార్థ, మనుచు నుసువు లెఱుంగునన్నల మోర్చి సె
జగతి నమ్మహాధ్వనివిని ॥ సకలసురలు, భయముఁ బొందిరి హరికంజ॥భవులతోడ. 3

వ॥ మఱియు, భూతంబులన్నియు భీతంబులగుచు పరిభూతంబగు విభ్రాంతిం జెంది
నంత నమ్మహారవంబు జగజ్జనంబులకు ద్వాదశాబ్దంబులు వినంబడుచుండె. 4

కం॥ విని యాధ్వని సేనాపతు, లనుపమశౌర్యంబు లొప్ప ॥ సద్భిలు తరువుల్
సునిశిత నానాయుధములు, గొని పరపిరి శూరుమీఁదఁ ॥ గోపం బడరన్. 5

కం॥ అవియన్నియు దశశరముల, భువిఁ జూర్ణముఁజేసి దనుజ॥పుంగవుఁ డంతన్
వివిధాస్త్రశస్త్రకోటులు, జవమున వర్షించె దివిజ॥సైన్యముమీఁదన్. 6

వ॥ అయ్యవసరంబునఁ దద్బాణహతంబులకు నిలువనోపక దివిజసైన్యంబు దైన్యంబు
నొందుచు, నేలంబడి పొరలువారును, నిట్టూర్పు నిగుడించువారును, మూర్ఛా

గతు లగువారును, నై నానావిధంబుల బరాభవంబు నొందిరి. 7

క॥ స్వేదభవు లంత సంగర, మేదిని కేగించి కినుక మీఱఁగ నపుడుం
తేదారుణబాణౌఘము, లాదానవుమీఁద గురిసి రతులపౌరిఁ. 8

మ॥ అసురేందుండు తదంబకావళు లసం భ్యాతాస్త్రజాలంబుల్
వెస ఖండించి రథంబుల్ దునిమి దోర్వీర్యంబు శోభిల్ల స్వే
దసముద్భాతులవక్షముల్ వొడిచి శస్త్రశ్రేణిచేత సమి
ద్వసుధ మూర్ఛిలఁజేసి సారె దివిజ వ్రాతంబు గంపింపఁగన్. 9

వ॥ ఇవ్విధంబున స్వేదోద్భవులు పడుటంగని నవవీరులలో శ్రేష్ఠుండగు వీరమార్తాం
డుండు మధ్యాహ్నసమయమార్తాండుండువోలెఁ బ్రచండతేజుం డగుచు నసర్ప
శంబుగా మార్గణాసారంబుల నద్దనుజాగ్రణిఁ బైఁ గురిసిన, 10

మ॥ దనుజేందుండు మహోరనం బెసఁగఁ దద్బాణౌఘ మస్తోగ్రిచే
దునియల్ జేసి తదీయఫాలమునఁ దోఁ ద్రోబాణసాహస్రముల్
ఘనలీలం బరపన్ సురాధిపుఁడు దత్కాండాళి ఖండించి భం
డనభూమండలిఁ జూపెఁ జండభుజదండప్రౌఢి యెంతేనియున్. 11

వ॥ అంతమహాశూరుండు తీవ్రనారాచసహస్రంబుల నవ్వీరమార్తాండకోదండకాండ
తూణీరంబుల ఖండించి వెండియుఁ బ్రచండకాండసహస్రంబుల నతని భూమండలిం
గెడపిన, 12

ఉ॥ అంతట వీరరాక్షసుఁ డుదగ్రపరాక్రమకేళిదక్షుఁడై
యెంతయు రాక్షసాగ్రణిపయిం బఱపెఁ నిశితాస్త్రపంక్తి దు
ర్దాంతత దానవుం డపుడు దద్విశిఖంబుల దుంచెఁ జాప మ
త్యంతపటిష్ఠతఁ దునిమి నాహవశౌర్యనిరూఢి మీఱఁగన్. 13

వ॥ అంత వీరరాక్షసుండు కోపంబు గదుర మహాసాహసంబున వానిరథంబుపైకెగసి
కరవాలంబున నతనిశరాసనంబు దునిమి తద్భ్రాతంబున భగ్నఖడ్గుండగుచు, 14

ఆ॥ వీరరాక్షసుండు వేగంబ శూరుని, ముష్టిఁబొదువ గడిమి మొనయ నతని
పదముఁబట్టి యుర్వీపదమున కెగఁజిమ్మి, నండభీతిదాక నసురవరుఁడు. 15

వ॥ ఇట్లు వీరరాక్షసుఁ డాకసంబునుండి ధరం దొఱఁగి, మూర్ఛాగతుండగుట గనుం
గొని వీరమహేంద్రుండు మహాబలపరాక్రమసాంద్రుం డగుచు, రౌద్రంబు నిగ్గి
దంబుగాఁ గోలాహలరవంబు లులియ నసేకసాయకంబుల దనుజనాయకుం
గప్పిన, 16

క॥ దానవపతి దద్విశిఖవి, తానము ఖండించి శస్త్రతతుల నిరువురు
న్మానక యుద్ధవ్యగ్రా, నూనళ్రమణమునఁ బోరి రుద్దండగతిఁ. 17

వ॥ అంత శూరపద్మాండు కోపారుణవీక్షణుండగుచు నంగారకణంబులం బోలె వేఁడిమి

గల వాఁడిములుకులు వేరువేరఁ గరచరణంబుల ముప్పదిముప్పదియు, నురంబున నలుబదియును, నాటించి మేటివీరుండగు వీరమహేంద్రుని మూర్ఛాగతుఁజేసి నయ్యెడ, 18

గీ॥ వీరధీరుండు రోషంబు ♦ విస్తరిల్లఁ, బరపె విశిఖసంఘంబులు ♦ పటిమ మెఱయ
దానవుఁడు వాని బాణకో♦దండములను,శరసహస్రంబుఁ ద్రుంచె♦శౌర్యమెసఁగ.

వ॥ మఱియు, నేడువాఁడినారాచంబుల నతనియరదము వియ్యలుచేసి నంత. 20

క॥ అలిగి మది వీరధీరుఁడు, చలమున దండంబుఁబరపెఁ ♦ జయ్యన శూరుం
డెలమిఁజతుర్విశిఖంబుల, దనితంబుగఁ జేసె దాని ♦ దారుణలీలన్. 21

వ॥ మఱియు నగ్గలంబగు బలం బినుమడింప నన్నిలింపవైరి పిడుగులుమోని బెడిదంపుట మ్మొల బదునాల్గింట నతనిభుజాదండంబులు ఛేదించి భూధరంబును వజ్రపాణియుం బోలె వీరవరుని సంగరాంగణంబునఁ బడగూల్చె నాసమయంబున. 22

ఉ॥ వీరమహేశ్వరుం డెదిరి ♦ వేగమ వీని శరాసనంబునన్
బోర జయింప రాదనుచు ♦ భూరితరంబగు శక్తి వైచినన్
శూరుఁడు దానిపైఁ బఱపె ♦ శుంభదనేకశిలీముఖంబులన్
వారక వాని నన్నిటి న ♦ వారణఁ ద్రుంచె మహాజవంబునన్. 23

వ॥ అమ్మహాశక్తి కులిశసన్నశంబగు రుద్రోవిభునివక్షంబునఁ బడి పాషాణగత లోష్టంబునుం బోలెఁ జూర్ణంబయ్యె. వెండియు దండంబుఁబూని యతండరుదేర శూరుం డేడువాఁడికోలలం బరపి యవ్వీరమహేశ్వరుని విగతసంజ్ఞునిం జేసె నంత.

గీ॥ వీరకేసరి కేసరి♦విధము దోప, వికృమించుచు బహుశర ♦ వృష్టి గురిసి
దైత్యుపై దానవుండు దో♦ర్దర్పమెసఁగ, నప్రశరములఁ దచ్ఛరా♦సనము దునిమె.

వ॥ తదీయంబు భగ్నంబుగావించి తదీయనిటలంబున శరసహస్రంబులు నాటినఁ.

ము॥ చలము స్మీఱఁగ వీరకేసరి మహా ♦ శైలంబు నాశూరుపై
నలఘుస్ఫూర్తిని వైవ వాఁడొక నిశా ♦ శాస్త్రంబునం దాని ద్రుం
చె లసచ్ఛౌర్యుఁడు నీరుఁ దంతి సమర ♦ స్తేమైకదోర్వైభవో
జ్జ్వలతన్ దైత్యురథంబుపై కురికి రో♦షస్వాంతుఁడై శీఘ్రముగ్. 27

వ॥ వజ్రనిష్పురంబగు నతనియురంబు గరంబునం జఱచి తదాస్థలనంబున భిన్న పాణియై యరదంబుతుంగలఁ బడిన శూరుం డతనిం గైకొని సుధాంబుధిఁ బడ వైచి,నంత నతండు కొండొకసేపునకు విముక్తమోహుండై నిజసేనం జేరి వెండియు యుద్ధసన్నద్ధుండై రెండవయిందు ద్రుంచునుంబోలెఁ జనుదెంచి మహా భీలంబగు కాలాస్త్రంబుఁ బ్రయోగించిన నది రుద్రోవిరుపక్షంబునఁ బడి శిథిలం బయ్యె, నంత. 28

క ॥ వీరాగ్రణి బ్రహ్మాస్త్రము, వారక బరగఁ దొడుంగె ♦ వడి నాలోనఁ
శూరుఁడు దద్వాక్యంబున, నారాచసహస్రశతము ♦ నాటించె వెసఁ. 29

వ॥ ఇట్లు నాటించిన వీరకేసరి మూర్ఛాపరవశుండయ్యె నయ్యోడ వీరాంతకుండు మహాకోలాహలం బాభీలంబుగా నొనర్చుచు, వీనిచేత నస్మచ్ఛేనలకుఁ బరాజయం బెట్లొదవనేర్చు, నని కోపం బొదువ నసురబలంబుల సింహనాదంబుచే భయంబు నొందింపుచు నుగ్రతరంబులగు శరంబులు వైత్యుపయిఁ గప్పినంత.

గీ॥ అవియు, ఖండించి దానవుఁ♦డాహవమున, నంబకసహస్రములు నించె♦నతనిమేన
నతఁడును సహస్రశరముల♦నవియుఁగొనియె, మేఘగర్జన లలర న♦మోఘలీల. 30

వ॥ అంత శూరుండు పరాక్రమోదారుం డగుచు వజ్రనిష్ఠురంబులగు, శతసహస్రం బులఁ దదగ్రశరశరాసనంబులం దునుమాడి మఱియు వక్షంబు భేదించి యవ్వీరాంతకు మూర్ఛితుఁజేసె. 32

—* వీరబాహుండు శూరసంహారుని నెదిరించుట *—

తే॥ అట్లు మూర్ఛాగతుండగు ♦ నతనిగాంచి, వీరబాహుఁ డుదగ్రత♦వెడలె నంత,
నమ్మహాబలుఁ గనుగొని ♦ యసురవర్యుఁ డేపెసంగఁగఁ బరుషో♦క్తినిట్టులనియె.

క॥ దూతవయి వచ్చి పూర్వము, వైతేయుల నాజిఁ గూల్చి ♦ దర్పమెసంగఁ
నాతనయునిఁ జక్కాడి మ,హాతీవ్రత మాయఁబన్ని ♦ యరిగితివిగదా. 34

ఆ॥ ధనువు కేల విడిచి♦దాత్య మిప్పు డొనర్పు, నాయనుజ్ఞ నట్లు ♦ సేయవేని
నిమిషమాత్రమునను ♦ నిన్ను సంగరభూమి, సంహరింతుసువ్వె ♦సత్య మరయ.

వ॥ అనియిట్లు పలుకుదానవువచనంబులు విని వీరబాహుం డిట్లనియె, 36

క॥ గుహునకు భటుఁడను దూతను, రహిమీరఁగ నగుదు నేన ♦ రాక్షస! నీకీ
బహుభాషలేల? సంగర,మహి వీరుఁడవేని నిలుము ♦ మార్కొన నాతోఁ.37

వ॥ అని యివ్విధంబున నమ్మహావీరుండు శూరునితోడ భాషింపుచుండు సమయం బున వీరబాహునిపై సహస్రకోటిశరంబు లయ్యసురవర్యుండు వర్షించె నపుడు.

క॥ వీరుం డన్నియ శరముల, వారించెఁ దదస్త్రములను, ♦ వారక మఱియుఁ
శూరుఁడు సాయకకోటుల, ధీరతవర్షించెఁ గోప♦దీపితుఁ డగుచున్. 39

వ॥ వీరబాహుండు కోటివిశిఖంబుల నయ్యంబకములఁ దునిమి, వెండియు రాక్షసేం దుని నిటలస్థలంబున శరశతంబులు నిగుడించిన నవియు బాషాణంబునంబడిన సూదులంబోలెఁ బుటమెగసి పుడమిం బడియె నంత, 40

ఆ॥ గుహునిశక్తిదక్క♦ గువలయంబున వీని, సంహరింప నాకు ♦ శక్య మగునె?
ఐన నిమ్మహాశి♦తాస్త్రజాలమ్ములు, భంజనింతు బాహు♦శౌర్య మెసఁగ. 41

సీ॥ అనినిశ్చయించుచు ♦ నవ్వీరబాహుండు, నారాచములఁ నించె ♦ శూరుమేన
దానవుఁ డవియెల్లఁ ♦ దద్దయు దునుమాడి, వారక తన్మీఁద్రి ♦ వక్షమునను
బాహువులందును♦బహుశరంబులు గ్రుచ్చె, వీరుఁడంతటఁ గోటి♦విశిఖములును
ధనుఁజేంద్రసూతుని♦ధరఁ గూల్చె నంతట, నసురుండు నేబది♦యంబకముల
వీరపుంగవునరదంబు ♦ వేగ దునిమె, నంత వీరవర్యుండు దు♦ర్భ్రాంతపటిమ
నొండొక రథంబుపై నెక్కి♦ యొగి సమీర,శిఖశరంబులఁ బఱపె దో♦స్తేజమలర.

మ॥ అవి శూరుండు సరకుసేయక చూచుచుండ సయ్యస్త్రంబు లచలంబుకంటెఁ గఠి
నంబగు తద్వక్షోమధ్యంబునంబడి చూర్ణంబులయ్యెఁ; మఱియు వీరబాహుం డా
భీలంబులగు కాలసూర్యాస్త్రంబులు దానవుపయిం బఱపిన, నవి యతనిఁదాఁకి
కుంఠితాగ్రంబు లయ్యెఁ. 43

ఆ॥ మఱియు వీరవరుండు ♦ మదిఁ గోప మడరంగ, బరపె వారుణేంద్ర♦బాణములను
దానవేంద్రు నవియుఁ ♦ దారసిల్లఁగలేక, వ్యర్థతరములగుచు ♦ నవనిఁ బడియె.

వ॥ అంత నవ్వీరవర్యుండు మహాస్త్రంబులఁ బ్రయోగించిన నవియు నతనిఁజేరి
లజ్జచేబలెం ధరణిగతంబులయ్యెఁ. మఱియుఁ దోడన మహాసంహారకారకంబులగు
నారాయణాస్త్ర బ్రహ్మాస్త్రంబుల బఱపిన, నవియు విస్ఫులింగంబు లుమియుచు
జని దనుజవరునురంబు దాకి ప్రతిహతంబు లయ్యెఁ. 45

శా॥ ఆవేళం దనుజేంద్రు భూరిబల మ♦త్యాశ్చర్యముగాఁగ నెం
తే వీక్షించి రశేషు లంతట మహా♦ధీరుండు శూరుండు గ
ర్వావేశంబునఁ బల్కెఁ వీర! భవదీ♦యాస్త్రాళి నాముందఁ బ్ర
భావింపం బడబాముఖాగ్నిగత శుం♦భన్మఖీకాళిగదా. 46

క॥ నిను మును దునుమఁగఁజాలనె?, ఘనమగు నీ యస్త్రశస్త్ర ♦ కౌశల మెల్లఁ
గనవలసి యూరకుంటిని, దునుముము నిఁక నిశ్చయముగ♦దురమునఁగడిమిఁ. 47

వ॥ అని కర్ణకఠోరంబుగాఁ బల్కిన, వీరబాహుండు కోపోద్దీపితుండై పాశుపతా
స్త్రంబు నారిం బోసి సమంత్రకంబుగా నతనిపైఁ బ్రయోగించిన నది మహా
భయంకరంబుగా విషపన్నగంబులఁ గ్రక్కుచుఁ జనుదెంచినఁగని శూరపద్మాండు
డానివియు నస్త్రంబుఁ బ్రయోగించె. 48

కం॥ దివి భువి నిండెను భయదా,రవముల నవి రెండు సంగ♦రమొనర్చి మహో
ద్భవమున నంత బ్రహర్తల, సవిధంబునఁ జేరె మగుడి ♦ సమరక్షోణిఁ. 49

క॥ నిబలము చెలినేఁ జూడుము, నా బాహుబలం బటుంచు ♦ నైపుణి దగ నెం
తే బాణంబులు బఱపె మ,హాబలుఁడగు శూరపద్మ ♦ డావీరుపయిఁ. 50

క॥ వీరుం డాతనిపై శిత, నారాచౌఘములు రయము♦నం బఱపె గడుఁ
శూరుఁడు తోడన దునిమె ను,దారతఁ దద్బాణవ్రజంబ ♦ దోవిశిఖములఁ. 51

క॥ అసమమగు శక్తి వీరుం, డసురపయిం బఱపె నదియు ♦ నతనియురంబున్
వెసఁ దాకి తునియ లయ్యెను, విసరి పఱపె నండ మసుర♦విభునురమునయిన్.

వ॥ మఱియు వీరభాహుండు దండంబు బ్రియోగించిన దానిం జీరికిం గొనక నసురదండంబు మహావీరువమ్రోమధ్యంబుఁ దాకి యతని మూర్ఛాపరవశుం జేసిన సారథి మూర్ఛాపనయనార్థంబు నరదంబు మరలించుకొని చనియె; నప్పుడు, 53

క॥ కొతుక మొప్పఁగ భూత,వ్రాతముపై దనుజవిభుఁడు♦ వర్షించె మహా
శాతశరావళి నప్పుడు, భూతంబులు వ్రాలె భీతిఁ♦బొందుచు దెసలన్. 54

— *సుదారన శూరపద్మానురుల యుద్ధము *—

వ॥ ఇవ్విధంబున నలుగడలకు నుగుకు భూతగణంబులను, మూర్ఛాగతుఁడైన సేనాధిపులను గనుంగొని మహాపరాక్రమధుర్యుండును, దేవసేనావర్యుండును, శాత్రవజయుండు నగు నప్పార్వతేయుండు కాగ్నేయ్యాద్రేకంబునఁ గోటిమార్తాండతేజుండై రథారూఢుండగుచుఁ జనుదెంచిన నానాస్త్రేశ్వరుంజూచి శూరపద్ముండిట్లనియె. 55

క॥ నీసేనాపతు లతులము,హోసాహసశాలు రంద ♦ ఆణఁగిరి వరుసన్
నీ సామర్థ్యముఁజూతు న,హో! సాగుమె బాలచేష్ట♦లుడుగుచుఁ బొమ్మా. 56

గీ॥ అవనియుండును దుర్బలు♦లైనయట్టి, తారకాకొంచు లట్లుగాఁ♦దలఁచి నన్ను
నిప్పు డెదిరింపవచ్చితే ♦ యిచ్చుకైన, నెఱుఁగవో మత్పరాక్రమం♦బీవ్రనుదిని. 59

క॥ వైకుంఠాదిసుపర్వా,నీకంబు భయంబునొంద ♦ నిన్నుజయింతున్
భీకరశస్త్రాహతులను, బ్రాకటభుజశౌర్య మెసఁగ ♦ భండనమందున్. 58

చ॥ అనవుడు షణ్ముఖుండు దర♦హాసవిభాసితవక్త్రపద్ముఁడై
యనియె దురాత్మ ! నీదు బల♦మంతయుఁ బోర నడంతు మూడుమా
ననుగని బాలుఁడంచు వచ♦నంబులు తుచ్ఛము లాడఁజెల్లునే
దనుజ ! వివేకహీనుఁడవు ♦ తద్దయు బుద్ధి నెఱుంగ వేమొకో! 59

క॥ భవదీయపాలనంబున, నవిరళ మలరారు పద్మ♦జాండసమూహం
బవలీలఁ గాల్పఁజాలదె, భవ్యలానలకణంబు ♦ పరికింపంగన్. 60

వ॥ అని కార్తికేయుండు నుడివిన విని శూరపద్ముం డులుకఁబడమిన మనంబున మధుసూదన త్రివిక్రమమూర్తియుం బోలె నభ్యున్నతంబగు చాపంబుఁ గైకొని గొనయం బెక్కించి గుణధ్వని గావించిన నదియు నప్తసాగర సంచలోత్తుంగ తరంగసంఘాతఘనఘుమారవంబులం బోలి మోసె నంత, 61

మ॥ బహుళోద్దండతరోర్వ్వీతాండవ ♦ భవభ్రాజత్ప్రదాభ్రస్ఫీట
మహనీయోన్నతి మించు కార్ముకము శుం♦భత్ప్రోత్థ ప్రౌఢభానీయా
గుహుఁడు జేసె గుణారవం బపుడు దిఙ్మండ్యల్పచ్ఛలించెఁ గడుం
దుహినాండంబులు భేదిలంబ టపట♦ధ్వానంబు నిండారఁగన్. 62

వ॥ అంత. 63

క॥ శూరుఁడు శరజాలంబు లు,దార వర్షించె గుహుఁడు ధనుర్ధ్వనిం
భోరన నఖిలజగంబుల, వారణ నిండార శౌర్య ♦ వైభవ మెసఁగన్. 64

క॥ సేనాని శస్త్రవర్షము, దానవుఁడై గుఱిసె ♦ గీష్మధారాధరసం
తానము లోలెఁ దదస్త్రము,తానము ఖండించి మిగుల ♦ దారుణభంగిన్. 65

క॥ శూరుం డతని శరావళి, నారూఢిగ దునిమి దశన♦హాస్రింబకముల్
ఘోరముగ మాయ శంభుకు,మారునిపైఁ బఱపె వికృ♦మంబు దలిర్పన్. 66

మ॥ శరజన్మండు తదంబకంబులు ని♦జాస్త్రశ్రేణి ఖండించి వే
మఱుఁ దద్బాహుబలం జతుర్దశకలం ♦ బంబుల్ ప్రయోగింపఁ ద
త్పరిఘర్షంబున కుంఠితంబు లగుచున్ ♦ బాటిల్లె నయ్యస్త్రముల్
హరసూనుం డది గాంచి భూరితరకో♦పాటోపముల్ మీఱఁగన్. 67

ఆ॥ ధనుర్ధనువుఁ ద్రుంచె ♦ ధరణీధరంబును
హరియుఁ బోలె శరస ♦ హస్రములను
బ్రహ్మ విష్ణువులకు ♦ భయదమౌ నాశక్తి
వైచె శూరుఁ డపుడ♦వార్యపటిమ. 68

క॥ గుహుఁడు చతుర్దశశరముల, మహితకోపమున దాని ♦ మర్దించెఁ గడున్
రహిమీఱఁగ వేరొకధను, వహితభయంకరుఁడు శూరు♦డుండి రయమునన్. 69

వ॥ అనేక శరపరంపర లమ్మహామహనిపైఁ జొనిపె నిట్లిరువురకుఁ బోరు ఘో
రంబయ్యె నయ్యెడ. 70

క॥ దానవు భుజముల నిర్జర,సేనానియుఁ జొనిపె నప్ర♦శిత బాణము లెం
తేనియు రణకోవిదుఁడై, భూనభముల సింహనాద♦ములు నిండారన్. 71

వ॥ ఇట్లు పరపిన నబ్బాణంబులు చదబ్బాహుఘట్టనంబున దుమురులై సమరాంగ
ణంబున దొఱంగుటయుఁ గనుంగొని కోపంబు గదుర మణ్ముఖుఁడు దానవుని
కోదండంబు ఖదునాల్గుబాణంబుల ద్రుంచి రథంబు శరసహస్రింబులం దును
మాడి మఱియు గుప్తరథంబుల బదునాల్గులక్షల విశిఖంబుల విదళితంబులఁ గావించె
నంత. 72

క॥ శూరుఁడు భీకరతర,ఘ్నారావమ్ములు సెలంగఁ ♦ జయ్యన వైచెన్
దారుణతర మగుశూలము, వారణ గుహుమీఁద శౌర్య ♦ వైభవమెసఁగన్. 73

మ॥ హరసూనుండును గోపవిస్ఫురణచే ♦ నాశూలముం నాల్గుని
ష్ఫురబాణంబులఁ ద్రుంచి సప్తశరముల్ ♦ జోడించి తచ్ఛత్రిముం
ధరపైఁ గూలఁగనేసి యొక్క నిశితా♦స్త్రం బేసి ఖండించి త
ద్ధరకోటీరము శస్త్రవం క్తి దునిసె ♦ న్దేహ్యాభరణాన్వితముల్. 74

వ॥ అంత శూరుండు విదళితకోటీరుండై లజ్జావనతముఖుం డగుచు, దరిద్రుడుఁబోలె గతహస్తబలుండై నిలిచె; నిట్లగుట నతనింగని సకలదనుజపీఠులును సింహనాదంబు లొనర్చుచు నద్దానవేంద్రునకు భాసటయై వివిధాయుధంబు లొక్కపెట్టఁ బ్రయోగించి కార్తికేయునితోడ దురం బొనర్ప దొరకొని రంత. 75

క॥ గిరితనయాసూనుఁడు భాస్కరకోటిసమానమైన ♦ చక్రంబు వెసఁ గరమునఁ దిప్పి సముద్ధతిఁ, బరపెఁ దిశ లదుర్వ దనుజ♦బలములమీఁదఁ. 76

వ॥ అయ్యవసరంబునఁ జక్రధారాహతిఁ గాళ్లు వ్రేళ్లునుం దునిసిపడువారును, ముక్కులుం జెక్కులుం దెగి యొఱలువారును, వీనులు, జానులును విలూనంబులై పొరలువారును, కరంబులు శిరంబులు ఖండితంబులై దొరఁగు వారును, నై రక్షోబలంబులు మృతిం గాంచె; నాసమయంబున బ్రధ్వస్తంబులైన రథంబులును, పరిహతంబులైన గజాశ్వంబులును, పరిస్కృతంబులైన కేతన చామరంబులుం గలిగి దానవబలంబులు మెసవ దండధరునకు నునిచిన రాజ్యభాజనంబునుంబోలె విదళితధవళాతపత్రసమాకీర్ణంబై నృత్యత్కబంధనిచయంబును, నానాపిశాచగణసంకులంబును, బరిభ్రమత్కాకగృధ్రనికరసమాకులంబునునగుచు సంగరాంగణంబు సూపట్టఁ, 77

తే॥ ఇట్లు దైత్యబలంబుల ♦ నేపణంచి, భానుకోటిసమప్రభా♦భాసి యగుచు పరిఘవిల్లెడు తచ్చక్ర♦పటిమఁ గాంచి, విష్ణుచక్రంబు కంపించి ♦ వినుతిఁ జేసె. 78

వ॥ అంత నా రథాంగంబు పార్వతేయుపాణిపద్మంబున మగుడ చనుదెంచి నిలిచె, నంత శూరపద్మాంకుఁడు, 79

మ॥ సమరంబందు సమస్తసైన్యములు నా♦శం బొందుటం జూచి చి త్తమునం దద్భుత మంది పాశుపతమో? ♦ తక్కింప శాపంబొకో వివతధ్వంసిని శక్తియొక్కొ? యిది భా♦వింపంగఁ గాకున్నచో సముదంచ ద్దివికోటిదీప్తి నిటులఁ ♦ సంహారముఁ జేయునే? 80

వ॥ అని యిట్లాశ్చర్యంబు నొందుచు శూరపద్ముండు తానొకండ కేవలంబ నిలిచి కోపంబు గచుర మహోరవంబును ఘోరతరంబునైన బ్రహ్మాస్త్రంబు ప్రయోగించిన నదియు బ్రహ్మరూపంబునఁ జెలంగుచు నబ్బాహులేయుసన్నిధానంబున కరుదెంచెనంత, దక్కరస్థంబగు శక్తి యయ్యస్త్రంబుఁ గబళించె.

క॥ శూరుండంతట వైష్ణవ,నారాచము గుహునిపై ని♦నాద మెసంగఁ ధీరతఁ బఱపిన నదియుఁ, వారక హరిరూప మొప్ప ♦ వడిజనుదేరఁ. 82

వ॥ కనుంగొని శక్తియు నిమేషమాత్రంబున దాని భక్షించె; శూరుండు మనంబునం గనలి నిదాఘమేఘంబులోలె గర్జింపుచుఁ బాశుపతాస్త్రంబు ప్రయోగించిన నదియు బహుమాయారూపంబులతో ధగద్ధగప్రభాజాలంబులు దశదిశలం

గప్పనసేకమృత్యుభటపిశాచభూతరక్షోభుజంగంబులం గ్రక్కుచు నుక్కుమిగిలి భయంకరంబుగా వచ్చిన గుహుండు లీలామాత్రంబున నయ్యస్త్రంబును నేలం గొనియెఁ; నయ్యెడ, 83

మ॥ వివిధాస్త్రావళి యాజి వ్యర్థమగుటఁ ♦ వీక్షించి శూరుండు శాం
భవబాహుపటువిక్రమంబు మది సంభావించి యత్యద్భుతా
ర్ణవమగ్నుండయి నిల్చె నంత గుహుఁడుఁ ♦ రక్షోవిభుం జూచి వై
భవ మింపొందఁగఁ బల్కె నిట్లు నగుచుఁ ♦ భాస్వద్వచోవైఖరిఁ. 84

ఆ॥ సురల విడువు మనుచు ♦ సొంపొంద నే మున్న, చెప్పలేదె చెప్పులఁ ♦ జేర్పవైతి
నీవు లక్ష్మవాహి♦నీబలంబులు దెచ్చిన్ని, సీకిరీట మిపుడు ♦ నేలఁ బడియె. 85

తే॥ శూర! యిఁకనైన విడుపుమీ♦సురల నెల్ల, విడువ వేనియునిజభుజా♦విజయమెసఁగ
నిన్నుఁ బరిమార్తుఁబూర్వంబు♦నీయనుజుని, దారకుఁ గూల్చినట్ల లఁడక్ష్యముగను.

—* కుమారస్వామి పిడిచిన శూరుఁడు చూయితు చగుట *—

వ॥ ఇపుడు దయచేసి నిన్ను విడిచెద ననిన గుహుని వచనంబులు విని శూరపద్మాండు తనబలంబు నెదిరిబలంబు నెఱుంగక బాలుండిష్విధంబునఁ బలుకనగునేయని మనంబున విచారంబు వొడమఁ బురంబునకుం జని నిజబలంబులతోడ మఱల నరుదెంచి యితనితోడఁ గయ్యంబు సేయనగునని తలంచి మాయారూపంబున నగరంబునకుం జనియె. గుహుండు శక్తిచేత నప్పుడు సంహరించుటకు సమర్థుండయ్యు నతనిబుద్ధి నెఱుంగఁ దలంచినవాఁడు గాన నూరకుండెఁ; నంత, 86

క॥ హరిముఖ్యసకలదివిజులు, శరజన్మునిఁ గాంచి మ్రొక్కి ♦ సద్వినయమునఁ
గరయుగళము మకుళించుచు, సరభసమునఁ జేసి రెలమి ♦ సంస్తుతుల గడుఁ. 88

వ॥ దేవా! నీవు సాహసోత్పరబ్రహ్మంబవు గావున నీలీల లఱమానుషంబులై యుండు, నిర్దురాత్ముని సంహరింప నీ కశక్యంబుగా దైనను వినోదార్థంబు వీని విడిచితివని యనేకవిధంబులఁ బొగడిన వేల్పులం గని మహాసేనుం డిట్లనియె. 89

ఆ॥ దివిజులార! వినుఁడు ♦ తిరిగి యీదనుజుఁడు, సమరమునకువచ్చుఁ ♦ జలముతోడ
నప్ప డర్దురాత్ము ♦ నణఁగింతు నాజి, నీయధర్మమందు సంశ♦యంబు వలదు. 90

వ॥ అనిన విని సర్వసుపర్వులును, భూతగణంబులును, సేనాధిపతులును, గోలాహలంబులం జెలంగి రయ్యవసరంబున నవసంఖ్యాధికలక్షవీరులగు భూతసైనికులును, విగతసమ్మోహులై కార్తికేయునిసన్నిధానంబునం బ్రమోదంబునం బొదలుచుండి రంత, 91

క॥ సేనానాయకు లందఱు, సేనానియనుజ్ఞ వడసి ♦ శీఘ్రంబున న
జ్ఞానవపుశతుఁతనమున, కానిరి మొగసాలఁ జాల ♦ నార్భటు లలియఁ. 92

వ॥ అమ్మహాధ్వని విని ద్వారపాలకుం డతిక్రోధుండనువాఁడు చతురంగబలసమన్వి

తుండై భూతగణంబుల నెదుర్కొని కయ్యం బొనర్చు నెడ దద్బలంబుల కోల్లలకు నిలువంజాలక నయ్యసురసైన్యంబులు పరాభవంబుఁ గాంచె. 93

క॥ అతిఘోరుఁడు రోషంబున, నతిఘోర మయోమయంబు♦నగు ముసలం బు
ద్ధతిఁ గొని వైచెను భూత, పతితులు పరువిడ దిగంత♦ఘటలంబునకున్. 94

క॥ కని యదియు మేఘనాముఁడు, ఘనశైలం బొకటి బూని ♦ కడుఁగోపమునన్
దనుజునిపై నేసిన నా,దనుజుఁడు ముసలంబుచేత ♦ దానిన్ దునిమెన్. 95

వ॥ మఱియు మేఘుం డమోఘుంబగు శతఘ్నుం బసురనురంబునం జొన్పిన నతండు మహారౌద్రంబున దష్టాధరుం డగుచు ముసలంబున వాని యురంబు మోదె నంత మేఘుం డతిజవంబున నెగసి కనుంగవ విస్ఫులింగములు సైదరఁ గరతలంబునం గపోలంబులం బగులుంజఱచిన నతండు గిరగిరందిరిగి ధరాతలంబునందొఱఁగె, నంత భూతసైనికులు కోలాహలంబు లొనర్చుచు యోజనోచ్ఛ్రాయంబును, పురాలంకారంబును నగు గోపురంబును బెకలించి సముద్రమధ్యంబున బృందారకులు మందరంబుఁబోలె బడవైచిన నందున్న దైత్య లనేకులు హతు లైరి. తత్సైనవేగంబున మహోత్కల్లోలజాలంబులు బురంబుల నావరించె. 96

సీ॥ మఱియు భూతాగ్రణుల్ ♦ మహితవిక్రమలీల, నుత్తరదిక్కున ♦ నున్నతమగు
సాలంబుఁ బడఁదోసి ♦ చయ్యనఁ బురిఁ జొచ్చి, భూరినిరర్గళ ♦ స్ఫురణ మెరయ
బహుదైత్యబలముల♦బరిమార్చి గృహముల, రత్నకాంచన వస్తు♦రాసులెల్లఁ
గోరిక లింపొందఁ ♦ గొల్లలఁగొని వీక, మరలి వేగంబ కు♦మారుఁ జేరి
రంత భగవంతుఁడగు శంక♦రాత్మజుండు, హేమకూటపురంబున ♦ కెలమిఁజనియె
జటులకోలాహలంబులు ♦ సందడిల్ల, సకలసిద్ధసైన్యములతోడ ♦ సత్వరముగ. 97

ఆ॥ సురగణంబు లపుడు ♦ సుమవృష్టిఁ గురిసెను, దేవదుందుభులును ♦ దివిని మొరసె
గరిమ వందిజనము ♦ లైవారమొనరించె, నాత్మగుణగణంబు ♦ లాదరమున. 98

భ॥ ఇట్లు గుహుండు హేమకూటపురంబు సేరి నిజభవనంబున నవరత్నసింహాసనాసీనుండై సైనికుల నిజనివాసంబులకుం జన నియోగించి హరి బ్రహ్మాది నిఖల దివిజగణసేవితపదాంబుజం డగుచు సుఖం బుండె. 99

ఉ॥ అంతట నింగిమీఁదఁ గిరి♦జాత్మజు దోర్విజయంబుఁ గాంచి యు
త్యంతము నిర్భయుం డగుచుఁ ♦ దామరసాప్తుఁడు రాగయుక్తుఁడై
పంతసమొప్ప వారుణది♦శాతరుణీమణిఁ గూడెనో యన
న్నెంతయుఁ బశ్చిమాబ్ధిఁ బడి♦యెన్ గళితాంశుకుఁడై రయంబునన్. 100

వ॥ అట శోకవిద్రుం డై యే పద్మకోమలాసమేతుండై మగుడకదనం బొనర్చుటకుఁ జింతింపుచు నిశ్చారహితుం డయ్యె; వంత, 101

చ॥ జనకు పరాభవంబుఁ గని ♦ శౌర్యధురీణుఁడు భానుకోపుఁడు
న్మనమున మాయనుం దలఁచి ♦ మంత్రిపురశ్చరణం బొనర్చి య
త్యనుపమయుద్ధపాటవ ము♦దారతఁ గాంచి విచారఖిన్నతన్
దనరెడు శూరపద్మసద♦నంబున కేగి స్వవృత్త మంతయున్. 102

వ॥ ఇట్లని విన్నవించె. 103

క॥ సేనాయుక్తుఁడ నగుచున్, నానాయుధపాణినై రణంబున వైరిన్
నేన జయింపఁగ నుంటిని, దానవవర! చెప్పకేల ♦ తరలితి నాతోన్? 104

క॥ బాలునితోడను బోరిన, యాలమున జయంబయేని ♦ యపజయమేనిన్
వాలాయం బపయశ మగు, నీ లోకంబందు కీర్తి ♦ యబ్బదు సూవే. 105

క॥ అనుమతి యొసఁగు ప్రభాతం,బునఁ జని వాని జయింతు ♦ భుజబల మొప్పన్
వినియెదవు దూతముఖమునఁ,గనియెదవు ప్రమోద మాత్మఁ ♦ గాంభీర్యనిధీ! 106

క॥ ఉరుతరశౌర్యస్ఫూర్తి, న్బరిపంథిఁ గెలువనేని ♦ భండనమందున్
బరగ మగుడి నీకడకే, నరుదేరను తథ్య మిది మ♦హాశౌర్యనిధీ! 107

వ॥ అని పలికిన సుతుని వచనంబులు విని మనంబున సంతసిల్లి శూరపద్ముం డతని కిట్లనియెఁ; బుత్రా! నీవు బాలుండవు సంగరకళాకౌశలపాటవంబులు సాలమిం జేసి మహాపరాక్రమాఢ్యుండగు నబ్బాలుతోడం గయ్యంబునేయ నశక్యంబై యుండుఁ గావున మనపురంబునకుఁ బూర్వంబు దూతభావంబున జనుదెంచిన వీరభానుని దద్బలంబులను గదనంబున మదం బడంచి సత్వరంబుగా నరుదెమ్మని తనయున కనుజ్ఞ యొసంగి శూరపద్ముండు నిజగృహంబున సుఖంబుండె, నంత భానుకోపుండు సమరప్రయాణాభిముఖుండై యుండుసమయంబున భూతసైనికులు పురలుంఠనమును, గోపురధ్వంసనంబును, సకలవస్తుసంగ్రహణంబును, ప్రాకారపతనంబును, నతిఘోరుని సంహారంబును గావించిరని చారులు విన్నవించిన, 108

ఉ॥ విని కోపంబున భానుకోపుఁడు మయు♦స్వీగంబ రావించి చ
య్యనఁ దొల్లింటికంటెఁగు పట్టణము దీ♦వ్యత్ప్రౌఢి నిర్మించఁ బం
చి నియోగించె సహస్రవాహిను లొగిన్ ♦ సేన ల్మహాకాయుతో
డను భగ్నంబగు కోటఁ బోవ నిఁక జం♦డప్రౌఢి దీపింపఁగన్. 109

వ॥ ఇట్లు నియోగించి భానుకోపుఁడు గృహంబున కరిగె నంత మయుండు పూర్వంబట్లు పురంబు నిర్మించి నిజమందిరంబున కరిగె నంత మహాకాయుండును సేనాసహితుండై యారాత్రి మహాదీపప్రభాజాలనిరస్త తమఃపటలుండై తత్ప్రాకారంబు జాగరూకుండై సావధానంబునం గాచుచుండె. 110

—* భానుకోపుఁడు వీరబాహుల నెదిరింప మాయను వేడుట *—

తే॥ అంత సూర్యోదయంబైన ♦ యసురసుతుఁడు, కాలకృత్యంబులెల్లను ♦ గరిమఁదీర్చి
యలపితామహమాయఁదా ♦ నాత్మఁదలఁచె, నదియుశీఘ్రంబయచటికి ♦ నరుగుదెంచె.

వ॥ ఇట్లరుగుదెంచిన దాని పదంబుల కెఱఁగి భక్తిపూర్వకంబుగా వినుతించి వీరబాహుకృతంబైన భంగంబు నెఱింగించి కార్యం బెట్టి సేయ ననువగునని విన్నవించిన. 112

ఆ॥ అసురి యనియె నప్ప ♦ డప్పాతుర్తితోడను, బ్రహ్మవిష్ణుముఖసు ♦ పర్వులెల్ల
మిగుల నార్తులైరి ♦ మీచేతఁ గావున, నిపుడు మీకు విజయ ♦ మెట్టులగును? 113

వ॥ అని యిట్లు పలుమారుం బల్కిన మాయకు శూరసుతుం డిట్టనియె. 114

తే॥ పాతుర్తిపై నీకు మదిలోనఁ ♦ బరమకరుణ, గలిగెనేనియు నిప్పుడు ♦ గదనభూమి
వీరబాహునిగెలువంగ ♦ విపులపటిమ, నాయుధమొసంగవలయునో ♦ యంబ! నాకు.

వ॥ అని వేడిన భానుకోపునకుఁ బితామహియగు మాయ సమరంబున విమతమోహకరంబగు నస్త్రం బొసంగి నీకిద్దినంబున రణంబున దీనివలన విజయంబగు పొమ్మనిపల్కి యమ్మునిరక్కసి యదృశ్యయయ్యె; నంత శూరాత్మజుండు సంతోషంబు దనర ననుపమానంబగు మాయాస్త్రంబును ధనుస్తూణీరంబులును వజ్రసన్నిభంబగు కవచంబును, పవన శమనాగ్ని చంద్రార్కబ్రహ్మవిష్ణుశరంబులును, నస్త్రరాజేశ్వరంబగు పాశుపతాస్త్రంబుఁ గొని వేర్వేర దశసహస్రవాహినులగు రథగజ తురంగంబులును, వింశతిసహస్రవాహినులగు కాల్బలంబులును నడతేర మహారవంబులెసంగ సంగరోత్సుకుండగుచు వెడలె నపుడు. 116

సీ॥ పటుతరకాహళ ♦ పటహభేరీధ్వనుల్, బ్రహ్మాండభాండంబుఁ బ్రిబ్బిరొనియె
సైన్యసముద్భూత ♦ జగతీపరాగముల్, జలజాతమిత్రమం ♦ డలముఁ గప్పె
ఘనవారిధారలఁ ♦ గడు తుండములఁగ్రోలి, వమధువుల్ సింధుర ♦ వ్రజముగురిసె
నభ్రవీథులకథ ♦ నవలీల లంఘించి, జవమొప్ప సైంధవ ♦ చయము జనియెఁ
జటులరథచక్రనినదముల్ ♦ సందడిల్లె, నగ్నినేత్రులు కృష్ణాంగు ♦ లైన దనుజ
భటులు పటుతరవిక్రమార్భటులు నగుచు, వితతకోలాహలంబుల ♦ వెడలిరెలమి.

చ॥ గజములు తేరులుఁ హారులు ♦ గాల్వురు గిక్కిరియంగఁ జామర
ధ్వజములు ఛత్రము ల్బహువి ♦ ధంబుల నీడ లిడంగ నయ్యెడఁ
బ్రిజనితమా తమం బతుల ♦ భాసితరత్నవిభూషణాయుధ
వ్రజఘనదీధితిచ్ఛటల ♦ వాదిత మయ్యె దిగంతరంబులఁ. 118

వ॥ ఇవ్విధంబున భానుకోపుండు సకలసైన్యంబులతోడఁ జని నిముసమాత్రంబున నిజపురద్వారంబున నిలిచి సహసాశ్వముఖుండను దూతంగని యిట్లనియె. 119

క॥ చని వేగ వీరబాహుం, డనియెడి నద్దూతతోడ ♦ నస్మద్వచనం
బును దెల్పుము నే నిప్పుడు, నిను మార్కొనవత్తు నాజి ♦ నిలువు మటంచున్. 120

వ॥ అని పనిచిన నద్భూత సత్వరంబునం జని వీరబాహుఁడు కవ్విధం బెఱింగించిన,121

క॥ విని వీరబాహుఁ డపు డ,ట్లన కానిమ్మని కుతూహలమ్ము దలిర్ప్ బనిచి వెస వాని నంతట, ఘనమతి వీరుండు గుహుని ♦ కడ కరిగి తగన్. 122

ఆ॥ పరమభక్తితోడ ♦ భార్యాసమేతుఁడై, ప్రణుతిఁజేసి చరణ♦పంకజముల కధికవినయ మొప్ప ♦ నంజలి గావించి, పజ్జనిలిచె నపుడు ♦ భావమలర. 123

వ॥ అంత సర్వభూతాంతర్యామియగు నక్కార్తికేయుఁ డతని కిట్లనియె. అగ్గురా త్ముండు సీతోడఁ గయ్యంబునకుఁ జనుదెంచినవాఁడు గావున నీవు సహస్రా వాహినులగు భూతగణంబులఁ గూర్చుకొని సేనాధిపతులగు నష్టాధికలక్షవీరు లతోడఁ జని వానితోడ సమరంబునకు సమకట్టు మతఁడు మాయాస్త్రంబు మ్రాఁపై బ్రయోగించు నయ్యస్త్రంబును మహోజ్జ్వలంబగు మదీయ శక్తి యపహతంబుఁ గావించునని చెప్పి నియోగించిన వీరబాహుండు స్కందునకు నమస్కరించి రథారూఢుండై భూతగణసింహనాదంబులును, పటహాది వాద్య ఘోషంబులును రోదసీకుహరం బాతయు నిండ సంగరాంగణంబుఁ జేరె నంత.

క॥ దానవులు ప్రళయమేఘము,హానాదంబులు సెలంగ ♦ నాయుధతతు లెం తేనియు భూతగణంబుల,పై నిర్జరసేనపైనఁ ♦ బఱపిరి కడిమిన్. 125

వ॥ ఆసమయంబున విదారితచరణంబులును, విదళితకరంబులును, విలూననాసా పుటకర్ణంబులును, విఖండితశీర్షంబులును, విచ్ఛిన్నకవచంబులును నై భూతసైన్యం బులు సైన్యంబు నొందుచు నేలం గూలుటం గని మహావీరులగు సేనాధిపతులుం దమతమ బలంబులం బురికొల్పికొని దనుజబలంబులపై నురవణించి పోరు ఘో రంబుగా సల్పునెడ నద్దనుజవీరులు దదీయాయుధాఘాతంబుల శిరంబులు కరం బులు దెగి రుధిరంబులు దొఱుగ నేలం గూలువారును, శరంబు లురంబులు గాడిచనిన బరవశులై కళవళంబొందువారును, సదమదంబుగా గదలమోదినఁ బిండీకృతగాత్రులై మడియువారును, ఖేదంబులఁ బాదంబులఁ బట్టి మేది నిం జదిపి డిగ్గిరం ద్రిప్పి తెప్పరంబుగా నుప్పరంబున కెగయవైచినఁ దెప్పన నప్ప యోనిధిం బడువారును నై యిప్పగిది బహుబలంబులు హతంబు లయ్యె; నంత,

సీ॥ త్రిపురదానవులనుఁ♦దెగటార్చు హరులీల, విజయాంబు రాజిల్ల♦వెలయునవియు బంచాయుధంబులై ♦ బరగునీల తనువుల, హరియట్ల దనుజుల ♦ నణచునవియు నాదికాలము దంష్ట్ర♦హరసూనుఁడును బోలి, దితిజదంతములు భే♦దించునవియు గిరివరాకారముల్ ♦ కరివక్త్రములు మీఱఁ, గ్రాంచతారకులట్ల ♦ మించునవియు నగుచు జెలఁగి భూతంబు♦లద్భుతముగ, నమితవిక్రమధుర్యులా ♦ నసురవరుల జక్కడంచెను నిస్తుల♦సాహసమున, కదనమున నిట్లు నానాప్ర♦కారములను.127

—* వీరబాహు భానుకోపుల ద్వితీయయుద్ధము *—

వ॥ మఱియు నజుని భూలంబునం గుఱ్ఱిచ్చివైచిన మహాభైరవుండునుం బోలె గొన్ని

భూతంబులు సెలంగె. మఱియుం గొన్ని భూతంబులు పరాక్రమసమేతంబులై దనుజబలంబులం గలంచునెడఁ గొంద అసురు లురవణించి పూర్వకాలంబున హరిబ్రహ్మేంద్రుల జయించి విక్రమావక్రంబగు చక్రంబునం గూలిన జలంధరు చందంబున భూతసైనికులచేత హతు లైరంత, వీరభాహుండు నిష్ఠురశరాసారంబులు గురియుచు రక్కసిసీరుల నుక్కణంచుటం గని భానుకోపుండు కోపంబు గదురఁ జాపంబు గుణారావంబు గావించి మహారవాటోపం బెసఁగ సంగరంబునర్పఁ దొడంగిన వీరభాహుండును విదారితాసురసమూహుం డగుచు నతని తోడం దలపడియె; నప్పుడు, 128

చ॥ ఇరువు రొగిం బరస్పరజయేచ్ఛఁ జెలంగ నభంగశౌర్యవి
స్ఫురణల గబ్బిబెబ్బులుల ♦ పోలిక నిశాతశిలీముఖావళుల్
గురిసిరి తచ్ఛరంబులును ♦ గూర్చిరభుజంగములట్ల పోరి భీ
కరతఁ బరస్పరాహతులఁ ♦ గక్కిన భంగమునొందె నన్నియున్. 129

వ॥ మఱియు నయ్యిరువురు రథారూఢులై కోలాహలంబు లొనర్చుచు నిమిషమాత్రంబున ననిమిషలోకంబును, బ్రహ్మవిష్ణులోకంబులును, సాగరంబులును, దిక్కులును, జక్రివాళాచలంబును డాయుచు నత్యద్భుతంబుగ నాలం బొనర్చి రంత,

శా॥ కోపస్ఫూర్తిని భానుకోపుఁడు మహాఘోరంబుగా విస్ఫుర
దోష్పంబుల్ గడు వీరభాహువిపయిన్ ♦ దుర్వారతన్నాఁటు నా
టోపం బొప్పఁగ వీరపుంగవుఁడు దోష్ణో రోమ మొంతేనియున్
దీపింపఁ సమరాంగణంబున లస♦త్తీవ్రప్రతాపంబునన్. 130

మ॥ సునిశాతాస్త్రసహస్రములన్ గురిసి తత్సూతుం బడంగూల్చి కాం
చనరత్నస్ఫురితోన్నతంబు రథముం ♦ జక్కాడి, యత్యంతవే
గ నిరస్తానిలసైంధవప్రకరముం ♦ ఖండించి యాభీల సిం
హనినాదంబులు జేసి భూనభము ల♦ల్లాడఁ జయోగ్రుఁడన్నతిన్. 131

వ॥ అంత దైత్యుండు వేఱొక్కరథం బెక్కి శరాసనంబున శరంబులు సంధించునంతలోన నవ్వీరభాహుండు దద్భుజాంతరంబున శరసహస్రంబులు గీలు కొల్పె నది గనుంగొని భూతంబులు కోలాహలంబు లొనర్చి మించె; 132

ఉ॥ అత్తఱి భానుకోపుఁడు మహాగ్నిహోత్రము మొప్పఁగ వారుణాస్త్రము
దవ్వలితిని బూని వైవ నది ♦ దిక్తటము నభము జగంబు లు
ద్యత్తరలీలఁ గప్పి కడు ♦ నంబుధు లేడును ఘూర్ణిలంగ, భా
స్వత్తమఘోష మొప్ప వెస♦వచ్చె భయంపడ భూతసంతతుల్. 133

వ॥ ఇట్లుఁ వచ్చిన గనుంగొని వీరభాహుండు, 134

ఉ॥ ఒక్కెడ విస్ఫులింగములు ♦ నొక్కెడ మంటలు, ధూమ మొక్కచో
నొక్కెడ దీప్తి ఘోమములు ♦ నొక్కెడ నిండ, నదీనముద్రముల్

గ్రీకుకున ఘోషిలంగ భువి ♦ గంపమునొందఁ జలింపఁ దారకల్
మిక్కిలి పావకాస్త్రము సమిద్ధరణిఁ బఱపెఁ సమృద్ధిఁ. 135

వ॥ ఇట్లు పరపిన నది యవ్వారుణాస్త్రంబు వారించి భానుకోపునిం డాసిన నద్దను జుండు గనుంగొని వాయవ్యాస్త్రంబు నిగుడ్చి నంత నదియును లోకంబులు భయోద్రేకంబు నొంద నేరికిని దుర్నిరీక్ష్యంబై మహాసంరావభీషణంబు నగుచు నాగ్నేయంబు నాక్రమించి యవ్వీరాగ్రణిపైఁ బరతెంచునెడ, 136

మ॥ కడుకోపంబున వీరబాహుఁడు మహోగ్రంబైన నాగాస్త్రమ్ము
విడిచెఁ భీషణరావ మొప్ప నదియుఁ ♦ విశ్వంబు నిండారఁగా
పడగల్ విప్పి మహాగ్నికీల లడరఁ ♦ బల్మారు నిశ్వాసముల్
గడలఁ గ్రిమ్మగ నేగుదెంచి యవలీలఁ మ్రింగె వాయవ్యమ్ము. 137

వ॥ అంత భానుకోపుండు దానింగని గారుడాస్త్రంబుఁ బ్రయోగించిన నదియు ననేకతార్క్ష్యరూపంబులతోడఁ జని గరుద్వాతధూతంబులై నాగవ్రాతంబులు తూలంబులకరణి గగనంబునం దూల సరిత్సాగరంబులు కలంకంబొంద నిజతుం డంబున నప్పన్నగాస్త్రంబు విడిచె నప్పుడు. 138

మ॥ అతులస్థేముఁడు వీరబాహుఁడు నితాంతామర్షదుర్వ్యాప్తితఁ
బ్రతిరోధించుచు వెండియుఁ నిజభుజా♦పాండిత్య మేపారగా
నతిభీమం బతిశౌర్యధామ మనివార్యతాసనంధాయకం
బతిదీప్తంబు వృషాస్త్రమ్ము బఱపె నత్యంతంబు ఘోరంబుగఁ. 139

సీ॥ గళనిరర్గళరణ♦ద్ఘంటాగణత్కార, ఘనకింకిణీధ్వనుల్ ♦ గడల క్రమ్మోయఁ
గులధారుణీధర♦కూటపాటనమహా, పటుతుంగశృంగమ్ముల్♦భాసిలంగ
సప్తపారావార ♦ సంక్షోభకరచల, ద్వాలజాతానిల ♦ వ్రాత మడరఁ
గకుభంత మదదంతి ♦ కర్ణతాళవిదార, నిష్ఠురధ్వానముల్ ♦ నివ్వటిలఁగ
జటులఖురపుటభూతసం♦జాయమాన, బహురజోవీథి మర్కటీం♦బంబుఁ గప్ప
దనుజసైన్యంబులెల్లను♦దల్లడిల్ల, నావృషాస్త్రంబుచనుదెంచె♦నతులమహిమ. 140

వ॥ ఇట్లు చనుదెంచి పతంగాస్త్రంబునుఁ గబళించి వితథంబుఁ గావించి దానవుం గది యంజనిన నంత నద్దానవుండు రౌద్రోద్రేకంబున యామ్యభాస్త్రాస్త్రంబులు నమంత్రికంబులుగాఁ బ్రయోగించిన నవియు మహాఘోషంబుగా నిర్ఘోషింపుచు నరుదెంచి యావృషాస్త్రంబును గాంచి భయకంపితంబులై పరిణామంబు లొనర్చి యథామార్గంబునం జనియె; మఱియు నసురుండు మహోదారణంబగు నారా యణాస్త్రంబుఁ బరపిన నదియు ననేక నారాయణాకారంబును, ధృతపంచా యుధంబును, యతి భీమంబు నగుచు మహాజవంబునం జనుదెంచి వృషాస్త్రం బుతోఁ బోరుచున్నఁ గని దానిపై వీరబాహుండు వీరభద్రాస్త్రంబుఁ బ్రయో గించిన నయ్యస్త్రం బనేకకోటివీరభద్రపరివృతం బగుచు, 141

మ॥ కడురోషంబున నాకసంబు వణఁకఁ ♦ గంపింప భూభాగముఁ
జడధుల్ ఘూర్ణిల భూధరంబు లదుర్వన్ ♦ జండపరిచండోద్ధతిన్
మిడిగుడ్లుం బ్రళయాగ్నికీల లడరఁ ♦ భీమాట్టహాసంబులో
వడి నేతెంచె మహోగ్రమై కిలకిల♦ధ్వానంబులుఁ మీరఁగఁ. 142

వ॥ ఇట్లేతెంచి నారాయణాస్త్రంబు నివారించి యరుగుదెంచుదానిం గని, 143

ఆ॥ అంతభానుకోపుఁ ♦ డధికరోషంబునఁ, బాశుపతముఁ బఱపెఁ ♦ భూధిమోర
వీరబాహుఁడదియు ♦ వీక్షించి వేగంబ, యదియె విడిచె శౌర్య♦మతిశయిల్ల. 144

వ॥ అపు డా పాశుపతాస్త్రంబు లుభయంబులును, విజృంభితప్రళయదహనసంరంభ భీషణంబులు నుజ్జ్వలితసంవర్తసమయమహానలజ్వాలాభీలంబులు నుధ్వాంత హాలాహలభయదంబులు నుదీర్ణవిలయమహోర్ణవంబులు నుద్భూతకల్పాంత పుష్కలావర్తకాంభోధరంబులును, శృంఖలవిహరద్భూతప్రేతపిశాచనిచయం బులు నుదయదనంతాద్యష్టనాగేంద్రసముజ్జ్వలంబులు నుదంచితాఖువా హనగణనాథగణసమాకులంబులు నురుమోహాకారకంబులు నుదగ్రదంష్ట్రాకరాళ ముఖమృత్యుగణభీకరంబులు నుత్పాదిత మహోన్నసింహాశరభసముదయ భయా నకంబులు నుద్దీపితఖట్వాంగ ముసల ముద్గల భిండివాల ముసుండిక పరిఘ తో మర శతఘ్ని పాశ బాణ టంకాంకుశ గదా శక్తి చాప పాశ కుఠార త్రిశిఖా కరవాల హోదినీపగ్రిముఖ నిఖలాయుధభాసమానంబులు నుత్తుంగభూత పిశాచ సింహ శార్దూల శరభ శతాంగ మాతంగ తురంగ వృషభ విమానాద్య నేకవాహనాయుధ నానారుద్రగణపరివేష్టితంబులు నున్నిద్రభద్రభాస్వ్య పౌరందర వారుణ వాయవ్య యామ్యాదిమహాస్త్రపరీవృతంబులు నుద్వేలగర్జా భర్జమాన జగజ్జాలంబులు నున్మీలితప్రాకృమంబులు నగుచు ఘోరంబుగా బరస్పరంబు బోరిన నయ్యుద్ధంబు పరిశుష్యన్నదీసముద్రంబును, బరిదహ్య మానభూనభోంతరంబును, బ్రకంపితదిగంతదంతావళంబును, బ్రశమితౌర్వానల జ్వాలారవంబును, బరిభూతజంఝామరుద్ఘోషంబును, బరిత్రస్తపన్నగరాజాది వరాహకూర్మంబును, బరిధూయమాన నానాజంతువిరచితహాహాకారంబును, బరి తప్యమానతారాగ్రహంబును, బరిస్ఫోటితాజాండకటాహంబును, బ్రతిమువా ర్ధ్యాకులజలజాలయాస్వయంపరిరంభజనార్దనంబును, బతిసమాగమనిరంతరా నక్తమునిపత్నీకదంబంబును నయ్యె; నయ్యెడఁ బ్రళయకాలంబునంబోలె నసేక సైన్యంబులు హతంబులయ్యె; భీషణభీషణంబును, మోహకమోహకంబును, మృత్యుమృత్యుప్రదంబును, సర్వభూతభయావహంబును నగు నమ్మహాస్త్ర ఘోషంబాకర్ణించి శూరపురనివాసులగు సురులందఱు భయభ్రాంతులైరప్పుడు,

క॥ ఇది యేమొకో యని శూరుఁడు, మదిని విచారంబునొంది ♦ మసలక వేగం
బది యరయుటకై దూతను, బదపడిపుఁ జ్రేంచెఁ గార్య♦పటిమ దలిర్పన్. 146

వ॥ అంత నద్దూత తిద్వృత్తాంతంబు నంతయు నెఱింగివచ్చి శూరునితోఁ జెప్పిన, 147

క॥ శూరుం డిట్లని పలికెను, వారలతో వీరబాహు ♦ వరశౌర్యకళా
భారేయు దూతయని యీతీరుఁదలంచితి నొకింత ♦ తెలియక మదిలోఁ. 148

వ॥ అని ప్రశంసించుచుఁ జెనంత నప్పాశుపతాస్త్రంబు లట్లతిభయంకరంబులుగాఁ బోరి తమసమరంబున లోకంబులకుఁ బ్రళయం బగునని తలంచి నివృత్తంబులై ప్రహర్షలం జెందినఁ గనుంగొని దేవతలు హూనంబున నూరకుండిరంత, 149

—* భానుకోపుఁడు వీరబాహ్వాదుల మోసముచే సముద్రమున ద్రోయుట *—

శా॥ భానుకోపుండు విధ్వస్త♦సేనుఁడగుచుఁ, గపటమునఁజనియాభ్రమా♦ర్గమునునుండె
దత్పలాయనమెఱిఁగిభూ♦తములగములు, జటులకోలాహలంబులు♦సలిపెఁ బెలుచ.

క॥ దానవుఁడు గగనపథమునఁ, గానబడఁ భీతిచేతఁ ♦ గడుఁదొలఁగెన నా
భానుండప్పుడు విగళ, ద్భానుండై పడియె నపర♦పాథోనిధిలోఁ. 151

ఆ॥ అఖలవీరులంత♦నలభూతతతితోడ, శివకుమారునంఘ్రి ♦ సేవఁ జేసి
యెల్లివత్తమనుచు ♦ నీప్సిత మలరంగఁ, జని వసించిరెలమి ♦ స్వస్థులగుచు. 152

వ॥ ఇట్లు జయంబుఁగాంచి భూతసైనికు లరుగుట నగ్గనుంగొని భానుకోపుండు దురంత చింతాక్రాంతుఁడై, 153

క॥ ఇపుడే నూరకపోయిన, నపజయమగుననుచు మగుడ ♦ నలమాయాస్త్ర బహరి
మితమోహకరమును నిపుణుఁడై పఱపె భూ♦తనిచయముమీఁదఁ. 154

వ॥ అదియును గల్పాంతఘనాఘననిర్ఘోషభీషణంబై యనేకాదిత్యసంకాశంబగుచు నరుగుదెంచి సకలసేనాపతులతోడ భూతగణంబుల మూర్ఛాక్రాంతులం జేసి బంధించి శుద్ధోదకార్ణవమధ్యంబునఁ బడవైచె నంత సంతోషంబున భానుకోపుండు తండ్రిసముఖంబునకుం జని, 155

క॥ వైరిని జయించివచ్చితి, వారధిఁ దోచితిని వీర♦వర్గము నెల్లఁ
ఘోరాజి నెల్లి బాలుని, బీరం బణఁగింతు బాహు ♦ వీర్యం బెసఁగఁ. 156

వ॥ మఱియు, 157

క॥ వారిజభవాది దివిజులఁ, గారాగృహబద్ధులుగను ♦ గావింతును నా
శూరుఁడు విని సుతువచనము, భూరికుతూహలము మదిని ♦ బొదలంగ దయఁ.

వ॥ అతనిం గౌగిటంజేర్చి శిరంబు మూర్కొని చెంగటం గూర్చుండ నియోగించి రత్నకోటీరాద్యనేకదివ్యభూషణంబు లొసంగి ప్రియంబు సెప్పి యెల్లి సకల దేవతల మదీయాజ్ఞఁ జయించుమని యాదరించె; నంత నతనియనుజ్ఞను భానుకోపుండు గృహంబునకుం జనియె; నట విబుధులు విమన్నహృదయులై వీరుల విపద్దశ విన్నవించుటకు గుహునివిధంబుఁ జేరి రంతకు మున్న నారదుచేత విదిత వృత్తాంతుండై,

—* కుమారుండు వీరబాహ్వాదుల సముచ్ఛ్రయమునుండి లేవదీయుట *—

క॥ శివసూనుఁ డపుడు మాయా, స్త్రీవిభు క్తినిఁజేసి వీర ♦ సంఘంబు నిలఁ
జవమునఁ దోడ్కొని రమ్మని, రవికోటిద్యుతిని శక్తి ♦ రహి ననుపుటయుఁ. 160

మ॥ పరిశయాంభోధరవిస్ఫురతులిత శుం♦భద్ధ్వోమసంరంభముఁ
వెలయఁ గాఢతమాంధకారపటలీ ♦ విధ్వంసనాభీలమై
జ్వలదుద్వేలవిషాగ్నికీల లడరఁ ♦ ఝుంఝూమరుద్వాతముల్
బలు ఘోషింపఁగ లోకసంఘములు కం♦పంబొంద నాతేనియ్యఁ. 161

క॥ రవి చంద్ర విష్ణు పద్మజ పవనాగ్ని కృతాంత వజ్ర ♦ వరుణాస్త్రంబుల్
స్తవము లొనర్చుచుఁ దోడన, యవిరళగతి రాగ భీమ♦ణార్భటు లొప్పఁ. 162

వ॥ సత్వరంబుగా శక్తి చనుదెంచ నద్దానిం గని సముద్యుండు భయకంపితవిగ్ర
హుండగుచు నాచేయు నపరాధం బొక్కింతయైనం గలదే; నీకు రక్షణీయుండ
నని స్తుతిశతంబులు సేయుచు ననేకదండప్రణామంబు లాచరించిన, 163

క॥ శరనిధిని మనిచి మాయా, పరిమోహితమైన వీర♦వర్గము లేపెఁ
వరపటిమ శక్తి యంతట, నురుబలు లవ్వీరు లబ్ధి ♦ నుత్పితు లగుచుఁ. 164

వ॥ సకలలోకపావనియగు యాశక్తిం గని ప్రణమిల్లి పూర్వకాలంబునఁ దారక
మాయామోహితులగు మమ్ము సంరక్షించి తిప్ప డిమ్మహోపదవలనఁ గాచితి
నీకెయ్యది ప్రత్యుపకృతి సేయంగలవారచుని స్తుతించిన, శక్తి వారల కిట్లనియె.

క॥ వెస దనుజునిమాయాస్త్రం, బసదృశమహిమఁ బోకార్చి ♦ యాదఱ మిము నిం
పెనఁగఁగఁ దోడ్కొని రమ్మని, పొసఁగ ననుం బనిచె గుహుఁడు ♦ భూరికరుణతోనన్.

వ॥ అది గావున మీర లరుదెండని పల్కి యప్పుడ మరలి గుహుం జేరె. 167

ఆ॥ వీరబాహుఁ డపుడు ♦ వీరుల సేనా,ధిపతులఁజూచి పలికె ♦ దితిజపురము
క్రోశమాత్ర మిటకుఁ ♦ గ్రూరత దానవుఁ, డందు నుండు దర్ప ♦ మతిశయిల్ల.168

వ॥ వాఁడు సకలనిలింపుల మోహింపంజేసి నిష్పండప్పట్టణంబు సొచ్చి లుంతనంబు
జేసి యనలంబు దరికొల్పిన దాన నలిగి దానవుం డరుదెంచు నప్పు డభ్యానుపోపు
రూపుమాపెద; నట్లుగానిచో శరశరాసనయుక్తుండనై యగ్నిప్రవేశంబుఁ
జేసెద ననవుడు, 169

తే॥ వీరబాహునివిధమున ♦ వీరవరులు, భానుకోపుని బరిమార్పఁ ♦ బ్రతినవట్టి
సారికోలాహలంబులు ♦ సందడిల్ల, దితిజనగరంబు పశ్చిమ ♦ దిశకుఁ జనఁగ. 170

మ॥ వరసింహాసనరూఢుఁ డంత కవిభా♦స్వద్దీప్రజాలుండు భా
స్వరమాయాతనయుండు వ్యాఘ్రిముఖుఁడన్ ♦ ద్వారక్షకుండొప్ప ద
ద్దురుకోలాహల మాలకించి మదిలోఁ ♦ గోపంబు దీపింప, వి
స్ఫురణన్ సైన్యసమేతుఁడై వెడలి యా ♦ భూతారిపై వచ్చినన్.

వ॥ అయ్యవసరంబున భూతసైనికులు సమరసన్నద్ధులై యురవణించి వివిధాయుధంబులును, మహీధర మహీరుహోపలంబులును, రోషణ భీషణులగుచు, నొక్కపెట్టఁ బ్రయోగించిన నసేకులగు దనుజులు రుధిరంబు దొఱఁగ నేలంగూలి రపుడది గని వ్యాఘ్రివక్త్రుం డలుకవొడమినమనంబున వెడలి శూలంబునఁ దత్పర్వతవృక్షోపలంబులు విదళించి కోలాహలంబు లొనర్చె. 172

ఉ॥ అంతట భూతసైన్యవిభుఁ ♦ డద్భుతశౌర్యుఁడు సింహుఁ డార్చి క
ల్పాంతపయోదఘోషముల ♦ నాజికి రాఁ గని వానిమీఁద న
త్యంతము శూలముం బరపె ♦ దైత్యుఁడు వాఁడును దైత్యమీఁద దు
ర్దాంతత శూల మేసె నవి ♦ దాకి పరస్పర మొండె భగ్నతన్. 173

వ॥ అంత. 174

తే॥ సింహుఁ డురుశౌర్యనిర్జిత♦సింహుఁ డగుచు
వ్యాఘ్రివక్త్రుని బడఁగూల్చె ♦ నవనిమీఁద
విరులు వర్షించె నప్పుడు ♦ విబుధగణము
వీరబాహుండు సంతోష ♦ మీఁదఁ దేలె. 175

—* వీరబాహ్వాదులు శూరపద్మని పురంబు ధ్వంసముఁ జేయుట *—

వ॥ తదనంతరంబు సకలభూతవీరులు పరాక్రమోదారు లగుచు నప్పురంబునం బ్రాకారగోపురంబులఁ బడఁగూల్చినఁ దత్పతనంబున దత్ప్రత్యులగు దైత్యులనేకులు హతులై రప్పుడు మఱియు నప్పట్టణంబు రాజవీథులు సాచ్చి చెచ్చెర రక్కసులం జక్కాడి యనేకగోపురవిమానసదనంబుల నిర్మూలనంబు సేసి యార్చుచు నెదురైన చతురంగబలంబులఁ బీచ మడంచుచు విజృంభించి రంత,

తే॥ వీరబాహుండు కోపంబు ♦ విస్తరిలఁగఁ, బవనపావకబాణముల్ ♦ పటిమఁ దొడఁగి,
యేకకాలంబునందు నై ♦ త్యేందుపురము, నిర్దహింపంగఁ బఱపెను ♦ నిర్దయతను.

వ॥ అంత నగ్నిదేవుఁ డసురపురంబు దహించుటకు భయంపడి చింతాక్రాంతుం డగుచు నొక్కింతసే పూరకుండి వీరబాహుండు మత్ప్రయోక్తయగు; నాకు భయంబు నొందం గారణమేమని, ధైర్యం బవలంబించి మహారవంబు లడర జ్వాలామాలావృతుం డగుచు నగరంబంతయు దహింపందొడంగిన నప్పుడు, జ్వాలామాలికలకు నాకసంబున గ్రహనక్షత్రంబులు పరిభ్రమించె; నిశాంతంబులు విడిచి దనుజులాశాంతరంబులకుఁ బరువులిడి రది గనుంగొని దూతలు శూరపద్మునన్నిధిం జేరి యిట్లనిరి. 178

ఉ॥ వరబలుఁడు భానుకోపుఁడు, పురిచేరినయంత వీర♦భూతగణంబుల్
శరధి శరజన్మశక్తిని, పరివర్జితమోహు లగుచుఁ ♦ బటుబల మొప్పఁ. 179

వ॥ భవత్పురంబుపై నురవణించి వ్యాఘ్రవక్త్రప్రముఖులగు నసేతదైత్యులం బరి

మార్చిదశసహస్రయోజనపరిమితంబగు పట్టణం బనలంబునభస్మీభూతంబుగావిం
చిరిప్పటికి నయ్యనలంబు శమింపదయ్యె; ననవుఁడు వైశ్యేంద్రుండు దద్వచనం
బులు విని రోషమూర్ఛితుఁడగుచు నాక్షణంబ వహ్నిపరిశమనార్థంబు మహో
న్నతంబులగు మేఘరాజంబుల నియోగించిన, 180

మ॥ అవి యెంతేనియు గాంతరూపముల నుద్యత్ప్రాభిఁ జూపట్టి య
ద్దివి నేమఁ బ్రశమింపఁజేసిన శిఖ ♦ ధీరుండు వీరుం డితం
డు వధించుఁ మఱి చేయకున్న దనుజుం♦డుఁ శృంఖలాబద్ధులఁ
భువి గావించును మమ్ము ఖేదములకుఁ ♦ మూలమ్ము లీకార్యముల్. 181

వ॥ అని చింతించి దురాత్మకుండగు నీయసురచే గారాగృహబద్ధులగుటకంటె జగ
త్కర్తయగు నిమ్మహామహునిచేత నిధనంబు మేలని నిశ్చయించి యజ్జలధరంబులు
గర్జారవంబు లొనర్చుచు జగం బంతయు గాఢాంధకారావృతంబు గావించి
కారొక్కని మిన్నుఁ దన్నిపన్ని యెడతెగని జలధారలు భోరునఁ వర్షించుచున
ప్పావకు నుపశమింపఁ జేసె; 182

గీ॥ అంత వీరబాహుఁ♦డది గాంచి మాయచే, దానవేంద్రిచోది♦తంబు లైన
ప్రళయకాలమేఘ♦పటలంబులోయని, లోలహృదయుఁడగుచు ♦ జాలినొందె.

వ॥ తదనంతరం బా గానవిద్యావిశారదుండగు నారదుం డతనికిఁ గుంజని శూరప్రేరి
తంబులగుచు నిమ్మహాజలధరంబులు సంవర్తకారంభంబులై వర్షించు నట్లగుటం
జేసి తత్ప్రశమనార్థంబుగా నీవు బాడబాస్త్రంబుఁ బ్రయోగింపవలయునని
చెప్పి చనియె. 184

తే॥ వీరబాహుండు ధైర్యంబు♦విస్తరిలఁగ, బాడబాస్త్రంబువరపెనో♦పటిమమెఱయ
నదియు జ్వాలావళీవృతం♦బగుచు వేగఁ, దజ్జలంబులు గ్రోలె ను♦దారపటిమ.

వ॥ అంత నమ్మహాజలధరంబులు నిస్సారంబులగుచుఁ గొన్ని ధరాతలంబునఁ బడియె;
గొన్ని గుహానామస్తవంబునఁ బ్రాప్తబలంబులగుచు సముద్రంబునొందె; నయ్యవ
సరంబున సురలు విసులను గుఱిసిరి, యచ్చరలాడిరి, గంధర్వులు పాడిరి, సకల
జగజ్జనంబులు సంతోషంబునం బొదలిరి. 186

క॥ దూతముఖంబున శూరుం,డీతద్వృత్తాంతమెల్ల ♦ నెఱిఁగి మది సము
ద్భూతంబగు కోపంబున, సూతునిఁ గని రథముఁ దేఅ♦ సూచించుటయున్. 187

—* హిరణ్యాండు తండ్రియగుశూరునకు పితాంబుసెప్పుట *—

వ॥ ఆసమయంబున సుహోమాయావియు మహాబలసంపన్నుండును, ప్రజ్ఞావిచక్ష
ణుఁడును, పాతాళగర్భకుండును, త్రిశిరస్కుండును, హిరణ్యనామకుండునగుతన
యుండు శూరపద్మాసముఖంబునకేగి ప్రణమిల్లి వినయంబున నిట్లనియె. 188

చ॥ సురగణమెల్ల బాధలను ♦ సుక్కఁగ జేయుటఁజేసి యాయువు
న్నిరియు బలంబు పాయు నిది ♦ సిద్ధము సెప్పెడిదేమి దానవో

త్కారమున కిప్పు డైవగతి ♦ తప్పినయట్లనఁ గానవచ్చె దు
మ్మీరమగు కార్యమింక జన♦కా! వినుపలెఁద నొక్కవాక్యముఁ. 189

క॥ సుర లేతావత్కాలము, కరము మహాపదల జగతిఁ ♦ గాసిలిరిపు డా
హారసుతుఁడు వారి నందఱఁ, గరుణాలోకమునఁ బోవఁ♦గా జనుదెంచెఁ. 190

వ॥ వినుము హరిబ్రహ్మాది విజయంబు మన కీశ్వరవరంబువలనఁగదా యట్ల బలం
బిచ్చిన యమ్మహాదేవునకు మగుడ మనబలంబు హరింప దొడ్డభారంబొకో? శివా
జ్ఞాను వర్తులగు సుజనులు శుభంబులు వడయుటయుఁ దదాజ్ఞ నుల్లంఘించు దుర్జ
నులు దుర్గతిం గాంచుటయు సత్యంబని నీవెఱుంగవే? మున్నుమహాబలపరాక్రము
లగు త్రిపురాసురులును, గజాంధక, జలంధర, మండవ్యాఖ్యాసురులును, మదనుం
డును, నంతకుండును, మత్స్య కూర్మ వరాహ నారసింహ వామనులును, పంచరా
వణప్రముఖులును, శివాజ్ఞోల్లంఘనంబునంజేసిగాదె నశించిరి? గంగాగర్వాప
హరణంబును, కాలకూటభక్షణంబును, యింద్రిదోర్భంజనంబును, బ్రహ్మశిరఃకృంతనంబును, హరిరక్షపానంబును, కపాలమాలికాధారణంబును, నజీర్ణ
రూపాపస్మారపాదాక్రమణంబును, నివి యాదిగాగల మహాదేవు కృత్యంబులు
సంభావ్యంబులై యుండుగావున, 191

క॥ అతనికుమారునితోడను, బ్రతికూలించుటయు ధర్మ♦పద్ధతియగునే
దితిజాధీశ్వర! బాలుం, డితఁడీశ్వరరూపమనుచు ♦ నెన్నుము మదిలోఁ. 192

సీ॥ విశ్వరూపముఁ జూపె♦ వెలయంగఁ దనమేన, నజుని కారాగృహం♦బందు నిలిపె
నాకులు భయమంద ♦ లోకసృష్టియొనర్చె, నాదికోలము దంష్ట్ర♦నడచిచాఁచె
ఱారకు నీసహో♦దరు నుక్కడంగించెఁ, గ్రొంచాచలము భూరి♦గరిమఁదుంచె
చాలు దన్మందహాసము ♦ జగంబులణంప, నితని శౌర్యుండని ♦ యెంచఁడగునె?
కడుమహేశ్వరుండు ♦ గాంగేయ కార్తికే,యాదినామముఁడగుచు ♦ నవతరించె
నితని కీశ్వరునకు ♦ నెలమిభేదంబుగా, బల్కుదురు విమూఢ♦భావు లగుచు.

తే॥ స్వాదుజలవార్ధిబడియును♦స్వామిశక్తి, విగతమోహుండునగుచును♦మగుడివచ్చె
వీరబాహుండుబోరిలో♦వీనిచేత, దితిజుఁడవఁడైననిటమీఁద♦బ్రతుకఁగలఁడె?194

క॥ దేవాస్త్రంబుల నెవ్వాఁ, డావంతయు భయములేక ♦ నలరెడు రణమం
దావీరు డూతయనుచుఁ, నీవాత్మ దలంపనగునె ♦ నిర్జరవైరీ! 195

తే॥ వ్రజీయునాతండుభండన♦మండనమునభాను, కోపునిదరిమె దోర్బలము మెఱయ
దానవులనోకులను మహా♦ధ్వతినడంచె, నగరమునుగాల్చెనిర్మాల♦నంబుగాఁగ.196

చ॥ అతని నెదిర్చి సంగరము♦నందుఁ బ్రతాపముఁ జూప గీర్వ్యభూ
కృతతులలోన నొక్కరుని ♦ గానము తత్ప్రభుపైన పార్వతీ
సుతు నెదిరింప నెవ్వరికి ♦ జొప్పడు? నీవిఁక దర్పదాఢ్యముల్
సతతము గొల్వు మివ్విబుధ♦సంఘము బంధవిముక్తిఁ జేయుమీ. 197

వ॥ ఈయర్థంబు భగవంతుండగు నతఁడు మున్నె దూతముఖంబున నీకెఱింగించె నది విన్నవైతి విప్పుడేనియు నతనికిఁ గోపంబు పుట్టకయ మున్న నివ్వేల్పుల విడిచి నమస్కరింపు మట్లైన బాహులేయుండు పరిసన్నుం డగుచు మన యభీష్టంబు లొసంగి సకలసేనాసమేతుండై మగుడ జనునని బహువిధంబులుగా హిరణ్యుండు దెలియఁ బలికిన శూరుండు కోపస్ఫురితాధరుండగుచు, బొమముడిపాటు వాటింప నిట్లనియె. 198

చే॥ ఏమిపలెక్కను భ్రాంత! నీ♦వివ్విధమునఁ, బండితమ్మన్యుఁడవు నీదు♦పక్షచాలు
శతుర్ముఁడగు బాలునామ్రోల♦జాలఁబొగడ,సీకు నెవ్వాఁడుబోధించె♦నిజముసెపుమ.

వ॥ ఈక్షణంబ వానిని వధించెద; మనైశ్వర్యబలశౌర్యంబులు నిత్యంబు లగుట నీవెఱుంగవే? మధుసూదనుండు మత్సహోదరునిపైఁ జక్రంబు వఱపిన నతనికి భూషణం బగుటఁజేసి హరి పలాయనంబు నొందెఁ; బ్రహ్మాయు, బుత్త్రులతోడ మత్కృపచేతం బ్రతిదినంబును దినత్రయం బెప్పుచుండు; నిందాదిదేవతలుందఱు మీలఁగొనితెచ్చి నా కుపాయనంబుగా నొసంగుచు నిరంతరంబు నన్ను గొల్తు రింతియకాని మద్విరోధంబు వాటింపనేర్తురే? నీవు చానవు కులరీతి నించుకేనియు నెఱుంగక మూఢబుద్ధిఁజేసి యిట్లాడందగునే ? యింక నీ వివ్విధంబునఁ బల్కిన నాచేత హతుండ వయ్యెదు నిజంబని పల్కిన, 200

—♦ హిరణ్యుఁడు విష్ణుఁ జయకాఙ్క్షి హిరణ్యాండు యుద్ధమున కేగుట ♦—

ఆ॥ తండ్రిపల్కు లిట్లు ♦ తద్దయు నాలించి, యలహిరణ్యనామఁ ♦ డాత్మలోనఁ
దాపమందియితఁడు♦ దనమాటవినఁడయ్యె, ఘటితమయ్యెనాశ♦కాలమిపుడు. 201

వ॥ ఇంక నితని మనోరథానుసారంబుగ నుడువవలయునని నిశ్చయించి యిట్లనియె. 202

క॥ క్ష్మియింపు మదపరాధము, సమధికభవదీయధైర్య ♦ శౌర్యస్ఫురణ
కిమ్మరయఁగ నిట్లాడితి, సమరంబున కనుపు నన్ను ♦ సాహసపటిమన్. 203

వ॥ ఇప్పు డేను సని సకలసేనాసమేతంబుగా నిర్భయమనుండగు నర్భకుం జయించి వచ్చెద; నేతజ్జయంబు నాకు దుర్లభంబు గాదని పల్కి తండ్రికి బ్రణమిల్లి యతని యనుమతిం గైకొని హిరణ్యుండు నిజగృహంబున కరిగె; సహస్రసంఖ్యాకులగు నాత్మజులతోడ రణోద్యుక్తుండై దివ్యాంబరాభరణభూషితుండును, దోర్బల పరిస్ఫూనమాలికాలంకృతకంఠుండును, సహస్ర హార్యక్షసంబంధసమున్నతరథా రూఢుండును, సహస్రసంఖ్యసేనాసమేతుండును నై నిజవిలాసంబు పురీవిలాసి నులమానసంబులకు నుల్లాసంబు సంపాదింప నగరంబు వెడలె; నయ్యవసరంబున నెనిమిదివాహినులు రథంబులు , నన్నియ గజంబులు, ద్విశతాధిక సహస్రవాహి నులు, హయంబులు, తావత్సంఖ్యాకంబులు కాల్బలంబులు దోడ నరుదెంచె నయ్యవసరంబున,

తే॥ ప్రళయకాలాబ్ధి కల్లోల ♦ పటలజనిత
భూరి ఘోషంబులట్లన ♦ భేరి పటహ
కాహళారావములు మ్రోసె ♦ ఘనతరముగ
సైన్య ధుతపాంసుచయము భా♦స్కరునిఁగప్పె. 205

వ॥ ఇట్లు శూరాగ్రజుండు క్షణమాత్రంబున వీరునికటంబునుంజేరి, నిజపురంబు నిశ్శేషకంబగుటయుం గని కనలుచు, బలంబు నాల్గుభాగంబులు గావించి, సహస్ర వాహినీ సంఖ్యంబులు వేర్వేర నలుదెసల నియోగించి, నిజబలంబుతోడ వీర బాహుని కభిముఖుండై వచ్చెనంత, 206

ఆ॥ వీరబాహుఁ డతని ♦ వీక్షించి వీఁడెవ్వఁ, డనుచు వికలుఁడయ్యె ♦ నాత్మలోన
నపుడు బ్రహ్మపుత్రుఁ ♦ డగు నారదుఁడు వచ్చి, వేగఁదెల్పె వానివృత్తమెల్ల.

వ॥ అంత వీరబాహుండును తనబలంబులు విభజించి నలుగడల నిర్దేశించి మూల బలంబులతోడ నిష్ఠురంబుగా సింహనాదం బొనర్చుచు హిరణ్యుతోడఁ బవరం బుసేయుట కభిముఖుండయ్యె; నయ్యెడ మునుకులుగ మొనసి దండనాథులు, దొరలు, సోదరులు, సామంతులుఁ దమతమ బలంబులం బురికొల్పుకొని యొండొరులం దలపడి ముసలంబుల మొత్తియు, ముద్గరంబులమోదియు, గదల నడచియుఁ, గరవాలంబుల దుంచియు, భిండివాలంబుల ఛేదించియు, జక్కిం బుల జక్కణించియు, సురియలం గుచ్చియు, గుంతమ్ములం గుమ్మియు, దోమ రంబులం జిమ్మియు, శరంబుల నాటియు, శక్తులం బఱపియు, శూలంబుల వైచి యు, పాషాణదుమంబులుఁ బ్రయోగించియు, లోష్టంబులు వఱపియు, బహు విధంబుల బీరుదివియకఁ జలంబు బలఁబు నూలుకొల్పుచు, ధైర్యంబులు వాటించి, శౌర్యంబులు ప్రకటించుకొని, యొకరికొకరు దలగడచి పోరు ఘో రంబుగా సల్పుచు, విదళిత వదనులును, విశకలిత రదనులును, విఖండితపదు లును, విదారిత పృషదులును, విధ్వస్తహస్తులును, విచ్ఛేదిత మస్తకులును, విచ్ఛిన్నపిచండులును, విసృస్త దోర్దండులును, విలూన కర్ణనాసికా జంఘోరు లును, విపాటిత కటికంఠ మధ్య మణిబంధులునై రుధిరంబులు దొఱుఁగ నసేక భటులు భయబలంబులం గొందఱు మృతులయ్యుఁ గొందఱు మూర్ఛాగతులై నేలఁగూలి రయ్యవసరంబున, 208

ఆ॥ వీరబాహుఁడంత ♦ వేర్వెల్లిడి జనుదెంచి, గురవంబొనర్చి ♦ కోపమెసఁగ
నిశిత విశిఖపంక్తి ♦ నిగుడించి బహుదైత్య, వితతిఁగూల్చె ధైర్య ♦ విభవమొప్ప.

కం॥ అత్తఱి నదుగైపారెను, నెత్తురులు కబంధతతులు ♦ నెఱిభయదములై
నృత్తంబులఁ జూపట్టెఁ, గ,ని త్తలమునగాక కంక♦మేళన మొప్పఁ. 210

వ॥ అప్పుడు హిరణ్యుండు కోపంబుగదుర సహస్రాయుత నియుతకోటి సంఖ్యలగు నిశితవిశిఖంబులు పుంఖానుపుంఖంబులుగాఁ బఱపి భూతజాలంబుల మూర్ఛాగ

తంబులఁజేసి తనివి సనక కనకపుఖంబులగు శరంబులు నిగుడ్చుచు, నుక్కుమిగిలిన తేజంబున, మఱియు భూతసైనికుల మొగ్గరంబుల పైకురికె నయ్యెడ భూతసైన్యంబులు బెగ్గడిలి యధాయథలై పరుగుటం గనుంగొని, 211

శా॥ నీలాఖ్యుండగు భూతసైన్యపతి నిర్దిష్టకాపోషుఁడై
హ్వేలాపూరిత దిఙ్ముఖుండగుచు రా ♦ శీఘ్రంబ దైత్యేందుపు
ద్వేలప్రౌఢిమ వానిపైఁబఱపె శ ♦ క్తిన్ దత్ప్రహారంబునన్
నేలన్ మూర్ఛిలి లేచి యాక్షణమ యా ♦ నీలుండు కోపంబునన్. 212

తే॥ సాలవృక్షంబు నొకొని ♦ చటులపటిమ, దనుజరథముఁజక్కఁ జేసి ♦ దైత్యుఁడంత
నలుకనొండొకరథమెక్కి ♦ యతనియురము, గాడనేసెను సితసాయకము లగముల.

క॥ భూతేశుఁడలిగి దోర్ద్వో, దైతేయుని మీఁదఁ బర్వ ♦ తముఁ బరపె నతం
డాతతబలుఁడై యదియు ని, శాత శరత్రయముచేతఁ ♦ జయ్యన దునిమెన్. 214

వ॥ అంత నీలుండు పరాక్రమాభీలుండై పర్వతోపమానంబగు తద్రథంబు దాన వునితోడ నాకసంబున కెగురవైచినవాఁడు పుడమిం బడక నింగినుండి మగుడ వచ్చి యొండొక రథం బధిరోహించు నంతలోన నీలుం డతని యురంబుఁ బగుల నడచిన, 215

క॥ అసురుండు పట్టి నీలుని, వెసనెగయఁగ వైచె వాఁడు ♦ వెంటనఁ జనుచుం
చి సముద్ధతిఁ జెలఁగఁగ నయ్యసురుని బదనిహతిఁ జిమ్మి ♦ నాకసమంటన్. 216

వ॥ అంత గగనమ్మ్ననుండి పుడమింబడిన యద్దనుజు నురంబున జయశీలుండగు నీలుండు కోలాహలోద్వేలంబుగా నార్చి దుమికినం తత్పతనఘాతంబున రక్కసుం డుక్కుసెడి రుధిరంబు బొళబొళం గ్రక్కుచు మూర్ఛిల్లి యంతలోన, 217

మ॥ దనుజేందుండు నివృత్తమూర్ఛుఁడయి పో ♦ ద్యత్ప్రౌఢిమాయామయం
బు నిజాకారము నొందు నాక్షణమునన్ ♦ బుట్టించె యుగ్రార్థమై
యనృత కృవ్యభుజుండు వేగమ హిర ♦ ణ్యాభాకృతిన్ విస్ఫుర
ద్ఘనగర్జారవముల్ సెలంగ నెదురం ♦ గా జూచి రోషంబునన్. 218

వ॥ నీలుండు తన్మూర్ఖంబు మహోద్ధతంబగు దండంబునం జెండిన నిర్మర్యాసురుండు ప్రాప్తమోహుండుఁబోలె గర్జిల్లుచు శరసహస్రంబులఁ బ్రయోగించిన నిమిషమాత్రంబు ధరన్ దొట్రుగిలేచి, నభంబున కెగసి పెడబొబ్బలిడుచువచ్చి భూతసేనాధిపునితోడ, సమరంబుసేయ సమకట్టినంత, 219

క॥ నీలుఁడు శౌర్యాభీలుఁడు, కోలాహల ఘోషమడరఁ ♦ గుహనాసురుతో
నాలమినర్చెనుఁ గోపో, ద్వేలత నలగార సమర ♦ విజయోత్సకుఁడై. 220

వ॥ అద్దనుజుండు బరవంబు సేయువాఁడునుంబోలె భూతసేనాధిపుం గొనిచని, సము

ద్రింబులు, ద్వీపంబులు, పర్వతంబులు, వనాంతరంబులు, గుహాంతరాళంబులు లోకంబులు; బలుమాఱు ద్రిప్పిన నతండు పిన్నవైన మనంబునఁ బడలు వడియు బాలిమోని ధైర్యంబుఁ వాని బోసిక దరంబునేయునెడ హిరణ్యాక్షుండు పాశ్చాత్యదేశంబున్ను కుహనాదనుజ సమేతంబుగా మగుడ యుద్ధ సన్నద్ధుండై రథాంతరారూఢుండగుచు, నాగ్నేయాస్త్రంబు నీలు బయిం బఱపిన, నతండు మూర్ఛాగతుండయ్యె, 221

క॥ అతనిఁ గని వీరబాహుం, డతిరోషంబొదవఁ దెలిసి ♦ యసురునిమాయల్,
జతురత విజ్ఞానాస్త్రం, బతిరయగతిఁ బఱపె దివిజు ♦ లభినందింపన్. 222

వ॥ తదీయాస్త్రంబున దానవుండు, పరిత్యక్త మాయాసురుండగుచు. నొంటి నిలచె నంత సవ్వీరబాహుండు మహామేఘంబులోలె గర్జిల్లుచు శరసహస్రంబులఁ బ్రయోగించిన నవియు, వానియురంబు నాటఁజాలవయ్యె నయ్యెడ, 224

క॥ కోపమున వీరబాహుం, డేపెసఁగ నిశాత శరము ♦ లేసి తదీయ
చ్ఛాపధ్వజ కవచములు భుజాపటిమఁ జెలంగ ద్రుంచె ♦ క్షణమాత్రములోన్. 225

వ॥ అంత నసురుండు నొండు విల్లు నందుకొనునంతలోన వీరబాహుండు వాని ధనుస్తూణంబులు త్రుంచినైచి సారథిసమేతంబుగా నరదంబు నుగ్గు నూచంబు గావించి వాడినారసంబులఁ దదవ్యక్తంబు భేదించి యార్చిపేర్చిన, 225

క॥ దానవుఁడు మఱియుఁ గోపమునఁ, బూని రథాంతరము నెక్కఁ ♦ బోవఁగ నతఁడా
లోనన తదీయమస్త్ర వి, తానముచేఁ దునిమి యార్చె ♦ దారుణలీలన్. 226

—* వీరబాహుండు వేఱొండు నారోహణ సమున్నతమును డాగిగొనుట *—

వ॥ మఱియుఁ, దక్కిన యరిదంబు లన్నియుం బాఱాడిన, నంత హిరణ్యాండు విదళితరథుండును విగతాయుధుండునునై వీరబాహు బలంబునకు విస్మయంబొందుచు మనంబున నిట్లని తర్కించె; నింక బాహులేయుండు శూరపద్మాదుల సంహరింపఁ గలఁడు. జనకుండు మహావీరులగు కుమారులం బెక్కండ్రంగనియె; నాదొక్కండేనియు నతనికిం బ్రత్యర్థిబానర్చుటకు లేకుండిన జగంబున నపయశంబు వాటిల్లు గావున నేనిటమీఁద సమరంబు చాలించవలయునని నిశ్చయించి మాయావిహంగంబు వహించి నిమిషమాత్రంబున మీనరూపంబై సముద్రంబుసొచ్చె; నవ్విధంబునఁ ద్రివిష్టంబగు బలంబు దన్నుమ్మాటగణంబుల చేత హతంబయ్యె నపుడు, 227

క॥ దనుజబలము పరిభవమునఁ, గని భూతములెల్ల సైనికవర్యులతోఁ
ఘన కోలాహల రవములు, దనరఁగ మోదమునఁ జెలఁగి ♦ దద్దయు ననిలోఁ.

తే॥ వేడ్కశంఖంబులఁబూరించెవీరబాహుఁ, డసురబృందంబుసమవృష్టిఁ ♦ లమరఁగురిసె
నప్పుడావాని నెంతయు ♦ నాలకించి, మోతముఖమున శూరపద్ముండు పురిని.

వ॥ లజ్జావనత వదనుండై కోపఘూర్ణిత మానసుండగుచు విన్నవై మిన్నకయుండె నాసమయంబున, 230

సీ॥ దినకర రథవాజి ♦ దిగ్గజంబులు దెచ్చి, చదరంగమాడినే ♦ చతురుఁడెలమి,
హరి పద్మజుల దార్ఢ్యహంసంబులనుఁదాట, బంధించె నెవ్వాఁడు♦ బాల్యమున నె
గర్భంబులోనుండి ♦ కడుతీవ్రతాపంబు, జననికిఁ జేసినే ♦ సాహసాఢ్యుఁ
డగ్నిముఖుండని ♦ యలపితామహిమాయ, యెవ్వాని కభిధాన ♦ మిడెనుఁ బ్రేమ
నరుఁ గొడిసిన యగ్నిజు ♦ నట్లు తుహిన,కరుని బంధించె నెవ్వాఁడు ♦ గరిమమీర
నట్టి శౌర్యధురంధరుం ♦ డగ్నిముఖుఁడు, పుత్రరత్నంబుఁ జనుదెంచి ♦ భూరిమహిమ.

క॥ జనకుఁడగు శూరపద్ముని, గనుగొని చరణాబ్జములకుఁ ♦ గడు నమ్రుండై
వినయంబొప్పఁగ నిట్లను, ననుపమ చతురోక్తి మెఱయ ♦ నాస్థానమునన్. 232

క॥ హరి పద్మాసనముఖులగు, సురలఁగెలిచి పేరుగాంచు ♦ శూరుఁడనక్రమా !
శరమును వంచుక చింతా, థరమునఁ గుందంగనేల ♦ బలుమరు తండీ ! 233

వ॥ అనిన సుతునితోడ శూరపద్ముం డిట్లనియె. 234

తే॥ విబుధసేనాధిపతిదూత♦వీర భాషలుఁ, డనఁగనొక్కఁడ జనుదెంచి♦యలఘుపటిమ,
గోపురంబులుసౌధముల్ ♦గూల్చికసిమి, ఘనశరానలమున♦బురిగాల్చిచనియె. 235

వ॥ అపుడు మత్ప్రేషితంబులగు మేఘరాజంబులు తద్వహ్ని శమింపం జేయఁజాలక తదభ్యర్ణంబునఁ బరాభవంబునొందె, హిరణ్యుండతనిచేత సంగరాంగణంబున, నిర్జితుండై సముద్రంబున మీనరూపంబై వర్తించె; మఱియు బలపరాక్రమశాలురగు, దనుజవరులనేకులు హతులైరని జనకుండు పల్కిన విని యగ్నిముఖుండిట్లనియె. 246

క॥ దూతయగు వాని నెలువఁగ, తాత! విచారింప మనకుఁ ♦ దగునే? వైరి
వ్రాతము భీతిలఁ ద్రుంచెద, నాతని నాకాజ్ఞయొసఁగు ♦ మసురాధీశా ! 237

వ॥ అని పల్కి తండ్రియనుమతి వడసి యగ్నిముఖుండు నిజగృహంబున కరిగి మూ
యాఱ త్తంజైన శరాసన బుఁ గొని దివ్యశస్త్రాస్త్రధురంధరుండగుచు, సహసీ
వాహినులేనుంగులు, నన్నియు నరదంబులు, ద్విసహస్రీ వాహినులు దురంగం
బులు, ననేక వాహినులు దైత్యులు, నిరుదెస బలసి చనుదేరఁ, జామరచ్ఛత్రీ
ధ్వజంబులుఁ జెలంగ, నానావాద్య ఘోషంబులు మెఱయ, శోణుఁడును,
సోమకంటకుఁడును, మేఘుఁడును, పింగళుఁడును, మొదలుగాఁగల దండ
నాథులు భాసటయై తోడనఁ జనుదేరఁ బ్రభాతసమయంబున మహావీరప్రతాప
దీపితంబగు సమరభూతలంబు సేరి; నప్పు డుభయబలంబులుఁ దలపడి పరస్పరా
హంకృతులు సెలంగ నానాయుధోపలద్రిమహర్వతంబులుఁ బటిపుచు, దుము
లంబుగా సమరంబొనర్చి రయ్యవసరంబున,

క॥ రోషమున లక్షవీరులు, భీషణబలమెసఁగ విశిఖ ♦ బృందము మూర్ఛా
ఘోషము లడరఁగ బఱపి రశేష సురారివ్రజములు ♦ చెదరి పఱవఁగాఁ. 239

వ॥ అంత సోముండును, సోమకంటకుండును, మేఘుండును, సింహనాదంబు లొనర్చుచు, వివిధాయుధ బులుఁ బఱపుచు, లక్షవీరులు మూర్ఛానిరాసమయంబున,

ఉ॥ వీరపురందరుండు పటు ♦ విక్రమధుర్యుఁడు భూతనాథుఁ జే
పారఁగ భూరి ఘోరవిశి♦ఖావళిఁ దద్రథముల్ మహోద్ధతిఁ
ధారుణిఁగూల్చి దివ్యనిశి♦తప్రదరంబులఁ ద్రుంచె విక్రమో
దారుని సోమకంటకుని ♦ దారుణలీల రణాంగణంబునన్. 241

వ॥ ఇట్లు సోమకంటకుండుఁ బడినఁ గనుంగొని సోముండునుం దక్కిన దైత్యనాథు లందరు రథారూఢులై యక్కుమిగిలిన తేజంబుల దిక్కులకు వెక్కసంబుగా సింహనాదంబు లొనర్చుచు, దురంబునకుం దొడంగిన, 242

మ॥ కని వీరాగ్రణి భూరికోపమదరం♦గాఁ దచ్ఛరాసారముల్
ధనువుల్ దేరులు ద్రుంచివైచి మిగులన్ ♦ దత్పాలదోర్దండ్వ లో
చనయుగ్మంబుల బాణముల్ జొనిపి యా ♦ శ్చర్యంబు సంధిల్ల సిం
హనినాదం బొనరించె నిస్తులిత శౌ♦ర్యాటోపముల్ మీరఁగన్. 243

వ॥ అంత మేఘుండమోఘుంబగు దండంబున నతని సారథిం దెగటార్చినం గనుంగొని యప్వీరుం డతికోపంబున, మహాభయంకరంబగు శక్తిచేతఁ దద్వక్షముఁగొట్టిన నతండు నిహతుండయ్యె; నట్లన్నుటం గనుంగొని దనుజసైనికు లమ్మహామహుని కోల్తలకు నిలువంజాలక పలాయనంబు నొందిరి. 244

—* సేనాంతాజయము మరి కోర్వక అగ్నిముఖుడు వీరులనెదుర్కొనుట *—

క॥ తనసేన పరాజయమై, జనఁ గనుంగొని యగ్నిముఖుఁడు ♦ సాయకవర్షం
బనుపమగతిఁ గుటీయుచు భూ,తనివహముఁ దరిమె శౌర్య ♦ దర్పమెసంగన్.

వ॥ అంత మహావీరుండగు వీరపురందరుండు, రథంబు గదియందోలి కోలాహలంబు లడరి నయ్యగ్నిముఖునిపై నిశితశిలీ ముఖంబులు గురిసిన నచ్చాసవేందుర్రిందు వాఁడితూపుల నతని శరశరాసనంబులం దునుమాడి మనంబునం గనలుచు, శక్త్యాయుధంబున నప్వీరవర్యుని మూర్ఛాగతుం జేసిన, 246

ఆ॥ వీరుచేఁ బ్వీరపుఁ ♦ వీరపురందరు, మూర్ఛఁగాంచి కోప♦మునఁ గడఁగి
యసురవర్యునుదుట ♦ నతులదోర్యుగముల, శరసహస్రములను ♦ జాలగురిసి.

వ॥ మఱియు, వాఁడితూపుల నతని శరాసనంబుఁ ద్రుంచిన నద్దానవేందుర్రిం డలుక నొడమిన మనంబున వారిం గనుంగొని యిట్లనియె. 248

ఆ॥ పోలోన మిమ్ముఁ ♦ బాగిగొని వేగంబ, వీరభాహుఁ ద్రుంతు ♦ విజయమెసఁగఁ,
గనియెదరు మదీయ♦ఘనభుజావిక్రమం, బనిన వానివచన ♦ మాలకించి. 249

వ॥ మహాబలులగు నవ్వీరాగ్రణులు కోపాటోపంబున, దదగ్రాతురంగంబులం దునుమాడి,మహోపలసదృశంబగు తద్వక్షంబు వెడంద చాడినారసంబుల వ్రక్కలించిన, 250

క॥ ఆక్షణమున దైత్యేంద్రుడు, వీక్షణముల విస్ఫులింగ♦వితతులొలుకఁగా
దక్షత వేఁగోక రథమున, నక్షీణబలం బెసంగ ♦ నధిరూఢుండై. 251

వ॥ పరిక్షయకాలానలజ్వాలాభీలంబగు పాశుపతాస్త్రంబుఁ బ్రయోగించిన, నవ్వీరుఁ డజ్ఞానంబున నాగ్నేయంబని మదిఁదలంచి, దానిపై వారుణాస్త్రంబు నిగుడించిరి.

క॥ పాశుపతాస్త్రంబయ్యెడఁ, బాశధరాస్త్రంబుమిగిలి ♦ పటుగతి వారిన్
నాశము నొందించినఁగని, యాశరవరుఁడగ్నిముఖుఁడు ♦ హాస్యంబు మదిన్. 253

వ॥ అప్పుడు భూతంబులు పరిభూతంబులగుచుఁ, దద్భూతంబగు భయంబొందున నలుగడలకు విరిగి చనియె. 254

ఆ॥ వీరబాహుఁడిదియు ♦ వీక్షించి రయమున, గర్జితంబొనర్చి ♦ ఘనతరముగ
గజముమీఁదనెగురు ♦ కరవరవముఁబోల్కి, నాకరుగుదేర ♦ నతనిఁజూచి.255

వ॥ అగ్నిముఖుం డిట్లనియె. 256

క॥ ఓరీ! యనేకుల దనుజుల, బోరి జయించిలివి మున్ను ♦ పొగరుడుగఁగ మ
ద్భోరశరాహతి నేడిదె, ధారుణిఁబడఁగూల్తు నిలుము ♦ ధైర్య మెసంగన్. 257

తే॥ జగతి నిన్నుజయింపఁగా ♦ శక్తిలేని, పురుషుఁడోపునె యువతిసం♦భోగమునకు?
ననుచు, బల్కిన విని వీరుఁ♦డాగ్రహమునఁ, బలికె దానపుఁబోఁగర్ణ♦పరుషఫణితి.

క॥ ఘూకంబు ధరణి సూర్యా,లోకంబునకులికి గొంది♦లో డాఁగుక్రియన్
నాకెదుర నిలువలేక భ,యాకులత హిరణ్యుఁడలఁగి ♦ యంబుధిఁబడియెన్. 259

తే॥ భానుకోపుఁడు దురమున ♦ బఱచెమున్ను, మాయ గైకొని నాతోడ♦మగుడననికి
వచ్చెనేనియుఁ బరిమార్తు ♦ వానినాజి, నీవు నవ్విధి నరుగక నిలుతువేని. 260

వ॥ రణాంగణంబున నిన్నుఁదెగటార్చెద,నప్పుడు నీకర్జపదు మగండెవ్వండొకో చూ
డవలయుననిపల్కి మహోత్కోపంబునఁ జాపం బెక్కిడి గుణధ్వనిఁజేసిన, 261

క॥ దానవనాథుండపుడు భ,యానకమగు ధనువుఁగొనియు ♦ నద్భుతముగ మా
ర్వీనాద మొనర్చెను, గోపాలక్రీలామహోగ్రుఁ♦డగుచున్ బోరిన్. 262

—* అగ్నిముఖ వీరబాహుల యుద్ధము *—

వ॥ ఇట్లు గుణారావంబుఁ గావించిన విని భూతంబులు భీతంబులయ్యె నంత దైత్యుఁడు నిశితంబులగు చతురశ్ర విశిఖంబులు వీరబాహుహయి బరపిన నతఁడన్నియు శరంబులఁ దునిమి బ్రహ్మాండభాండంబు పగులఁ గోలాహలం బొనర్చెనంత, 263

తే॥అగ్నిముఖుఁడంతచటులకో♦పాగ్నియెసఁగ,వీరబాహునిపైమహోద్వృత్తిఁబఱపె
నిశితపంశతిసంఖ్యక♦విశిఖములను, సింహగర్జారవంబులు ♦ చేసికొనుచు. 264

క॥ వీరుఁడు వానినన్నిటి,నాహుతిం దునిమెఁ దావ♦దంబకతతుల్
వారక దైత్యేందుఁడుఁ వెస, నారాచస,హస్రములను ♦ నాటించె మెయిన్. 265

వ॥ ఇట్లు నాటించి శంఖంబుఁ బూరించెఁ దదీయ శిరంబులు మేను సొచ్చిపోయిన వీరభాహుఁ డలుక మనంబునం దొలుక విస్ఫురితాధరుం డగుచు నన్నివాడి తూపులఁ దదగ్రంబు విదళితంబుఁ గావించి హయంబులం బరిమార్చి కార్ముకంబుఁ దునియలుచేసిన, 266

క॥ ఆగోహించి రథాంతర, మాకాక్షసవర్యుఁ డదఁబ♦తాటోపమునన్
వీరాగ్నిపైఁ బరపెను, భరత దండంబుదిప్పి ♦ దిశ లదుర్వంగన్. 267

వ॥ అంత వీరభాహుండు సముద్దండంబగు నతని దండంబు నొక్కవాడిశరంబునం దునుమాడిన దనుజవర్యుం డద్భుత మహోన్నతంబగు గోదండంబుఁగొని వాయువ్య సౌర వారుణ యామ్యంబులు తోడుతోడనఁ బ్రయోగించె. 268

క॥ వీరుఁడు తాదృగ్బలముల, వారక సంధించి తునిమెఁ ♦ దదబ్బాణములన్
ఘోరమగు నొకమహాస్త్రము, వారక నాటించె నగ్ని♦వస్త్రినిమేషన్. 269

వ॥ ఇట్లు నాటిన రక్కసుం డొల్లంబోయి నిజరథంబున మూర్ఛాక్రాంతుండై నిమిష మాత్రంబునఁ దెలివొంది యూరాధితయగు కాళిందలంచిన, 270

శా॥ పైత్రాసికము ఘాతిను ల్రొలువఁగా ♦ భీమాట్టహాసంబురు
స్ఫీతాభీల మృగేంద్రనాహయయుచుఁ ♦ బెంపొంద నానాయుధ
వ్రాతంబు ల్లయి బూని దిక్తటములఁ ♦ వాద్యధ్వను ల్రెండఁగా
నేతెంచె న్వెస భద్రికాళి దనుజా♦భీష్టంబు సిద్ధింపఁగన్. 271

వ॥ ఇట్లు చనుదెంచిన భద్రికాళిం బ్రార్థించి దానప్పుడు వీరభాహుం జయింపు మనుపు నట్లయగుంగాత మని యంగీకరించి మహాకాళి యతిఘోరంబుగాఁ జను దేర సకలభూతసైనికులు మహాభయభ్రాంతు లైరి. 272

క॥ కాళి మహోజ్జ్వలమగు నొక, శూలముఁగొని మీఁదవైవ ♦ శూరతమెఱయన్
లీలఁ దునుమాడి వెసఁ బడు, నాలుగుబాణముల వీర♦నాథుం డలుకన్. 273

వ॥ మఱియు నక్కాళియు మహాభయానక రణకేళిఁ బరుషవచనంబుల నతని భర్త్సించుచు నిష్ఠురంబగు వేఱొక్కశూలంబు గీలుకొల్పిన నతండు గోపాటోపంబున సహనుఁ డిశిఖంబులఁ దునుమాడె. 274

క॥ కాళిక మగుడన్ గోపో, ద్వేలత వాహనము డిగ్గి ♦ వెస ఖడ్గంబున్
నేలంగొని భీషణముగ , మోలిన్ సంహారమునకు ♦ మొనయుచురాగన్. 275

వ॥ దానింగని వీరబాహుండు వనతం జాపుట దురితంబని తలంచి తదీయాష్ట భుజంబులు నొండునేలం గీలుకొల్పి వేఱొండుకేల వక్షంబుఁ జదిపిన నది రుధిరంబు బొళబొళం గ్రక్కుచు నుక్కుచెక్కి పుడమింబడి రోదనంబు సల్పుచు లేచి యాత్మగతంబున,

క॥ గుహు సోదరుతోఁ బోరిన, మహి జయముఁ గాంచఁదరమె ♦ మాదృశుల కహో
బహుమూఢబుద్ధి యదియని, మహితబలుఁ వీరబాహు♦మదిఁగొనియాఁడొ. 277

వ॥ ఇట్లనేక విధంబులఁ గొనియాడి, దేవా! భవత్పరాక్రమంబెఱుంగక సంగరంబు నకుం దొడంగితి మదీయాపరాధంబు సహించి కోపం బుమగవలయు, నిటమీఁద నీవు పార్వతేయునిప్రసాదంబువలన భానుకో పాగ్నివక్త్రిప్రభృతు లగు నసురుల నసేకులఁ బరిమార్పం గలవని పల్కి సంస్తుతించి యతని యనుమతి వడసి భద్రకాళి సింహవాహనారూఢయై నిజస్థానంబునకుం జనియె. 278

ఆ॥ అంత భద్రకాళి ♦ యరుగుట గనుఁగొని, యగ్నివక్త్రుఁ డాత్మ ♦ నాజియందు
దీని విక్రమంబుఁ ♦ దెలియుట కనిపితి, నింక నేయఁగిన ♦ దేమి నాకు? 279

వ॥ త్రిభువనంబులు జయించునప్పుడేనియు నితర సహాయంబు నా కనపేక్షనీయం బగుటంజేసి వీరిని జయించుటకు నేన చాలుదుఁ గావున, నిబ్బరంబున జయించిగాని తండ్రిసముఖంబునకుం బోవనని ప్రతిన బన్ని లేచి యుద్ధసన్నద్ధుండై,

గీ॥ అగ్నివక్త్రుండు ప్రళయకా♦లాభ్రమట్లు, దశదిశలునిండ సింహనా♦దంబునార్చి
బహుతరక్రోధమునవీర♦బాహుమీఁద, శితశరంబులుఁబఱపె,ని♦స్సీమపటిమ. 281

క॥ వీరుఁ డన్నియ శరముల, వారించి తదీయవిశిఖ♦వారము మాతీయ్
దారుణశరములఁ గురిసె న,వారణ ద్వైత్యేంద్రుమీఁద ♦ వరశౌర్యమునన్. 282

క॥ దనుజుఁడు తద్విశిఖంబుల, వినిశితశరశతముచేత ♦ విదళించి మహా
నినదం బొప్పఁగ శంఖము, ఘనముఁగఁ బూరించె నాజి♦గెలుకమొదవన్. 283

వ॥ అంత జలంబు పెఱుఁగ మహోగ్రుండగు వీరుండు పవనాస్త్రు వాడిములుక్కుల నగ్నిముఖునపుం దునుమాడి దిగంతంబులు చలింప నిబ్బరంబుగాఁ బెడబొబ్బలిడిన,

—* వీరబాహుఁడు అగ్నిముఖుని సంహరించుట *—

చ॥ ఆది విని యగ్నివక్త్రుండు మ♦హోగ్రహమొప్పఁగ సర్వవిద్విష
న్మదహరునబ్జజాస్త్రు మస♦మానపటిష్ఠతఁ బూని వైచె నే
పొదవఁగ వీరబాహుఁ డపు ♦ డుగ్రశరంబగు వైరిభద్రము
న్మదగతి వానిపైఁ బఱపె ♦ నాకనివాసులు సంతసిల్లఁగన్. 285

వ॥ ఇట్లు బరపిన వీరభద్రాస్త్రంబు మహోద్రంబునం జనుదెంచి తద్బ్రహ్మాస్త్రంబు గబళించి యగ్నిముఖశిరంబుఁ దునిమె; నిది యెఱింగి చతుర్వింశ త్యనీక సంఖ్యాకులగు సేనాధిపతులు తమతము బలంబులతోఁ దనువనించి నిదాఘ సమయధారాధరంబులవిధంబున గర్జిల్లుచు నిశితశరపరంపరలు గురిసి రంత. 286

మ॥ తతశౌర్యంబున వీరభాహుఁ డసుసేనాధ్యక్షశ్రేణిపై బాణముల్
శతకోటుల్ నిగుడించుచున్ దరిమె నా♦శావీథికిం గొందఱన్
ధృతిమైఁ గొందఱ నాయుధప్రకర మొ♦తేనిన్ విదారించె నొం
దతి గావించెను గొందఱన్ బ్రళయకా♦లాభీలరుద్రాకృతిన్. 287

వ॥ మతియుఁగృతాభివందనులగువారిఁ గొందఱ విడిచియు, నిట్లతిభీమంబుగా సంగ్రామంబు సల్పునవసరంబున నతనిశరాహతి కోహటింపంజాలక యసురబలంబులు, కళేబరంబులు మీఁదనికుకొని తద్భారంబున గతప్రాణులగువారును, నమ్మహావీరునకు బట్టనడినట్లన భీమసి మోహపరవశులై నేలంగూలువారును, రక్తనదీప్రవాహంబునఁబడి సముద్రంబునంగలిసి నిధనంబునొందువారునునై బహువిధంబుల హతంబులై, రట్టియెడ, 288

కీ॥ బలు నటించెరమోర్విఁగఁబాఱతతులు, కాకగృధ్రావళులుమాంసకాంక్షఁదిరిగెఁ
బట్టణంబునఁగిలకిలాధ్వనులు మించె, దైత్యకాంతలరోదనధ్వనులు ప్రబలె.

వ॥ ఆసమయంబున దేవతలు సుమవర్షంబులంగురిసి; సంఫుల్లలోచనులై పుట్టంబు లెగయవైచుచుఁ గోలాహలంబులు సెలంగ నర్తించి రప్పుడు భూతగణంబులతో సేనాధిపతులు వీరులు విగతమోహులై విజృంభించి రంత, 290

క॥ మతిమంతుఁడుగ్గిసేనుఁడు, గతమోహుఁడై వీరబాహుఁ గనుగొని పలెఁగా
శతమోజనదూరంబున, స్థితమగు నొకవటము దానిచెంగట నొకఁటఁగా. 291

వ॥ భవత్సోదరులు విగతప్రాణులై పడియున్నవారు. వారిప్రాణంబులు కాలుండుదనపురంబునకుం గొనిచనినమెఁ; గావున విచారింపవలయు ననిపలికిన, నతనివాక్యంబులువిని దుఃఖితుండై పదంబులుతొట్రిల రయంబున, నవ్వటనికటంబునకుం జని యందు మూర్ఛాక్రాంతులైయున్న నిజానుజులంజూచి పైఁబడికొంత తడవు తాను మూర్ఛిల్లి తెలిసినొంది బహువిధంబుల విలపించుచు నిశితాస్త్రహతులగువారి జముఁడు గొనిపోవ నెల్లసమర్థుండగు నని మనంబున నతనిపై నలుఁకనొడమి, 292

ఉ॥ "అంతకుఁ డిట్లు కొల్వ్వుచు గుహానుజులం గొనిపోవవచ్చునే?
యెంతవివేకహీనుఁడు మహేశ్వరభక్తి మృకండుసూనుఁడో
క్కింత సుమంబుసంగి భజియించినమాత్రి శివాఘ్రితాడనా
క్లాంతతచే మునుంబడిన కష్టము విస్మృతమయ్యెనో మదిన్. 293

వ॥ మతియుదుశ్శకదుర్మతులకొఱకునైన హరపాదతాడనంబదియుఁదలంపఁడొకో" యని కోపించి, విభూతిరుద్రాక్షధారులైన మహాత్ముల దారింబోవకుండు మని కింకరులఁ బంపి, సత్వరంబ వారిఁదెచ్చి యొప్పింపుమని సాయకంబున లిఖించి కాలునిసన్నిధి కనిచిన నయ్యస్త్రంబు సకలదిక్ప్రకాశంబై మహాభవంబునం జనుదెంచి మోలంబడియున్నఁ గాలుఁడది కేలంగొని విస్మయాంబందుచు, తల్లేఖనంబుఁ జదివికొని మహాభయాకులుఁడై, 294

కీ॥ అధికముదమొప్పఁ గైలాసమందునుండు, వారి సుజ్ఞానదృష్టిచే సారెఁదెలిసి
బహుభటాన్వితుఁడై మహామహిషమెక్కి, శమనుఁడరుదెంచెనవ్వారిసన్నిధికిని.

వ॥ ఇట్లు చనుదెంచి దివ్యభూషణాలంకృతులును, దితిజమారిత భూతగణ పరివృతు

లును, దివిజగంధర్వ విద్యాధరోరగోరుజనసేవితులునునానాసందరిపూస్తులునునగు మహావీరులంగని దండప్రణామం బాచరింపుచు, దండధరుండు కృతాంజలియు యిట్లనియె. 296

—* వీరబాహుండు కైలాసమునుండి వచ్చిన తమ్ములఁజూచి సంతసించుట *—

క॥ వీరవరులార! మిము నే, నూరక కొనిపోయితంచు ♦ నొగి నామీఁదన్
భూరితరకోపంబున, వారక యున్నాఁడు వీర♦బాహుండు గడున్. 297

క॥ అతఁడున్నయెడకుఁ గరుణా,మతి మీ రరుదేఅవలయు ♦ మానుగ ననినన్
గుతుకమున భూతవీర,ప్రతితియుఁ జనుదెంచె వీర♦బాహుని కడకున్. 298

వ॥ అంత నవ్వీరబాహుఁ డవ్వీరులంగాంచి యాలింగనంబుచేసి శిరంబులు మూర్కొని యాదరపూర్వకంబుగా ననునయింపుచు, హర్షోత్కర్షంబునఁ జెలంగి నని చెప్పె. 299

శా॥ స్వాంకక్రీడవిభాస్య, భాసురకరా♦గాంఘ్రిద్వితాంచ్చ జ్జటా
టాంకోత్తంస ముహుస్సముద్ధరణలీ♦లాసక్త హస్తాబ్జమీ
నాంకస్ఫూర్జ దహంయుతా, నగభిదో ♦ద్యద్ధాదినీపాణి శ్రీ
పంకీభూత మనోజభూతి శతనో♦భానిర్జితేందు ద్యుతీ. 300

క॥ దీనాదీనవశంవద ని,ధానా! దానవ మహోప♦దేతమిస్రినికా
యేనా యేనస్సంఘా, హీనా హీనస్మయాప♦హృతిపతగేంద్రా! 301

ధృతవిలంబితము॥ నిజపదాంబుజ ♦ నిశ్చలభక్తి కృ
తుజనతా గృహ ♦ సుస్థిరకల్పకా!
రజతశైల వి♦రాజిత గోవర
ధ్వజ విరాజర♦థస్తుతపద్వయా! 302

గద్య:

ఇది శ్రీమదిందుధరసుందరపాదారవిందార్పిత హృచ్ఛుతపతి సకల సుకవి జనానుగ్రహపాత్ర సుగుణస్తోత్రపవిత్రచరిత్ర కాశ్యపసగోత్ర కోడూరి యెల్లనార్యపౌత్ర శంకరామాత్యలక్ష్మ్యంబికాతనయ వినయవిధేయ బాలసరస్వతీనామాంక వేంకటాచల కృపరిణీతమైన శ్రీస్కాందమహాపురాణాంతర్గత శంకరసంహితయందలి శివరహస్య ఖండంబున యుద్ధకాండంబునందు

ద్వితీయాశ్వాసము

సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ

శ్రీశివాయ గురవే నమః.

శ్రీ స్కాంద మహా పురాణాంతర్గత

శివరహస్యఖండము.

యుద్ధ కాండము.

పీఠికా ప్రవేశము.



మహిళావరమానస
సీమసితచ్ఛదసమస్త♦చింతితశ్రీలదా
శ్రీముఖవాగలుభూప
శ్రేమంకర కనదపాంగ ♦ శ్రీశివలింగా!

వ॥ అవధరింపుము, సకలపురాణార్థ విచారసమేతుండగు సూతుండు కథాకర్ణనావధిక ప్రమోదులగు శౌనకాదుల కిట్లనియె. 2

—* యముఁడు వీరభాహుని బార్ధించుట *—

గీ॥ శమనుఁ డప్పీరభాహుని♦చరణములకుఁ, బ్రణతిఁగావించి భక్తితోఁ ♦ బలికె దేవ
భసితరుద్రాక్షధారుల♦పదముఁ దోఁచి,చూడ నామది భయమందుఁ♦సువ్వె యెపుడు. 3

వ॥ భవత్సహోదరులు వరకైలాసనగరంబున సుఖంబున్నవారల నీసన్నిధికిం దోడ్కొని వచ్చితిఁ గోపఁబుడిగి మదీయాపరాధంబు సహింపవలయునని వినయంబునం బల్కినఁ గృతాంతునిం గనుంగొని వీరభాహుం డిట్లనియె. 4

క॥ నీవెపుడు శివప్రియుఁడవు, గానన శివభక్తులకునుఁ ♦ గడుప్రియుఁడవు నీ
భావంబున భయమేటికి ? నీవీటికి నరుగు మింక ♦ నిశ్చింతఁ దగన్. 5

గీ॥ వీరి నెవ్వఁడ నెనుగొని ♦ వికలబుద్ధి, నీవఁగొనిపోయి తనుచును ♦ నేను చాల
యాత్మఁగోపంబునచ్చి ♦ నదియునిమి, హృదయమునఁ నుంచవలదు, ప♦శేతనాథ! 6

వ॥ అని యూరడించి వీరభాహుం డిన్నట్లయొసంగిన శమనుండు నిజభటసమేతుండై నిజపురంబునకుం జనియె; మఱి, 7

గీ॥ వీరభాహునిమోదను♦ విరులవాన, గురిసె నంతయు నిర్జర♦కోటి దివిని
భూరిలోలాహలంబుల ♦ భూతవితతి, సైన్యనాథులతోడను ♦ సంతసించె. 8

వ॥ అంతఁదదవృత్తాంతంబంతయుఁ దెలిసి చారులు శూరపద్మున కెఱిఁగించిన నతం డంతయు విని యత్యంతశోకాక్రాంతుఁ డయ్యె; నసురులందఱుఁ శోకంబునొంది రయ్యగ్నిముఖుని పత్నులాఁద తాహారవంబుల నెంతయు విలపించిరి. 9

కీ॥ అపుడు త్రిసహస్రసంఖ్యచే ♦ నతిశయిల్లు,శూరతనయులుతండ్రినిఁజూచి తాము శోకమునుబొంది పలికిరి ♦ శూరముఖ్య! దైవగతి కింత చింతింపఁదగునె మదిని.

మ॥ అలయష్టోత్తరలక్షవీరతతితో ♦ నభ్భూతసంఘంబుతో
గలనం బోరగ నగ్నివక్త్రి ననుపం♦గా యుక్తమే యిప్పు డు
జ్జ్వలశౌర్యం డఱఁ డాజి నీల్గుటకుఁగ్లే♦శంబేల చిత్తంబునం
దలఘుస్థేయుఁడు భానుకోపుఁడు హిర♦ణ్యాక్షుండు నీకుండఁగ్. 11

వ॥ మఱియు రణరంగభీము లగు మేము నిలుగ నీ కీ విచారంబేల? సముద్ఘంబు ఘోషించినను భవద్బలంబు శోషింపనేరదు. వినుఁడు. 12

మ॥ అతిరోషంబున మేరుభూధరము వ్య♦క్తాస్యంబుఁ గావింతుమో
యతులప్రౌఢి శమింపఁజేతుమొ సను ♦ ద్యద్బాడబాగ్నిం, ద్వదీ
ప్సితముఁ జెప్పుమటన్న శూరుఁ డనియెఁ ♦ శీఘ్రంబ యీవీరభూ
త తతిఁ బాలకుఁడుగ్రించి రండిటకు దు♦ర్దాంతప్రతాపోన్నతిఁ. 13

వ॥ అనిపలికి శూరపద్ముం డనుమతియొసంగిన మహాభయదారులగు తత్కుమారు లందఱును యుద్ధసన్నద్ధులై సమ్యగ్గోణి మాలికాలంకృత కంఠులును, సకల భూషణ భూషితులును, సముద్యత్తుంగ శతాంగారూఢులును నగుచు, ననేక శూరులు భాసటయై చనుదేరఁ జతురంగబలసమేతులును, చామరవాద్యఘోష ముఖరిత హరిన్ముఖులును, ఛత్రచామర ధ్వజపరిశోభితులును, చాపతూణీర ధారులును నై దురంబున కరుదెంచి రప్పుడు, 14

క॥ శూరసుతులు వీరందరు, భోరిని దెగ్గొట్టిరి సత్య♦ముగ నీక తనకుం
భారవిమోచన మగునని, వారక నటియించె ననగ ♦ వసుమతి గదలెన్. 15

కీ॥ దానవులమోఁదఁగాక గృ♦ధ్రంబులాఁడు,నులకి లెల్లెడగురిసె మ♦హోగ్రముగను
శ్యేనములు కేతనములపై♦చెలగి తిరిగె, దుష్టశకునా లనేకముల్ ♦ దోచె నెదుర.

వ॥ ఇట్లు భావిమృత్యుసూచకంబులైన దుశ్శకునంబులు గణింపక దానవాగ్రణు లును రణాంగణంబు సొచ్చిరి. అత్తఱి నుభయబలంబులు మొత్తంబులై మోహరించి మహీరుహోపలధరాధరంబులును, వివిధాయుధంబులును గురియుచు సంకులసమరంబు గావించి రంత. 17

—* శూరపద్మునికి తత్పుత్రులకు యుద్ధము *—

కీ॥ భూతవీరులచేఁ బరి♦భూతులగుచు, బర్వి డి రసురవరులు ది♦క్పటలమునకు
వాటమర్దశే గనుగొని♦శూరపద్మతనయులందరు మది ♦ రోష మినుమడింప.

మ॥ ధనువుల్ సజ్యము లొప్పజేసి కడునుద్యద్భీమము ల్మీరఁగాఁ
గనదస్త్రప్రతతుల్ వెసంబరపి యుగ్రస్ఫూర్తి భూతావళి
ఘనశౌర్యంబునఁ జొండ నమ్మృత మెసంగన్ సంగరోర్వీ ఫలా
యనముం బొందియు భూతసైన్యపతులుద్యత్ధైర్య ధ్వాకేయులై. 19

వ॥ మఱుఁడి దానవులపై నురువణించి వృక్షంబులు వైచియు, శిలలు రువ్వియు, బర్వ తంబుల బఱపియు, దండంబులు జొదియు, నరదంబుల ద్విరదంబుల హయం బుల సారథుల నుగ్గునూచంబు గావించియుఁ, గొందఱు యురంబులు ముసలం బుల మోదియుఁ గొందఱుశిరంబుల కుఠారంబుల నఱికియు, గొందఱు శరా సనంబులు శరంబులం దునిమియు, గొందఱు కవచంబుల కరవాలంబులఁ దెగ వైచియు, నిట్లు నానావిధంబుల భూతసైనికులు పరాక్రమంబు సూపిన, 20

క॥ శూరతనూభవు లందఱు, శూరత మెరయంగ మఱియు ♦ సురుచిరహత భూ
గ్నారాచంబులఁ బరపి రు, దారతభూతాళిమీఁద ♦ ధైర్యము లొలయన్. 21

వ॥ తన్మహాశరంబులవేడిమికిఁ బోడిమి సెడి యొల్లంబోయిన యుల్లంబులు తల్లడిల్ల, భూతగణంబులం గనుంగొని, లక్షవీరులలోన విజయుండును, జయుండును, మణి ఘోషుండును, కరవీరుండును, వృషాహ్వయుండును, మహానందుండును, నసం తుండును, నకలంకుండును, నతిగుణాంకుండును, మారుండును, శశికంటకుం డును, శతవళియును, నాదిగాగల సహస్రవీరులు పెడలి యద్దురాత్ముల వధిం చుటకు నాలోచించి వీరభాహుతో విజ్ఞాపనం బొనర్చి తదనుజ్ఞ వడసి, 22

క॥ శూరతనూభులఁ దారొక్కొని, వీరసహస్రం బుదార ♦ విక్రమమొదవన్
భూరిశరంబులు గురిసెను, వారక పెడబొబ్బలిడుచు ♦ వసుధ చలింపన్. 23

వ॥ ఇవ్విధంబున నమ్మహావీరులకుఁ బరస్పరంబు మహాయుద్ధంబయ్యె. 24

క॥ వీరసహస్రము రథములు, శూరత నురుమాడి రపుడు ♦ శూరతనూజుల్
వారి యరదములు ధనువులు, వీరవరుల్ దునిమి రుగ్రవిశిఖావళులన్. 25

వ॥ మఱియుఁ బర్వతోపమానంబులగు తత్తరథంబులన్నియు భంజించిన, 26

క॥ దనుజులు ధరణీగతులై, ఘనభూజమహీధరములు ♦ గైకొని శౌర్యం
బునఁ బరపిరి సురతతిపై, ననుపమకోలాహలంబు ♦ లడరఁగ మిగులన్. 27

క॥ వీరతతులంత వెంటన, వారక నిశితాస్త్రతతులు ♦ పరపి పరితాపో
దారస్ఫూర్తి శెలంగ వి, దారించిరి తద్విముక్త ♦ తరుశైలంబుల్. 28

క॥ ఇట్లు తునిమి మహాఘోరంబగు నాగ్నేయాస్త్రంబు నద్దానవులమీఁదఁ బ్రయో గించిన నిర్దళితాంగులును, నిర్గళదుష్ణిరపూరులును, నగుచుఁ, గొందఱు మూర్ఛం జెందిరి. కొంద రసురులు చలంబున నీడంబోక పోరుచు మహాబలులగు వీరవరుల సంభోనిధిమధ్యంబున నైరి. 29

శా॥ వీరుల్ దోడనవచ్చి సంగర సము♦ద్వేలావలేపంబుతో
నారూఢాన్య శతాంగులై సునిశితా♦స్త్రౌఘంబు వర్షించిన
బోరన దచ్ఛరపీడితాంగులగుచున్ ♦ బూర్వామరుల్ కోప వి
స్ఫారోదగ్రతమీర వారి ధనువుల్ ♦ భంజించి రుద్యద్గతిన్. 30

వ॥ ఇట్లన్యోన్యంబు జవంబున నన్యాదృశంబుగ సల్పునెడ దివిజులు దితిజసంతా
డితులై సంతాపంబునుం బొందిరి. 31

క॥ అంత విజయుండు విక్రమ,వంతుఁడు వినయంబు దనర ♦ వరభక్తి నుమా
కాంతుపదాంబుజసేవని,తాంతము గావించె నెలమిఁ ♦ దత్కృపచేతన్. 32

వ॥ అమోఘంబులగు నినుస్తూణబాణంబులు వడసి దానవులపైఁ గోపాటోపంబు
దీపింప శరవర్షంబు గురిసె నప్పుడు తద్బాణంబులు రక్షోవ్రాతంబుల, శిరంబులు
సెండి వానితోడ సకల దిగంతంబుల సప్తసముద్రంబులం బడియె నంత, 33

మ॥ పునరుద్యుక్తశిరస్కులై దితిసుతుల్ ♦ స్ఫూర్జన్మహాగర్జనల్
దనరన్ సంగరకేళికిం దొడర ను♦ద్యత్ప్రౌఢి వీరుండు వా
కినుకన్ వారిశిరంబు లంఘ్రికరముల్ ♦ లీలాలముల్ జొత్తిలన్
దునిమెన్ దారుణసాయకప్రతతులన్ ♦ దోస్సార మేపారఁగన్. 34

వ॥ మఱియు దానవులు పూర్వంబట్ల సమున్మత్తన్న సర్వాంగులగుచు నసేక విశిఖంబుల
నిగుడింప విజయుండు మనంబున విచారంబునొందె. 35

ఆ॥ స్వామి! కార్తికేయ! ♦ సకలశత్రువిదార, యిమ్మహావిచిత్ర♦మేమొ యసుర
మస్తకంబులెన్ని♦మారులు దుంచిన, పుట్టుచుండు మరల ♦ బూర్వమట్ల. 36

వ॥ వీరల జయించు నుపాయంబు కరుణింపవేయని గుహునిప్రార్థకమలంబుఁ
దలంచిన నక్కొంచభేది ప్రసన్నుండై వాని కిట్లనియె. 37

క॥ విజయా! శీఘ్రమ నీకున్, విజయంబగు నస్మదాజ్ఞ ♦ నీవిక దనుజ
వ్రజములఁ బరిమార్పుము నిజ,భుజవిక్రమగరిమ దివిజ♦పుంజము మొగడన్. 38

వ॥ ఇద్దరాత్ములు పద్మజవరంబున మహాబలాఢ్యులై యుండుటంజేసి వీరలశిరంబు
లేకకాలంబున నొక్కబాణంబున నెవ్వండు ఖండించు నప్పుడు నాశంబునొందు
దు రిందులోపల నొక్కఁడుతక్కిన వధ్యులుగా రదిగావున, 39

గీ॥ ఒకపరియు నీవు నిశితమా♦నొకశరమున,శిరము లురువడి దునిమి ని♦శ్శేషముగను
కదనతలమున వీరిఁ జ♦క్కాడవలయు,నంబుజాసనువర మిది ♦ సార్థకముగ. 40

వ॥ అని పలికి సకలశత్రుసంహారభైరవం బగు భైరవాస్త్రంబు నొసంగి పార్వతీ
సుతుం డంతర్హితుండయ్యె. 41

—* విజయుఁడు త్రిసహస్రకుమారుల జయించుట *—

క॥ గుహువరలబ్ధాస్త్రుండై, బహుబలుఁడగు విజయుఁడపుడు ♦ కటురవమెసఁగన్
దహనజ్వాలలు నిగుడఁగ, నహితులపైఁ బరపె నమ్మహాస్త్రముఁ బెలుచన్. 42

వ॥ అదియు ననేక భైరవాకారంబుల మహాభయంకరంబై చనుదేరం గనుంగొని సకలరిపునికరంబు వికలంబయ్యె నప్పుడు, 43

క॥ ఘనబలుఁడు మత్తుఁడనియెడు, దనుజేంద్రుఁడొకండు దాని ♦ దళితమునర్వ
సునిశితమగు మాయాస్త్రముఁ, దనరఁ బ్రయోగించె రోష♦తామాక్రాంతుండై. 44

మ॥ జవమున్ మీరఁగ భైరవాస్త్ర మురుభా♦స్వద్దీప్తి నయ్యస్త్రమున్
లవమాత్రంబు గణింప కాక్షణమ కీ♦లల్ గ్రక్కుచున్ వచ్చి యా
హవరంగంబున నేక కాలమున వ్ర♦య్యల్ సేసి మూర్ఛంబులన్
భువిఁగూల్చెం దిగసహస్రదానవగణం♦బున్ విస్మయం బొప్పఁగన్. 45

వ॥ ఇట్లు తిగసహస్రదానవగణంబులుఁ బడుటంజేసి విజయుండు సమరలబ్ధవిజయుండై స్కందుని నుతించె, భూతవ్రాతంబులు కోలాహలంబులఁ జెలంగిరి; విలింపులు గుంపులుగూడి సొంపలర సుమపరంపరలు గురిసి రయ్యవసరంబున, 46

క॥ అదియంతయుఁగని దూతలు, పదపడి శూరునకు విన్న♦పం బొనరింపన్
మది వికలుఁడగుచు దానవ, మదకుంజరుఁ డపుడు శోక ♦ మగ్నుండయ్యెన్. 47

వ॥ అప్పుడు ధర్మకోపుండను మంత్రివర్యుండు శూరపద్మున కిట్లనియె. 48

క॥ జనక, సుత, సహజ, బాంధవ, జనమతి జగతీశశౌర్య♦శాలురు వీరుల్
మనమున ఖేదము నొందరు, దనుజేశ్వర! వంతనొందఁ♦దగునే నీకున్? 49

క॥ దితిసుతులకెల్ల విభుఁడవు, మతిమంతుఁడ వనుదినంబు ♦ మాబోంట్లకు ధీ
చతురతఁ గరపఁగఁ జాలిన, ధృతిశాలివి నీకిదేల ♦ ఖేదత వదలన్? 50

మ॥ సకల ప్రాణహరుండు కాలుఁడు త్వదా♦జ్ఞాధారియై యుండు ద
ప్పక నీకున్ వశవర్తియై విధిగత ♦ ప్రాణంబులున్ దోడనే
పరికటపాశి సృజించు నిట్లయి, యహో ♦ ప్రజ్ఞావిహీనుండవై
యకటా దీనునివోలె నార్తిబడు ♦ న్యాయంబు దైత్యేశ్వరా! 51

మ॥ విలసద్రత్నవిచిత్రితంబయి రణో♦ర్విన్ దిగ్జయశ్రీసము
జ్జ్వలతం గాంచిన నిందగోకరథ మెం♦పన్ నీయధీనంబగున్
పరిభయాభీలమహాగ్నులట్లు కిలనం ♦ బాటిల్లు నీసైన్యముల్
బలమైశ్వర్య ముదారవీర్యమహిమల్ ♦ బాటిల్లు నీకెంతయున్. 52

క॥ సేనాధిపతులు మతియుఁ బ్రధానులు బలయుతులు గలరు ♦ లావకవిభవం
బేనాటి కక్షయంబగు, దానవకులనాథ! యేమి ♦ తక్కువ నీకున్. 53

వ॥ అని మతియు బహువిధముల మహామతియగు ధర్మకోపుండు దుఃఖాక్రాంతుండగు శూరునకుఁ గ్రమంబున సాంత్వనవచనంబులం దెలియం జెప్పిన విని శూరపద్ముండు విగతశోకుండగుచు ధైర్యం బవలంబించి కార్యోద్యుక్తుండై సమరంబునకు సకల సేనాధిపతులబలంబుల నేనే కలంచెదం గాక యని పలికి, రోష

రూఢిఁ బ్రహ్మణుండై వెడలునప్పుడతనితోఁ మహామనీషోద్దీపుండగు ధర్మకోపుండిట్లనియె.

క॥ అనుజన్ము లస్మదాదులు, ఘనతరబలు లుండ, నీవు ♦ కదనంబునకున్
జన యుక్తమె బాలుని పై, తన కనుమతి యొసఁగుమిపుడు ♦ ధైర్యాహార్యా! 55

వ॥ దేవా! భవదాజ్ఞ శిరసావహించి యేను చని నిమిషమాత్రంబున శత్రుకులం జయించి భవత్సన్నిధికిం జనుదెంచెద నని పలుకు నతని వచనంబులు విని సంతోషం బొదవ శూరపద్మం డతని కనుజ్ఞ యొసంగి మగుడి సింహాసనారూఢుండై యున్న, 56

—* ధర్మకోపుఁడు వీరభూతసేనఁ బెదిరించి సుడియుట *—

సీ॥ ధ్వజపతాకౌఘముల్ ♦ ధవళాతపత్రంబు, లాదిత్యమండలం ♦ బావరింప
పటహకాహళముఖ్య♦బహువాద్యరవములుప్రళయాబ్ధిఘోషంబు♦పగిదిమ్రోయ
చతురంగబలములు ♦ సత్కృధానాగ్రణుల్, చనుదేర వెంబడి ♦ నరభసమున
సకలాస్త్రధారియై ♦ చండత పుండరీకాఖ్య దిగ్వేదండ ♦ మర్థి నెక్కి
యుల్ల మలరంగ పురవీథు♦లెల్లఁ గడచి, సైన్యధూతభూతి నభ♦స్థలము గప్ప
వందిమాగధసంస్తుతుల్ ♦ గ్రందుకొనఁగ,ధర్మకోపుండు సంగర♦స్థలికి వచ్చె.

వ॥ ఇట్లు వచ్చు నతనింగని భూతంబులు పరాక్రమోపేతంబులై గంతులువేయుచు, సముద్రక్షోభభీషణంబు లగు మహారవంబులు చేసిన నస్మహాధ్వనులు విని విచారాక్రాంతమానసుండై, 58

ఉ॥ అంతట ధర్మకోపుఁ డరు♦దార దురంతనితాంతకోపదు
ర్దాంతత కార్ముకంబుఁ గొని ♦ దారుణలీల గుణారవంబు ల
త్యంతమొనర్చి తీవ్రవిశి♦ఖావళులం గురిసెన్ మహోగ్ర క
ల్పాంతఘనాఘనప్రకర♦మట్టులను భూతగణంబుపై వెసన్. 59

సీ॥ తేజంబు రాజిల్ల ♦ దివ్యాస్త్రసంఘముల్, పటుతరపౌష్కిమం ♦ బరపి పరపి
నిపుణత మీరంగ ♦ నిజనామధేయముల్, విడువక వేర్వేర ♦ నుడివి నుడివి
బహుతరసింజినీ♦భయదటంకారముల్, చెలఁగి వేమారుఁ ♦ జేసి చేసి
యురుతరహుంకార♦హుంకారముల్ మీర, నసదృశస్ఫూర్తిచే♦ నార్చి యార్చి
భూతములు దానవవ్రాత♦ములును లక్ష,వీరులును దైత్యమంత్రులు ♦ వికృమించి
పోరి రన్యోన్యమప్పుడ♦ద్భుతమెసంగ, దురము గన్పట్ట నత్యంత♦తుములమగుచు.

వ॥ ఇట్లు మహాఘోరంబుగాఁ బోరునెడ లక్షవీరులు నక్షీణబలోదారులగుచు యమదూతలుంబోని నిశితభల్లపరంపరల దానవులప్రాణంబులు గొనం గనుంగొని కొందఱు నిశాచరులు దిశాంతంబులకు విరిగి చని; రంత, 61

క॥ కోపమున ధర్మకోపుం, డే పెసఁగఁగ భూతసేన ♦ నెదిరించి కన
దోర్పంబులు గురిసి రవా,టోపంబు సమస్తదిక్తటులు నిండంగన్. 62

వ॥ అంతఁ బుండరీకవేదండంబు హరాక్రమోద్దండంబై తలపడి యఖండసాహసంబునఁ దక్కిన రిపుమండలంబు శుండాదండంబునం జుట్టి బెడుపడం జేయుచుఁ బరిమార్పం దొడంగిన, 63

ఉ॥ వీరు లుడుగ్గికోపమున ♦ విస్ఫురదాశుగస్ఫులింగ మహా
దారుణలీల నైచిరల ♦ దంతి పయి న్నిధిరాపుతాంగమై
వారణము న్మహోగ్రగతి ♦ వాలి యయోముసలంబుఁబూని యే
పారఁగఁజెండె భూతముల ♦ నద్భుతలీల రణాంగణంబునన్. 64

వ॥ తత్ప్రహారంబుల సారంబుల నెత్తిసెడి భూతంబులు పరిభూతంబులగునవియు, మూర్ఛాగతంబు లగునవియు నై తొడబడియు, బడలువడియు మఱలఁ బురి కొనంజాలక పెఱ చఱచియు నలుదెసలుం బఱచిన, 65

క॥ అది గాంచి వీరబాహుఁడు, మది రోషావేశ మడర ♦ మాతంగముపైఁ
బ్రిదరంబులు గురిసిన గజ, మదియించుక బలముఁదగ్గ ♦ యలమటనొందెన్. 66

వ॥ ఇట్లు హీనబలంబైన దిగ్గజంబుఁ గని సేదదీర్చి ధర్మకోపుండు కోపంబుగదుర నవ్వీరునిపై నిశితభల్లంబులు శతాయుతంబులు నాటించిన వీరబాహుండు భిదుర సదృశదేహుండయ్యు నవ్వాడిములుకుల బోడిమిసెడి రుధిరంబుదోఁగఁగ నిజ రథంబున విన్నవైన మనంబునం జేయునది లేక నిమిషమాత్రం బూరకుండిన, 67

క॥ తనుజుం డది గని శక్తిని, ఘనశౌర్యము మెఱయఁ బఱపఁ ♦ గనుఁగొని వీరుం
డును దాని మునిమి రయమున, సునిశితవిశిఖమున దివిని ♦ సురలు నుతింపన్. 68

వ॥ మఱియు వీరబాహుం డమోఘంబులగు శరౌఘంబులం దత్ప్రవచంబు విదళిం చిన గతవర్ష్ముండై ధర్మకోపుండు కోపంబున దండపాణి యగు దండధరుండువోలె దండంబు భుజాదండంబునం బూని సమున్దండంబుగా దిప్పివైచిన, 69

క॥ వీరుఁడు తద్ఘాతంబునఁ, బోర నిమిషమాత్రి మూర్ఛి ♦ బొందె నసురుఁడుఁ
వీరాలాపము బలముఁ, జూరతఁ బేరొక్కనుచు సారె ♦ శుంభత్ఫాలిన్. 70

వ॥ ఆదేవనాయకునిపైన ననేకసాయకంబులు గురిసిన నవ్వీరుండును బలంబు జలంబు మెఱయ మహాకోపంబున నన్దనుజుపై నస్త్రంబులు నిగుడించె నయ్యస్త్రంబుల నతండు ధైర్యంబు వదలమించేసి యసదృశం బగు శక్తిఁ బ్రయోగించిన నద్దురా త్ముం డగు నయ్యసురుం డొక్కశరంబునం దాని దునియలుసేసె. 71

క॥ కని యదియు వీరబాహుఁడు, గనలుచు దానవునియురము ♦ కతినతరంబుఁ
దనుమాడె విశిఖమొక్కఁడు, గొని శౌర్యము దివిజగణము ♦ గొనియాడంగన్.

వ॥ అయ్యెడ దనుజపుంగవుం డేనుంగుపై మూర్ఛాక్రాంతుం డయ్యె; నంత కోపం బున మహాబలసాంద్రి బగు నగ్గజేంద్రంబు శుండాదండంబున ముసలంబు బిసవి స విసరి పెట్టి వీరబాహునిసూతుని విగతప్రాణునిఁజేసిన గనుఁగొని, 78

ఆ॥ వీరబాహుఁ డంత ♦ వేగంబ యురదంబు, డిగ్గి మదిని కోప ♦ మగ్గలింప
దిగ్గజంబు గండ♦దేశంబు వడిఁ జెండి, యూర్ధ్వమునకుఁ జిమ్మె ♦ నురుపటి మను.

వ॥ ఇట్లు చిమ్మిన దిగ్గజ శీశ్వరుచేత గజాసురుండులోలెఁ బుడమింబడి మూర్ఛిల్లె; నంత మగుడిలేచి యప్పాపాత్ముం డగు నిశాచరుండు దండంబున వీరబాహునురంబు వ్రైచిన నతండు విహ్వలుం డగుచు నది కరంబునం గొని తునియలుఁ జేసిన గని

క॥ దానవుఁడు మహాకులిశము, వానిపయిం బరప వీర♦వర్యుఁడు కేలం
దానిని గొని కోపం బెం, తేనియుఁ జనియింప నేసె ♦ దితిసుతుమీఁదన్. 76

వ॥ ఇట్లేసిన దాన దానవుండు పుడమిం బడియె; నంత నవ్వీరబాహుండు నతనిం బాదంబున దన్నుటయు, రక్తంబుఁ గ్రక్కుచు ధర్మకోపుండు నిహతుండయ్యె; నంత దైత్య లతనిమోల నిలువఁజాలక విస్ఫిస్ఫకేశధరులును, వికృతాయుధులును, విష్ణచిత్తులు నగుచు, వివిధదిగంతంబులకుం బారిరి. 77

కీ॥ దిగ్గజేంద్రంబు మూర్ఛను♦దెలిసియంత, వీరబాహునిగని మ్రొక్కి ♦వినయమొప్ప
బలికె నేను దిగ్గజమను ♦ భవ్యచరిత!, నన్నిటులఁ బట్టి తెచ్చెదుర్మ్యుఁ డితండు.

వ॥ నిగళబంధనంబుఁ గావించి వలసినయపుడు బంధంబులు విడిచి నన్నధిరోహించుచుండు నితనియాజ్ఞ నుల్లంఘింప వెఱతు. 79

శా॥ దైతేయాధము వీనిదుర్మదము జెం♦డఁ జేసి న న్నీవిధిన్
జేతోహర్షమెసంగఁ బోచితి దయా♦చిత్తంబునన్ నీకు నెం
తో తానుఁ రచితాపరాధుఁడ త్వదీ♦యోద్యత్ప్రభావంబు ప్ర
ఖ్యాతం బే నెఱుఁగన్ క్షమింపఁ దగు న♦య్యా వీర! నానేరముల్. 80

వ॥ ఇప్పు డనుమతి యొసంగిన పూర్వంబుపగిది మదీయస్థానంబున కరిగెద నని పలికి దీనవచనంబుల నతని నమస్కరించి తదాజ్ఞవడసి పుండరీకవేదండంబు స్వపదంబుఁ జేరె నయ్యవసరంబున వీరబాహునిపైఁ సురలు సుమవర్షంబు గురిసి రభూతసేనలు సంతోషంబుం బొందిరి. 81

క॥ అది సకలము విని దుఃఖా, స్పదుఁడయ్యెను శూరుఁ డపుడు ♦ శమనుం డెలమిం
గదనహతులైన దైత్యులఁ, బదపడి కొనిపోయి మిగుల ♦ భయపడుచుండన్. 82

వ॥ తదనంతరంబ భానుకోపుండు పూర్వదినంబున మాయాబన్ని రణాంగణంబు వాసినది మొదలుకొని నడచువృత్తంబును, ధర్మకోపునిమరణంబును, భూతసైన్యంబులు నిజపురంబు చూరఁగొనుటయు, నిజసూతునివలన విని దుఃఖానలదంద హ్యమానమానసుం డగుచు నాక్షణంబ నిజగృహంబు వెడలి తండ్రిపాలికిం జని నమస్కరించి యిట్లనియె. 83

—* భానుకోపుఁడు నీతిపిచనిలెండ్రిచూజ్ఞ చని కరుగుట *—

క॥ బలవంతు లగు విరోధుల, గలనం బేరొక్కనఁగ ♦ దరమె కడిమిని మనకున్
బలశాలి వీవు మును చని, బలుగాసిం బొందిరావె ♦ పరిభూతుఁడవై. 84

క॥ జనక! మఱి నీదుముండట, దనకుం భయ మగును సెప్ప ♦ దానవబలమె
ల్ల నిహతమయ్యెను గుహుచే, మన మిఁక జీవించునట్టి ♦ మార్గ మెటు లొకో!

వ॥ అయినను బ్రతుకుఁడో వని వచించెద వినుము; బందీకృతు లగు బృందారకుల
నందఱ విడిచి స్కందుని చరణారవిందంబులు శరణంబొందిన నతండు కృపాక
టాక్షంబుల మనలనందఱ సంరక్షించు, నిదియ కర్జం బనినఁ దనయువచనంబులు
విని శూరుండు కోపంబుఁ గదుర నిట్లనియె. 86

గీ॥ బ్రహ్మవిష్ణుమ ఖామర ♦ ప్రకరమెల్ల, ననుదినంబును ననుగొల్చు ♦ రధికభీతి
నట్టి యీ నీఁక బౌరుష ♦మకట విడిచి, శరణుఁజొచ్చుట యెట్లు నా ♦శాత్రవునకు?

వ॥ ప్రాణంబులు కంఠగతంబులైనను నాశపథంబు విడువనేర; నీవు లేపటియుద్ధ
ప్రయాణంబుఁ దలంచి, 88

క॥ ఎంతేని యధీరత నా, చెంత నీవిట్ల న్వ ♦చించెద వోహో
భ్రాంత! దివాభీతుఁడ వ, త్యంతము శయనింప నరుగు ♦ మట నెండైనన్. 89

క॥ నేను రణాంగణమున రిపు, సేనలఁ బరిమార్చి వత్తు ♦ శీఘ్రం బనుడున్
సూనుండు భానుకోపుఁడు, మానుగ జనకునకు ననియె ♦ మది రంజిల్లన్. 90

క॥ క్షమియింపు జనక! నావా, క్యము మిన్నక నీ మనంబుఁ ♦ గన నంటిని స
త్యముగాఁ దలపకు మిది మది, సమరమున జయింప నేన ♦చాలుదు రిపులన్. 91

వ॥ నా కనుజ్ఞయొసంగు మను తేనూభవుని వచనంబు విని రాత్రించరపుంగవుండు
సంతుష్టాంతరంగుం డగుచు, నపరిమితపరితాపాటోపు డగు భానుకోపునకు
దురంబున కరుగ ననుజ్ఞయొసంగిన నతండు స్వగృహంబున కేతెంచి, 92

మ॥ జనకాజ్ఞ న్వాస భానుకోపుఁడు మహా ♦సంగ్రామసన్నద్ధుఁడై
ఘనదివ్యాస్త్రధనుర్ధరుం డగుచు వీ ♦కం దేరుపై నెక్కి చెం
తను ఛత్రిధ్వజము ల్రెండంగ బహువా ♦ద్యధ్వానము ల్మ్రోయఁగాఁ
దనరంగాఁ జతురంగసైన్యములు గు ♦ప్తస్యందనాన్వితుఁడై. 93

వ॥ ఇట్లు సమరపర్యాలోత్సుకుఁడై తండ్రి నెడబాయుటకు విషాదంబు నొందుచుఁ
బురవీధులంగడచి సంగరాంగణంబుఁ జేరి యందు హతులై పడియున్న త్రిసహస్ర
సంఖ్యాకు లగు నిజానుజులను, నితరదనుజులం గనుంగొని శోకాక్రాంత
హృదయుం డగుచుఁ, గోపంబు దీపింప శూరతనయుండు దన మనంబున, 94

క॥ ఈ శత్రువిజయమెల్ల వి, నాశము నొందింతు వెస రణక్షోణి నిశా
తాశుగముల లేకుండిన, నాశౌర్యము మెత్తురే జ ♦నంబులు జగతిన్? 95

క॥ వైరులను గెలువనేనియు, దారిద్ర్యముఁ బొంది మన్న ♦వ్యధచేతన్
వారవధూసంగమమును, గోరిన జనునట్లు నన్నుఁ ♦ గుంభిని నగరే? 96

వ॥ అని విదర్కించి కోపభీషణుం డగుచు రిపుసేనలం దాకిన నతని గని భూతంబులు

మహాభయసమేతంబులై వీఁ డెవ్వం డొకో మహానుభుం డొక్కం డనేకమహా సైన్యంబులతో నరుగుదెంచె నని మనంబుల గలంగుచు, బీరంబు సెడక ధైర్య ధౌరేయులై తలంపడి, రప్పు డుభయదళంబులుం గదిసి మహీధరమహీరుహ మహాయుధ పలంబులును, గదా ముద్గర ముసలంబులు మొదలుగాగల యాయుధం బులు గురియుచు నతిభయంకరంబుగాఁ దుగంబు సేయునెడ, 97

మ॥ హతులై శూరు లనేకులుం బడిరి భీ♦ద్వల్లీల వర్తించె నా జితలంబందు కబంధసంఘములు డా♦సె న్మాంసకాంక్ష్ణ శివ పితతు ల్గిద్దలు కాకము ల్గిరిగె ధై♦ర్యంబెంతయు న్లోక య ద్భితజేగ్రణుల మోలఁ బారె బెలుచ ♦ న్దిక్కేగ్రణికిఁ భూతముల్. 98

వ॥ ఇట్లు పాతిన సేనలం గనుంగొని భూతసేనాధిపులు బలంబులం జేయూచి కినుక వొడమిన మనంబున దనుజబలంబులపైఁ గదిసి నిశితశరంబుల మర్మంబుల గాడనేసిన భిన్నభిన్నాంగు లగుచు నసురులు కసటువడి పలాయనంబు నొందినం గని భానుకోపుండు కోపంబున నిశాతభల్లంబులఁ దన్మాక్తమహాతరుగిరులు చూర్ణంబుఁ గావింపుడు నబ్బురంబుగా నిబ్బరంబు లగు పెడబొబ్బలిడుచు మిడు గురులుఁ గడల సెదర నాగ్నేయాస్త్రంబు లనేకంబులఁ బరపిన నవి యొడలం గాడిసినటయు భూతసేనాధిపులు రక్తసిక్తాంగులై తద్బాణఘట్టనల నెట్టుకొని నిలువంజాలక పలాయనంబు నొందిన, 99

—* భానుకోప వీరబాహుల తృతీయ యుద్ధము *—

చ॥ అది గని వీరబాహుఁడు మ♦హాగ్రహ మొప్పఁగఁ బీరుఁదోలి య క్కదన ధరాతలంబునకుఁ ♦ గార్ముకము న్గయిఁబూని విస్ఫుర త్ప్రిదరచయంబులం గురిసి ♦ భగ్న మొనర్చి తదాయుధావళిఁ మదమణగించె దానవుల ♦ మార్కొని నిస్తులశౌర్యధుర్యుఁడై. 100

వ॥ అంత భానుకోపుం డమ్మహామహునిం గని కనలుచు నిట్లనియె. 101

శా॥ దూతత్వంబున వచ్చి పూర్వము మహా♦దోర్దర్పము స్మేరఁగా జై తేయావళిఁ దుంచివైచితివి నీ♦ధైర్యంబు నీశౌర్యము ఖ్యాతిం జెందుటఁ జూత మిప్పు డిట సం♦గ్రామంబున న్నిల్వుమా నాతో నీ వికఁ, నెందుఁ బోయిన ననూ♦నప్రాప్తిమ న్దుంచెదఁ. 102

వ॥ అని యిట్లు గర్వోక్తులాడు నిశాచరునకు వీరబాహుం డిట్లనియె. 103

క॥ మనమిరువుర మాహవమున, ఘనధృతిఁ బోరుదము దివిజ♦గణములు నింగిఁ దనరుచు పంతోషంబులఁ, గనెదరు జయమపజయంబు ♦ గరిమదలిర్పఁ. 104

వ॥ రిత్తమాట లాడిన దాన నేమియగు; మగంటిమిగలవాఁడ వగుదువేని నాతోడ నిమిషమాత్రంబు రణంబుసేయఁబూను; మవవుడు భానుకోపుండు కోపంబు

గదుర భిదురసదృశంబగు నమ్మహావీరు నురస్థలంబు తీవ్రంబులగు నారాచసహస్రంబుల నొప్పించిన, 105

క॥ కోపించి వీరబాహుఁడు, పాపాత్ముం డగు నిశాటు ♦ బాహుయుగమునఁ
రోషసహస్రము గుచ్చెఁ బ్ర, తాపము మెఱయంగ సమర♦ధాత్రీస్థలిలోఁ. 106

క॥ అసురుం డంత మహోగ్రత, నసదృశగతి దునిమె నతని ♦ యంబులపొదియుఁ
బెస వీరుం డాదైత్యుని, నొసటఁబ్రయోగించె శక్తి ♦ నూల్కొనుకడిమిఁ. 107

వ॥ తచ్ఛక్తిభూతంబున నసురవిరోధి శిరోధి వ్రేలువైచి కొండొకసేపు మూర్ఛగతుండయ్యె; నంత వీరబాహుండు వాయవ్యంబుఁ బ్రయోగించె. 108

ఆ॥ కడిమి మెఱయనాజి♦ఘనరోషవిస్ఫూర్తి దనుజుఁ డడియగైచి ♦ తునిమె దాని
వీరుఁ డలుఁక నగ్ని♦విశిఖంబుఁ బరపిన, దాని దాన దుంచె ♦ దానవుండు. 109

వ॥ ఇట్లు తుంచి రోషంబున సౌరాస్త్రంబుఁ బ్రయోగించిన వీరబాహుండయ్యస్త్రంబున దాని విదళించె, నంత భానుకోపుఁడు గోపంబుతోడ రిపుభయంకరుండగుచు సర్వసంహారకారకంబగు బ్రహ్మాస్త్రంబుఁ బ్రయోగించిన, 110

కీ॥ అదియు వారించె బ్రహ్మాస్త్ర♦మడరనేసి, వీరబాహుండు సాహసో♦ద్వేలుఁడగుచు
నంత నఖలదివ్యాస్త్రములఁ ♦ వ్యర్థముగనుఁ, బోవ దానవనాథుండు♦ భూరిపటిమ. 111

వ॥ మఱియు మహాఘోరంబగు నారాయణాస్త్రంబు సంధించివైచిన నది ప్రభావిభాసితదశదిశాంతరాళంబై మహాకరాళంబగుచుఁ, బరతేర వీరబాహుండు గనుంగొని తాను నయ్యస్త్రంబుఁ బ్రతిసంధానంబుఁ జేసినంత, 112

క॥ అవియుఁ బరస్పరఘర్షణ, జవ మడరఁగఁ బోరిపోరి ♦ సడలుచు నిలిచెఁ
దివిజపరిపంథి యంతట, దవశిఖసంకాశరోష♦దారుణుఁడగుచుఁ. 113

వ॥ ఇంకేను సర్వశత్రునిషూదనంబైన పాశుపతాస్త్రంబు విడిచిన, నతండు నదియు నిగుడించుంగాన, దానఁ గార్యంబు నిరర్థకంబగు నని వితర్కించి, 114

క॥ మాయావిగాన దనుజుఁడు, మాయ నదృశ్యుండునగుచు, ♦ మారుతమువలెఁ
సాయకవృష్టిని నలుదెసఁ, బాయక త్రిప్పుచును వీరు♦పై వర్షించెఁ. 115

వ॥ ఆసమయంబున వీరబాహుండు భిదురసదృశదేహుం డయ్యును నమ్మహాశరభూతంబుల రక్తసిక్తాంగుఁ డగుచు నిస్తురాత్ముం డగు దనుజుం డొడు చవియెనో, తద్విశిఖంబులు నాపైఁ దొఱఁగుచున్నవి; వాఁ డలక్ష్యుండయ్యు బాణంబులు లక్ష్యంబగుచున్నయవి యని వ్యాకులచిత్తుండై నలుగడలు గలయ విలోకించి, రిచ్చపాటూదవం జేయునది లేక విన్నవై మిన్నకయుండె; నయ్యవసరంబున దేవతలును, భూతసేనాధిపతులును భయభ్రాంతులైరి. 116

మ॥ అసమయం బత్తరి వీరబాహుఁడు నిజ♦స్వాంతంబునఁ దైత్యమా
యనిరూఢిఁ గని సర్వమోహకము జ్ఞా♦నాస్త్రంబు సంధించి త

ద్ధనదీప్తి నగనంబున నురథుండై ♦ కన్పట్టు రాతించరుం
గని కోపంబునఁ దేరుతో గదిసి సంగ్రామంబొనర్చి నగ్గదుఁ. 117

వ॥ అప్పు డయ్యిరువురు పరస్పరంబు రథంబులు వివిధగతుల నలుగడలం దిప్పుచు జయఘోషంబుల రొప్పుచు బ్రళయకాలఘనాఘనంబుల పగిది శరవర్షంబులు గురియుచుఁ బ్రభమానశౌర్యధైర్యంబుల మెఱయుచుఁ బ్రదరంబుల విడు మిప్పుడ మద్బాణంబుల భవత్ప్రాణంబులఁ గొనియెద; నాముందర నీ వెందు సనియెదవని యన్యోన్యంబులు శపథంబులువెలయ ప్రభావంబు లుగ్గడింపుచుఁ బొరుషం బులు మించి నిజనామంబుల నుడివి పరాక్రమంబులఁ బ్రకటింపుచుఁ బలు మరు నొండొరుశరంబులు ఖండించి పైపై నిశితకాండకాండంబుల నించుచుఁ బరస్పరంబ పటుశిలీముఖాఘంబు లమోఘంబులు గావింపుచుఁ బాణితలం బుల దొడలుదట్టి బెట్టుగ నట్టహాసంబులు సెలంగఁ దారొక్కనుచు, బగర కుత్సావంబొదువ బరనామంబులుఁ బేరొక్కనుచుఁ, బ్రతిఘటించి కోలాహలంబు లడర శంఖంబులఁ బూరింపుచుఁ బరుషోక్తు లడర నీసున నితరేతరంబు భర్త్సింపుచు బహువిధంబులఁ బోరి రప్పు డారణం బతిదారుణం బతితుములంబుగాఁ జూఁడ్తు.

క॥ భూతలము తత్కబంబ, వ్రాతంబులుఁ గప్పె వసుధ ♦ వ్రాలిరి దైత్యుల్
భూతములుఁ దొఱఁగ నట్లన, భీతిల్లె రణంబుఁ గాంచి ♦ పెలుచఁ గ్రీహముల్.

వ॥ మఱియు దాహకత్వంబున బ్రళయాగ్నిసమంబులును వేగంబున వాయు తుల్యంబులును మారకత్వంబున నంతకోపమానంబులును ప్రకాశంబున నాదిత్యసంకాశంబులును మహారవంబుల నశనిసదృశంబులును సంహారకత్వం బునఁ ద్రిపురాంతకాస్త్రనిభంబులు నగు నానావిధశస్త్రంబులం బోరి పోరి పరపియుఁ దనివిసనక మల్లులగుచుఁ దలఁపడి హాటహారియును గిరిగిరియును కరి కరియునుంబోలెఁ బరస్పరంబులం బెనంగిరి. 120

క॥ గగనంబు దిశలు వనధులు, నగములు నిండఁ దదీయనారాచంబుల్
భుగభుగమంటలు గ్రిక్కుచు, ధగధగ మెలుఁగుచును మిగుల ♦ దారుణభంగిన్.

ఏ॥ అంబుదంబులు గొన్నిభిన్నంబులయ్యెఁ, గ్రాలె నుడుపంక్తి చెదరెది♦గ్గజములపుడు
నంబునిధులెల్ల శోషిల్లె ♦ సచలములును, గంపమొందెను దద్బాణఘర్షణమున.

వ॥ తచ్ఛరానలధూమాం బజాండభాండంబు మిండుగనిండె. 123

క॥ ఆరణకేళిం గనుఁగొని, యూర పరాక్రమము ధైర్య ♦ మూర బలంబుల్
వీరికి వీరే సము లని, వారక కొనియాడి రమర♦వర్గము మునులుఁ. 124

వ॥ అంత భానుకోపుండు కోపాటోపంబున శరసహస్రంబుల వీరబాహునరదంబు వ్యర్థంబులు చేసిన, 125

ఏ॥ వీరవర్యుండు రోషించి ♦ వేగ దునిమె, నసురునరదంబు బాణసహస్రములను,
మఱియు ధనుర్ధుండు ముప్పది♦మార్గణముల, వీరువక్షంబునాఁకె నవిస్మయముగ.

వ॥ వీరబాహుం డవిఁయుఁ గేలం దునిమి పదునాల్గునిశితపరిదరంబుల నిశాటుని మకుటంబు పుడమిం బడవైచిన, 127

క॥ అసురుం డన్నియ శరముల, వెసఁ దునియలుగా నొనర్చి ♦ వీరుని కవచం
బసురవిలు వీరబాహుఁడు, లసమురుగతి నేడుశరము♦లను దునుమాడెన్. 128

క॥ శకలీకృతకార్ముకుఁడై, భృకుటీకుటిలతను దాన♦వేందుం డుద్దీ
ప్తకమలజదత్తశక్తిన్, బ్రికటితముగఁ బరపె వీర♦బాహునిమీఁదన్. 129

క॥ వీరుం డాశక్తిపయిన్, వారక శతకోటిశస్త్ర♦వర్షము గురిసెన్
నారాచము లవి నడుమని, వారించి సమీపమునకు ♦ వడి నది రాగన్. 130

క॥ అనుపమబలుఁ డాశక్తిం, గని వీరుఁడు కార్తికేయుఁ ♦ గారుణ్యపయో
ధిని దలఁచి యుగ్రఖడ్గం,బున దానిం ద్రునిమె సురలు ♦ బొగడ ముదమునన్. 131

వ॥ అంత నవ్వీరపుంగవుండు కోపంబున ఖడ్గంబు నిడి యూరకుండె; నయ్యెడ మహాపాపుం డగు భానుకోపుండు కోపంబుగదురఁ గరాళంబగు కరవాలంబుఁగొని త్రిప్పి సింహనాదంబొనర్చుచు వీరబాహుపయిం గవిసినం గని యతండు సునిశితవిశిఖంబుల వజ్రనిష్ఠురంబగు తద్వక్షస్థలంబు భేదించె. 132

క॥ దనుజుం డదియు గణింపక, తనువున రుధిరములు దొఱఁగ ♦ దద్దయు వేగం
బునఁదెంచి వీరబాహుని, ధను వరిమురిఁ దుంచె ఖడ్గ♦ధారన్ గినుకన్. 133

వ॥ ఇట్లు తుంచి సింహనాదంబులు సేయుచు నలుగడలం దిరుగుచున్నంత వీరబాహుండు ఖడ్గంబుఁ గొని చూపరులు వెఱఁగంద నతనితోడం దలఁపడియె; నప్పుడయ్యిరువురకు దహనశమనులకుం బలె ఖడ్గయుద్ధంబు మహాభయంకరంబై చెల్లె; నంత, 134

క॥ పాపాత్ముఁ డసురుఁ డురుతర కోపం బడరంగ వీర ♦ కుంజరుభుజముల్
దీపితకరవాలంబున, నేపెసఁగఁగ నేసె దోస్ప♦మిద్ధపౌరిన్. 135

—* వీరబాహుఁడు భానుకోపుని యాకసంబున చిత్రవధ సేయుట *—

వ॥ వీరబాహుండు వాని నిరర్థకంబుజేసి తద్ఘాతంబు సరకుఁగొనకు సంగరకళాకౌశలంబు మెఱయఁ గోపోద్దీపితుండై కొక్కేయకంబున నతనిదక్షిణహస్తంబును ఖండించిన, 136

గీ॥ మతియుదనుజుండుడాకేల♦మండలాగ్ర, మలరఁగొని మీఁదఁజనుదెంచు♦నంతలోన
వామకరమును దునిమెన♦వార్యపటిమ, వీరవర్యుండు దివిజులు♦వినుతి సేయ. 137

వ॥ అంతఁ గోపంబున నంతకోపమానుం డగుచు నద్దానవుండు మాయాస్త్రంబుఁ బ్రయోగింపం దలంప నాహ్వణంబ యుదారబాహుం డగు వీరబాహుం డాహవంబున నతనిశిరంబుఁ బర్వతశిఖరంబునుం బోలెఁ గరవాలధారం దునిమి భూతలంబునం బడవైచె; నంత, 138

క॥ మాతు భానుకోపుఁ గనుఁగొని, యతిశయముగ గురిసి రమరు ♦ లలరులవానఁ
గుతుకమున నార్చె భూత,ప్రతతియు హర్షించె మిగుల ♦ భానుండు దివిఁ.139

వ॥ ఆసమయంబున వీరభాహుండు గగనంబు విడిచి భూతలంబుఁ జేరి సహోదరులు తన్ను నలంకరింప సొంపెసంగుచు నిప్పాపాత్ముం డసురుండు నీల్గుట నాచేసిన పతిన నెల్లె; పూర్వదినంబుగదా గుహునియుక్తుండనైతి నని పల్కి గంభీషంబున వాద్యఘోషంబులు మొఱయ హేమకూటపురంబున కరిగి స్కందు మందిరద్వారంబున నిజరథారోహణంబుఁ జేసి యంతఃపురంబున దివ్యమంగళ విగ్రహుండగు గుహునిం గని యతని పాదారవిందంబుల కతివినయంబునఁ బునఃపునఃప్రణామంబులు గావించిన, 140

క॥ సేనాని వీరభాహుని, మానుగ హస్తముల నెత్తి ♦ మన్ననఁ దనరఁ
దేసియసోనలు గురియఁగ, నీనుల విందుగను బల్కె ♦ వీరునితోడఁ. 141

క॥ చలపాది భానుకోపుని, గలనఁ బరిమార్చి మిగుల ♦ గాసిలితి వహో
బలు సంతసిల్లె నామది, చెలువుగ భవదీప్సితంబుఁ ♦ జెప్పుము వీరా! 142

వ॥ అంత బాహులేయునకు వీరభాహుండు కృతాంజలిపుటుం డగుచు నిట్లనియె.

క॥ నీకృప శూరజుఁ గెల్చితి, నాఁకేమి ప్రయాస లేదు ♦ నాయుగ్మప్రతముఁ
జేకూఁచెఁ గరుణ నొసఁగుము, ప్రాకట భవదీయపాద♦పంకజభక్తిఁ. 144

వ॥ నాకు హరిబ్రహ్మాదిపదంబులేనియు నకాంక్షితంబు లగుచుండుఁ; సకలశ్రేయఃప్రదం బగు భవద్భక్తియ నా సదభీప్సితంబై యుండు నని ప్రార్థించినఁ బార్వతేయుం డతని కనన్యసులభం బగు నిజభక్తిఁ బ్రసాదించె; నంత వీరభాహుండు గుహునకుం బ్రణమిల్లి సహోదరసమేతంబుగా నిజగృహంబునకుం జనె నని చెప్పి సూతుండు మఱియు నిట్లనియె. 145

క॥ ఈ వీరభాహువిజయము, భూవలయములోన వినిన ♦ పురుషు లభీష్ట
శ్రీ వెలయుచు సమరోర్వీ మహావిజయము గాంతు రీశ్వరాత్మజకరుణఁ. 146

వ॥ వినుఁడు తత్కథాశ్రవణంబునఁ బాండవులు రణంబున దుర్యోధనాదులం జయించి ధర్మమార్గనిరతులై వెలసిరి; జామదగ్న్యుఁ డిది విని బలపరాక్రమ సంపన్నులైన కార్తవీర్యాదులం గెల్చె; బుషిముఖంబున నాకర్ణించి వాలియు మారుతాత్మజుండును నజేయు లగు నసేకశాత్రవుల సంహరించి రని పల్కి మతియు నిట్లనియె. 147

గీ॥ అంత శూరపద్మునఁ ♦ డాత్మజనిధనంబు, నెలమి దూతముఖము♦వలనఁ దెలిసి
శోకభరముచేత ♦ స్రుక్కుచుఁ గడుమూర్ఛ, నొంది పడియె నవ్వు♦డుర్విమీఁద.

వ॥ ఇట్లు మూర్ఛాగతుండై కొండొకదడవునకుఁ బరిచారకులవలనం దెలివొంది యిట్లని విలపింపం దొడంగె. 149

—* శూరపద్మాదులు భానుకోపుని మరణము విని విలపించుట *—

క॥ హాపుత్ర! భానుకోపుఁడ! నీపటుతరభుజబలంబు ♦ నే డడగె నొకో
నీ పేరు నుడువ భాకుం, డీపట్టను వెఱుచుభీతి ♦ నిఁక మానెకదా! 150

క॥ నీ కిట్టులైన-చో నిఁక, నాకులు సుఖియింపఁగలరు ♦ నారాయణుఁడుర్
భూకమల లూనులొత్తఁగఁ, జోకక శయనింపఁగలఁడు ♦ సుఖముగ నర్భిన్. 151

క॥ త్రిదివంబున గిరిభేదియు, సుదతీమణి శచినిగూడి ♦ సొంపుగ నోహో
ముదమందఁగలఁడు కడున,భ్యుదయంబునుఁ బొందఁగలరు ♦ భువి దిక్పతులుర్. 152

వ॥ అని మఱియు, 153

ఉ॥ పాయనిమోహబుద్ధి నన♦పాయనిశాతశిలీముఖాగ్రచా
పా యనివార్యధైర్యనగ♦పా యనిమేఘవిభంగసుపుత్రా
పా యనిశాశితస్థితకృ♦పా యనిలోపమవేగ భానుకో
పా యని యేడ్చు బీదహృదు ♦ పాయని రూపిని బొందలే కొగిర్. 154

వ॥ ఇవ్విధంబున విలపించు సమయంబున, 155

క॥ దనుజులు కొందఱు తన తన,యుని శీర్షకబంధపాణు ♦ లొగిఁ గొనిపోరం
గని యాయవయవములఁ గ్రమ, మున సంధించి యసురపతి♦పొగిలెమనమునన్.

వ॥ అయ్యవసరంబునఁ బద్మకోమల సపత్నులతోఁ జనుదెంచి కుమారునంగంబులు గని భూతలంబునం బడి లేచి తదవయవంబులఁ గరంబుల నంటి మూర్ఛానుచుఁ గన్నీరు దొఱఁగఁ గచభరంబు సెదర దురంతశోకాక్రాంత యగుచు నిట్లని విలపించె. 157

క॥ కమలాకరసంస్థిత మగు, కమలముఁ గావలయు ననుచుఁ ♦ గాంక్షించిన శీ
ఘ్రిమ తెచ్చి నా కొసంగెను, కొమరుఁ డితఁ డివ్విధమున ♦ గుంభినివడెనే? 158

క॥ సురలెల్లఁ దనకు నివ్విధిఁ, బరితాపమొనర్చి రకట ♦ బాపించెదె యీ
కరణి మహాఖేదము నిజ,తరుణుల కీ దోష మిఁక వృ♦థా చనునొక్కో. 159

వ॥ అని యీవిధంబున శూరుండును యెల్లదానవులును గాంతాజనంబులును హాహుం డగు సుతుం బేర్కొని విలపించి రంత దానవేంద్రుండు లేచి కోపోద్దీపితుం డగుచు నీక్షణంబున తాన కయ్యంబునకుం జని సకలశత్రుసంహారంబుఁ గావించి తచ్ఛిధిరంబున వీరయజ్ఞంబు సల్పి తనూభవుని బ్రతికించెదగాక యని పల్కి తన్మృతకళేబరమును సంరక్షించుకొనియుండ రాక్షసులొండఱ నియోగించి పద్మకోమలాది భార్యల నంతఃపురంబున కనిచి, మాతలిం గనుగొని యిట్లనియె. 160

గీ॥ అమితవిభవమొప్ప ♦ నసురాఖ్య పట్టణ,మునకు నేగి సింహ♦ముఖునితోడ,
భానుకోపముఖ్యు ♦ బహుదైత్యనిధనంబు, సెప్పి తోడి తెండు ♦ శీఘ్రి మతని.

వ॥ అనిన విని దూత లతిత్వరింబునం జని నానారత్నచితితంబగు నసురపురంబు సేరి మహాబలుండగు సింహవక్త్రునిం గని ప్రణమిల్లి సవినయంబుగ నిలిచి యిట్లనియె. 162

క॥ దానవవర నీజ్యేష్ఠుఁడు, మానితబలశాలి దనుజమాళియు నిపు డెం
తేనియు నినుఁ దోడ్తెమ్మని, మానుగ నిట కనిపె మమ్ముమహితబలాఢ్యా!

వ॥ కావున నాలస్యంబునలదు; శీఘ్రుం బరుదేర వలయు; ననవుడు నతండు వృత్తాంతం బేమి యని యడుగుటయు దూతలు భానుకోపుని వధంబు సెప్పిన విని రాక్షసేం ద్రుండు శోకాక్రాంతహృదయుం డగుచు, శిరంబు వాంచి కొండొకసేపు చింతించి, 164

మ॥ అతికోపంబున లేచి తేరుపయి బోరిద్యత్పృథి నారూఢుఁడై
చతురంగంబులు సైన్యము ల్గొలువఁగా ధాత్రిధ్వజశ్రేణికా
యుతుఁడై సయ్యన వాద్యఘోషములతో దోర్వీధి నేతెంచె న
ప్పితమానం బగు శూరపద్మపురికిన్ భాస్యత్ప్రభావోన్నతిన్. 165

వ॥ ఇట్లు వచ్చి సింహవక్త్రుండు శీఘ్రంబ రథంబుడిగ్గి భ్రాతృమందిరంబు సొచ్చి కతిపయాంతరంబులుగడచి యంతఃపురంబున కరిగి యందు పుత్రశోకాకులుం డగు నగ్నిజు శూరుం గని పదంబుల కెరగిన నతండు సోదరుని బాణితలంబునఁ జేర్చి కౌఁగిలించుకొనియె. 166

ఆ॥ అంత సింహవక్త్రుఁ డనియె నగ్నిజుతోడ, శౌర్యధైర్యములకు సదన మీవు
ఖేదపడియె దేల కేవల మీరీతి, తెలియ నుడువు నాకు దితిజవర్య! 167

వ॥ అని యడిగిన సహజన్మునకు శూరపద్ముండు నఖలంబును దెలిపి, శీఘ్రంబ నీవు రణంబునకుం జని సకలశత్రుసంహారంబు గావించి మగుడ నాసముఖంబున కరుదేరవలయు; నేతదర్థంబు నిన్నిటకు రావించినది యనవుడు, 168

—* సింహవక్త్రుండు శూరునకు హితంబుసెప్పి యని చరుగుట *—

క॥ శూరునివచనము విని కడు,వారక సింహాస్యుఁ డనియె వ్యర్థం బకటా
పోరం జంపితి నిశిచర,వీరంబు నొకింత నాదువాక్యము వినకన్. 169

వ॥ సాక్షాత్పరశివుండు సత్యజ్ఞానానందమయుండునగు వానిం బాలింపుం డనుచు బలిక్షితి; తత్పలంబిప్పుడ యనుభూతంబయ్యె; నేరి కేనియు దైవగతిదుర్లంఘ్యంబు; నావాక్యంబు నీకు సత్యాతదాహకం బగు విషం బయ్యె; నింక నేమిసెప్పనగు; నా కనుజ్ఞయొసంగు మేను కయ్యంబునకుం జని సకలరిపుల జయించివచ్చిగాని నీముఖంబుఁజూడననిపలికిన విని శూరపద్మం డట్లు కాక యనియనుజ్ఞనొ సంగ,

కి॥ తనవిడిదిఁ జేరి సింహా,ననుఁడు దధిక్షీరరుధిరనానామధువుల్
వననిధులట్లన గ్రోలుచుఁ, దిని మాంసపు రాసులెలమిఁ దృప్తుండగుచున్. 171

క॥ కౌతుక మొప్పగ బరిమళ,జాతంబులు మేన నలఁది ♦ సగిలంకృతుఁడై
నూతనవస్త్రాభరణ, వ్రాతంబులఁ దాల్చి యతుల♦వైభవ మెసఁగన్. 172

వ॥ ఈశ్వరదత్తంబులైన దండచక్రకులిశశూలంబులును నితరదేవతాస్త్రంబులును మహాఘోరంబగు మాయాపాశంబునుం గైకొని దశలక్షతురంగంబులం బూన్చిన రథం బధివసించి పరాక్రమసహితులగు సేనాపతులును, సుతులును, భాసటలై చనుదెర భయదనినదంబు లెసఁగ నానాయుధభాసమానంబులును లక్షనాహినీసంఖ్యాకంబులును నగు చతురంగబలంబులతోడ శూరానుజుండు పురంబు వెడలెఁ; నంత, 173

మ॥ గజవాజిపదికరంబులుఁ ఘనశతాంగశ్రేణుల్ సైనిక
వ్రజముల్ భూతల మానరించె మురసే ♦ వాద్యప్రఘోషంబుల్
విజితాంభోధిరవంబులై దెసలఁ బ♦ర్వెఁ ఛత్రము ల్వానుర
ధ్వజకోట్లుప్పె ననేకము ల్బలురజో♦వ్రాతంబుఁ గప్పెన్ రవిన్. 174

వ॥ ఇట్లరుదెంచుసమయంబున, 175

గీ॥ అరదములమీఁదగృధ్రంబు♦లాడి గూసె, కాకసంఘంబు మొగ్గ♦వృక్షములనెక్కి
యుల్కలెల్లడవ్రాలెనిఁ♦దోయ్యజమిగుల, దుర్నిమిత్తంబులెంతయుఁ♦దోచెనెదుర. 176

వ॥ అంత హరిచతుర్ముఖప్రముఖు లగు నిఖలబ్రహ్మర్షులు సమరాభిముఖుండగు సింహాముఖునిం గని కాంచిశీకు లగుచు సకందునిమరువ్రఁజేరి తత్పాదారవిందంబులకు వందనంబుచేసి కృతాంజలులై యిట్లనిరి. 177

క॥ దేవోత్తమ! కరుణాంబుధి, గావుము మా కభయమొసఁగి ♦ ఘనశౌర్యుఁడు శూరావరజుఁడు సింహాస్యుఁడు, వేవే చనుదెంచె సమరి♦విజయోత్సుకుఁడై. 178

వ॥ దేవా! వీఁడు సహస్రమూర్ధుఁడును, ద్విసహస్రభుజుండును, సహస్రయోజనాయామదృఢతర భుజాంతరుండును, బ్రహ్మాండసహస్రశాసనుండును, నఖిలవైరిసంహారకుండును, మహేశ్వరదత్తమాయాపాశశూలాద్యనేకాయుధధరుండును, మహాబలపరాక్రముండును నగు; మఱియును, 179

క॥ కులనగములు దిక్కుంజర, ములు కూర్మఫణీంద్రనాగ♦ముఖ్యులు బలసం
త్రస్తులగుచు దాల్చు వసుంధర, బలయుతుఁడితఁడేకదినమ♦భరియించెబయిన్. 180

మ॥ భువనత్రాణ మితం డఖండసహితతం♦బుల్ వేగ భక్షింపనా
పు, విలాసంబుగ నొక్కనాఁ డితఁడు వి♦స్ఫాలద్గతి స్ఫీవి మే
రువొగిన్ దండముగాఁగ నేలఁగొని నా♦హుషిన్ దదాస్థానమం
టు వసిష్ఠేయ నసారమైన మునిచెన్ ♦ బూర్వపరికారంబునన్. 181

వ॥ అదియునుంగాక నిష్పాపాత్ముండు ఛాయావిరాజితపార్శ్వద్వయంబును, శంఖదత్తంబును నగు నాఖిలంబు శూలంబు భరియింపుచుండు; నితని యగ్రజుండు

వారుని, నేకాదశకోటిరుద్రులను, సీశానుని దక్కఁ దక్కినయాదేవగణంబుల నెల్లఁ గృషినియుక్తులంజేసి బాధింపుచుండు; నిస్సురాత్ముల మరంబున వధించి మమ్ము రక్షింపు మను వేల్పులదీనాలాపంబులు విని వారి కిభయంబు లొసంగి సుబ్రహ్మణ్యం డాక్షణంబ, 182

క॥ సారథియైన సమీరుని, తేరుం దెమ్మని ప్రయాణనీపితమతియై
ధీరత లేచుటఁ గాంచి యపారబలాఢ్యుండు వీరభాసుండు వేగఁ. 183

వ॥ సత్యజ్ఞానానందలక్షణుండు నగు స్కందునిపదారవిందంబుల కెరిగి నాకనుజ్ఞ యొసంగు; మేను సంగరాంగణంబున సకలశత్రుభంగంబు గావించి వచ్చెద ననిన విని గుహుండు మందహాసవిలసితముఖారవిందుం డగుచు నాహవంబున కనుజ్ఞ నిచ్చిన నతండు నిజగృహంబునకుం జనుదెంచి, 184

మ॥ ధృతనానాయుధుఁడై విభూషణలసద్భవ్యాంబరోపేతుఁడై
యతులప్రౌఢిరథంబునెక్కి బహుసైన్యాధ్యక్షుల న్నాసహా
న్వితు లష్టాధికలక్షవీరులును, వీరి దోడుసూప స్మహో
ద్ధతి నేతెంచెను వీరబాహుఁడు సమున్మదర్భంబు సేరం గదిసి. 185

వ॥ అయ్యవసరంబున సహస్రవాహినీసనాథ్యంబు లగు సకలభూతములును సర్వాయుధసమేతంబులై తోడంజనుదెంచి మించె. 186

క॥ సేనాంఘ్రిభవపరాగము, భానుం గబళించె, మొరసె భయదంబుగ భే
రీనిస్వానస్వనములు, మానితకేతనము లభ్రమండలి మెరసెన్. 187

వ॥ ఇట్లు చనుదెంచి యసురబలంబులం గవిసిన యయ్యుభయదళింబులు పరస్పరాహంకారజనితహుంకారభయంకరంబులును, బ్రకటితభేరిభూరిభాంకారపూరితహరిన్ముఖరంబులును, బ్రస్ఫురితధనుష్టంకారఘోషణంబులును, బ్రసారితనానాస్త్రఘనాఘన హ్రారఘోషితంబులును, బరిభ్రాజితకేతనపటపటాస్ఫారభయానకంబులును, బరిభ్రమద్రథనేమినినదభయదంబులును, బవనజవనకంకాణహేషారవభైరవంబులును, బటుగజఘటాబృంహితధ్వానభాసురంబులును నగుచుఁ గర్వతోపల భూరుహాంబులు గుటియుచు, నిశితవిశిఖంబులు నిగుడించుచుఁ బరశుపట్టస కరవాలశూలకులిశతోమరాదులు బఱపుచు ఘోరంబుగాఁబోరు నవసరంబున,

క॥ దనుజులు రణభీవిదులై, మునుకొని తన్మ్లేచ్ఛసైన్యములు భూరుహముల్
దునిమి దిగంతవాతం, బునకుం దరిమి రక్షలభూతపుంజముల వడిన్. 189

వ॥ ఇట్లు రక్కసులచేనుక్కు సెడి దెసలకుం దరిగి చను మూకలం గని, కలునిలుండని చేపీచి నిజబలంబులం బురికొలిపికొని భూతసేనావిభుం డగు సింహుండు సింహనాదంబుసేయుచు మదగజంబుపై కురుకు కొదమసింగంబుగోలె నసురవీరుల పయిం గవిసి మహోద్దండ బగు దండంబున రిపుమంగలంబుఁ జెండి చెండి దండధరుదండ కనియె; నంత, 190

—* దశముఖాసురుఁడు సింహంతోయుద్ధము సేసి మడియుట *—

క॥ హరిశౌర్యుఁడు దశముఖుఁ డను, సురవైరి చమూవిభుండు ♦ శుంభద్గతిచే
నరుదెంచి రోషమడరఁగ, శరవితతుల సింహు నేసె ♦ సమరక్రోణిన్. 191

వ॥ భూతసేనావిభుండు నవియన్నియు దండంబునం జెండి వెండియుఁ గోపంబడర
దానును దదభ్రంబుపై వైచిన నావేటునం గవచంబు నుగ్గునూచంబయ్యె;
నంత దానవుండు ప్రతిదండంబుఁ గొని యుద్దండంబుగాఁ గేలం దిప్పుచు
సింహుని వక్షస్థలంబున వైచిన, 192

క॥ దండము తత్పటువక్షో,మండలి సంఘృష్టిరేణు♦మయమై పడియెన్
మెండొత్తి మఱియు దనుజన,రుండును పరశైవునుఁ బరపె ♦ రోషం బడరన్. 193

వ॥ అప్పరశ్వధంబును భూతసైన్యాధిపుఁడు దండంబునం జూర్ణంబు గావించి
తూర్ణంబుగా నతని బాణాసనంబుఁ దునిమిన, 194

క॥ దానవుఁ డతికోపోజ్జ్వల,మానసుఁడై శక్తిఁ బరపె ♦ మహిమ సెలంగన్
దానిని భూతగణాగ్రణి, మానితచక్రమునఁ దునిమె ♦ మగటిమి దనరన్.

వ॥ అంత దానవుండు ఖండితం బగు శక్తిం గని ప్రచండకోపంబున మండుచు, దోర్దం
డంబున వేఱొండు దండంబునుం గొని దండధరుని పగిది నుద్దండంబుగా భూత
సేనావిభుం జెండిన, నతండు రుధిరంబు దొఱఁగ నిమిషమాత్రం బూరకుండి
వెండియు నరుదెంచి కినుక జనింప రెండుచేతుల దండంబులఁ గీలించి దశ
ముఖు నురంబుఁ జిదిపె; నెంతయు, 196

గీ॥ అగ్గురాత్ముఁ డప్పు ♦ డాననంబున రక్త,ధార లొలుక ధరణి♦ధరముపోలె
ధరణిఁగూలె నిర్గ♦తపాణుఁడై యంత, నసురులెల్ల గదిసి ♦ రతనిమీఁద. 197

వ॥ ఇట్లు రక్కసులు పెక్కండ్రొక్కమొగి నమ్మహావీరుం డగు సింహునిపయిం
గవియునెడ మహాబలుండును, శ్రీనుతుండును నగు కనకనాభుం డనుకనకుండు
లక్షవీరులలో నుండి యెడసొచ్చి కనకపుంఖంబు లగు నిశితసాయకనికరంబులఁ
గనికరంబెడల నొడలఁ బఱపినం గని కరంబు భయంపడి కంపితాంగు లగుచు నసు
రులు నలుదెసలకుం బరచి; రంత, 198

ఉ॥ దానవసైన్యనాయకుఁ డు♦దారబలాఢ్యుఁడు దుర్ముఖుండు, కో
పానలభాసమానుఁడయి ♦ యద్దనుజవ్రజమెల్లఁ దిప్పివే గ
జ్జానినదంబు సొప్ప శిత♦సాయకము ల్గురిసె న్నిశోర్వి నం
తేని భుజాపరాక్రమ వి♦నిర్జితభాస్కరకోటితేజుఁడై. 199

వ॥ అత్తఱి భూతంబులు మొత్తంబులై మహారవంబు లొనర్చుచు భూధరభూరుహ
శిలాపరికరంబు లస్తురాత్మునిపయిం గురిసిన, నస్తుర్ముఖుండు కోదండాకృతముఖుం
డగుచు శతధాదళితగాత్రుండై రణవంచకుండు గావున భూతసైన్యంబును

మాయఁగప్పె; నప్పు డప్పాపాత్ముని మాయం దెలిసి వీరమార్తాండుఁ డరు
దెంచి జ్ఞానాస్త్రంబు సంధించె. 200

గీ॥ అంతదానవవిభుఁడుమాయనుదొలంగి, యలుఁకబూడమంగనొక్కఁడయాజిలోన
నిలిచిబాణసహస్రంబునిష్ఠురముగఁ, బరపె నవ్వీరుపై భుజాప్రౌఢిమెరయ. 201

గీ॥వీరమార్తాండుఁడుసహస్రనిశితములను, నవియుఁదునుమాడిసప్తశితాస్త్రములను
వానిధనువును ఖండించి వాడిమొలికిఁ, గంచుకంబును గడు వక్కలించిమించి.

వ॥ మఱియు నిశితవిశిఖంబుల నతని గాత్రంబు నొప్పించిన నద్దానవుండు రక్తసిక్తాం
గుఁ డగుచు నొల్లఁబోయి యొకిఁంతసేపు మూర్ఛాక్రాంతుఁడై మఱలఁదెప్పిరి
లి యమ్మహామహునితోడఁ గయ్యంబున కియ్యకొనక చయ్యన మాయ నదృ
శ్యుండై పలాయనంబు నొందె; నట్లగుటం గనుఁగొని దనుజసైనికులందఱు యథా
యథంబుగా బారుటం జూచి భూతంబులు విజయసమేతంబులై పరాజితులతోడ
సమరంబుసేయఁ దగ దని సింహనాదంబు లొనర్చుచు మఱలె; నప్పుడు. 203

క॥ దనుజుల పలాయనంబుం, గని సింహముఖుండు వేగ కడురోషమునన్
జనుదెంచి భయదగర్జా, ధ్వను లడరఁగ సమరమునకు దారుణగతిమై. 204

వ॥ ఇట్లరుదెంచు పర్వతోపమానకాయుండును, మహాభీముండును, సింహనాద
ముఖరితదిఙ్ముఖుండును నగు సింహముఖుంగని భూతవ్రాతంబు లుత్తుంగంబు లగు
మహీధర తరుమండంబులు గురిసిన, నద్దానవుని కరాస్ఫాలనంబునం గంపితంబులై
తరుగిరులు గొన్నిచూర్ణంబులై యెగసి తారాగ్రహమార్గంబుఁగప్పెఁ; గొన్ని
చిదుర్వలై నేలంబడిన నచట సింహవ్యాఘ్రాది మృగంబులు బెదరి నలుదెసలం
బరచెఁ; నంత, 205

శా॥ భూతవ్రాతము భూరిభూరుహనగంబుల్ నింపఁగాఁ జూచి సం
జాతక్రోధత తేరు డిగ్గి స్థిరుఁడై చండప్రతాపంబునన్
దైతేయాధిపుఁ డమ్మహీధరము లుద్యత్తాలజాలంబులన్
జేతంబట్టి జవోన్నతిం బఱపె నాభిం గొన్ని భూతాళిపై. 206

—* సింహముఖుండు భూతసేనల చిత్రగతుల వధించుట *—

వ॥ నుఱియుఁ బ్రచండరోషంబున నన్నిశాచరుండు భూతంబులం గొన్నింటినిశేలం
గీలించి నేలంగొట్టి కొన్నింటిని సూర్యరథంబునఁ బర్వతసమూహద్వీపంబులం
గొన్నింటినిం బడవైచియు, వెండియుఁ జలంబురెట్టింపఁ గొన్నింటిని ముష్టిప్రహా
రంబులం బొడిచియుఁ, గొన్నింటిని వ్రయ్యలుగావించియు, బ్రహ్మాండకటాహంబు
దాటం గొన్నింటిని నెగయనేసియుఁ, గొన్నింటినిం బిరబిరం ద్రిప్పి దెప్పరంబు
గా మోదియు, బ్రహ్మవిష్ణులోకంబుల దొఱఁగఁ గొన్నింటిని వడిం జిమ్మియుఁ,
గొన్నింటి నిందాద్యష్టదిక్పాలకులసదనంబులం బడఁ గెడపియుఁ, బడబానలం

బునం గొన్నింటినిం గూలంద్రోచియుఁ, గొన్నింటినిఁ బాతాళంబున నణంచియు, గొన్నింటినిం దునిమియుఁ, గొన్నింటి భూతలంబున నెఱపియు నమ్మహాబలుండు భూతవ్రాతంబుల సకలదిశలు సర్వభువనంబులు నించి మించినరోషంబునం జరణ తలంబున మెఱపియుఁ జిదిపియు, యేచియు, బ్రేరేచియు, శిరంబులఁ ద్రెంచియు, రూక్షేక్షణంబుల నవలోకించియు, హుంకారముల భర్జించియుఁ, గరతలంబుల నలినలి గావించియుఁ, గోపంబునం గరగర నమలియు, మఱుడ నగ్గరాత్ముండు పరుశుపట్టిసముసలముద్గరకరవాలశూలాద్యాయుధంబులఁ జక్కఁజాచియు, నుక్కుమిగులం గులాచలంబులుం బ్రియోగించి నుగ్గునూచంబులుసేసియు నిట్లు నసేకభంగుల సంగరాంగణంబున భూతములన్నింటినిం బరిమార్చె. 207

కం॥ అపుడు హరిబ్రహ్మేంద్రులు, విపులభయభ్రాంతులగుచు ♦ నేగమ చని రా
జిపలాయనంబుఁ బొందుచు, నపరిమితానందులైరి ♦ యసురులుఁ బేర్మిన్. 208

వ॥ సింహవక్త్రుండు డంత మఱల నతిసుందరరథారూఢుఁ డయ్యె; నయ్యెడ నగ్నికోపుం డను భూతేశ్వరుండు చనుదెంచి కోపాటోపంబున నిజపరాక్రమంబుఁ బ్రశం సించుచు మహాభీలంబును, నతిదృఢంబును నగు శూలంబు సురవిరోధిపయిఁ బరసిన నదియు నతని వక్షంబునం బడి భగ్నంబయ్యె నయ్యవసరంబున, 209

ఆ॥ మఱియు భూతవరుండు ♦ మది రోషమొదవంగ, సింహదమెలమి ♦ జేసి కేల
దండమొకటి నిప్పి ♦ తత్సారథినిఁజెండి; దండిపురికి ననిచెఁ ♦ దత్క్షణంబ. 210

వ॥ అదియుంగని సింహవక్త్రుండు నిజభుజాదండమండితం బగు దండంబునం బరా క్రమోద్దీపుం డగు నగ్నికోపునిం జదిపిన నతఁడు మూర్ఛాగతుం డయ్యె; నంత,

కీ॥ దానవేంద్రుండుమగుడర♦ గంబునందు, వేఁడకనిసూతునియమించి ♦ వికృమమున
భూతనాథసుమాలిని♦బోరఁగదియ, నసురపై నేసె నతఁడు మ♦హానగంబు. 212

వ॥ అప్పర్వతం బఖర్వభూర్వహుం డగు నమ్మహాసురుండు బాలుండు కందుకంబు నోలెఁ గేలం గీలించి మఱుడ సుమాలివక్షంబునం బరపినఁ దత్ప్రతంబున నతం డించుకసేపు మోహపరవశుండై పడియె. 213

ఆ॥ ఇట్లు పడిన నతని♦ నీక్షించి దండియు, వజ్రికలితమైన ♦ వానియురము
దండమునను మోదెఁ ♦ దద్ఘట్టనంబున, నదియుఁ జూర్ణమయ్యె ♦ నాక్షణంబ.

వ॥ మఱియుఁ గోపంబుగదుర భూతసేనావిభుం డగు దండి మహాసింహము వేదండ తుండంబుం బెండుపోలిక బ్రితాపోద్దీపితుం డగు నదైత్యనాథునికరంబులఁ జెండిన నమ్మహాదనుజుం డలిగి పాదంబునం దన్ని యతని నేలఁ బడవైచి నభో మండలంబున కెగయజిమ్మిన, 215

కం॥ దివినుండి దుముకి దివిజుఁడు, జనమొప్పఁగ దైత్యబాహు♦శాఖలమీఁదఁ
బ్లవగవరేణ్యమభోలెను, వివిధగతిం గంతులిడియె ♦ వేమరు బల్మిన్. 216

గీ॥ మఱియు లతలనుఁ దిమ్మరు ♦ మధుపమట్లు, నంసమండలిఁజరియించు ♦ నతనిదాన
వుండు మక్షికను నరుఁడు ♦ వోలె నేలఁ,బట్టి నలుపుచు దవ్వునఁ ♦ బారవైచె.217

వ॥ ఇట్లువైచిన భూతేశుండు మూర్ఛాగతుం డయ్యె నంత, 218

క॥ సేనాపతు లివ్విధమున, దానవుచే విజితులైన ♦ దత్క్షణమే య
బ్భానుతశౌర్యులు వీరులు, మారుగఁ జనుదెంచి సమర ♦మండలి కెలమిన్.

ఆ॥ నిశితసాయకములు ♦ నిగుడింప దనుజుపై, నవియుఁ బుష్పవృష్టి ♦ యియ్యెనతని
కపుడు దైత్యనాథుఁ ♦ డరదంబు దిగి వేగ, సింహనాదములమిఁ ♦ జేసి కినుక. 220

క॥ కేసరివోలె గజంబుల, భాసురశౌర్యమునఁ గేల ♦ బరిపంథుల నెం
తే సమరమున నొడిసికొని, చేసెఁ బరస్పరహతుల వి♦శీర్ణాంగులుగన్. 221

వ॥ మఱియు రథంబులతోడనఁ గొందఱు వీరులఁ బాదఘాతంబుల నింగి కెగయఁ
దన్ని నిహతులంజేసె; నిట్లు బహుప్రకారంబుల వీరవరుల నేపణంచినం గనుం
గొని భూతంబులు భీతంబు లగుచుఁ బరిభూతంబులై మృగంబులపగిది దిగంతం
బులకుం బాఱె; నెంతయు, 222

శా॥ వీరాధ్యక్షుఁడు వీరబాహుఁ డది తా ♦ వీక్షించి కోపంబునన్
నారాచంబుల నారిగూర్చి పఱచెన్ ♦ నానారిపుశ్రేణిపై
బోరన్ గ్రీష్మఘనాఘనంబు సలిలం♦బుల్ నించుచందంబు దే
వారుల్ ధారుణి గూలి రత్తరి సమ♦స్తానీకసంయుక్తులై. 223

క॥ భూరికబంధంబులు స్రృక్కూరముల నటించి మించె ♦ ఘోరపిశాచో
ఘూరవములు మఱిఁకంకము, లారూఢిఁ బలాభిలాష ♦ మడర భ్రమించెన్. 224

వ॥ అవియుం గని సింహవదనునితనూజులు నూర్వు రమర్షంబున శరవర్షంబులు గురి
సిన వీరబాహుం డలిగి సింహనాదం బూనర్చుచు ననేకసాయకంబులు వారిపైఁ
బఱచె. 225

గీ॥ సింహవక్త్రసుతులు ♦ శితశరంబు లనేక,కోటిసంఖ్య లెలమి ♦ గుదిసి రాజి
తావదంబకముల ♦ తచ్ఛరంబులు విచ్ఛ, నరదములును దునిసి ♦ యార్చెనతఁడు.

వ॥ అంత దనుజసేనలం గల బలుమగలు పలువురుం గూడికొని యితనితోడ ధను
ర్యుద్ధంబు సేయ మనబలంబుల నెవ్వండు సాలండని యాలోచించి ఖడ్గఖేటకంబుల
ధరించి మెరవఁగలఁ జూపుచు నొక్కఁ-పెట్టున నవ్వీరాగ్రణిజుట్టుకొని పోరి; రయ్యెడ,

మ॥ ఘనరోషంబున వీరబాహుఁడు మహో♦గ్రంబైన ఖడ్గంబు గొ
బ్బున సంధించి రణాంగణంబునకు వి♦స్ఫూర్జద్భుజాపౌఢి మా
రొక్కనిరాఁ గక్కని సింహవక్త్రసుతులుం ♦ గోపంబు దీపింప నా
తనిఖడ్గంబున నొంపఁజాలమి సము♦ద్యత్ప్రౌఢిఁ దా మందఱున్. 228

వ॥ అతనిపైఁ బడి సంహరింపఁ దలంచు సంతలోన నవ్వీరబాహుం డొక్కఁ- నిశితకర

వాలంబున నప్పాపాత్ము లగు సింహాస్యతనయుల నూర్ధ్వరం దునిమివైచి శీఘ్రంబ
పరమనుంగళం బగు రథం బధిరోహించిన నప్పుడు సురవరులు విరులవాన గురిసి
రెంతయు నంతసంబున, 229

ఉ॥ అతట సింహనస్త్రీ డది ♦ యూరసి పుత్ర్తవియోగ శోక మ
త్యంతము దుర్నివారమయి ♦ యక్కట మీ డొకరుండ నిర్దయ
స్వాంతత వీరినాదఅను♦ సంహృతిఁ జేసె నటంచు సిగ్గుచే
నెంతయుఁ జింతనొంది యది ♦ నేపెసఁగంగ మహాగ్రహంబునన్. 230

వ॥ ధైర్యధాచేయుండు గావున వికృమంబు నెకొక్కలుపుచు, సకలభూతంబుల
నిమ్మహామహునితోడంగూడ దిగమింగెద; నిఖిలలోకంబు లణంచెద; నట్లు
కాని నాకోపం బుపశాంతంబు గా దని తలపోసి రథాంగహస్తుఁడై వీరబాహుం
గదిసిన. 231

—* వీరబాహుఁడు సింహావక్త్ర లక్ష్మణాదులఁ బరాజయము సేయుట *—

కీ॥ వీరబాహుఁడపుడు ♦ వేగంబ యెదిరించె, బాహు శౌర్యమెసఁగ ♦ బ్రీధసమునకు
నంత నతని జూచి ♦ యాత్మలో నత్యాత్త,దర్పమడరఁ బలికె ♦ దానవుండు. 232

క॥ ఏరా యెవ్వఁడ వీవు కు,మారుఁడవో లక్ష్మవీర♦మండలిలోనన్
వీరుఁడవో గాఁగను నవ,వీరులలో వాఁడవో భు♦విఁ దూతవొకో. 233

వ॥ సత్యంబుగా నా కెఱింగింపు మనవుండు వీరబాహుం డిట్లనియె. 234

మ॥ విను మో దానవ! దేవదేవుఁడు మహా♦వీరుండు నా కార్తికే
యునకున్ దాసుఁడ దూతభావమున ము♦న్నుద్యల్లతిఁ వచ్చి వై
శ్యనికాయంబుఁ గలంచు టీ వెఱుఁగవే ♦ తా వీరబాహుండు సం
జ్ఞను నే నెవ్వఁడనైన నేనిపుడు పృ♦చ్ఛ్ఞ చేయ నీ కేటికిఁ? 235

వ॥ అని పలికిన వీరబాహునకు సింహవక్త్రుం డిట్లనియె. 236

మ॥ కరమున్ దుర్బలులైన దానవుల సం♦గ్రామక్షితిఁ గూల్చుట
పరశౌర్యం బగు నొక్కొ నీకు నరయన్ ♦ మత్పుత్రులన్ బాలుర
ధరఁ దెగ్గించుట దొడ్డపౌరుషమొకో ♦ చర్చింపఁగా నేల సం
గరమందున్ నిలు ని న్నధించి ముదము ♦ న్గావింతుఁ గంకాళికిఁ. 237

వ॥ విను మింతమాత్రంబుకాదు; నిన్నుఁ బరిమార్చునెడ, నెడనాచ్చి భవన్నాథుం
డగు గుహుండు భూతసేనాసమేతుండై దేవగణంబులఁ గూడుకొని వీరవరుల
తోడ నరుదెంచె నేనియు సంగరాంగణంబునం బరిమార్చెద నని సాహంకారుండై
పలుకు నతనివచనంబులు శ్రోత్రిపుటంబులకు నతికటువు లగుట నించుకించుక
విని మనంబునం గనలుచు నేత్రంబుల నగ్నిం బగు కోపరసంబుఁ గ్రక్కుచు
నుక్కునంగ వీరబాహుండు నిశితంబు లగు దశదిశీఖంబులు గైకొని సింహముఖుని

కతినం బగు నురంబునఁ జొనిపిన నదియు భగ్నంబులై పడియె; నంత, 238

క॥ దండముఁ గొని దానవుఁ డుద్దండత నవ్వీరుమీఁద ♦ దద్దయు వెవ్వ
గాండంబుల నార్చిఁట నది, ఖండించె సురేంద్రుఁ డలుక ♦ గడలుకొనంగన్.

వ॥ మఱియు శరసహస్రంబు లసురశిరంబులఁ జొనిపిన నదియుం బొడిసైన నేలం బడియె నంత, 240

క॥ దనుజపతి మఱియు శూలము, గొని భీకరపటిమనైవఁ ♦ గొబ్బున నదియున్
దునుముటకు వీరవర్యుఁడు, కనదస్త్రసహస్రములను ♦ గడువడి గురిసెన్.241

క॥ శూలం బది తత్క్షణకృ,జ్జాలము ఖండించి యెనుటఁ ♦ జయ్యన రా, నా
భీలత వీరుఁడు మఱి శర,వాహినిసహస్రంబు గురిసెఁ ♦ బటిమ నెసంగన్. 242

వ॥ అదియును శరసహస్రంబులఁ బ్రతిహతంబు గావించి శూలంబు సత్వరంబుగా నవ్వీరుం గడిసిన నతండు ససంభ్రముం డగుచుఁ గరవాలంబుఁ గొని తచ్ఛూలంబుఁ దునియలుగాఁ జేసె నప్పుడు వేల్పులు నవ్వీరభాసురపరాక్రమంబు నగ్గింపుచు సంతసించిరి. 243

మ॥ మఱియున్ రోషభీషణుం డగుచు సుంభనిశుంభవైరి నవ్వీరుఁ డ
త్యుగ్రి సంధించె మహోగ్రపాశుపతమున్ ♦ దైత్యేంద్రుఁ డాతండు నే
త్రోత్థ తదాణముఁ బూని యేసె నపు డాఁతఁ డవ్వీరున్ రెండు డ
గ్గఱి యన్యోన్యశరంబు లేసి మగుడన్ ♦ గార్యంబులున్ వీడుచున్. 244

వ॥ వీరభాసురుం డప్పైత్యుపరాక్రమంబునకు మనంబున నాశ్చర్యంబు నొందుచు గుహుండుఁ దక్క నా కీతని జయింప నశక్యుం డితని సేనల నేన సంహరించెద నని కోపోజ్జ్వలితుండై మహాసాహసంబున, 245

క॥ కదనంబునఁ దనూనతుని, బదునాలుఁగు విశిఖములను ♦ బడవైవ భుజా
మదమున నది గని దైత్యుఁడు, గదఁగొని వీరుని నేసెఁ ♦ గడుకోపమునన్.246

వ॥ ఇట్లు పరపిన నదియు వీరవరుని శరీరంబునం బడి సహస్రధా భగ్నంబు నొందె; నంత నవ్వీరుండు శరసహస్రంబున నతనిరథంబుఁ దనిమి యార్చి వేర్చిన, 247

క॥ భూతంబులెల్ల శైల, వ్రాతంబులు వృక్షతతులు ♦ బ్రస్తరములుఁ బ్ర
ఖ్యాతబలంబులు దనరఁగ, దైతేయవరేణ్యుమీఁద ♦ దద్దయుఁ గురిసెన్. 248

వ॥ అంత సింహాముఖుండు కోపోద్దీపితుండై హేమోత్కరథం బధిరోహించి ధనుస్సహస్రంబునుం గొని భయదంబుగ మూర్ఛనినదంబుఁ జేయుచు, బహుకోట్లశిలీముఖంబులు కోలాహలంబు లొనర్చుచు భూతవ్రాతంబులపై నమర్షంబున వర్షించి మించె. 249

గీ॥ తచ్ఛరావాతి మడిసి భూ♦తవ్రజంబు, శైలవిపినసరిద్వీప♦సాగరముల
భానుమండలిదిఙ్ముఖీ♦భాగములను, బడిసెఁ నీరంధ్రముగ మహా♦పరిధియమట్లు.

వ॥ మఱియు జ్యోతిశ్చక్రంబును, పాతాళంబును, లోకాలోకంబును, బ్రహ్మాండంబులు నిండె; నయ్యవసరంబున జగత్త్రయంబునందు నతని బాణంబులు బడని ప్రదేశంబు లేదయ్యె నెడు. 251

గీ॥ వీరబాహుండు నతులిత♦విక్రమమున, నిశితపటుసాయకంబు♦లనేకగతులఁ
గూడి దురమున నత్యుగ్ర♦కోప మడరఁ, దద్భటావళినెల్లను♦ధరణిఁగూల్చె. 252

క॥ ఎందెందు దైత్యసాయక, బృందం బరుదెంచు నధిక ♦ వేగంబున, నం
దందు నపుడు వీరుఁడు శర,సందోహముఁ బరపెనదియు ♦ సారెకుదునిమ్మెఁ. 253

వ॥ ఇట్లు మహాసాహసంబు నూపు నవ్వీరబాహుధనుర్విద్యాకౌశలముఁ గని వియ
చ్చరు లచ్చెరు వందిరి. 254

గీ॥ అంత సింహవక్త్రుఁ♦డధికరోషంబునఁ, బలికె వీరవరుని ♦ బరుషఫణితి
శ్రుతికటూక్తు లొప్ప ♦ నతఁడును భర్జించె, దనుజవిభుని సరకుఁ♦గొనక మదిని.

వ॥ అంత దనుజవల్లభుండు సింహనాదంబు లొనర్చుచు దశసహస్రశిశిఖంబులు మహా
ఘోరంబుగా వీరబాహుపైఁ గురిసిన నతండును దశలక్షశరంబుల నవియన్నియుం
దునుమాడి కోలాహలంబు లడర మఱియు, బాణసహస్రంబుల సంధించి గ్రీష్మ
కాలఘనాఘనంబు చందంబున నస్తరాత్ముపై వర్షించె; నాసమయంబున, 256

క॥ అది గని దనుజుఁడు రోషమునఁ, గదురఁగ దశలక్ష విశిఖ♦కాండంబులచే
విదళించె నవియు మఱియును, బ్రదరంబు లనేకకోట్లు ♦ పఱపె వీరుపై. 257

వ॥ అంత వీరవరుండు తద్విముక్తంబులగు సహస్రకోటిసంఖ్యాకంబులైన శిలీము
ఖంబు లాక్షణంబ తునిమివైచె; నంత సంచలితహృదయుండై దైత్యుండు ద్వి
సహస్రశరముల వీరబాహుని దృఢతరం బగు చాపంబుఁ దునిమినఁ గోపంబున, 258

క॥ వీరుండొండొక చాపము, ధీరతఁ గొనునంతలోనఁ ♦ దీక్ష్ణాంబకముల్
వారక ననేకకోటులు, ఘోరంబుగఁ బఱపె దనుజ♦కుంజరుఁ డలుకన్. 259

వ॥ తద్బాణభూతంబుల రక్షసిక్తాంగుఁడయ్యును బీరంబుసెడక వీరబాహుండు
శరాసనంబునం గొనయం బెక్కించి దుర్వారంబుగా శతసహస్రసంఖ్యాక
నారాచంబులు నిశాచరుపైఁగురిసిన, 260

క॥ అసురేంద్రుఁడు కోలాహల, మెసఁగఁగ దదస్త్రములు సోమ♦నోక్షణుఁ డగుచున్
వెసఁ దునిమి లక్షశరముల,చెసఁ లస్యవఁగ మఱియుఁబఱపెఁ♦దీవ్రశరంబుల్. 261

వ॥ అంత మహాబలుండగు వీరబాహుండవియన్నియు ఖండించి శస్త్రసహస్రంబుల
నత్యున్నతంబును, నతిసుందరంబు నగు నతనియరదంబు భగ్నంబుజేసిన, 262

ఆ॥ అంతనవ్వీరుఁ♦డాకకేరుపై నిలిచి సిం♦హాస్యుండు భూభాగ మ
త్యంతంబుగ జలియింప వేగముగ ను♦ద్యత్ప్రౌఢిమం దోలె దు

ర్దాంతస్తేముఁడు వీరబాహుఁ డురుశ♦స్త్రశ్రేణి ఖండించె నా
శాంతంబుల్ వణఁకన్ శరాననసహ♦స్రంబుల్ దదీయం బొగిన్. 263

వ॥ అప్పుడు సకలభూతంబులు కుతూహలసమేతంబులై కోలాహలంబు లొనర్చె.

—* సింహవక్త్రుఁడు వీరబాహ్వాదుల యుద్ధయాత్రకు బయలుదేరుట *—

మ॥ అది వీక్షించి దురాత్ముఁ డద్దనుజుఁ డు♦ద్యత్కోపుఁడై భూతలం
బదరన్ భూకుటి బెట్టి ఘోరమగు మా♦యాపాశముంబూని య
య్యుదయాదిత్యదిపుకోటినెల్లఁ బతనం♦బొందింప మంత్రించి యే
పొదవన్ దక్షిణమందవైచె సమర♦త్పోద్యన్మహాశౌర్యుఁడై. 265

వ॥ అదియు నత్యంతఘోరంబును నతిగాఢతమోవృతంబును, ననవదధికారవం
బును, నతులవేగంబును నఖిలరిపుభయంకరంబును నగుచు చనుదెంచి, దేవ
దూతలు విలోకించునంతలోన నవ్వీరబాహుపముఖులగు సకలసేనాపతుల బం
ధించి పూర్వాచలంబునఁ బడఁదోచె. 266

గీ॥ అంత సింహాస్యుఁ డత్యంత♦హర్షమొదవ, నతులకోలాహలధ్వను♦ లమరఁజేసి
భండనక్షోణివెడలియ♦ర్భకుఁడు గుహుఁడ, తండ్రిచటనుండుననుచుదూ♦తలనునడిగె. 268

వ॥ అప్పుడు సింహవక్త్రునకు దూత లిట్లనిరి. 268

మ॥ అనఘపౌఢిమ హేమకూటనగరం♦బంచన్ మడాస్యుండు పా
వనచర్యుండు మహాబలుం డెపుడు దా♦వర్తించు సాహస్రవా
హినులున్ భూతగణంబుఁ గొల్వ ననుఁగన్ ♦ హీనాత్ముఁ డాదైత్యుఁడు
న్వని వానిం బరిమార్చి వత్తు ననుచున్ ♦ వే పోయె నవ్వీటికిన్. 269

వ॥ అయ్యవసరంబున నిఖలదనుజబలంబు లతనివెంబడిం జనియె; నదియుం గని పవ
నుండు శరవణోద్భవున కిట్లనియె. 270

గీ॥ వీరబాహుముఖులు ♦ వీరులందఱు నేఁడు, భండనమున బాహు♦పటిమ దొలఁగి
పాఱ్చినగంబునందుఁ ♦ బడిరి మాయాపాశ, బద్ధులగుచు నింక♦బలుకు లేమి? 272

క॥ దానవవిభుఁ డిదె నీపై, సేనాన్వితుఁడగుచు వచ్చె ♦ శీఘ్రిమ యనుఁడున్
నేనాని పవనువచనము, వీనులవిని చటులరోష♦విస్ఫురణమెయిన్. 272

వ॥ అపుడు సింహాసనంబు డిగ్గి దానవుం డెందున్నవాఁ డని యుద్ధనన్నద్ధుం డగుచుఁ
బద్మరాగవానీతంబులైన మణిపాదుకలు మెట్టి కతిపయాంతరంబులుఁ గడచి నిజమందిర
ద్వారపురోభాగంబున సమీరపేరితం బగు మహోన్నతస్యందనం బధిరో
హించి, 273

సీ॥ విధిశైలభారులు ♦ విరులసేసలుజల్ల, సురరాజు ధవళచా♦మరము వీవ
చంద్రార్కులిరువంక ♦ ఛత్రములు ధరియింప, ననలుండు కరదీపి♦కను వహింప

దండి ఖడ్గముఁ బట్టి ♦ దండను చెలువొంద, నసురవల్లభుఁడు కాఁహళము నూద
వరుణుండు కాళాఁజి ♦ వల నొప్పఁబూనంగ, ధనపుండు వీటికాఁధరుఁడు గాగ
శూలమిశానుఁడుధరించి♦మోలినడున, నమరులొగినఁలోపచాఁరములొనర్ప
భాసురంబుగ దివ్యవైఁభవముదోఁప, వెడలె సేనాని శాత్రవవిజయయాత్రి.

మ॥ చెలఁగె నాద్యరవంబులెల్లెడల భాఁసిల్లె ధ్వజౌఘంబులున్
వెలసెఁ మానిగణంబు సంస్తవములుఁ ♦ విద్యాధరుల్వాడి ర
త్యలఘుపైఁఖిమ వందిపంక్తి నిజశౌఁర్యాదార్యగాంభీర్య కౌ
శలము లీనుల వింతుగాఁ బొగడె ను♦త్సాహంబు రెట్టింపఁగన్. 275

గీ॥ నారదాదులు వేడ్కఁ గాఁనము లొనర్ప, నలర ధ్వజముల బట్టరి ♦ యక్షవరులు
భూతజాలంబు లాయుధఁములును గేలఁ, ద్రిప్పు చెల్లెడవచ్చి రుద్వృత్తిమెఱయ.

మ॥ అదె వచ్చెఁ ద్రిపురాణ్మదద్విషభటోఁద్యద్గర్వసర్వంకషో
న్మదకంఠీరవ మద్రిరాడ్దృఢతృశుఁభచ్ఛత్రముల్ఫలం
బది యేతెంచె నటంచు నింగిని సుపఁర్వానీకముఁ జూచి స
మ్మదము నీర్ష్యరఁగఁ బుష్పవృష్టిఁ గురిసెఁ ♦ బల్మారు నద్దేవుపైఁ. 277

వ॥ ఇవ్విధంబున నఖలజగద్భీయమానుండు నఖలేశ్వరుండు, నశేషభువన సృష్టిస్థితి సంహారకారకుండు, ననంతకళ్యాణగుణాభిరాముండు, ననవధికసంపత్కరుండు, నమరబృందసంరక్షకుండు, నసురకుల శిక్షకుండు, నణిమాద్యైశ్వర్యోపేతుండు, నఖలస్వతంత్రుండు, ననుపమశస్త్రాస్త్రాయుధపరిశస్తుండు, నదిగోదండ సమానుండు, నంబికాసూనుండు, సుకుమారుఁడు నగు నక్కుమారుండు మహా బలులగు నీరులతోడ నతిభైభవసురంధరుండై పటుతూర్యవాద్యరవంబుల నధఃకరించి మనోహరంబులగుచు, జగత్త్రయంబు నిండిన సకలజనకలకలధ్వనుల వినుచు సంగ్రామరంగంబు సేరె నపుడు, 278

క॥ వారిచతురాస్యపుయోగమ, సురలఁ దూరమున నుంచి ♦ సుబ్రహ్మణ్యుం
డురుశౌర్యనిధులు వీరులు, పరిసరమున గొలువనొక్క ♦ పజ్జ వసించెఁ. 279

—* ఎదిరించిన కుమారసేనల చించివధ్వంసఁము చెయ్యుట *—

వ॥ అయ్యవసరంబున భూతంబులు బలపరాక్రమోపేతంబులై మహీసురహోత్రీధరోపలంబుల గురియుచు నసురసైనికులతోడ మరం బొనర్చిరి. 280

గీ॥ దనుజ లవ్వేళ భూతసంతతులచేత, భంగమొందిరి సంగరరంగమందు
నదియుఁగనఁగొనిసింహాస్యుఁడాగ్రహమున, ఘోరవిగ్రహుఁడగుచునుభూరిమహిమ.

క॥ అనికిఁ బరతెంచువానిం, గనుఁగొని భూతంబులెల్లఁ ♦ గడుకోపమునఁ
ఘనశైలభూజశిలలుఁ, గొని దానవుమీఁదఁ బఱపెఁ ♦ గూడి యొకమ్మిగిఁ.

మ॥ అసదృక్ప్రౌఢిమభూతసంఘముల సిం♦హాస్యుండు రోషంబునఁ
ద్వినహాసోజ్జ్వలబాహుదండముల నెం♦తే పట్టి యొక్కుమ్మడిఁ
వెస నించెఁ వదనంబులుం దెరచి యా♦భీలంబుగాఁ గుక్షిలో
దెసలుఁ ఘూర్ణిల హుంకియూర్ధటులు ను♦ద్వేలంబు గావింపుచున్. 283

వ॥ అయ్యవసరంబున భూతంబులు బలపరాక్రమోపేతంబులై తదీయనాసాపుటంబులనుండియుఁ, గర్ణరంధ్రంబులనుండియు గొన్ని వెడలి దిగంతంబులకుం బరచెఁ; గొన్ని వెలువడ నలవిగాక యుదరంబుననయుంచెఁ; గొన్ని మహాసాహసంబున నిజాయుధంబుల నతనియుదరంబు గోదింపఁ బూనియుండెఁ; నిట్లు దురితాత్ముండగు దానవుండు సహస్రవాహినీసంఖ్యాకంబు లగు భూతంబులం గబళించి, మఱియు వీరులను సేనాపతులను గ్రమంబునఁ గ్రసించె; నంత గుహుం డొక్కరుండ నిలిచి తన్నును స్తంభాశ్చర్యంబుగా నిక్షింపుచుండెఁ; నట్లయె; 284

క॥ ఆవృత్తాంతముఁ దెలుపుచు, వేవే చని దూత లపుడు ♦ విబుధారివనీ
దావానలనిభశౌర్యవి, భావసుఁ డగు శూరతోడఁ ♦ బలికిరి వరుసన్. 285

క॥ నీ యనుజన్ముఁడు వీరని, కాయంబును వీరభాసఁ ♦ గని బలమహిమన్
మాయాపాశనిబద్ధులఁ, జేయుచు భూతముల మ్రింగె ♦ నతరిపువీరా! 286

వ॥ అనిన విని శూరపద్మాం డత్యంతసంతోషభరితాంతరంగుం డగుచు, నద్భూతలకు దివ్యభూషణాంబరములు బహుమతి నొసఁగి సంగ్రామదురంధరుండగు నేకదానవులం బనిచి తానును సింహాసనంబు డిగ్గి, సకలశత్రుభయంకరుం డగు నిజానుజుం గనుంగొను నుత్సాహంబున సముత్తుంగం బగు గోపురశృంగం బెక్కి రణాంగణంబున నొంటి నిలిచియున్న గుహుని జూచుచు, భీమహూహుండును మహాకాయుండును నగు సింహవక్త్రునిం జూచి యెడతెగని ప్రమోదంబున వారలసోరు జూచువాఁడై యందు వసించె ననిసూతుండు శౌనకాది మహామునులకుం దెలిపె. 287

కా॥ క్రీడాశంబరచారుహస్తపరిమ♦ర్దిర్వాణమాళిపరి
భ్రాడంఘ్రిద్వయ యోగిపుంగవమన♦ఃపద్మస్ఫురద్భృంగరా
ట్క్రీడాహారవినోదమోదిత జగ♦త్కర్తృప్రభావోదయా
చూడాకల్పితచంద్రభూషణ జటా♦జూటస్ఫురద్యోధునీ. 288

క॥ లింగత్క్ష్మాపాలక తన, యాంగణసురభూజ శైల♦జాలింగన హా
రాంగదవలయాకారభు, జంగ! యనంగావలేప♦సంతమసరవీ! 289

మయూరవృత్తము॥ కంజభవసేవ్యపద◆కంజయుగలీలా
రంజితనిపుజ్జననిరంజనవిలాసా
మంజులదరస్మితస◆మంజసముఖాబ్జా
కుంజరమదాపహర◆కుంజరముఖాంకా. 290

గద్య:

ఇది శ్రీమదిందుధరసుందరపాదారవిందార్పితహృచ్ఛుతపతి సకలసుకవి
జనానుగ్రహపాత్ర సుగుణస్తోత్రపవిత్రచరిత్ర కాశ్యపసగోత్ర కోడూరి
యెల్లనార్యపౌత్ర శంకరామాత్యలక్ష్మ్యంబికాతనయ
వినయవిధేయ బాలసరస్వతీనామాంక వేంకటాచల
కవిప్రణీతంబైన శ్రీస్కాందమహాపురాణాంతర్గత
శంకరసంహితయందలి శివరహస్య
ఖండంబున యుద్ధకాండంబునందు
తృతీయాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ

శ్రీవాయు గురుభ్యోనమః.

శ్రీ స్కాంద మహా పురాణాంతర్గత

శివరహస్యఖండము.

యుద్ధ కాండము.

చతుర్థాశ్వాసము.



భైరకూరినిలయ
స్కాంబలరిపుతనయసేవ్య♦చరణాబ్జ ధ్యా
నీబంధురపరిరంభ
శ్రీజహ్నుకుతుకాంతరంగ ♦ శ్రీశివలింగా. 1

వ॥ అవధరింపుము సూతుండు శౌనకాదిమహామునుల కిట్లనియె. 2

గీ॥ రాక్షసేంద్రుండు గోపురాగ్రమున నిట్లు, లుండ సేనాని శీఘ్రుంబ ♦ యుద్ధమునకు
పెడలె సింహాస్యు నెదిరించి♦విక్రమమున,సింహరథముబిగాఁదఁబర తంచు♦సింహాసట్లు. 3

వ॥ అయ్యనసరంబున దనుజసైన్యంబు పెడరొబ్బలిడుచు గుహుని బొట్టకొనియె. 4

మ॥ అసదృక్కౌశ్యుఁడు కార్తికేయుఁడపు డుద్యల్లీల నద్దైత్యవీ
రసమూహంబులు పారజూచి మశకీ♦పాయంబుగా నించుచున్
వెస సుస్థిరగమ్మ్లు చెన్నొసఁగు మాహేంద్ర వింట సంధించి యే
పెసఁగ వేసె రవం బఖండ మొగిఁబే♦రొత్తె మహాంగిరుగ్. 5

వ॥ అప్పు డమ్మహారవంబు విని దానవేంద్రుని రథతురంగంబు లధోముఖంబులై
నేలఁగూలె నిట్లగుటం గనుంగొని సింహముఖుండు మనమునఁ దారకసంహారకుం
డితం డని నిశ్చయించి యమ్మహాబలుండు గుహుని సమీపంబునకుం జని యతనిం
గని యిట్లనియె. 6

క॥ భవదాగమనం బేటికిఁ, బవరంబునఁ దుర్మతు నిన్నుఁ ♦ బరితిరోధతతిఁ
ధ్రువ మిది ననుఁ జెనకఁగ నీ, కవ్వనే నీ వచ్చు, తోవ♦నరుగుము బాలా! 7

వ॥ అనిన నతనివచనంబులు విని దేవసేనావిభుండు మొగంబునం జిరునగవుఁ
దొలుక వాని కిట్లనియె. 8

క॥ దుష్టజనుల శిక్షించుట, శిష్టుల రక్షించుటయును ♦ భీమండలి మా
కిష్టం బెంతయు గానఁ బ్రీతి, హృత్పద్మస్థత నరుగఁదెంచి ♦ పో నిచ్చుటకిన్. 9

క॥ పాపాత్ములైన మీచే, నాపన్నతఁ గాంచె మిగుల ♦ సమరగణా బో
హో పలుమాటలి కేటికి, నేపణఁగన్ మిమ్ము వచ్చి ♦ తిచ్చుటి కెలమిన్. 10

వ॥ అనిన సింహవక్త్రుఁడిట్లనియె. 11

క॥ వీరక్ష సర్వసుపర్వా, నీకము విడిపింప నిపుడు ♦ నీచే నగునే?
మాకు బలరహితమగుచో, నీకామితముఁ ఘటించు ♦ నిక్కం బరయన్. 12

వ॥ ఇంక బహూక్తు లేటికి; భవజ్జనకుండైనియు సమరంబున మమ్ము జయింప నస
మర్థుండు: నీవు బాలుండవు; సంగరకళాకౌశలంబుఁ జాలమించిన మద్భుజపరాక్ర
మంబు సహింపంజాల వట్లు గావున నాదు వచనంబు విని శీఘ్రం బెందేని పలా
యనంబుకొందు; మింతకుమున్ను భవదీయు లగు నీరజాహుతభృతుల ను
దయాచలంబున మాయాపాశబద్ధులం గావించుటయుఁ జిక్కిన భూతగణంబుల
నిచ్చుటయు నిఖిలసురలను గారాగృహంబున గారియంబెట్టుటయు నీవెఱుం
గవే? ఒక్కండ వివ్వు డవశిష్టుండవై యున్నవాఁడవు; తాదృశంబు లగు శౌర్య
ధైర్యంబులుంగల నన్నుసర్పకుండగు తారకుని విధంబున మనంబునఁదలంపకు 13

క॥ పొందఁకు దురమున హతుఁడై, పొందిరి యమసదన మిపుడు♦పోయిరి దెసలం
గొంద అసంఖ్యాతంబుగ, నిందుండియు నీ వెఱుంగ♦వే నాబలముఁ? 14

క॥ ఖండీకృతమగు నిర్జర, బృందముఁ గల్పైన విడుతు♦నే యీకమ్మిఁదఁ
స్కంద! భవచ్ఛౌర్యము నా, ముందర విడు మింక సమర♦మున ని న్నణఁతున్.
—* సింహవక్త్రుఁడు మిగిలిన సేనల బహుప్రకారముల వలికి యేయుట *—

వ॥ అని యివ్విధంబున గురాలాపంబు లాడు నప్పురాత్మునిం గని భగవంతుం డగు
భాళులేయుండు దంతిపోచాదిప్రకలు సాంద్రంబుగా వెలుంగ దరహా
సుందరవదనారవిందుండై యొక్క నిశిత విశిఖంబున నతని వక్షంబును గాడ
నేసిన రుధిరంబుతోడ నారంధ్రంబువలనఁ గొన్నిభూతంబులు వెడలి సత్వ
రంబుగా దిగంతంబులకుఁ బఱచె; నప్పుడు. 16

క॥ దనుఁడు రుధిరసంధ్రము, దనకిరుమున మాసి యుదర♦తలమున వెసఁ ద
క్కిన భూతంబుల సంస్తం,భన మొనరింపుచుఁ బ్రచండ♦పటురోషమునన్.

వ॥ అతిభీమం బగు దండముం గొని సుహ♦ర్వ్యరాతి శైలేంద్రజా
సుతుపై నేసిన నమ్మహాబలుఁడు వి♦స్ఫూర్జత్ప్రతాపంబునన్
జతురస్రంబులుఁ గూర్మము ల్పఱచెఁ ద♦చ్ఛస్త్రంబు లాదండము
స్థితి ఖండించి తదీయ పాలమున న♦త్యంతంబు నాకిన్ వెసన్. 18

ఆ॥ దాన బలమొకింత♦దక్కి దైత్యేందుఁడు, జరఠబలముఁ గప్ప♦శయము విడచి
వ్యగ్రహృదయుఁడయ్యె♦నఖలభూతంబులు, వేగ రంధ్ర మపుడు♦వెడలిచనియె.

వ॥ తదనంతరం బంతకుమున్ను సింహవక్త్రాది నిశిచరులచేత నిహతంబులైన భూత సైన్యంబులు గుమారకృపాకటాక్షంబున సంజాతచైతన్యంబులై లేచి మెల్లెడల వెల్లివిరిసె నంత. 20

ఆ॥ వీరబాహుముఖ్య ♦ వీరుల నందఱి, తోడితేర కరుణ♦తోడ నపుడు
పాశమోచన మగు ♦ బాణంబు బఱపెను, పార్వతీసుతుండు ♦ పటిమమెఱయ. 21

వ॥ అదియుం జని యుదయాచలంబున మోహితాత్ములగు మోధుల సమూహన్న బోధులం జేసి మాయాపాశంబు నాశంబు నొందించి యాక్షణంబ వారలెల్ల పుష్పకంబులో లె వహించుకొని సుఖంబునఁ దోడితెచ్చి గుహుం గానుపించి తదీయానుమతిఁ నుగుడ నబ్బాణంబు దూణంబుఁ బ్రవేశించె; నంత. 22

తే॥ వీరబాహుండుమొదలైన ♦ వీరవరులు, పార్వతీనందనునిపాద♦పద్మములకు
భక్తిఁబ్రణమిల్లిసంస్తుతుల్ ♦పరఁగఁజేసి, రాస్తలనుమమ్ము రక్షించి♦తనుమనిరుల.

క॥ దనుజుఁడు పాపాత్ముఁడు మి, మ్మును మాయాపాశబంధ♦మున గాసిలఁ జేసె నకట; యని గుహుఁడొంతయు, ననుపమకృప వీరవరుల ♦ నాదృతిఁ జేసెన్. 25

వ॥ వెండియు స్కందునకు వార లిట్లనిరి. 25

క॥ ఏ మొక పరిహాస మెఱుఁగము, స్వామీ! మీకిగుణచేత ♦ సర్వాపదలుఁ
బేమాయఁగొలఁగె సకల, శ్రీమాధ్యుదియంబు మాకు ♦ సిద్ధించెఁ గదుఁ. 26

వ॥ అని స్కందుం డానందభరితుండై హుంకారనాదంబుఁ జేసిన భయదం బగు నమ్మహాధ్వని విని సకలదానవులు మూర్ఛిల్లి తోడనం దెలిసి కడిమిమెఱయఁ బెడబొబ్బలిడుచు గొబ్బున సేనానిపై నుగ్గిశరంబులు గురియుచుం జుట్టముట్టిరి. 27

క॥ శరవణసంభవుఁ డొంతయు, స్మరితామర్షమున దైత్య♦పుంజముమీఁదఁ
శరవర్షంబులు నించెను, నిరుపమబాహుపరితాప♦నిపుణత మెరయఁ. 28

వ॥ అప్పు డయ్యమోఘశిలీముఖంబు లతితీవ్రదండఖడ్గ శక్తిపరశుశూలాద్యాయుధసముత్పాదకంబులు, నాగమహర్షసంస్థాపకంబులు, నసురసంహారకంబులు, ననిలమనోవేగంబులు, నభిశోషకంబులు, నంబుధరవిదారకంబులు, నర్కరథవిభేదకంబులు, నపాస్తబడబానలంబులు, నజాండమేరుస్ఫోటనకరంబులు, నతిభయదారావంబులు నగుచు దానవుల శిరంబులుఁ గరంబులు నేత్రంబులు గాత్రంబులుఁ జెక్కుఁలుఁ బిక్కలుఁ జెక్కాడి, మదావళంబుల మదమణఁగించి, రథంబులు శిథిలంబులు జేసి, తురంగంబుల భంగంబులొనర్చి, బ్రహ్మాండాంతరాళంబుల నిఱుపుచు, పార్థివంబగు కమలజాండంబు భేదించి రక్తక్షోదపంకిలం బగు నాశరవణోదకంబులు సొచ్చుచు నిశరాజాండంబులం బ్రవేశించి, దేవర్షులుదక్క నందలి రక్కసులనందఱ నొక్కనిముసంబున నుక్కణంచె. 29

మ॥ ఇల నాశ్చర్యము కార్తికేయుమహిమం ♦ బెన్నంగ సంగ్రామభూ
స్థలి నాతం డొకబాణముం దొడుగ ద ♦ చ్చక్రంబు బహుళ వేలు ల
క్షలు గో ట్లగ్గుద పద్మ శంఖము లసం♦ఖ్యాతంబులై మార్గమం
దలరన్ బద్మభవాండము ల్నెరసి దైత్య♦శ్రేణిఁ గూల్చెం గనున్. 30

ఫ॥ అప్పుడు హరిబ్రహ్మాదినికలదేవతలు గంపితశరీరులు, నుస్మీలితనయనులు నగుచుఁ గృతాంజలులై దేవా! దురాత్ములగు దానవులం బరిమార్పుము; కృపాకటాక్షం బున భవద్భక్తుల మగు మమ్ము సంరంక్షింపు మని పరమమంగళుండు, నచింత్య మహిమాధారుండు, నసలచ్ఛైభవుండు నగు కార్తికేయుని సంస్తుతించిరి. 31

మ॥ క్షణమాత్రింబున నిట్లు దైత్యులు గుహా♦స్త్రవ్రాతభిన్నాంగులై
రణభూమిం బడినం గబంధములు ఘో♦రప్రాస్థి నర్తించెఁ, దో
షణముంగాంచెను మానసాధమున ధ్వాం♦క్షశ్యేనకంకాళి, భీ
షణతర్ మోసెఁ బిశాచికాకిలకల♦స్వానంబు లెంతేనియున్. 32

క॥ శరవిద్ధుండై పూర్వము, హరితాపముఁ బొంది మోహ♦పరవశుఁ డగు న
ద్దురితాత్ముఁడు సింహాస్యుఁడు, హరగ స్గతమోహుఁడగుచుఁ♦ బ్రార్థిమఁ బెఱియన్. 33

ఏ॥ సమరమండలిఁ దెగ్గిన ♦ స్వభటకోటి, భూరిదో♦ర్వాళిఁ గూడిన ♦ భూతతతిని
వికృమాశ్యతఁ బెలువొంద♦నీవరులు, గాంచిమదిలోనరోమంబు♦గడలుకొనఁగ.

మ॥ దనుజేంద్రుండు సహస్రికాత్మకము లు♦ద్యత్ప్రేషిమం బూని చ
య్యన నేసెన్ దశలక్ష బాణములు దో♦వాధ్యక్షుపై నాతఁడున్
ఘనరోషాప్తి సహస్రిసాయకములన్ ♦ ఖండించి తచ్చక్రము
ల్గొనిపెన్ దైత్యునిమేను గూడ మఱియు ♦ న్నూహ్యస్ఫుర్ద్వాతముల్. 35

వ॥ మఱియును, 36

క॥ పిశితాశియుఁ గోపంబున, దశలక్షలు బాణుపై శస్త్ర♦తతులుం గుహుఁడున్
భృశరోషతీవ్రతాప, ద్విశిఖంబులు దునిమివైచె ♦ వెసఁ దచ్చరముల్. 37

వ॥ అంత సింహాస్యుండు కోపావేశంబున సహస్రిసాయకంబులు గుహసారథియు రంబున నాటించిన నతండు పుష్పితపలాశంబుఁబోలె రుధిరధారాసిక్తాంగుం డయ్యె. 38

క॥ అది గని షణ్ముఖుఁ డలుకన్, బ్రిదరశతిం బుగ్రిముగను ♦ బఱపె రణార్ద్వ
విదళితముఁ జేసె దైత్యుని, రథమున్ శౌర్యప్రభాభ♦రంధరుఁ డగుచున్. 39

వ॥ అంత సంచలితహృదయుఁడై సిలింపనైరి కరకుటుంపగములు సుబ్రహ్మకాలపయో ధరంబుఁబోలెఁ దారకారిపై నర్పించిన, 40

క॥ గుహుఁ డవ్వానిని నడుమన, బహుశరములఁ ద్రుంచి మఱియుఁ ♦ బ్రబరసవాస్రం
బహితునిపైఁ బఱపి ధను,స్సహస్రిమును నునిమె నొక్క♦సారెనిహతిన్. 41

ఆ॥ దశితచాపుఁ డగుచు ♦ దానవనాథుండు, శూల ముగ్రతరముఁ ♦ గేలఁ బూని
కోపమడర రచిత♦కోలాహలుండయి, విడిచె దివిజసైన్య♦విభునిమీఁదఁ. 42

వ॥ అరుదెంచుదానిఁ జూచి. 43

క॥ ఫాలాక్షతనూజుఁడు పసు, నాలుగుబాణములు బఱపి ♦ నడుమన దునిమెన్
శూలముఁ బటుతరకోపా, భీలుండై సకలదిశలు ♦ భీతి జనింపన్. 44

వ॥ మఱియు దేవసేనావిభుండు నసురవిభునిపై శరసమాసక్తిఁబులు గురిసిన నద్దనుజాధముండు దండంబున వారించి కృతకోలాహలుం డగుచు హాలాహలకంఠతనయునిపైఁ జనుదెంచె. 45

—* కుమారుఁడు సింహవక్త్రుని శిరములఁ ద్రుంచుట *—

క॥ చనుదెంచుదనుజుఁ గనుఁగొని, సునిశితశరముల నేసిట, దునిమెన్ దశ్మకరముఁ జటుల ♦ దోర్బల మెసఁగన్. 46

వ॥ మఱుడ యుత్సన్నం బగు కరంబున దండంబుఁ గొని దానవుఁడు కోపంబున దేవవల్లభునిపైఁ బఱపిన సురేశ్వరుఁడు దాని సహస్రశరంబుల ఛేదించె; నంత,

క॥ ప్రేరితమయ్యుఁ మటియును, ఘోరం బగు పాశ మసుర♦కుంజరుచేతఁ
వారక నదియుం దునిమెఁ గు, మారుఁడు పటిమ నసహస్ర♦మార్గణములచేఁ. 48

క॥ దెసలఁ నిండెను ఘోషము, లసదృశముగఁ జేసికొనుచు ♦ నసురవిభుండున్
ద్విసహస్రకరంబులతో, వెసవచ్చె విజసైన్య♦విభుఁ బట్టఁ గొనఁగ. 49

వ॥ ఇట్లు కరంబుల సాచికొని చనుదెంచు నద్దనుజుం గని గుహుఁడుఁ గోపంబు గదురఁ జిచ్చురపింగులమోని రెండువేల శరంబులుం దొడిగి సింహవక్త్రుని ద్విసహస్రకరంబులం దునిమి పుడమిం బడవైచిన నవియు మహీరుహాంబులు వోలె మగుడ నతనికి సముద్భూతంబు లయ్యె. 50

క॥ భిన్నము లగు కరముల ను, త్పన్నకరంబులను గొనుచు ♦ దనుజుం డంతన్
మిన్నదర నార్చి పటుగ, ర్వోన్నతి గుహుపై నెదిర్చె ♦ నురురోషమునన్. 51

వ॥ ఇ ట్లుదిర్చినం గని, 52

మ॥ అసదృక్ఛౌర్యుఁడు బాహులేయుఁ డపు డుద్యద్బాణసాహస్రము
న్వేస సంధించి తదీయశీర్షముల నుర్వీ గూల ఖండించి, పో
ల్లసనుం తానాహవురంధరుం డగుచు లీలం ద్రుంచె ఘోరంబుగా
ద్విసహస్రప్రదరంబులుం బఱపి యెం♦తే తన్భుజాస్ఫండలిన్. 53

వ॥ అప్పుడు మూర్ధంబులు భుజావిజంబులు తోడన పునరుద్భూతంబులై పూర్వం బట్లు పూర్వగీర్వాణనకుఁ జెలువొందినం గనుంగొని సర్వసుపర్వు లత్యంతాశ్చర్యనిమగ్నులై భయవ్యాకులమానసు లగుచు దవ్వులం బారి రయ్యవసరంబున సుబ్రహ్మణ్యుఁ డాత్మగతంబున,

క॥ వటభూరుహనికటంబునఁ, గుటిలాత్ములు దనుజవరులు ♦ ఘోరంబుగ ముఁ
ఘటియించిరి వీరాధ్వర, మటుగావున నతని శిప్ప ♦ డాహవమందున్. 55

వ॥ విదళితంబులైన పాణిశీర్షంబులు పునరుద్భూతంబు లయ్యె నని తలంచుచుండ, 56

క॥ అసురుఁడు బలెఁ గను గుహుతో, నసదృశ మగు భూరిబలము ♦ నైశ్వర్యం బిం
పెసఁగ జరామరణాది, వ్యసనవిదూరతయు మాకు ♦ నలవడె జగతిన్. 57

వ॥ అది గావున ఛిన్నంబులైన శిరఃపాణులు మగుడ జనియించె; నస్మద్బలంబు నీ
వెఱుంగ నోపుదువే? కారాగృహబద్ధు లగు సుపర్వుల నింక స్వప్నంబునైన
విడువనేర్తునే? బాలుండ వగుటఁజేసి నిన్ను మన్నించెద; నెందేనియు శీఘ్రుఁబ
యథేచ్ఛం జను మనవుఁడు నతనివచనంబులు విని కోపంబుగదుర దివిజసేనా
విభుం డిట్లనియె. 58

ఆ॥ ఓసురాత్మ! రజ్జు ♦ లొగి బల్కఁ టుచితంబె, నీవువు మాజి నింక ♦ నిమిషమాత్ర
మపేయత్నమునను♦నణఁగింతు నీకొవ్వు, నరయ నిది యథార్థ♦మసురవినుము.

వ॥ అని శంభుసూనుఁడు గంభీరముగాఁ బల్కిన విని దనుజసింహుండు కోపోజృంభి
తుండై సమరసంరంభం బెసఁగ సింహనాదంబు సేసి ద్విసహస్రకరంబులఁ
దావత్సంఖ్యంబు లగు పర్వతంబులఁ బెకలించుకొని సుపర్వసేనానిపయిం
బఱపిన, 60

క॥ శరజన్ముఁడు తద్గిరుల్, శరశతమునఁ దుమురు సేసి ♦ చయ్యన మఱియున్
స్ఫురదస్త్రప్రసహస్రంబులు, నురుతరగతిఁ బఱపె దైత్య ♦ నురమున్ గాడన్.

క॥ దితిసుతుఁడు రుధిరధారా, ప్లుతవక్షుండయ్యు నగము♦లును మఱియు మదో
ద్ధతిఁ బెకలించుటయుం గని, యతనిశిరములెల్లఁ దునిమె ♦ వారసుతుఁ డలుకన్.

వ॥ తచ్ఛిరంబులు పూర్వపరికారంబున మొలుపుసూపె; నంత నద్దానవేంద్రుండు
బలపరాక్రమాసాధ్యుం డగుచు నార్పులు నిగుడ మగుడి తద్గిరులు గిరిజాకుమా
రుపై వైచిన, 63

క॥ నగజాసుతుఁ డయ్యున్నత, నగములు ద్విసహస్రసంఖ్య ♦ నారాచములం
దెగటార్చి యొగి సహస్రా, శుగముల ఖండించి మించె ♦ సురరిపుభుజముల్. 64

ఆ॥ మగుడ నవియుఁ దొంటి♦పగిది జనించిన, నవియుఁ దునిమెఁ గినుక♦వారసుతుండు
మాటిమాటి కసురమస్తకబాహువుల్, పొడమె సారెసారెఁ ♦ గెడపె నవియు. 65

వ॥ ఇట్లష్టోత్తరసహస్రావారంబులు దునిమివైచిన నమ్మహాభుజాభుజశీర్షవిజంబులు
సకలదిశలును, భూనభోంతరాళంబులును, బాతాళంబును, ఒర్వతసముద్రంబు
లును నీరంధ్రంబుగా నిండె; నప్పు డఖిలనిలింపులు గుంపులై తత్పతనమహా
ధ్వని విని భయంబడిరి. 66

క॥ వివృతాస్యములై యెల్లెడ, నవిరళముగ వ్రాలినట్టి ♦ యాశిరములు సా
చ్చి వెనఁ గుహుని భయంబున, నవి నోరులుమూయ ఖగమృ♦గాదులుమడిసెన్.

—* కుమారస్వామి సింహవక్త్ర హతంబు సేయుట *—

వ॥ అంతఁ బార్వతీసుతుం డిది మాయాకృత్యం బని మనంబునఁ దలఁచి యొక శరంబును బాణిద్వయంబును దక్క తక్కిన వన్నియుం జక్కఁడినఁ దత్కర శరోత్పాతంబులు గ్రిమ్మఱి నుద్భూతంబు లగుటం గనుంగొని నాసాగ్రంబున దర్జనిం జేర్చి భర్త్సించు శాసించిన నతనిబాహుమస్తకంబులు మఱలమొలుపు సూపక నిలిచెఁ; నన్నాఁడు, 68

కీ॥అహవాగుహనాజ్ఞఁజగతినేఁమనఁగవచ్చు, ముడిచికొనిపోయెఁదాఁబేల్లఁమోములట్లు
తన్మహాభీతివలనహఁ స్తములుఁ దలలు, మగుడ వెడలక దానవఁమాలి కెలమి. 69

వ॥ ఆసమయంబునఁ బాణిద్వయోపేతుండు నేకవక్త్రుండు నగు నద్దనుజపురందరుం గనుంగొని స్కందుండు కించిత్ప్రహసితవదనారవిందుం డగుచు నిట్లనియె. 70

క॥ ఛిన్నంబులు మఱల సమ, త్పన్నంబులు నగు నటంచుఁ ♦ దద్దయు నతిద
ర్పోన్నతి నుంటివి భ్రాంతుఁడ!, కిన్నాఁటఁగ నస్మదాజ్ఞ ♦ గన్గొంటె భళా! 71

చ॥ అనుఁడు తదూక్తుల న్వినిమ♦హోదురితాత్ముఁడు దానవుండు ప
లెక్కను గడురోష మొప్ప నవ♦లేప మి దేటికి రోరి! నీమనం
బున నిలు మాజి ♦ నేకశిర♦ముం భుజయుగ్మముఁతోడనేనియుం
జెనకి భవన్మదం బణఁగఁ ♦ జేసెదఁ జూడుము నాపితాపముల్. 72

వ॥ అని మహారావముఖరితహరిన్ముఖుం డగుచు సింహముఖుండు షణ్ముఖునిపై నొక నగంబుఁ బెకలించివైచిన నతం డొకబెడిదంపుటంపగోలన నది విదారించె. 73

క॥ శరములన సమరనైపుణి, యరయఁగ నీకుం బ్రశస్త ♦ మన్యాయుధసం
గరముం గర మలవడ దని, నిరసింపుచు దానవుండు ♦ నిష్ఠురభంగిన్. 74

క॥ రోషాగ్నికీల లడరఁగ, నాషణ్ముఖమీఁద వైచె ♦ నత్యంతంబున్
భీషణ మగు దండముఁ గని, ఘోషం బడరంగ సమర♦కుంభిని యదరన్. 75

వ॥ అప్పు డప్పార్వతీసుతుం డనేకకోటిమార్తాండసదృశతేజోవిరాజితంబును, నతి భయదంబును నగు శక్త్యాయుధంబుఁ బఱపిన జగంబులు వణఁకంజేయుచు మహా రవంబడర వెడలి తదీయదండంబు ఖండంబు గావించి యురోమండలంబు భేదించి నిమిషమాత్రంబున నస్దురాత్మునిప్రాణంబులు గ్రసించి గంగాతోయంబులఁ గృతావగాహంబై మఱలి పూర్వవిధంబున స్కందుని కరారవిందంబునఁ బొలుపొందె. 76

క॥ రుధిరములు నోటఁ దొఱఁగఁ, గుధరంబుతెఱంగు వ్రాలి ♦ కుంభిని నానా
విధముల నటునిటు బొరలుచు, నిధనంబునుఁ బొందె వేగ ♦ నిశిచరుఁ డంతన్.

వ॥ ఇట్లు విగతప్రాణుండైన యప్పాపాత్మునిం గని దివిజులు సంతుష్టాంతరంగు లగుచుఁ బుష్పవృష్టిం గురిసిరి; సమస్తభూతంబులును బ్రభూతకోలాహలసమేతంబులై చెలంగెఁ. 78

శా॥ రాజద్వైభవుఁ డద్రిజాసుతుఁడు వీరవ్రాతము ల్భూతముల్
జేజేలుం గొలువంగ వాద్యరవముల్ ♦ జెన్నొంద మాణిక్యకే
యూజాంబూనదదీప్తిబంధురమహోగారావళీనిస్తుల
భ్రాజత్సౌధము హేమకూటపుర మొప్పుం జేరె నుత్సాహియై. 79

వ॥ ఇట్లు నిజమందిరద్వారంబుఁ జేరి రథంబు డిగ్గి భూతవీరులను యథాస్థానంబుల కనిచి దివిజులతో నంతఃపురంబుఁ బ్రవేశించి రత్నసింహాసనాసీనుండై యుండె; వ్యాసమయంబున నఖలవీరభూతగణంబులును, దివిజులును గుహుననుమతి వడసి నిజాస్థానంబులకుం జని సుఖం బుండి; శ్వేతదాఖ్యానం బెవ్వఁ డేనియుఁ బఠించిన వినిన నతండు సకలాభీష్టంబులం బొంది శత్రువిజయంబుఁ గాంచు; పూర్వకాలం బున నగస్త్యునివలన నిక్ష్వాకు వినయకాదె దశరథాత్మజుం డగు రాముండు సంగ రాంగణంబున రావణాదుల జయించె; నని చెప్పి సూతుండు మఱియు శౌనకాది మహామునుల కిట్లనియె. 80

క॥ అంతట శూరుఁడు దూతము, ఖాంతరమున సింహవక్త్రి ♦ నంతిమదశ న
త్యంతము విని బహుశోకా, క్రాంతత ధరఁ బడియె గోపురమునుండి వడిన్. 81

గీ॥ హరిచతుర్ముఖపీముఖులౌ♦నఖలసురలు, నిజపదంబులు బొందంగ ♦ నేఁడుగలిగె
మత్కృతివిధానభేదంబు♦మానిరకట, ననుజయాద్యశావస్థ రా♦నగునె నీకు? 82

వ॥ అని యనేకప్రకారంబుల విలపించి కొండొకతడవున కసుచేంచ్యిండు సంత్యక్త శోకుండై లేచి శీఘ్రంబ సింహాసనం బధిరోహించి యత్యంతకోపవిస్ఫురితలో చనుండై, 83

గీ॥ తనయజాండంబులందలి ♦ దనుజవరులు, సింహవక్త్రునికంటె వి♦శేషముగను
బలపరాక్రమధైర్యో♦జలఘుయశులు, గలరువారలరావించి♦గరిమమెఱయ.

వ॥ ఏనుసంగరరంగంబున కరిగి యబ్బాలుని జయించి కిర్మీర మత్సరంబు సేరెద నని తలంచి సహస్రకోటిదూతల నఖలబ్రహ్మాండంబులకుఁ జననియోగించిన వార లాహ్వణంబ చని తద్బ్రహ్మాండసంస్థితులైన దానవులకు శూరవచనంబులం దెలిపి సత్వరంబుగా మఱలి రయ్యజాండంబున కంత, 85

మ॥ సకలాజాండములందు నుండు పలభు♦క్తైన్యంబు లుద్యద్ధ్వనో
త్సుకతన్ నిర్భరభూరిఘోష మడరన్ ♦ దోర్దర్పము స్ఫీర వా
రక యేతెంచె హరో త్తమాంగతటినీ♦రంగ త్తరంగచ్ఛట
పికరంబు ల్బర తెంచుపై ఖరిని శుం♦భత్ప్రోథి జూపట్టగన్. 86

వ॥ పొండియు బరమేశ్వరేచ్ఛాసంజాయమానచరాచరజంతుసంతానతంత్యమాన జగజ్జాలంబునుంబోలె నజాండబిలపథంబున పొడలి వినీలనిభతనుతమఃపటలంబు లాదిత్యాదిప్రభాపుంజంబు లాక్రమించి లోకంబులు గప్ప జవసముద్భవ

పవనమహారవంబుల భువనంబులు వణంకఁ జరణదంతహరాగహరంపరల సప్తార్ణ
వంబులుశోషిల్ల పాదన్యాసయోగంబున బ్రహ్మాండంబు పరిస్ఫోటితంబుగా సైన్యం
బులతోడం జనుదెంచి మహాబలు లగు దనుజవీరులు భూనభోంతరాళంబు పా
తాళంబు నిండి; రంత, 87

క॥ చరియింపఁగ నచ్చోటను, హరివిధముఖసురలు తమకు ♦ నవకాశము లే
కురుతరభయముం బొందిరి, గిరులుం దుములయ్యె బలము ♦ గిక్కిఱియుటచేఁ.

క॥ దానవసేనాముఖ మది, యానిఁ బ్రహ్మాండభిత్తి ♦ నవకాశం బెం
తేసి యొసంగక యాగత, దానవకోటులకు నపు డు♦దగ్గిస్ఫూర్తి. 89

వ॥ తదాగమనంబు విని శూరుండు పరమామోదంబున నంతఃపురంబున కరిగి కృత
స్నానుండై భోజనాదులం బరితుష్టుండైంది భస్మత్రిపుండ్రరుద్రాక్షమాలికా
లంకృతుండును, దివ్యచందనమాల్యభూషితుండును, దివ్యాంబరాభరణశోభి
తుండును, మహేశ్వరదత్తపాశుపతబ్రహ్మాద్యనేకదివ్యాస్త్రధరుండును నగుచు
రణోద్యుక్తుం డయ్యె; నయ్యెడ. 90

సీ॥ అధరీకృతాష్టకు♦లాచలాయతచక్ర, నేమికాన్నిష్పేష♦బిడభయద
మభ్రంకషసముద్య♦దమితసింహధ్వజ, బహుళశస్త్రాస్త్రవి♦భ్రాజమూన
మరుణపరిభాడంబ♦రాంబుజప్రియబింబ, దురుశాతకుంభకుం♦భోజ్వలంబు
నప్తసాహస్రాశ్వ♦శార్దూలవార్యక్ష, భూతపిశాచసం♦ఘాతబంధ
మనిలమానసతుల్యవే♦గాన్వితంబు, వీరయోగోద్భవము మహా♦ఘోరతరము
నైన రథమును సింహవా♦హనము నొకటిఁ, దెచ్చిరవ్వేళఁ దోడ న♦గ్గితిజవరులు.

చ॥ అపుడు రథాగమంబునకు ♦ నదులు చాల చలించె, శీతతం
దపనుఁడు గాంచెఁ, బొందె శమ♦నం బొగి బాడబవహ్ని, యెంతయు
న్విపులతరంగఘోషముల ♦ నిండి కలంగెఁ బయోధులేఁడు, ది
గ్విపములు గంపమొందెఁ బృథి♦వీతల మల్లలనాడె సారెకున్. 92

—* శూరపద్ముండు కుమారస్వామిని జయింప రథ కరుగుట *—

వ॥ అంతఁ దదగ్రథాహూతుండై దానవేంద్రుండు సకలదనుజకృతాశీర్వాదుండును,
పటహభేరీకాహళాదిమహారావముఖరితహరిన్ముఖుండును, దనుజసువాసినీప్రహస్త
హస్తారవిందవిక్షిప్తసుమబృందశోభితుండును, వందిమాగధసందోహజయనినదబిరు
దావళీవిభాసమానుండును నగుచు రథచోదనంబున సారథుల నియోగించి మేరు
సంగతం బగు నీలశైలంబుచెలువునం జెలువొందుచు నిరుగెలంకులఁ గొందఱు
ఛత్రచామరధ్వజపాణులును గొందఱు తాంబూలపేటికాపాణులును గొందఱు
గళాచికాధారులును గొందఱు గనకభృంగారుపరిశ్రస్తహస్తులును నై చనుదేర
నిఖిలసముద్భటభటకోలాహలంబు లడరం బురవీథుల గోపురమంటపంబు లతి

క్రమించి పరిధానగోపురద్వారంబు సేరె; నయ్యెడ, 93

ఆ॥ కూడియున్నట్టి దానవకోటులెల్ల, దనుజకులసార్వభౌముని ♦ గనిరి ప్రేమఁ
గిలకిలార్భటిఁ జేయుచుఁ ♦ గేల నాయు,ధముల ధగధగఁ దీప్తులుతెఱుచుమెఱయ.

వ॥ అంత శూరుం డఖలబలసమేతుండై గంధశుండాలఘటాగండనిష్యందమాన దానధారాపూరితం బగు పురపరిఖంబువలనం జని రణాంగణంబుం డాసె; నప్పుడు,

క॥ జనమునఁ జని కొందఱు దా,నవభటు లాహేమకూట ♦ నగరము నుద్య
దర్ణవమెసఁగ నిరోధించిరి, వివిధాయుధపాణు లగుచు ♦ వికమమొప్పఁ. 96

వ॥ ఆసమయంబున మహాభయంకరాకారు లగు సురవైరులం గని బ్రహ్మవిష్ణు ప్రముఖ నిఖలదివిజులును మూర్ఛిల్లిరి; వీరులును భూతంబులతోడ భయంపడి; రంత బ్రహ్మాదులు కొండొకసేపునకు దెప్పిరిలి చనుదెంచి మహామహుం డగు గుహుని చరణారవిందంబుల కెరగి యిట్లని విన్నవించిరి. 97

క॥ దుర్వారమహిమ శూరుఁడు, సర్వాండంబుల వసించు ♦ సకలదిశిజులఁ
దూర్వహతఁ గూడి యిప్పుడు, గర్వమునఁ నచ్చెఁ గంటె ♦ కదనంబునకున్.

ఆ॥ అతని సేనాముఖం బిదె ♦ యడ్డగించె, దేవ! తావకనగరంబు ♦ దృఢతరముగ
నమ్మహాపాపిదానవు ♦ నాజి దునిమి, కరుణఁ బాలింపు మమ్ము వి♦క్రమధురీణ!

వ॥ అని యిట్లు విజ్ఞాపనం బొనర్చిన వారి వచనంబులు విని పరమకారుణికోత్త ముండైన కార్తికేయుండు పవనుం బిలిచి రథం బాయెఁబు గావించి తెమ్మ నవుఁడు నతం డట్లసేసినఁ బార్వతేయుండు సింహాసంబు డిగ్గి, 100

క॥ బహురత్నచితీతంబును, మహితజవోన్నత దురంగ♦మశిబంధంబున్
మహనీయం బగు రథమున్, గుహుఁడధిరోహించె సమర♦కోవిదుఁ డగుచున్. 101

ఆ॥ చక్రిదండముసల♦శరశరాసనశూల,కులిశఖడ్గశేట♦కుంతపాశ
శక్తితోమరాది ♦ సకలాయుధంబులు, గదు ధరించి శౌర్య♦గరిమమెఱయ.

సీ॥ నవవీరులును మహో♦న్నతలక్షవీరులు, వినయంబు రంజిల్ల ♦ వేడ్కఁ గొలువ
ద్విసహస్రనివాహిను ♦ లెసఁగంగ భూతంబు, లతులవిక్రమలీల ♦ నరుగు దేరఁ
బద్మగర్భాదిసు♦పర్వులు నత్యంత,సంతుష్టిఁ బుష్పవ♦ర్షములు గురియఁ
గల్పాంతఘనఘనా♦ఘననినాదములను, పటహభేరీ ధ్వను ♦ ల్బరిఢవిల్ల
చామరచ్ఛత్రకేతన♦సముదయములు, వారితారాకతపంబులై ♦వరుసఁ జెలఁగి
వందిగణముకై వారము ♦ సందడిల్లఁ, గదనమండలి కరుచెంచెఁ ♦ గాంచభేది.

వ॥ అప్పు డఖలభూతంబులు క్రూరకర్ములగు నమ్మహాదానవులంగని వెఱఁగుపడి పర స్పరంబు భయంబు నొందుచు నిట్లనిరి. 104

క॥ కరములు శిరముల నేకముఁ, బరయఁగ జూపట్టి భీక♦రాకృతి నష్టో
త్తరసాహస్రాండంబులఁ, బఱఁగు మహోత్పాత్య లీపుడు ♦ పరతెంచి రొగిన్. 105

సీ॥ లోకంబులన్ని పో♦త్యేకంబు శాసింపఁ, జాలిన, నిరుపమ♦సాహసాఢ్యు
లబ్జభాండంబుల ♦ నలఘువిక్రమలీలఁ, గలగింప నిపుణులౌ ♦ కర్కశాత్ము
లంభోనిధులువోలె ♦ నలరారు వక్త్రముల్, గల్గిన భీకరా♦కారయుతులు
రవిచంద్రితారకా♦గ్రహమార్గముల మించు, శిరముల రాజిల్లు ♦ పరుషతనులు
చటులతరవహ్నిఘనశిఖా♦చ్ఛటల నెనయు, నేత్రములుగల్గి మెరయుని♦ర్భిన్నశౌర్య
లహహావీరల నెదిరించి♦యాహవమున, సాహసముఁజూప నెవ్వాఁడు♦శక్తుఁడగును?

వ॥ మఱియు భానుకోపతారకసింహముఖాగ్నిముఖయూపీముఖులును, సుందోప
సుందులును, మధుకైటభులును, జలంధరమహిషాసురులును నెట్లట్లన వీరం
దఱు మహాబలపరాక్రమసంపన్నులు మహాకూరులు బ్రాహ్మనైష్ణవేంద్రా
గ్నేయాద్యాయుధసమేతులు ననంతకోటిసంఖ్యాకసేనాసహితులు నై యేరికిం
దలసూపరా కుండఁ బ్రకాశింపుచున్నవారలు; తొల్లి మన మిందఱ మొక్క
బ్రహ్మాండంబునం గల దానవులచేఁ గోలుపోయినవార మట్లగుటంజేసి యిప్పు
పాత్ములమోల మనకుఁ బ్రాణసంరక్షణంబు సందియం బగు; నట్టనుజసైనికుల
లోన నొక్కండొక్కండ మనసేనలం గల బలుమగలనందఱంగెలువనోపు; నట్టి
మహాబలు లెందఱేనియు ననేకబలంబులతోడం గూడికొని సమరంబునకు సమక
ట్టియుండ శిలామహీరుహంబులతోడఁ గయ్యంబుసేయు మనశక్తి వారిపైఁ నెల్లు
గెలువనేర్చు; మహావీరుం డగు వీరబాహుండేనియు నోర్వఁజాలండని తోచుచు
న్నయది. ఇంక సాకల్యోత్పరబ్రహ్మం బగు బాహులేయుండు వీరలనందఱఁ జంప
సమర్థుఁడగుటంజేసి మనకుఁ దొలఁగిననుట కవకాశంబులేదు; కావున దావానలం
బుపైఁ బడు మిడుతలవడువునం బడి మడియవలయు ననిపరస్పరంబు నుడివి
కొనుచు భూతసైనికు లొకరికొకరు స్థైర్యంబులు బురికొల్పుకొనంజేయుచు
నిశాటసైన్యంబులపైఁ దలపడి రాసమయంబున, 107

క॥ సేనాధిపులును వీరులు, దానవులఁ గని యపు డణఁగఁ ♦ దమభుజబలమెం
తేని యని పరస్పరము, బూనిరి సంగ్రామమునకు ♦ భుజశౌర్యములన్. 108

వ॥ అప్పు డిందార్తినిలింపులు గుంపులై మురవైరిం గని యిట్లనిరి. 109

చ॥ అతిదురితాత్ములైన దను♦జాధిపులండఱ వీరి నాజిలో
హతులనొనర్ప కిట్లు దివ♦సానఁ బుచ్చె గుహుం డదేలొకో
దితిజనికుంభ శూరుఁ డనిఁ ♦ దెగ్భళు టయెన్నఁడో? సర్వదేవతా
తతికి విమోచనం బెపుడొ? ♦ తాము సుఖించుటఁ గల్గు చెన్నఁడో? 110

వ॥ దేవా! నిజపదప్రాప్తి యెన్నఁడొకో? యేమునోడలఁ బ్రాణంబులు గలిగి యే
తత్పూర్వంబుఁ జూడఁగలమే యని దైన్యంబునం బలికిన విని హృషీకేశుఁడు సురల
కిట్లనియె. 111

క॥ సాత్త్వికోత్తరశిఖుఁడౌ నిట, లాత్ముఁడు మన కెపుము కర్త ♦ యాధ్యక్షుఁడునై
రక్షించు గుహాకృతిచే, నీక్షణమునఁ జింతసేయ ♦ నేటికి మదిలోఁ. 112

మ॥ సకలాజాండకులుల్ జగంబులు వి♦లాసంబొప్పఁగాఁ జూపె బా
లకుఁడై యెవ్వఁడు రోమజాలముల లీ♦లం బంచకృత్యంబులం
బ్రకటించు నట్లడు నెవ్వఁ డాగుహున కీ♦పిత్యర్థినిర్వాపణం
బాకభారంబొకొ? తుల్చు నీక్షణమునం ♦ బోదివ్యదృష్టిం దైత్యులఁ. 113

క॥ సురలార ! మీర లిప్పుడు, నిరుపమమహిమ మఱచితిరొ ♦ నీవుఁ దివిజే
శ్వర ! చూడకు శిశుబుద్ధిని, శరజన్ము మహానుభావు ♦ జగదీశ్వరునిఁ. 114

క॥ ఏతపముఁ జేసినారము, యీతండు మహానుభావుఁ ♦ డీశ్వరతనయుం
డీతాదృశశుభరూపసమేతుండై మనలఁ బ్రోవ ♦ నేతెంచెఁ గృపఁ. 115

క॥ నగిసైనఁ గినుకఁ జెందఁగ, మిగులఁ శాపములనైన ♦ మేదినిలోనఁ
జగడమునఁ జేసినైన శూరా, దిగఁ బోరిఁగొన శక్తుఁ డితఁడు ♦ దితిజుల నెల్లఁ. 116

వ॥ ఇమ్మహామహసు నద్భుతంబగు బలం బెవ్వఁ డెఱుంగనోపు; ధృతాయుధంబు లగు భూతంబులును, బలపరాక్రమసంపన్ను లగు వీరులును, వినోదంబునఁ గూడి కొని యిపుడు యుద్ధంబునకుఁ జనుదెంచి నిమిషమాత్రంబున నసురులందఱం బరిమార్చి శూరపద్ముని సంహరింపంగలండు; మద్వచనంబులు సత్యంబు; లని ముకుందుండు వలికినఁ బురందరాదిబృందారకులు సందియంబు మాని డెందం బుల పకలశత్రుబృందసంహారకుండు సత్యజ్ఞానానందమయుండు నగు స్కందు నిం దలంచుచుండి; రాసమయంబున, 117

క॥ హరివిధులతోడ సత్వర, మరుదెంచి సమస్తదివిజు ♦ లా గుహుఁ వెంటం
బరమపేక్షమను జని రా, సారసూనుఁడు జూచి మందహాసము మీరఁ. 118

వ॥ సర్వసిద్ధాసమేతుండై వీరబాహుపరిముఖులతోడ గుహుం డాయోధనస్థలంబుఁ జేరి; నయ్యెడ, 119

క॥ భూతంబులు రాతించర, వాతంబులతోఁ బొనర్చి ♦ రణ మపుడు మహీ
జాతంబులు పర్వతసం, ఘాతంబులు గురియుచును బ్రి♦గల్బుత మెసఁగ. 120

వ॥ ఇట్లు రణంబొనర్చి నంత, 121

క॥ ఒకచో సేనానాయకు, లొకచో వీరులను దనుజ♦యోధులచే వా
రక పరిభవ మొందుచుఁ గడు, బికలత నాశ్రాంతములకు ♦ వెసఁ బఱచిరొగిఁ.

ఆ॥ వీరబాహుఁ డపుడు ♦ వేగంబ యున్నత, ధనువుఁ బూని ప్రచుర♦ధైర్యమెసఁగ
బాణతతులుఁ బరపి♦బహుదైత్యతతిఁ గాంచి, మతియు నాతితోడ♦మారొక్కనంగ.

వ॥ సమర్థుండుగాక పరాభవంబునొందిన గుహునిపాలిపుఁ జేరి నప్ప డద్దురాత్ములగు నమ్మహాఘోరదైత్యులు నక్కుమారుం జుట్టుముట్టి యబ్బాలుం డాలంబుసేయ

శక్తుండగునేయని వెచింపుచు, దండ, చక్ర, కులిశ, శూల, శక్తి, పాశ, తోమరాద్యాయుధంబులు వర్షింపుచుఁ, బెడబొబ్బలిడుచు నొక్క మొగి నుర్వరణించిన, 124

—* కుమారస్వామి విజృంభించి దనుజుల దనుమాడుట *—

మ॥ కని యాదైత్యులుఁ గార్తికేయుఁడు మహోగ్రంబైన రోషంబున
స్థనువు నస్యముఁజేసి చయ్యన యుగాంత స్ఫూర్జదంభోధర
స్వనముల్ వోలెను, సింజినీరవము భాస్వత్ప్రేషిఁ గావించెఁ ద
న్నినదంబుల్విని మూర్ఛనొందె దనుజానీకంబుఁ గంపింపుచున్. 125

వ॥ ఇట్లు మహామహుండైన గుహుండు దుర్వారంబుగ మార్వినినాదంబు జేసి నిశిత శిలీముఖంబుల గురిసి రక్కసుల మొక్కలుఁ జెక్కలును, మూపులు వీపులును, కాళ్ళు, వ్రేళ్ళను, శిరంబులు నురంబులును ఖండించి కొండలం బెండు నాఖండలు పిధంబున భండనమండనంబున, నఖండ పరితాపంబు సూపుచు, 126

సీ॥ వాలంబు లాఘుశ్రీలువదనము ల్నురుమాడి, ఘోటకసంఘంబుఁ గూల్చికూల్చి
చక్రంబులును ధ్వజస్తంభము ల్జక్కాడి, స్యందనబృందము ల్జదిపి చదిపి
గండస్థలంబులు తుండముల్ఖండించి, శుండాలతండము ల్జెండిచెండి
ఛత్రచామరములు శస్త్రముల్ బాడిచేసి, రమ్యభూషణ రాజి రాల్చి రాల్చి
ఘోరదైత్యుల శిరములు గొట్టికొట్టి, బిట్టుగ రక్తోర్వికుట్టలు వెట్టివెట్టి
గట్టురాపట్టిముద్దలపట్టి యాజి, వికృమక్రీడఁ జూపట్టె విస్మయముగ. 127

మ॥ ధర పాతాళము దిక్తటంబులు, వియద్భాగంబు స్వర్లోకము
న్హరిలోకంబును బ్రహ్మలోకమును బ్రహ్మాండోర్ధ్వభాగంబు వి
స్ఫురణ న్నిండి యుమాకుమారు పటు దోర్దండచ్ఛటాసారము
ల్బరిమార్చెఁ గ్రమమొప్ప సంగరకళాపాండిత్యులా దైత్యులన్. 128

సీ॥ తాపసామరసంఘంబుఁ దక్కఁ గుహుఁడు, దానవులనిట్లు నెల్లెడ దర్పమణఁప
దచ్ఛిరంబులు రాహుమస్తకము పగిది, నీ చరాచరమగు జగంబెల్ల నిండె. 129

క॥ దితిసుతఖండిత హస్తస్థితములగు మహాయుధములు శివతనయుశర
పరితతిం బ్రేరితములునై, హతముం గావించెఁ బోర వసురగణంబున్. 130

వ॥ ఇట్లు నానాపరికారంబుల దానవగణంబులు హతంబగుట పరితపంబు గనుం గొని హరిబ్రహ్మాదిదేవతలు వీరసేనాధిపులు సంతోషభరితాంతరంగులైరి. మఱియు బూర్వంబట్ల వేఱొండజాండంబులనుండి చనుదెంచి నిండిన సకలదనుజులం గనుంగొని మున్నువచ్చినదానవు లని వారు బ్రమసియున్నంతలోననదితిజుల గుహుండు విగతప్రాణులంజేసె; నట్టి యమ్మహానుభావునిం భరమామోదంబున సురగణంబులు సంస్తవంబులుఁ జేసిరి. 131

కll దివిజారులెల్ల సంగర, భువి నీల్గిన నియ్యజాండమున నాక్షణమం
దవశాశ మలరి నిండెను, జవమునఁ జనుదెంచి యసుర ♦ సైన్యము పెలుచఁ.

వll ఇట్లునిండి పాసకర్మండైన శూరపద్మునిం జేరి కోలాహలంబొనర్చుచు, 133

మll ధరణీమండలి నమ్మహాసురకబంధశ్రేణిపై బాదము
ల్లగిమ నొప్పి తదీయశోణితమహాకల్లోలిను ల్దాటి స
త్వరత న్భార! భవద్విరోధి నతనిఁ ♦ దర్పం బణంగింతు మం
చు రహిం బన్ని ప్రతిజ్ఞ వికృమములుఁ ♦ జూపట్ట నెంతేనియుఁ. 134

వll సకలవైరిసంహారకుం డగు హరకుమారుం గని యిబ్బాలుండు రథ, గజ తురం
గంబు లేమియును లేక యొక్కరుండ బ్రహ్మాండాంతరాగత రక్షోవీర సమూ
హంబులం బరిమార్చె నని యతని సాహసంబున కాశ్చర్యంబు నొందుచు నమ్మ
హామహుం జుట్టుకొని దనుజసైనికులు శూరాగ్రసునంబునకు మున్నె యీతని
సంహరించెద మని వివిధవిశిఖాయుధంబులు వర్షించి రంత, 135

కll భూతగణంబులు వీర, వ్రాతము సేనాధిపతులు ♦ వారక చింతా
దూతాశయులై రెంతయు, నాతతిఁ గరుణాసముద్రుఁ ♦డగు గుహుఁడెలమిఁ.

వll సారథియగు గంధహుం గనుంగొని మందస్మితవదనారవిందుం డగుచు గంభీర
వచనంబుల.నిట్లనియె. 137

కll అనిలా ! నీ నైపుణ్యం, బనితరసాధారణముగ నరదము నాజిఁ
ఘనమతి నడుపుము ముందఱ, వెనుకను బార్శ్వమున నడుమ♦వెస నెల్లెడలఁ.

వll అని పల్కిన నమ్మహారథు వచనంబులు విని యనిలుండు భూనభంబుల, నదీ
సముద్రంబుల, లోకాలోకంబుల, సకలదిశల, దన సారథ్యకౌశలంబుమెరయ,
నరదంబు సత్వరంబుగా బరపె; నాసమయంబున సకలశాత్రవ జయుం డగు
నబ్బాహులేయుండు రక్కసులమూకలపై నిశితవిశిఖపరంపరలుపుంఖానుపుం
ఖంబులుగాఁ బరపిన, నమ్మహాశరంబుల నురంబులు గాడి పోడిమిసెడి రథంబులఁ
దొఱుగు రథికులును రథికుల బానటయై వచ్చి తద్బాణంబులు తనుత్రాణంబు
లుచ్చిపోయిన ప్రాణంబులు నిలువరింప నోపక వారణంబులపై నొఱుగు ధోర
ణులును, నా ధోరణులకుఁ దోడు సూపుడు పిడుంగులనోనిఁ బెడిదంపు నార
సంబుల త్రాకున నీరసంబులు దక్కి యొక్కొడలి కరంబులగల్గెంబులుసడలియొడలి
పాటవంబు సాలక మ్రొల్లంబుసెడి యొల్లంబోవుచు నెత్తురు జొత్తిలఁ బుడమింబడు
రాహుత్తులును, సహాయంబుగా మొత్తంబులై చనుదెంచి పరుషతరశిలీముఖంబుల
ఘట్టనలకు నెట్టన నిలువలేక సొమ్మసిలి నేలంగూలుకాల్బలంబులును, మఱియు
నమ్మహామహుని సాయకంబుల తుండంబులు ఖండితంబులైన జిరజిరం దిరిగి ధరం
దొఱుగువేదండంబులును, ముందటి పదంబులు దెగిన మెడలుఁ బెడమఱలి మొగ్గ

రిలంబడు నశ్వంబులును, ఘోరనారాచంబుల సారథులతోడ, నుగ్గునూచంబు లగుశకటంబులు నై దనుజబలంబులు వెఱచఱచి తఱచి యెందుఁబోయిన నెట సొచ్చినఁ, దద్బలంబుల పెల్లుఁ దప్పించుకొను వెఱవు సాలక యెందెందు నుండు దనుజయోధులు నా యోధనంబున హతులై రయ్యవసరంబున, విస్రవదుద్ధిర జలంబులును, విదళితధవళాతపత్రీఘనంబులును, విస్రస్తశిరోజాత శైవాలంబు లును, విలూనపతాకమీనంబులును, విదారితహాయకబంధమకరంబులును విఖండిత శిరఃకమఠంబులును, విచ్ఛిన్నవేదండ గండశైలంబులునుం గలిగి రణాంగణంబు సముద్రంబుసొంపు సంపాదించె నయ్యెడ, 139

క॥ మృతదైత్య సైన్యభరమున, క్షితితలమెల్లను జలించె ♦ శేషునితోడన్
గుతుకమున సారమేయ, ప్రేతతియు ఫేరవులుఁ గుణప♦పంక్తులు మెసవెన్. 140

గీ॥ ఉషుపభాస్కరబింబము♦ల్లడుగ్రసించు, రాహువులువోలె నెంతయు♦రహిఁజెలంగె
ఘోటయుక్తంబులైహ్యేమ♦వాటిదనుజకరములెంతయు బహుభయం♦కరములగుచు.

వ॥ మఱియు దైత్యరథాకర్షణయంత్రంబులై మహాఘోరంబులగు భూతప్రేతపిశా చంబులు మాంసభక్షణాపేక్షం బ్రవర్తిల్లె. 142

గీ॥ అఖలజగముల వ్యాపించె ♦ నస్త్రచయము, నస్త్రవేగంబుకంటెను ♦ నతిశయముగ
బటురయంబునఁ బవనుండు ♦ బరవెరపఱము, దర మిగుహవిక్రమంబెన్న♦ధాత్రైనన్?

వ॥ ఇట్లు తద్భటవేగంబును, శరాసనపాటవంబును, సారథ్యకౌశలంబును, గినుం గొని యిది మహాముహూం డగు గుహుని సామర్థ్యంబో, సారథి నైపుణ్యంబో లేక శస్త్రాస్త్రప్రమహిమంబో యని బ్రహ్మవిష్ణుప్రముఖు లగు వియచ్చరు లచ్చెరువందిరి. 144

క॥ ఈకరణి గుహుఁడు దైత్యా, నీకముఁ బరిమార్ప గుణప♦నివహము రుధిరా
స్తోకప్రవాహములు భూ, లోకంబును మఱియు నరగ♦లోకము నిండెన్. 145

వ॥ ఇట్లనేకకోటిసంఖ్యాకులును, మహాభయంకరాకారులును నగు దనుజవీరులు హతులగుచుండ, నవ్వేళ మఱియు వేలొండు బ్రహ్మాండంబులవల్లనుండి మఱలఁ బూర్వంబట్ల సర్వాయుధపాణులును, సమరాంగణభయంకరులునుఁ నగు, నసురు లరుదెంచిన వారి నాక్షణంబ గుహుండు రోమభీషణుండై పరిమార్చె.

క॥ ఈరీతి మాటిమాటికి, నారాక్షసు లరుగుదేర ♦ నాఁడఁ దునిమి వే
మారు కుమారుఁ డజాండ, ద్వారంబును గప్పె విశిఖ♦తతులం గినుకన్. 147

వ॥ అంత మార్గాభావం బగుటఁజేసి నిశాటవర్గంబు నిర్గమింపక నిలిచె నజాండభిత్తి పర్యంతంబు గతప్రాణులగు నసురులకుణపంబులు పర్వతంబులట్ల తదీయరక్తంబు లర్ణవంబులుంబోలెఁ జూపట్టె. 148

—* కుమారస్వామి ఫాలనేత్రంబుచే రాక్షసశవంబుల దహింపంజేయుట *—

గీ॥ కుణపశైలంబులం గాంచి◆కొమరుసామి
మందహాసంబు చెలువొంద◆మహిమమెఱయ
ద్వాదశదృశాగ్నికీలల ◆ దానినెల్ల
భస్ముములుజేసె దుర్వార◆పటిమ మీర. 149

వ॥ అంతఁ బూర్వపరికారంబున నవకాశం బెల్లడలంగల్గె; దానహరిబ్రహ్మాదిసకల దేవతానికరంబులు సర్వసుపర్వాగ్రగణ్యుం డగు సుబ్రహ్మణ్యమహామహిమకు నానందించి రుధిరార్ణవపరిప్లుతంబుగా నీ దురాత్ముల వధించినేత్రానలంబున భస్మీభూతంబులంజేసె, నింక నమ్మహామహునకు శూరపద్మసంహారం బేమి భారంబని పరస్పరంబు నుడివికొనుచుఁబ్రణమిల్లి స్తుతిశతంబు లొనర్చి; రంత, 150

గీ॥ శూరపద్ముండు కోపవి◆స్ఫురణ మెరయ, శివకుమారు నెదిర్చి భ◆ర్జించెమిగుల
నస్తరాత్మునిచటులతరాగ్నిహాంబుఁ, గడలుకొనఁగానెదిర్చె శి◆ఖండిసుతుఁడు. 151

వ॥ అంత వైత్యవల్లభుం డగు శూరుండు గుహున కిట్లనియె. 152

క॥ పరమేశ్వరుఁ డగు శంకరు, వరమహిమంబునను నా క◆నధ్యత దనరుఁ
బరులెవ్వరేని నాతో, దురమొనరించినను బొందు◆దురు పరిభవమున్. 153

వ॥ అనివ విని కుమారుండు గంభీరవచనంబుల నిట్లనియె. 154

క॥ పాపివినీతో నే నే,లా ఫలుకఁగఁ గరుణ మత్క◆లంబమ త్వత్పా
పాపహతిఁ జేయకుండుట,నూహల్మరు గర్వమహిమ ◆ నూపెద వీవుల. 155

వ॥ ఇప్పు డస్మద్బలపరాక్రమంబులు నూహుమని పల్కినఁ బాపాత్ముం డగు దానవుండుఁ గోపంబు దీపింప నున్నతం బగు శరాసనంబుఁగొని గొనయుఁబెక్కించి యు క్కసంగ బిడుగులుపోలె బెడిదంపు టంపగములు గుహుసైన్యంబులపైఁ బఱపె. 156

క॥ సేనాపతులును వీరులు, నానాభూతములతోడ ◆ నారాచంబుల్
దానవుపై నొక్కమొగిన, నూనపౌరిషమను గురిసి◆రున్నతపటిమన్. 157

క॥ శూరవిముక్తశరంబులు, వారించి తదీయబాణ ◆ వర్షంబు గడున్
ఘోరతగంబుగ దాఁకెను, వీరవ్రాతంబు భూత◆వితతిన్ వరుసన్. 158

వ॥ అప్పుడు కొందఱు విదారితసకలాయుధులై పలాయనంబు నొందిరి. కొందఱు మూర్ఛాగతులై పడిరి. 159

ఆ॥ వీరబాహుముఖ్య ◆ వీరులు గొందఱు, ఘోరబాణతతులు ◆ గురిసి రపుడు
రాక్షసాధినాథు ◆ వక్షస్థలంబును, దాఁకి యవి యకుంఠి◆తంబులయ్యె. 160

క॥ భూతేతర బాహుబలుఁడగు, శూరుఁడు కోపమునఁ బరఁప ◆ శుంభచ్ఛరముల్
వీరులు మతియును బరపిన, దారుణశరములను దునిమెఁ ◆ దద్దయుఁ గడిమిన్.

వ॥ ఇట్లు తునిమి మఱియును నసేకశిలీముఖంబులఁ దదీయశరీరంబులును ధనువులును నిదళితంబులు గావించి బాహువక్షోమూర్ధంబులఁ బరశ్శతశిలీముఖంబులఁ బఱపి మహాభీలంబుగాఁ గోలాహలం బొనర్చుచు నలుగడలం దిరుగుచు వీరవరుల భంజించె. 162

ఆ॥ రక్తధారాప్లుతాంగులై ♦ రణములోన, విగళితాంబరు లగుచు ♦ నవ్వీరులెల్ల
వెఱచి పఱచిరి దెసలకు ♦ వీరబాహుఁ, డదియుఁగన్గొని బహుకోపమడర మదిని. 163

వ॥ ఎదిరించి రాక్షసుని రథంబును, శరాసనంబును, గరవాలంబును ఖండించె. 163

క॥ పరిసరగతుఁడగు వీరుని, సురనైరి యమర్షమడర ♦ శుంభత్పటిమ
గరతాడనమున జడిపిన, ధరణిం బడి మూర్ఛకొందెఁ ♦ దద్ద నతండున్. 164

వ॥ అంత శూరుండు దూతహననంబు శోకులకు యుక్తంబుగా దని యతని పాదంబులు కేలంగీలించి గగనతలంబున కెగయనైచిన నతఁ డాకాశపథంబుననుండి నిమేషమాత్రంబున విగతమోహుండై గుహాంతికంబు సేరె; నంత, 165

—* కుమారస్వామి శూరపద్మాసురుల యుద్ధము *—

మ॥ ఉరుశౌర్యుఁడు సురారినల్లభుఁడు ♦ స్తోత్కర్షము న్మీఱఁగా
గరిమన్ సంచగిలిండదీసన్నిభము ను♦గ్రంబైన కోదండముల్
బరఁగ న్మ్రాబి మహాభయంకరముగా ♦ భాస్వద్గుణారావముల్
విరచించె న్నగనావనీతలములు ♦ న్వేమారు గంపింపఁగన్. 166

వ॥ అంత గుహుండు మున్ను హరిబ్రహ్మదిసంహరణసమయంబున బ్రహ్మాండ పర్యంతపరివర్ధమానం బగు కైలాస బుకంబు మహోన్నతం బగు నొక్కబాణాసనంబుం గొని సజ్యంబు గావించి యనంతకోటివజ్రాభీలరవంబులుంబోని మహారావం బొదర గుణాస్ఫాలనంబు సేసె. 167

ఆ॥ అంత శూరపద్ముఁ ♦ డాంతకాకారుఁడై, కోపవహ్నిశిఖలు ♦ ఘూర్ణలంగఁ
బ్రళయకాలమేఘ♦పటలంబు విధమున, భయదరవ మొనర్చెఁ ♦ బటుతరముగ.

వ॥ పవనునిం బోలె నత్యంతజవంబులును, నగ్నికరణి సతిదాహకంబులును, నంతకు ఱగిది మహాసంహారకంబులును, మేరుపర్వతముఖవిదారకంబులును, బ్రహ్మాండభేదకంబులును, క్ష్వేడజ్వాలాభీలంబులును, సకలజగద్వ్యాపకంబులు నగు శరంబులు కోటి దశకోటి శతకోట్యర్బుదంబులుగా వ్యంచిన, దేవగణంబులు భయభ్రాంతులై సత్వరంబుగాఁ జని కరుణావర్షిష్ణుం డగు విష్ణుపుం జేరి శూరశరసారవిత్రస్తుల మగు మాకు నిలువ శరణం బెద్ది యని ప్రార్థించిన హరియు సురలకు నుత్తరం బిచ్చు నంతలోన, 169

క॥ శరజన్మునిఁ శస్త్రివభు, లురుతరగతిఁ దచ్ఛరమ్ము ♦ లొగి ఖండించెన్
సురలవియును గనుఁగొని భా,సురముగ హర్షించి రెలమి ♦ సుముఖతఁ దనరన్.

క॥ శూరుండు మఱియు నంబక,వార బులు గుహునిమీఁద ♦ వర్షించెఁ గడుఁ
ధీరత నతఁ డవియన్నియు, వారక బూర్ణములు సేసె ♦ నరశౌర్యమునన్. 171

వ॥ మఱియు నేడునూరుభాణంబులు దానవ్రుంచి నిగుడించిన నతండు తద్బలంబు
లెల్లను సఫలంబులైనను విఫలంబులు గావించి, ద్విసహస్రవిశిఖంబుల నగ్గు
హునిపైఁ బఱపిన, 172

క॥ ద్విసహస్రశిలీముఖముల, నసదృశగతిఁ దచ్ఛరముల ♦ నణఁచి నిశాత
ద్విసహస్రశరంబుల మఱి, యసురపయిఁ బఱపె గుహుఁడు ♦దగ్గిస్ఫూర్తిన్.

వ॥ నిశాచరేంద్రుండును తోడన ద్విసహస్రమహావిశిఖంబులఁ దదీయనారా
చంబులు ఖండించి, శేషఘనీసమేతంబుగా నశేషభూమండలంబుఁ గ్రిక్కదల
సింహనాదం బొనర్పుచు, ననంతకోటిసంఖ్యాకంబు లగు శరానీకంబులు వర్షిం
చిన షణ్ముఖుఁ డవియన్నియు నడుమన నునిమిత్తమై చెఱ; నిట్లయ్యిరువురు బరస్పర
విదారణంబుల దారుణంబుగాఁ బోరిరి. 174

మ॥ అపు డన్యోన్యసహస్రిఘట్టనసము♦ద్యద్వహ్నికీలంబు ల
భ్రిపదం బంటె వియన్నదీముఖసరి♦త్ప్రాగ్రోగ్రులుల్ శోషిల
విపులస్తేములవారిబాహుబలము ♦ ల్వీక్షించి యవ్వీరల
త్కీర్తి పురస్సీను వసించె నెవ్వని నహో ♦ చేపట్టి దంచుగ్రహన్. 175

వ॥ అపుడు వారి గాత్రంబులు శరవిద్ధంబులై నేత్రగోచరంబులుగాకుండె; నంత
శూరపద్మ్నుండు మహాసాహసంబున నమ్మహారథికు రథధ్వజంబులు భగ్నంబులు
గావించి సింహనాదంబు లడర శంఖంబులు పూరించుచు మఱియు, 176

క॥ అతిఘోరము లా శరములు, దితిసుతపుంగవ్రుఁడు గురిసె ♦ ధీరత నగజా
సుతుఁడును దన్నారాచ, వ్రతతులఁ దనుమాడె భుజ♦పరాక్రమమొప్పన్.177

వ॥ కొండియు గుహుండు నిశితంబు లగు సప్తవిశిఖంబులు సంధించి యద్దానవేంద్రుని
రథకేతనంబుఁ దునిమి సముద్రిఁబునం బడనైచె; నంత, 178

గీ॥ భూతగణములలోనుండి♦ భూరిబలుఁడు, భానుకంపాఖ్యుఁడిరు దెంచి♦భవునిమహిమ
వేయిముఖముల శంఖము ♦ ల్వేయునొత్తె,భూరిఘోషంబునిండార♦భూనభములు.

వ॥ అమ్మహారావంబు బ్రిహ్మాండభిత్తిఁ బ్రతిధ్వను లీనుచు, సర్వనిర్ఘోషంబుల
నాక్రమించుచు నసేయుగహర్షంబు బెడతెగక క్రమోన్నతి; నప్పుడు హరియు
నంతోషంబునం బొదలుచుఁ బాంచజన్యంబు పూరించె. 180

క॥ అమరగణపాలితుఁడై, యమరఁగ దవానుఁడు కుక్కుటాకృతి యగుచున్
గొమరొప్పఁ గొమరుసామికి, సుమహితరథకేతనమునఁ జూపట్టఁగనున్. 181

వ॥ ఇట్లనలుండు తామ్రచూడుండై పరిభయఘనాఘనంబుభోలె మహాధ్వనిం జేసె;
నప్పుడు హరిబ్రహ్మాది సకలదివిజగణంబులు సంతుష్టమనస్కులగుచుఁ గోలా
హలం బొనర్చి; రానమయంబున, 182

గీ॥ అమ్మహాధ్వనియాలించి♦యతిదురాత్ముఁడసురనాథుండుమత్కృపీ♦యందునుండి
నిర్జరౌఘంబుదనఁ్రమోల♦నిలిచియిటుల, చటులకోలాహలంబులు♦ సలుపనగునె?

వ॥ ఇప్పు డీ వేల్పుమూకలఁ జేకొణంచి బాలునాలంబున దూలించెదఁగాక యనిప్రతినఁ బన్ని రథస్థుండై నభస్సులగతుం డగుచు దేవతల నుద్దేశించి కోపంబున శరవర్షంబు పుంఖీభూత బుగా వర్షించె; నట్టియెడ, 184

క॥ విశిఖంబులవియుఁ దోడన, విశకలితంబులుగఁ జేసి ♦ వినుపీఠికి నా
శశిధరసూనుం డరదము, గుశలతతోఁ బుచ్చుపె ట్రైత్య♦కుంజరుమీఁదన్. 185

వ॥ ఇట్లు నభంబునకుం జని మహామహుండైన గుహుండు దేవతల కభయం బొనంగి కొండొకదూరంబున వారి నునిచిన వాకుఁ గుతూహలంబునఁ దదనుజ్ఞ నట్ల యుండిరి. 186

క॥ మోలను శూరుఁడు గని గుహు, నైలింపగణంబు వారె ♦ నాశరములకుఁ
బాలిశుఁడు నిలిచె నెదుటను, హా లెస్సయ్యె న్మదీయ ♦ మగు బల మిచటన్. 187

—* శూరుఁడు కూఁతుఁ బ్పారుతోఁ బుంయోయిమ్మని చుఱుకఁ బంపుట *—

వ॥ అని చింతించి నిర్జరారి దారుణంబు లగు నారాచంబులు నిగుడించినఁ గుమారుండు బ్రిత్యస్త్రంబుల నవియుం దుమురుసేసె; ని ట్టహీశ్వరుఁ డిరువురు నరదంబుల భవభ జవంబునకుఁ గులాచలచక్రంబుకరణి రాశిచక్రంబుఁబోలి్ప పరిభ్రమింపం జేయుచు నిమేషమాత్రంబునఁ బాతాళంబును, భూనభంబులును, శైలసాగరం బులును, స్వర్గంబును, బ్రహ్మలోకంబును, చక్రవాళంబును, తపోలోకంబును, బ్రహ్మాండకటాహాంతంబును, సకలదిశలును డాసి చలంబు బలంబు వాసిం జేసి యలపుసొలపు లెఱుంగక పోరుఘోరంబుగా సలిపి; రయ్యెడ, 188

క॥ జలధులుఁ గలఁగె న్మేదిని, చలియించెఁ దుములు లయ్యె ♦ శైలములెల్లఁ
జలజభవాండకటాహము, దలిత మయ్యెఁ ధరిత్రి ♦ దారలు డుల్లెన్. 189

ఆ॥ శూరపద్మ్యుఁడపుడు♦శూరతమెఱయుఁగ, ఘోరశరచయంబుఁ ♦ గురిసెఁ గడిమి.
పరిభయకాలదహన ♦ బహుకీలలఁ బోలు, నంబకమగను బెగడొ ♦ నిఖలదిశలు.

వ॥ మఱియుం బలుమారు నస్త్రపాత్ముఁడు బరశుకులిశముద్గరముసలశక్తితోమరపరి ఘలాంగలభిండివాలశూలాద్యాయుధంబులఁ బ్రియోగించె; వానినెల్ల గార్తి కేయుండు వాయుదేవతాకంబు లగు నస్త్రంబుల దునుమాడి వాడిగల పదు నాలుఁగు బాణంబుల రథాశ్వంబులఁ బటమార్చె; నప్పుడు, 191

క॥ దలితరథాశ్వుండై ఘన, బలుఁ డా దానవుఁ డనేక♦బాణవ్రాతం
బుల నిగుడించె గుహునిపై, విలసత్రోక్ధానలమున ♦ విపులస్మితుఁడై. 192

మ॥ హరసూనుండు తదస్త్రసంఘములఁ బ్రోఁద్యత్ప్రౌఢి ఖండించి ని
ష్ఠుర బాణంబులు దైత్యుపైఁ బఱపినన్ ♦ శూరుండు దత్సాయకో

త్కరము ల్దోడనఁ దుంచె సంతస ముదఁగిన్నూర్తి షడ్వక్త్రుఁ డా
శరుబాహుద్వయి భాసురాంబకసహఁసిం బేసె నుగ్రంబునన్. 193

వ॥ ఇట్లేసిన మహోపలకర్కశంబు లగు నతని బాహులం బడి యయ్యస్త్రంబులు పర్వతంబులపయి గురియు వర్షధారలువోలె నిరర్థకంబు లయ్యె; నయ్యెడ,

క॥ శూరుం డనుపఁ దాఁ, కారుంజై రెండువేల॥కాండంబులు దో
స్సారపాఢిమఁ దనరఁ గు,మారుభుజము లేసి యార్చె ॥ మహిం కంపింపన్. 195

వ॥ అమ్మహాసాయకంబులు దేవనాయకుపైఁ బడి భస్మీభూతంబు లయ్యె; నట్లగుటం గనుంగొని దానవేంద్రుండు రౌద్రోద్రేకంబునఁ గదలుచు నతని కిరుగడల నురవణించు భూతసేనాధిపవీరగణంబులపై ననంతంబులయిన నిశాతశిలీముఖంబులు త్వరితగతిం బఱపె. 196

క॥ అమితపరాక్రమోద్ధుర్యుఁ, డమరచమూవల్లభుండు దఁదంబకచయముల్
దుమురుగఁ జేసి సహస్రాక్షి,స్రుక్కుమఁ నతనివిల్లుఁ దునిమె ॥ దారుణభంగిన్. 197

క॥ దనుజవరేణ్యుం డప్పుడు, ధనువొండు రయంబ పూని ॥ తా రథముపయిం
జని యాకసమున నెలకొని, సునిశితబాణముల నేసె ॥ సుబ్రహ్మణ్యున్. 198

వ॥ అప్పుడు గుహుం డంబరంబునకుఁ దోడనచని యతనితోఁ దలపడియె; నంత శూరుండుఁ గయ్యంబుసేయువాఁడువోలె నందుండి మగుడ మాయావియై దేవసేనావిభు వంచించి నిమిషమాత్రంబున మహీతలంబున కరుదెంచె. 199

క॥ శరజన్ముండును తోడన, ధరణీతలమునకు వచ్చి ॥ దానవుతో భా
సురశౌర్యోన్నతిఁ బోరెను, దురితాత్ముం డసురుఁ డంత ॥ దుర్దాంతగతిన్. 200

వ॥ పాతాళంబు, బాహ్యోదియుఁ, జక్రవాళంబును, మేరునగంబును, దిక్పాలనగరంబును, బ్రహ్మవిష్ణులోకంబులును మాయావియై సోదిఁ గుమ్మరిన, 201

క॥ అందందు రయమునం జని, యిందుకళాధరతనూజుఁ ॥ డెలమిని జయ మిం
పొందఁగ నిశిచరుతోడ న,మందపరాక్రమము సెలఁగ ॥ మార్కొనిపోరన్.

ఆ॥ అండభిత్తిహస్తి ॥ యసురుండు మతియును, విశిఖవృష్టి గురిసె ॥ విక్రమించి
యచటి కాక్షణంబ ॥ యరుదెంచి శివసూనుఁ, డతని రథముగూల్చె ॥నంబకముల.

వ॥ అంత వేఱొండు రథం బెక్కి శూరపద్మం డనంతశిలీముఖంబుల బ్రహ్మాండబిలవిధాయకంబులైన శరజన్మని శరవిసరంబులఁ దునుమాడి, పూర్వంబట్ల మార్గంబు సంగ నజాండాంతరగంబులనుండి దనుజసైన్యంబులు మొత్తంబుగా గంతులేయుచు నరుదేరఁ జూచి బ్రహ్మాదిదేవత లాత్మగతంబున,

క॥ హాలాహలపుంజంబో, కోలాహల మడరవచ్చు ॥ కులిశవ్యూహమో
కాలాగ్నిధూమతతియో, యాలోకింపఁగ ని దేమి ॥ యద్భుతమొక్కో? 205

వ॥ వెండియు బ్రహ్మాండకటాహబహిర్జలపరివాహంబులో యని మనంబున వి

ర్కించి భయభ్రాంతులై హరిబ్రహ్మాదినిఖలసురలు దిగంతంబులకుం బరు
నంతలోన నద్దైత్యభటులు పరాక్రమోద్భటు లగుచు నత్తారకారిం జుట్టుకొని
కట్టలుకఁ బెట్టిదంబు లగు శరంబులు గురిసిన, 206

క॥ మందస్మిత మెనయఁగ సుర, బృందాధీశుండు గుహుఁడు ♦ భీషణఘటిమ
బృందారకపరిపంథుల, నందఱఁ గోపాగ్నిశిఖల ♦ కాహుతి నొసఁగెన్. 207

వ॥ ఇట్లు పల్మరు నరుగుదెంచు నిశాచరబలంబులఁ గోపవీక్షాగ్నిశిఖల దహించి
యుఁ, జలం బుడుగక మఱియు గుహుండు చక్రదండముసలపరశుకరవాలంబులఁ
గొని సకలాజాండంబులం గల మహాబలు లగు దైత్యుల మదాజ్ఞ వధింపు పని
యప్పుడాయుధంబులఁ బఱపిన నవియు ననంతకోటిమార్తాండవిరాజమానంబు
లు మహారావఘోరంబులు నగుచు నజాండంబులు సొచ్చి యవ్వేటనుండు
రాక్షసతతుల హతంబుఁ గావించె; నట్లగుటం గని శూరుండు మనంబునం గన
లుచు సర్వసంహారకంబును, సకలచక్రాధిపైనతంబు నగు చక్రంబు నిర్వక్రి
పరాక్రమధౌరేయుం డగు నబ్బాహులేయుపైఁ బఱపిన, 208

క॥ శరసంభవుఁ డాచక్రముఁ, బరగం గా సాచి కొనియెఁ ♦ బ్రిత్యస్త్రిగో
చర మగుటం గని దనుజే, శ్వరుఁడుం బరితాప మంది ♦ వారని కినుకన్. 209

వ॥ మాయావి యగుచు ననేకరూపంబులు ధరించి యస్తరాత్ముండు వహ్నిసంభ
వుతోఁ బవరంబుసేయ సమకట్టిన, 210

—* కుమారస్వామి శూరుని మాయను హరింపుట *—

క॥ నానారూపయుతుం డగు, వానిం గని నగుచు దివిజవర్యుఁడు వేగన్
జ్ఞానాస్త్రంబు నిగుడ్చినఁ, దానన్ గతమాయుఁ డగుచు ♦ దానవుఁ డలుకన్.

వ॥ ఒక్కండ నిలిచె; నంత హరిబ్రహ్మాదిసకలనిలింపులు హర్షోత్కర్షంబునఁబుష్ప
వర్షంబులుఁ గురియుచు గలకలధ్వనులఁ జెలంగి; రయ్యెడ, 212

క॥ శూరుం డజాండ మవ్వలఁ, జేరి రణోద్యోగి యగుచుఁ ♦ జేరెను గుహునిన్
ధీరుఁడు సేనానియు దో, స్సారత రాక్షసు నెదిర్చె ♦ శౌర్యం బెసఁగన్. 213

వ॥ ఇట్లు గుహుండు నజాండాంతరంబునకుం జని దానవేంద్రునితోఁ బోరు ఘోరం
బుగా సలిపె; మఱియు నంతుండి వేఱొండు బ్రహ్మాండంబునందు నమ్మహాభుజ
లిరువురు ననన్యాదృశం బగు జన్యం బన్యోన్యం బొనరించిరి. 214

క॥ ఈరీతి నబ్జజాండము, లారూఢిగఁ బొచ్చి కడిమి ♦ నయ్యిరువు రొగిన్
బోరఁగ నది గని భయమున, వారిజగర్భాదివిబుధవర్గం బెల్లన్. 215

వ॥ హరిం గని యిట్లనిరి. 216

క॥ గరుడధ్వజ! శూరుం డిత, డరయఁగ మాయావి దుష్టుఁ ♦ డతివంచకుఁడై
సురవిభు సుబ్రహ్మణ్యం, దురమునకుం బిలిచెఁ బొలుచ ♦ దోర్గర్వమునన్. 217

వ॥ తద్వచనంబులు విని దేవదేవుండైన గుహుండు నజాండాంతరంబునకుం జనియె; నందుఁ బాపకర్ముండు నతివంచకుండు నగు నద్దైత్యేశుని గన్గొనియెనో లేదో కని దురం బూనర్చునెడ జయుం బెద్దెసం గల్గునో యెఱుంగము; మనంబున సందియంబు మహోభయంబు నయ్యెడు; నని పల్కిన, 218

క॥ వారివచనములు విని మధు, వైరియుఁ దలపోసి గుహుని♦వైభవమహిమా
భూరి కుతూహలయుతుఁడై, సారసుధాఘణితిఁ బలికె♦ సవభక్తితోడన్. 219

క॥ సురలార! వినుఁడు సాహో,త్పరశివుఁ డాషణ్ముఖుండు ♦ తథ్యం బరయన్
శరవిద్యాకౌశలమునఁ, బరగు మహాబలుఁ డతండు ♦ పోషిఁ దలిర్పన్. 220

ఆ॥ దేవవిభుని మహిముఁ ♦ దెలిసియుండిన మీకు, సందియం బిదేల ♦ డొదమందు?
నిఖిలపద్మజాండ♦నివహముల్ గ్రుమ్మరి,వచ్చు సత్వరముగ ♦ వగవ నేల? 221

వ॥ అని యి ట్లూరడిలం బలికిన హరివచనంబులు విని సురలు ముదంబునం బొదలి; రంత నంబరపద్మ్నుండు సకలాజాండంబుల మహోద్ధారంబుగా సంచరం బొనర్చి మగిడి నిజపురంబు సమీపంబునకుం జేరి కార్తికేయుఁ గయ్యంబునకుఁ బిలిచిన,

క॥ వీరమహేంద్రపురంబును, జేరి గుహుం డంత దనుజ♦సింహునితోడన్
బోరికిఁ దలఁపడె నప్పు డు,దారభుజావిస్ఫురత్ప్ర♦తాపప్రౌఢిన్. 223

వ॥ ఇట్లు తలపడినం గనుంగొని దానవసైనికులు రోషావేశంబున బాణవర్షంబులు గురియుచు గుహునిం జుట్టుకొనిన, 224

క॥ మందస్మితముఖుఁడై గుహుఁ, డందఱఁ దెగటార్చె నాజి ♦ నాక్షణమందున్
నందకధరముఖ్యామర,బృందం బవ్వేళఁ గురిసె ♦ విరుల ముదమునన్. 225

వ॥ అంత శూరుండు హతులైన నిజసైనికులను సైన్యంబులతోడ సమీపగతుండగు షణ్ముఖుఁ గని శోకాకులుఁ డగుచు నేమిసేయుం గలవాఁడ నని కొంత తడవుఁ జింతించి, 226

క॥ తన జనయిత్రి న్యాయను, ననవధికతపోగరిష్ఠ ♦ నాక్షణమందున్
మనమునఁ దలంప నదియున్, దనయునికడ కరుగుదెంచెఁ ♦ దద్దయుఁ బ్రీతిన్. 227

వ॥ ఇట్లరుదెంచిన తల్లిం గని కూర్మికొమరుం డగు శూరుండు పదంబుల కెఱిగి హతులగు నిర్దనుజుల మఱల బ్రతికించు మని ప్రార్థించిన నమ్మాయ తనూజాతున కిట్లనియె. 228

గీ॥ కార్తికేయుండు దలఁప సా♦హస్మహేశుఁ, డతని నిందింపవచ్చునే♦యదియటుండ
నస్మదుక్తులు విన కింత ♦ యతనితోడఁ, గయ్యమునకుఁ దొడంగితి ♦ గర్వనిష్ఠ. 229

వ॥ అది గావున నన్నితఁడు శక్త్యాయుధంబున సంహరింపంగలఁ; డది యట్లుండ నిమ్ము; హతులైన దైత్యుల బ్రతికింపవలయునేని సముద్రంబులో సుధామయంబగు మందరాచలంబు గలదు; దానిం గొని తెచ్చివఁ దద్వాయుసంస్పర్శనం

బున నిమేషమాత్రంబున మృతులెల్ల సజీవితు లగుదు; రని చెప్పి యమ్మాయ చనియె. 230

క॥ శూరుఁడు తద్వచనము విని, భూరి కుతూహలము దనరఁ ♦ భ్రూన్నత మగు కం
ఠీరవవాహన మెక్కి- యు, దారత సురలోకరక్షముఁ ♦ దాఁ గని పలికెన్. 231

—* శూరసప్తుఁడు పచ్చిరాక్షసులనందఱ బ్రదికించుకొనుట *—

వ॥ నీవు సత్వరంబుగా సాగరంబునకుం జని సుధామందరనగంబుం గొని తెమ్మనవుం డడియు నట్లు చని యప్పర్వతంబు శీఘ్రంబఁ దెచ్చిన నయ్యనసరంబున శూరపద్మ పుత్త్రు లగు భానుకోపప్రముఖులును దత్సోదరులు సింహవక్త్రాదులును మతి యుం దక్కిన రక్కసులును దత్పవనసంబు సోకినమాత్రంబున నిద్రమేల్కొను నట్లు లేచి, యిదేమి యుద్ధస్థలంబునఁ బడి యున్న దని తలఁచు, ఘోరంబుగాఁ గోలాహలంబు లొనర్చుచు, 232

క॥ పరిసరపతితాయుధములఁ, గరముల సంధించి వేగఁ ♦ సయ్యంబునకుం
దొఱకొను నాత్మీయులఁ గని, పరమానందమున శూరపద్మ్రుం డుండెన్. 233

వ॥ అంత నిందఱలోకరథంబుఁ గనుంగొని బహూకరించి నిఖలదివిజుల నిందించిన నదియు దూరంబునం గని మహాభయాన్వితులై యింక మీరి బాధ తప్పె ననియిదియె మనకుఁ బదపాఱి యని పల్కి- తమతమ యాయుధంబులు విడిచి నిజపదంబులపై నిరాశులై కొందఱు చక్రివాకరూపంబులుఁ, గొందఱు మయూరాకృతులుఁ, గొందఱు హంసపారావతశుకపికాద్యాకృతులు ధరించి దిగంతంబులకుం బగచి; రాసమయంబున మీరులు భూతసేనలు సేనాధిపతులు నడలుచు; నత్యంతచింతాసాగరంబున బిట్టు మునింగిరి. 234

చ॥ అది యఖలంబు జూచి దరహాసవిభాసురనక్షిపద్ముఁడై
సదయుఁడు గార్తికేయుఁ డురుశౌర్యధురీణుఁడు నిట్లె నచ్చటం
బదపడి శూరు నాజ్ఞ బహుపాపులు సింహముఖాది శూరులుం
గదిసిరి మణ్మఖ శిలభకొండము చిచ్చునుబోలె నుద్ధతిన్. 235

వ॥ ఇట్లు కవిసి యసురాత్ములు నిశాతవిశిఖంబులు గుహుపైఁ గురిసిరి. 236

గీ॥ వారియాటోపములుగాంచి వీరులెల్ల, భయమునొందిరిగుహుఁడంతఁ ♦ బాశుపతము
విమతగర్వాపహరమును ♦ వేగఁదొడిగి, పఱపెరణభూమి చానవ ♦ ప్రేతతిమాఁద.

వ॥ అదియు నుదీర్ణసర్పంబు నుత్పాదితకులిశంబు నుద్భూతవిషంబు నుదయదనంత రుద్రవినిర్మితంబు నుజృంభితదివ్యాస్త్రంబు నుచ్చావచజలధికల్లోలజాలంబు నుద్ధూతప్రళయకాలానలకీలంబు నగుచు నరుదెంచి తదస్త్రంబుల నిమిషమా త్రంబునం దునుమాడి యప్పర్వతంబును జూర్ణంబుజేసి దానవుల నెల్ల నొక్క- పెట్ట నిర్మూలనంబు గావించి మఱలి నిలింపసేనాధిపతిపాణితలంబునొందె; నా సమయంబున,

క॥ శూరుం డొక్కఁడ నిలిచె మ,హారణమండలమునందు ♦ నది గని దివిజుల్
శౌరికమలాసనులతో, భూరితమం బగు ముదంబుఁ ♦ బొందిరి మదిలోఁ. 239

వ॥ అంత శూరుఁ డుత్కటకోపాటోపంబునఁ గనలుచు వికటభ్రుకుటికుటిలేక్షణుఁడై యింద్రలోకరథంబుఁ గని వీరులను సకలభూతంబులను సేనాధిపతులం గని చని యుండగోళంబున నిలిపి కాచికొని యుండు మని యానతిచ్చిన, నదియు నతిజవంబున వారినందఱ మోహాక్రాంతులఁ జేసికొని పోయి యచ్చట నుంచి కాచుకొని యుండె; నంత, 240

ఆ॥ శూరపద్మఁడపుడు సుఖప్రీతుఁ డయ్యెను, వేల్పులెల్ల దుఃఖవివశులైరి
సదయహృదయుఁడద్రిజాతసూభవుఁ డాత్మ, సకలమదియు నెఱిఁగి సత్వరముగ.

వ॥ అనేకంబులగు మహాస్త్రంబులఁ బ్రయోగించిన నవి యతిరయంబునఁ జని తదీయధస్రులగు వారి మేల్కొల్పి యరదంబుతోడ నగ్గుహాంతికంబునకుం గొనితెచ్చి నిమేషమాత్రంబున, 242

ఆ॥ అంత రథము డిగ్గి ♦ యవ్వీరపుంగవుల్, సైన్యవరులు భూత♦సంతతియును
కార్తికేయుచరణ♦కంజంబులకు మ్రొక్కి, ప్రణుతిఁజేసి రెలమి♦భక్తిదనర.

వ॥ అయ్యవసరంబునఁ బరమాత్ముండగు నప్పార్వతేయుం డారథంబుం గని నీవు దురాత్మకుండగు దానవుని చొత కరుగవలదు; ఇందె వసింపు మని పల్కి-న యింద్రలోకరథంబు సంస్తంభించె; నంత, 244

క॥ శూరుం డది కని కనలుచు, నారాచంబులను గురిసె ♦ నగజాసుతుపై
ధీరత గుహుఁడవ్వాని వి,దారించె శరాళి గురియుఁ ♦ దద్దయుఁ గురిసెన్. 245

క॥ దానవుఁడు గుహుని శస్త్రవి,తానము దళితముగఁ జేసి ♦ తత్సారథి నెం
తేని శితాశుగవితతుల, నో నాటఁగ నేసెఁ గడు నతూనపౌష్కిన్. 246

వ॥ తదీయాస్త్రఘాతంబులఁ బవనుండు రక్షసిక్తాంగుం డగుచు రథచోదనంబునందు నశక్తుండై మొల్లంబుఁదక్కి నొల్లంబోయె; నయ్యెడ, 247

క॥ కని యదియుఁ గార్తికేయుఁడు, దనుజుని గార్ష్ణికముఁ దునిమె ♦ దారుణశరశ
స్త్రునికాయంబుల నంతట, ననుపమశౌర్యుండు శూరుఁ ♦ డతిరోషమునన్. 248

ఆ॥ సింహవాహనంబు ♦ శీఘ్రంబ డిగి శూల, ముఖలరిపువిఘాల ♦ మలరఁ బూని
ఘోరతరముగాగ♦గోలాహలముఁ జేసి, కొనుచు నరుగుదెంచె ♦ గుహుఁ బరిమార్చన్. 249

వ॥ అప్పుడు తదీయం బగు సింహవాహనంబు గర్జింపుచు షణ్ముఖరథాశ్వంబుల హతంబు గావించెఁ; దానవుండును శూలంబుఁ గుమారుపైఁ బ్రయోగింప నదియు ఘోరానలజ్వాలమాలికలు నతికరాళహాలాహలజాలంబులు నతిభయదభూతజాలంబులు ననేకాయుధవ్రాతంబులును సృజింపుచు మహావేగంబునఁ జనుదెంచు సమయంబున, 250

ఆ॥ గుహుఁడుదానిమీఁద ♦ ఘోరసాయకకోటిఁ, గురిసెనదియు వాని ♦ సరకుఁగొనక
వచ్చుచుండ మఱియు♦ వారక కులిశంబుఁ, బఱపె నివసుతుండు ♦ బాణహతిని. 251

వ॥ అక్కులిశంబు తదీయశూలంబును గరాళం బగు నిజముష్టిఘాతంబునం గీలించి గుహుపాణితలంబుఁ జేరె; నప్పుడు సుపర్వులు సంతుష్టాంతరంగు లగుచు, 252

క॥ శరజన్మ! కృపా భోనిధి!, సురితాత్ముని దైత్య సూతని ♦ నుగ్రమూర్తిరణో
ర్వర! మనుచక్షిణపక్షవైనతేయుని సోమసి ర్తీశ♦తనయుఁ భళా. 253

వ॥ అయ్యనసరంబున గుహుండు ద్విసహస్రంబు లగు ఘోరనారాచంబులు దానవుని వాహనంబులపైఁ బ్రయోగించిన నవియు గతప్రాణంబులై నేలంగూలె; నసురుండు సంహృతవాహనుండయ్యును బూలికోని స్థగ్రోధంబునఁ జలంబు నూల్కొల్పుచు భూతలంబున నిలిచి యత్యద్భుతంబును, ఘోరతరంబును, నత్యున్నతంబును నగు రథంబుగా నామకవిహంగమహితంబుఁ జొచ్చి నభంబున కెగసి,

క॥ ఆతతఘటతరఘటితో, భూతంబుల సకలభూత♦గణముల మీరి
వాతములన్నిం మోహా,స్వీతులఁ గావించెఁ జనులఁ♦విక్రమమెసఁగన్. 255

వ॥ మఱియు దండప్రహారంబులఁ గొందఱఁ జరణాఘాతంబులఁ గొందఱఁ విగతజీవులం గావించుచు నుపరితలంబునం భ్రమించుచు సబ్బుహులేయసారథిరథ రథ్యంబులం బొరిగొని భూతంబులు గొన్ని చిదిమి బరిమార్చి వీరాయుధంబుల భంజించి విహారింపుచుండ. 256

క॥ ఇది దైత్యుని చేష్టిత మని, యది నెఱిఁగి గుహుఁడు పోనీకఁ♦మార్గణకోటుల్
గదియించిన నాతఁడు ద,ద్రవ్వదరవాహితములు నణఁచెఁ ♦ బ్రబలాహితుఁడై. 257

—* ఇమ్మహాసంగ్రామంబు గుహుండును నసురుండు నెట్లు సంగ్రహించిరి *—

వ॥ మెండియుఁ దుండంబున ఘటించియు బాహుబంధంబుల విదారించియు మహోజవంబున సరితారగశైలంబులను జక్రివాళాచలంబులను భూనభంబులను బాతాళంబును డాయుచుఁ జెలంగుచు మెలంగుచు నిఖలభూతగణంబుల వీరులఁ గబళించి మగుడఁ బట్టివిసిపణంబుల దిగంతంబులు చలింప నిలింపసేనానిరథపరిభాగంబున మహారవంబున నాతతయు బరిభ్రమించు, 258

క॥ విహగేంద్రుఁడు నిజమని, గుహుఁ డద్భుత మంది యిట్టి శ♦కునితోఁ రణముఁ
విహితముఁ గాదని యయ్యెడ, మహిపైఁ దేరు డిగి నిలిచె ♦ మానుగ నెగుటన్. 259

వ॥ ఇందుఁ బవలోకించిన నతండు నయ్యాశ్వకోశ్వరుసన్నిధి వడసి యత్యద్భుతరూపంబుగా మయూరరూపంబు ధరించి నిజస్వామికిఁ బ్రణమిల్లి వినయంబున నిట్లనియె. 260

క॥ వేగమ దేవా! మదుపరి, భాగంబున నిల్చి దైత్య♦పరివృఢుతోడఁ
బ్రాగల్భ్య మడరఁ బోరుము, నా గుహుఁ డంగీకరించె ♦ నగుచు నన్వడ్క. 261

వ॥ అమ్మయూరం బధిరోహించి కోపంబుఁ గడుపర నవక్రీపరాక్రిమోద్రేకంబగు చక్రవాకంబుపైఁ బఱపిన, 262

మ॥ పటుకోపోద్ధతిఁ జక్రివాకము ముహుఃపక్షౌఘదృష్టిక్షతము ల్లఘువు నొంద సిక్థరసము ద్యచ్ఛుచుఘాతంబులన్ జటులప్రోక్షిమఁ బాదఘట్టనల భాస్వల్లీలఁ బక్కాడ ను ద్భటత న్మాని మయూరము న్వెఱచి సంతాపంబుఁ బొందె న్మదిన్. 263

వ॥ అదియుం గని గాంగేయుండు కోపాంతరంగుండై యారధాంగంబు శిరోవక్షోం ఘ్రిప్రదేశంబుల బహులనిశితశిలీముఖంబులఁ బఱపినఁ దద్బాణఘాతంబులం బడలి యొడల రుధిరపూరంబుఁ దొఱఁగఁ బక్షంబుల విదర్చుచు నెగసి సకలలోకం బులు భయంపడ సంచరించె. 264

ఉ॥ తారకవైరి యత్తరి ను దగ్గిత నెచ్చటి నున్న నచ్చటన్ సారెకుఁ బక్షిపై నిశితసాయకము ల్గురిసెన్ యుగాంతవి స్ఫారఘనాఘనంబుక్రియఁ ♦ జయ్యన నంత ఖగంబు షణ్ముఖుం జేరి ధనుర్విభంజనము ♦ సేయఁ గడంగి మహోజవంబునన్. 265

వ॥ ఇట్లు సవిధగతంబైన దానిం గని మహామహుండైన గుహుండు మండలాగ్రంబున రెండుఖండంబులు గావించి మహీతలంబునం గెడపిన, 266

ఆ॥ మగుడి యద్దురాత్ముఁ ♦ డొగి లేచి బ్రహ్మాండ,భిత్తి నంటఁ బెరిగె ♦ భీషణముగ నరుణచంద్రిపథము ♦ లనిలపథంబును, నడ్డగించె రోమ ♦ మతిశయిల్ల. 267

వ॥ అప్పు డబ్బుయంకరాకారంబు గనుంగొని శరజన్ముండు భర్త్సించుచు నతనిపై నిశిత విశిఖంబు లేసు బఱపిన నవియు మహోసముద్రీరూపంబు లగుచు భూమండ లంబు నిండి తద్భీషణాకారంబు నణంచె. 268

ఆ॥ అంత నసురుఁ డలిగి ♦ యంబుగూహపత్రై,ఘనతరంగములను ♦ నిదిసె గుహుని దానిమీఁద నతఁడు ♦ దావానలాంబక,శతముఁ బఱపఁ బీల్చె ♦ జలధిఁ బెలుచ.

వ॥ అప్పు డన్నిశాచరుండు పహ్నిరూపంబై వహ్నిసంభవు నెదిర్చిన నమ్మహాను భావుండు సహస్రవిశిఖంబులుం బ్రయోగించె; నవియుఁ బ్రచండవాయు రూపంబై తద్వహ్నిం జల్లార్చె; నంత, 270

క॥ వారక వైత్యుఁడు ఘోరస,మీరాక్షేపి చూని రా ♦ మోదికి గుహుఁడుఁ ♦ నారాచంబుల లక్ష ను, చారిపోక్షిమును బఱచెఁ ♦ దక్షిణ మవియ్యన్. 271

వ॥ మహాఘోరసర్పరూపంబులై వానిం గ్రసించె; నిట్లు తద్బాణంబులన్నియు దానవుత్తదూరీపంబులన్నియు హరించి మఱలం గార్తికేయునిం జెందెఁ; నివ్వి ధంబున నద్దేవదానవులకు నాల్గుదినంబులు పోరు ఘోరంబుగాఁ జెల్లె; నంత భూరుండు మాయారూపంబున,

సీ॥ మూర్తత్రయాకృతి ♦ నర్థించు నొక్కఁడ, నొక్కఁడ దనుజుఁడై ♦ యుక్కుమీరు
నిందాది రూపంబు ♦ లింపొందు నొకచోట, నొకచోట భూతమై ♦ యుండుమిగుల
వైశాచరూపమై ♦ భాసిల్లు నొకచాయ, నొకచాయ ఘోరపా ♦ వకుఁడు నగుచు
నంతకాకారమై ♦ యలరారు నొకకేన, నొకకేనఁ బవనమై ♦ యుద్ధవిల్లు
నుదధిరూపంబు గనుపట్టు ♦ నొక్కపట్టు, మేఘరూపంబునగుచును ♦ మెఱయుజ్వాల
నొక్కకడభూధరంబట్టి ♦ రెండొప్పమీరు, శూరుఁడావహామునమహా ♦ శూరుఁడగుచు.

వ॥ వెండి దిగంతదంతావళరూపంబులును శరభసింహశార్దూలమృగవిహంగరూపం
బులును సింహాస్యతారకభానుకోపాగ్నిముఖాదిరూపంబులును మంత్రిసేనాపతి
రూపంబులును ధరించియు నొక్కొక్కకోట నిజరూపంబులు దాల్చియు నొక
పరిదేశంబున నుండి వేరొక్కదిక్కునం గనుపడుచు నద్దానవప్రభు మహారావం
బున లోకంబుల శోకంబు నొందఁజేయుచున్న యెడ నఖిలబ్రహ్మాండాధారకులు గాంది
శీకులైరి. 274

క॥ సకలం బదియుఁ గనుంగొని, సకలేశుఁడైన గుహుఁడు ♦ సంస్మితుఁడై సా
యకములు సహస్రకోటులు, బ్రకటితముగ దైత్యమీఁద ♦ బఱపె నిట్టిడిమిన్.

వ॥ తచ్ఛరంబులన్నియు నసురాత్ము నొక్కొక్కరూపంబునకు సహస్రగుణితంబులై
వేఱ్వేఱం బోఁగొని మగుడి గుహునిజేరె; నంత శూరుఁడొక్కఁడుం డవశిష్టుండై
యుడుపుచొత్త నిలిచె. 276

—* కుమారస్వామి పిళ్ళలు సంహరము *—

క॥ పరమదయాంబుధి గుహుఁడా, దురితాత్మునిఁ దైత్యుఁ జూచి ♦ దోషాచర! భా
సురముగ నీరూపంబున్, బరికించితిఁ జూడు మింక ♦ నారూపంబున్. 277

వ॥ అని పలికి విబుధాగ్రిగణ్యుండగు సుబ్రహ్మణ్యుండవాఙ్మనసగోచరంబైన
విశ్వరూపంబు సూపె. 278

సీ॥ అంఘ్రితలంబున ♦ నవనీధరంబులు, పార్ష్ణిధులేఖను ♦ పరిపదములును
చరణాంగుళుల నుడు ♦ ల్వకుణాదైత్యార్కచంద్రులు ననంతర్బహిర్గుల్ఫములను
జంఘల మానులు ♦ జానుల సురమునీ, యింద్రజయంతులు ♦ నెలమిందొడలఁ
గటిబంధములయందఁ ♦ గాలంబు దుముఁడును, కటిసీమవసువ్రజులు ♦ గరిమఁదనరఁ
బార్శ్వములను సురలు ♦ ఫణులుగుహ్యంబున, శేషుఁడనుసుధయుఁ ♦ జెలువెసంగ
జగదుదయము నాభి ♦ శాస్త్రబులురసుండు, బ్రహ్మాదివులును ♦ బాహువులను.

వ॥ మఱియు యజ్ఞోపవీతంబున జ్ఞానంబు, కరంబున భోగంబు, రోమరూపంబున
నజాండంబులు, నంగుళుల నప్సరలు, కంఠదేశంబున శబ్దంబులు, వక్త్రంబున
దేవతలు, దంతంబుల నక్షత్రంబులు, జిహ్వయందు శివాగమంబులు, నోష్ఠదేశం
బున సప్తకోటిమహామంత్రంబులు, నాసికను వాయువు, నేత్రంబుల నిందు

భాస్కరులు, శోణిత్స్రంబుల దిశలు, లలాటంబునఁ బ్రణవంబు, శిరంబునఁ బరమాత్మ యగు సాంబుచ్చివుండు గలిగి యనేకాదిత్యసంకాశతేజోవిరాజమానంబై యేరికిం దేఁజూడ నలవిగాని యత్యద్భుతం బగు విశ్వరూపంబు సూపిన, 280

క॥ శరజన్మవిశ్వరూపము, బరికించి సుపర్వులెల్ల ♦ భయపడి యెంతే
శిరముల నంజలిపుటములు, విరచింపుచుఁ జేసి రెలమి ♦ వినుతులు భక్తిన్. 281

వ॥ అప్పుడు పరమపావనుండగు గృపాళుండు నగు షడాననుండును వారలం గని భయంబు వలదని యాదరించె; నంత శరీరపద్మ్మండు తద్విశ్వరూపంబు విలోకించి తనభాగ్యనకు బున లబ్ధానుండగుచు నాత్మగతంబున, 282

క॥ ఘోర మగు దుర మొనర్చి యు, దారపోషిమ సమస్త♦దనుజులఁ గూల్చెఁ
ధారుణి నీతని మహిమను, నరహరిగ సంస్తుతింప ♦ నాశ్చర్య మగున్. 283

వ॥ అదియునుంగాక ము న్నిం ద్రోకరధం బితనికి వశ్యం బయ్యె; నామాయ యీతనిమోహిల వ్యక్తంబ్ చనియె; మఱియు నవంతకోటిబ్రహ్మండకృతనివాసంబు నఖిలసురాసుగమానుషసహితంబు ననన్యసామాన్యంబు నగు రూపంబు సూపె; నింతకుమున్న్ కాఁ మాతయు సింహముఖుండును బహువిధంబుల నితని మహోమహిమంబు సెప్పిన వినక మూఢబుద్ధిం జేసి యజ్ఞుండనై యిమ్మహామహుని బాలిసుఁ డని తలంచితి; నితని పాదరోమంబుల సకలబ్రహ్మండంబులు గనుపడుచున్నయవి; ఇతండు పరమాత్మ యగు సాంబోత్పరశివుండు; సకలచరాచరాత్మకంబైన యితనివిశ్వరూపం బాపాదమస్తకంబును నేతోత్సవంబుఁగా నవలోకించితి; మఱియు నిమ్మహాత్మునిం ననవధికసౌందర్యంబు గనుంగొనుటకు బుద్ధిమొడమి యుడుగికున్నయది; పురాకృతం బగు మత్తపఃఫలంబునం జేసి నాయంతటం గృపాళుండై యిమ్మహానుభావుండు యిట్లంబున కరుదెంచె; సర్వాంతర్యామి యగు నిష్పరమాత్మునకుం బ్రదక్షిణనమస్కారస్తోత్రంబు లర్పించుటకు నామనంబు రంజిల్లుచున్నయది; మఱియు నమేయశౌర్యంబు ప్రస్ఫుటసూచకంబు లగుచు మదీయంబు లగు దక్షిణనేత్రభుజంబులు స్ఫురించుచున్నవి; శరీరనిర్వారార్థంబుగా నిట్లు పడుచుఁ జెంచి నన్నుఁ గృతార్థుం జేసె. 284

క॥ అరుదెంచె నన్నుఁ గరమున, హరియించఁగ నిమ్మహాత్మునఁ ♦ డదిభార మొకో
ధరణిని లీలామాత్రిం, బరయఁగ నీదేవవిభున ♦ కఖిలాత్మునకున్. 285

క॥ దేవపితతికి బ ఫమిుఁ, గావించుటవలనఁ గాదె ♦ కలిగెను నా కీ
దేవవరేణ్యుని పదరా,జీవద్వయభక్తిసంపఁ ♦ శ్రేయం బబ్బెన్. 286

ఆ॥ కొంద ఱజ్ఞులగుచుఁ ♦ గూడదరి మున్ను, దివిజబంధనంబు, ♦ దీన కాదె
యిప్పు డితనితోడ ♦ నే యుద్ధమొనరించి, పొందఁగంటి జగతి ♦ భూరికీర్తి. 287

వ॥ అని యివ్విధంబున దానవేంద్రుండు వితర్కించుచుండ నానమయంబున సుబ్ర
హ్మణ్యుండు వాని జ్ఞానంబుతోడఁ గూడ విశ్వరూప ముపసంహరించి పూర్వీనం
బగు నిజరూపంబుఁ గ్రహించె; నంత, 288

క॥ జ్ఞానవిహీనుం డగుచున్, దానవ్రఁ డతికోప మడర ♦ దారుణగతి నెం
తేని హసింపుచుఁ గరములు, మానుగఁ దట్టుచును శౌర్య♦మహిమ సెలంగన్.

వ॥ నాతోఁ గయ్యంబునకుఁ దొడంగ నెవ్వండు సమగ్రుం డగు నని పరుషంబులుఁ
బలుకుచు ననన్యాదృశం బగు మాయారూపంబు గ్రహించి నిమిషమాత్రంబు
లోననఁ బ్రేరకు లగు సుపర్వులం గబళించి బాలకు వధించెద నని మనంబునం
దలఁచి దురాత్ముం డగు నయ్యసురుండు విధిచోదితుండై, 290

మ॥ జగమెల్ల దిమిరంబు నిండఁగ నమ♦గ్నస్ఫూర్తి నత్యద్భుతం
బుగ నేకాంఘ్రి లసేకపాణివదన♦ంబు ల్భాసిల్ల మాయికం
బగు రూపంబు ధరించి యంబరమునం ♦ దా దైత్యవర్యుండు దే
వగణంబుల్ వెస మింగ హస్తములు శ♦శ్వత్పోషి సాచెన్గడున్.

వ॥ ఆసమయంబున సకలదేవతలు భీతచేతస్కులై భక్తిశరణ్యుం డగు సుబ్రహ్మ
ణ్యుని శరణుం బొందుచు దేవా! దయాసముద్రుండవు భక్తాభయపరిదుండవు
నీవు దనుజభయాకులచిత్తుల మగు మమ్ము రక్షించి మహాఘోరుం డగు నిర్దు
రాత్ముఁ దెగటార్పు మని ప్రలాపించుచు నెల్లెడలం బరచిరి; మయూరాకృతి
యగు నిందుర్యంబును శౌర్యధైర్యధ్యేయుం డగు నభ్రాహులేయు నట్లనం
బ్రార్థించె; నయ్యవసరంబున, 292

క॥ సురగణములవచనంబులు, శరజన్ముం డాలకించి ♦ సంపూర్ణకృపా
భరితాత్ముఁ డగుచు శాత్రవ,హరణోగ్రంబైన శక్తి ♦ నాక్షణమందున్.

వ॥ అద్దానవుని రెండుతునియలు గావించి రమ్మని పఱపిన నదియు నాదిత్యకోటిసమ
ప్రభాభాసమానంబై యగ్నికణంబులు గురియుచు మాయారూపం బగు
తిమిరం బణంచి శూరపద్మంబై మందమందగతి నేతెంచు నప్పు డతండు, 294

గీ॥ నాశరహితుండ నైనట్టి ♦ నన్ను శక్తి, యేమి చేయంగఁ గలదని ♦ యే పెనంగ
నట్టశూరుం బొనర్చుచు ♦ నలిగిమిగుల,నుగ్రుఁడగుచు దురాగ్రహ♦మొదవనతఁడు.

వ॥ సకలలోకంబులు సంహరించి నిమిషమాత్రంబున నర్భకుం దెగటార్చెద నని
తలంచి సత్వరంబుగాఁ జని సముద్రమధ్యంబు నొంది, 296

సీ॥ చటులానలజ్వాల♦జ్వాలాపరీవాళంబు, బహుళధూమచ్ఛటా♦భాసురంబు
కమనీయకాంచన♦ఘనపుష్పభరితంబు, శ్యామరక్తశలాటు♦సంయుతంబు
పద్మరాగోపల♦భవ్యపల్లవంబు, మేఘుళాళావళీ♦మేదురంబు
పద్మజాండకటాహ♦పర్యంతగతమూల, మురుతరచ్ఛాయ మ♦భ్యున్నతంబు

లక్షయోజనదూరసంలక్ష్యమాన, మగుచు దిక్పాలపురముల ♦ నాకర్షించి
బ్రహ్మవిష్ణ్వాదిలోకము ♦ ల్భయపడంగఁ, జూతభూజాకృతి ధరించె ♦ నురవిరోధి.

వ॥ అప్పుడు తదీయస్కంధంబుల ఘుష్టితంబు లగుచు మాతృకన్యాలోకనంబులు భయాకులంబు లయ్యె; సకలజగంబులు గంపించె; భూతలం బదరె; నధోభువన జాలంబులు వణఁకె; నాదికూర్మవరాహానంతహరిదంతదంతావళంబులు సంత్రాసంబు నొందె; తారకలెల్ల నెల్లెడలం డుల్లె; చంద్రసూర్యాది గ్రహంబులు గతులు దప్పె; నప్పుడు, 298

ఆ॥ కాందిశీకు లగుచుఁ ♦ గొందఱు దివిజులు, మేరుభూధరంబు ♦ సేరి రెలమి
కొంద ఱమరనరులుఁ ♦ గొబ్బునఁ, గైలాసపర్వతంబునకును ♦ బర్వులిడిరి.

—* కుమారస్వామి శూరపద్మునిశక్తిచే రెండుతునియలుగాఁ జీయుట *—

వ॥ ఇట్లు సురాత్మునిమాయం గనిగుహుపేరితంబైనయాశక్తి కోపంబునఁ బ్రళయకాలాగ్నిసదృశియు మహారావభీషణయు నగుచు సముద్రంబులు ఘూర్ణిల్లం జనుదెంచి చూతాగ్రంబు రెండువ్రయ్యలుం జేసిన, 300

ఆ॥ అంత దానవేంద్రుఁ ♦ డాభూరుహాకృతిఁ, దొలఁగి స్వస్వరూప ♦ మలరఁ దాల్చి
కడిమిమెఱయఁ గేలఁ ♦ గరవాలము ధరించి, యరుగుదేర మోగ ♦ నతని గదిసి.

వ॥ ఆక్షణంబ యాశక్తి తద్వక్షంబు విదారించి నిజప్రభాజాలంబుల జగంబులు వెలుఁగఁజేయుచు మఱల సురగణంబులు నుతింప గంగాతరంగిణియందుఁ గృతావగాహయై కృతార్థ యగుచు దేవదేవుం డగు గాంగేయునిపాణితలంబున నిలిచె.

ఆ॥ అంత రెండుమునియ ♦ లగుచు దానవు మర్దించి, బడిన నందునొకటి ♦ బర్హ్మియగుచు
మఱియుఁ తామ్రచూడ ♦ మగుచు వేఱొక్కటి, వెడలిగుహునికడకు ♦ వేగవచ్చి.

వ॥ అప్పు డవియు లబ్ధజ్ఞానోదయంబులై పరమభక్తిఁ గార్తికేయునకుఁ బ్రణమిల్లి సంస్తవంబు లొనర్ప సంతసిల్లిన సుబ్రహ్మణ్యుం డిందాగ్నిరూపంబు లగు ఒర్హివాహనకుక్కుటకేతనంబుల వీడ్కొని యమ్మయూరవాహనం బధిరోహించి యత్తామ్రచూడంబును నిజరథధ్వజంబున నుండ నియోగించిన నదియు నట్లు నిలిచి ప్రళయాంబుదంబుభంగి మహాభయంకరంబుగా నినదం బొనరింపుచు,

—* కూర్మపద్మాండి వరాహాదేవసములై సేవించుట *—

మ॥ గుహునిం బ్రేరిడి భూనభంబులు దిశల్ ♦ గోత్రంబు లంభోనిధుల్
మహితవ్యోమమఁ జుట్టి సత్వరగతిం ♦ బత్రంబు లల్లార్పుచున్
విహరించె న్గడు నాశిఖానళము త♦ద్వేగంబున న్మేరువున్
మ్మహి వాలె న్గలధు ల్గలంగె ధర కం♦పంబొందె నెంతేనియున్. 305

వ॥ మఱియు దిగంతంబులు నిండ వ్రైవారంబు లొనర్పుచు శేషవరాహకూర్మభోగంబులకు భయం బాపాదింపుచు మయూరంబు మేఘరూపం బగు హరి పరమేశ్వరు నెట్ల వహించె నట్ల దేవసేనావల్లభుం డగు సుబ్రహ్మణ్య వహించె.

క॥ సకలదిగంతములందును, బ్రకటితజవమొప్పఁ దిప్పి ♦ బర్హ్మరవంబున్
సకలేశుఁడు గుహుఁడు జయో,త్సుకుఁడై రణభూమి జేరె ♦ సురలు నుతింపన్.

వ॥ అప్పు డాసమరభూమిని వహ్నివాసవులు గుహోజ్ఝ గుక్కుటబర్హ్మరూపంబులు విడిచి నిజరూపంబుల శరవణోద్భవునకు భక్తిపూర్వకంబుగాఁ బ్రణమిల్లి సంస్తుతించిరి; భూతంబులు వీరులు సేనాధిపతులు బ్రహ్మవిష్ణుపరిముఖనిఖిలదేవతలు సంతుష్టహృదయులై దేవదేవుఁ బరివేష్టించి కోలాహలంబుల నెలంగిరి. 308

క॥ కరుణాపూరితదృష్టిన్, హరసూనుఁడు వారినెల్ల ♦ నవలోకించెన్
శరవణసంభవు నాశ్రిత,భరణంబును బొగడఁ దరమె ♦ భూపతికైనన్? 309

గీ॥ అంత శూరుండు హతుఁడైన యాలకించి, పద్మకోమలమొదలైన ♦ పత్నులెల్ల
పతివియోగంబునన్ దుఃఖ♦భరము నొంది, పావకజ్వాలలందును ♦ బడిరి వేగ.

వ॥ అంత శూరపద్మునతనయుండగు హిరణ్యుం డపుడు జనకునిమరణంబు విని శోకాక్రాంతుఁడై, 311

క॥ హా! తాత! సనితె లలి విన,వైతివి నాపలు కొకింత ♦ హతబుద్ధి ద్విషత్
కేతనమునఁ కుక్కుటమై, యీ తెఱఁగున నుండవలసె♦నే నీకుఁ గటా! 312

వ॥ మఱియు మయూరంబవై శాత్రవుని వహించితి వక్కుటకేతుఁ డని వగచి యతండంత సైనికులం గనిన బాధింతు రని మనంబునఁ జింతించి నిజగురుండగు శుక్రునికటంబుఁ జేరి పితృకృత్యంబులు నిర్వర్తించి ప్రభుశ్వర్యము క్షణభంగుర మని నిందించి మోక్షార్థి యగుచుఁ బరమేశ్వరేశ్వరుఁగూర్చి తపంబుఁ జేయుచుండె; నీకథాశ్రవణంబు సేయువారలకు సుబ్రహ్మణ్యకృపాలంబనంబున శత్రుబలంబుఁ దొలంగు; బుషిముఖంబున నేతదాఖ్యానంబు విని విష్ణువు మురాసురకాలనేముల నాఁటి గెలిచె; పితామహుండగు శుక్రునివలన విని మునిశ్రేష్ఠుండగు దధీచి శత్రుండగు త్రిపురుని జయించె; నని సూతుండు శౌనకాది మహామునులకుఁ జెప్పె. 313

శా॥ పాలేయాదిసుతాపదోద్ధరణకీ♦బాధోపగూఢక్రియా
లోలాభీకనికామభాసురకృపా♦లోకైకసంతర్పితా
త్రైలోక్యాఖిలభక్తలోకనిటలో♦ద్యద్వహ్నికీలచ్ఛటా
తూలీనీనవతారకాంతకపటలీ ♦ దుఃఖాబ్ధినంతారకా! 314

క॥ వ్యాళాభరణ! కరాళ, శ్వేళాభ్యవహార నిపుణ! ♦ శీతాంశుకళా
మౌళి! సముజ్జ్వల! నిరుపమ, కేళీధృతహారిణ! విబుధ♦కీర్తితచరణా! 315

—* ఖడ్గబంధము *—

పృథ్వీకాంతవృత్తము॥ హారహీరతారకాంబుధారి హారి భూరిభూ
భారతీవకేంద్రకేశ♦భావితాంఘ్రిసారసా !
సారమేరుశైలచాప ♦ సర్వలోకవల్లభా !
భారతప్రవీణ భృంగి♦భవ్యనాట్యలాలసా ! 316

గద్యః

ఇది శ్రీమదిందుధరసుందరపాదారవిందార్పితహృచ్ఛుతపతి సకలసుకవి
జనానుగ్రహపాత్ర సుగుణస్తోత్రపవిత్రచరిత్ర కాశ్యపసగోత్ర కోడూరి
యెల్లనార్యపౌత్ర శంకరామాత్యలక్ష్మ్యంబికాతనయ
వినయవిధేయ బాలసరస్వతీనామాంక వేంకటాచల
కవిప్రణీతంబైన శ్రీస్కాందమహాపురాణాంతర్గత
శంకరసంహితయందలి శివరహస్య
ఖండంబున యుద్ధకాండంబునందు
సర్వంబును జతుర్థాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ

శ్రీవాయు గురవే నమః.

శ్రీ స్కాం ద మ హా పు రా ణా ం తి ర్గ త

శివరహస్యఖండము

దేవ కాం డ ము.



ప్రథమాశ్వాసము.

రమణీయగుణాకర;
భైరకుతీలింగతనయ ♦ పన్నగహారా
ధార! మలువాగభుధారి
తీర్థరమణ దయాంతరంగ ♦ శ్రీశివలింగా! 1

వ॥ అవధరింపుము శౌనకాదిమహామునులకు సూతుం డిట్లనియె. 2

—* కుమారస్వామి బందిరు లగు జయంతాదుల విముక్తలనేయుట *—

క॥ అంత నుమానందనుఁడు జ,యంతప్రముఖామరాళి ♦ ననుపమకరుణా
స్వాంతతఁ దోడ్కొని రమ్మను, డెంతయువిని వీరబాహుఁ♦డెలమిఁ దదాజ్ఞన్. 3

వ॥ అతిరయంబునఁ జని కారాగృహబద్ధులగు జయంతప్రముఖనిఖలనిలింపులం గని తద్వృత్తాంతంబంతయు నెఱింగించి వారిచే వందితుండై వీరబాహుండు వారి నెల్ల గుహసన్నిధికిం దోడ్కొనివచ్చిన, 4

క॥ ఆ దివిజవ్రాతము గుహు, పాదాంభోజాతములకుఁ ♦ బ్రణమిల్లి మదిన్
మోదంబు దనర నుతు లా, పాదించిరి శ్రుతిమనోజ్ఞ♦ఫణితులు సెలఁగన్. 5

వ॥ అంత దయాళుం డగు కుమారుండు వారల కిట్లనియె. 6

క॥ సురలార! యిఁక మీరలు, సురలోకమునంకుఁ దొంటి ♦ చొప్పున సుఖులై
స్థిరభోగభాగ్యసంపద, లురుతరముగ ననుభవింపు♦చుండుఁడు వేడ్కన్. 7

వ॥ అనిన జయంతాదు లత్యంతసంతోషాంతరంగు లగుచు, నంత గుహాంతికంబున నివసించు యింద్రునిం గని యతని చరణాంబుల కెఱగిన నతండు వారలనుం బుత్తెంచి నం గాఁగిలించి పరమామోదంబునఁ దేలె; నప్పుడు, 8

క॥ వాతులైన వీరగణములు, క్షితిఁ దొలఁగిన భూతవరులు ♦ శీఘ్రాదిగ్ధవా
సుతు నాజ్ఞను పునరుజ్జీవితులై పూర్వాంబుపగిది ♦ వెసఁ గూడి రొగిన్. 9

చ॥ అలఘుదయాసముద్రుఁడగు ♦ నగ్గిరిజాతనుజుం డనుగ్రహం
బలరఁగఁ జూచె నాప్రణమ ♦ యాజిపురాత్మనిచేత ఖండితం
బులయిన యంగముల్ మగుడఁ ♦ బుట్టెను మిక్కిలి కోమలంబులై
యల నిజలావణ్యరూపవి ♦ నష్టుత మొప్పఁగ నొట్టి దొప్పునన్. 10

వ॥ తదనంతరంబ సకలశత్రుసంహారకుం డగు బాహులేయుండు సముద్భవిం
బిలిచి యప్పీరమహేంద్రపురంబు గబళింపు మనిన నప్పయోనిధి తదనుజ్ఞ
నప్పురంబును దరంగసంఘంబుల ముంచివేసె. 11

ఉ॥ అంత షడాననుండు సకలానుచరవర్గము వీరబృందముల్
చెంతను భూతసంతతులు ♦ జేరి భజింప మనోజ్ఞవాద్యముల్
వింతగ మోయఁగా మఱలి ♦ వేగమ చారువిలాసమూర్తియై
శాంతిపురంబుఁ జేరె బుధ♦సంస్తుతుఁ డెల్లెడ నస్తుతింపఁగన్. 12

ఉ॥ అంత సరోజబాంధుఁ డుదయాచలమందును బొల్చు బూర్వది
గ్దంతకరోధ్ధృతప్రకట♦కాంచనకుంభ మనంగ మ్రుగ్గు
ధ్వాంతనిశాటభూపుసుద♦వారణకారణచండకాండమై
తాఁ గనకచక్రమో యన ధరా♦మరవర్గకృతార్ఘ్యపాతుఁడైన. 13

క॥ ఆసమయంబున గుహుండు జగద్గురుఁ డగు మహాదేవుని షోడశోపచారంబులం
బూజించి, యప్పురంబున నుండి, 14

సీ॥ స్యందనాశ్వాళులై ♦ సకలసేనాతతుల్, సనుదేర వెండి ♦ సరభసమున,
బలనొప్ప దమతము ♦ ప్రాసానంబులమోఁద, నజముగుందాదులు ♦ నరుగుదేర,
నిర్ఝరతాపస♦నివహంబు లిరుదెస, శ్రుత్యతినోంకారముగా ♦ నుతు లొనర్ప,
ఛత్రధ్వజంబులు ♦ చామరంబు లెసంగ, వివిధవాద్యధ్వను ♦ ల్వి స్తరిలఁగ,
నశనిముక్కున గీలించి ♦ యరుణ చూడ, మరుగుచొచ్చు భూతకే♦కారవపరి
కంపితావనియగు కేకి ♦ గదిమనెక్కి, నరనగంబున కరుదెంచె ♦ భర్గసుతుఁడు. 16

వ॥ అప్పుడు, 16

క॥ మృగవక్త్రీభూతముల రొద, మిగుల బెదరి గుహల దూరె ♦ మృగవితతులువె
ల్లుగబర్వాకుకుటధ్వని, బెగడి భుజంగములగములు ♦ బిలములు సొచ్చెన్. 17

వ॥ అంత షణ్ముఖుండు బ్రహ్మర్షిదేవతులును గుహునిం గనుంగొని దేవా! యీపర్వ
తరాజంబున వసింపవలయు ననిపాఁతించిన విని సుబ్రహ్మణ్యుండు పూర్వంబ యే
నిందుఁడవలయు ననియాజ్ఞాపించిన యది మీరు బలికితిరి మేలయ్యె ననియంగీ
కరించి యప్పర్వతం బెక్కి విశ్వకర్మను రావించి యిం దొక్క రమ్యంబగు పురం
బు నిర్మింపు మనవుడు, 18

క॥ శరవణసంభవుననుమతి, సురశిల్పి సృజించె మిగుల సొంపు ♦ దలిర్ప
పురవర మొకనిమిషంబున, సుచిరమణిహేమధామ♦సుందరత దగన్. 19

వ॥ అంతఁ గుమారుండు పురవీధుల నెల్లెడల సేనాధిపుల నఖలభూతంబుల నుండ నియోగించి మయూరంబు డిగ్గి దివ్యంబైన నిజమందిరంబుఁ బ్రవేశించి సింహాసనారూఢుండై కమలాసనపర్యంకు లిరుగడల బలిసికొలుచ ననంతులు సకలోపచారంబు లొనర్పఁ గుతూహలంబున నుండి యంత షణ్ముఖాస్యులచేఁ బూజితుండై వారి కాత్మవిజ్ఞానం బుపదేశింపఁ దలంచి బ్రహ్మాదులం దమ తమగృహంబుల కరుగ నియోగించి తదనంతరంబ, 20

క॥ మునులకు నాత్మజ్ఞానం,బును జెల్వుచు నట్లయుండఁ ♦ బురహరసుతుఁ డం
తఁ నిలింపనాథుఁడు హరి, వనజభవాదులకు ననియె ♦ నరమృగుషణితి. 21

క॥ కర మర్థి నామనోరథ, సరణిఁ వినుపింతు వినుఁడు ♦ సకలేశ్వరుఁ డీ
శరవణభవుండు మనల, న్వరమృగపానీయహరణములఁ ♦ బాలించెఁగదా! 22

వ॥ అదిగావున, 23

మ॥ కరికుంభస్థనిఁ గంబుసన్నిభగళి♦న్మంజాతపత్రేక్షణా
గరభోరుఁ గనకోపమాంగలతికఁ ♦ కాంతామణిఁ మత్తున్నత
గరుణావార్ధికిఁ గార్తికేయునకు లో♦కత్రాత కే నిచ్చి వి
స్మరణం బెట్లు మొరస్తు మామకులు♦బుఁ ధన్యత్వ మొందఁగఁ. 24

వ॥ అనుడు శ్రుతిమధురంబు లగు నప్పలుకుల కభినందింపుచు నంగీకరించి ముకుందాదులు నిజమందిరంబుల కరిగి; రంతఁ బురందరుండు నిజమందిరంబుఁ జేరి శీఘ్రంబ గృహనివాసు లగు హర్షితనూజులం దోడ్కొనివచ్చుటకు భటులనియోగించిన వారతిగయంబునఁ గనకాచలంబునకుం జని పులోమజాగని నమస్కరించి శూరపద్మాదిదానవసంహారంబును దేవవిమోచనంబును దెల్పుటయు విని యద్దేవి పుత్త్రికతోడ నైరావతారూఢయై యపరాద్రికిఁ జని నానాలంకారయుక్తంబగు నింద్రభవనంబుఁ బ్రవేశించె; నాసమయంబున, 25

క॥ బందీకృతిమోచనులగు, బృందారకతరుణులెల్లఁ ♦ బ్రేమ స్వలభి
తుందరఁ గని పరిణమ్రిరి, నందనుఁడు జయంతుఁడు స్వర్గీణామమొనర్చెఁ.

వ॥ అట్లు పరిణమ్రిన శచీపురంధ్రి పుత్త్రుం గని కౌఁగిలించుకొని సకలదివిజాంగనల నూరడించె; నంత, 27

క॥ శరజన్మని కళ్యాణము, పరమప్రేమఁ సుపర్వపతి నిజసతికిఁ
సురసతులకుఁ జెప్పిన భా,సురతఁ హర్షించి రఖల♦సుందరు లపుడుఁ.

వ॥ అంత నంతఃపురంబు వెడలి శచీకాంతుండు బిడిజగణసమేతుండై షణ్ముఖుఁ జేరి తత్పాదారవిందంబుల కభినందనంబుఁ జేసి వినయంబున నిట్లనియె. 29

గీ॥ శూరపద్మాది దనుజులఁ♦బోరసణఁచి, సకలసురలను బ్రోచితి ♦ సాధ్యమెనఁగ
తము రొనంగితి రస్మత్స్వ♦దంబు నిపుడు, నీదయారసమహిమ వర్ణింపఁదరమె?

—* ఇందుఁడు కుమారస్వామికి కుమార్తె నిచ్చి పెండ్లి సేయు యత్నించుట *—

వ॥ దేవా! నీవు దివ్యమంగళవిగ్రహుండవు దేవదేవుండవు భీకరభీష్మపరిదుండవు. నీకేము పరిత్యుపకారంబు సేయ నెంతవార; మస్మదాదిసకలదేవతలం గటాక్షించి యిప్పుడు మత్పుత్రిం బాణిగ్రహణంబు సేయవలయు నని పునఃపునఃపరిణామంబులఁ జేయుచుఁ బార్థించిన విని యిందుకళాధరనందనుండు పురందరు ననుగ్రహించి భవన్మనోరథానుకూలంబుగా నెల్లియ తనకుం గల్యాణం బగుం గాక యని యంగీకరించి శీఘ్రింబ లెమ్ము పొమ్ము తత్ప్రియత్నంబున నుండు మని పలికి యిందుని సంతోషభరితునిం జేసిన, 31

క॥ అంత సురేందుఁడు సని సుస్వాంతత నిజధామమునకు ♦ చారుల సకలా
శాంతములకు వెసఁ బనిచెను, సంతసమున నిఖలబంధుజనములఁ బిలువఁ. 32

వ॥ మఱియు సురతక్షకునిం బిలిచి కల్యాణమంటపంబును వాపీకూపతటాకాదులను నిర్మింపు మని నియోగించిన, 33

సీ॥ మహనీయతరచిత్రమాణిక్య భిత్తికా, చకచకదీధితిభ్రాజితంబు,
బహురత్నకీలిత♦భాసమానోత్తుంగ, శాతకుంభస్తంభ♦సంభృతంబు,
పద్మరాగచ్ఛటా♦పటలవజ్రికవాట, హారినీలజాలశో♦భాస్పదంబు,
చంద్రికాంతోత్పల♦సాంద్రపరిభార్యమ్య, వేదికాసోపాన♦విలసితంబు,
భవ్యమరకతకుట్టిమ♦దివ్యతరము, శిఖరగతహేమకుంభవి♦జృంభితంబు,
నిమిషమాత్రంబు సృజియించె ♦ నమరశిల్పి, మంగలతరంబుకల్యాణ ♦ మంటపంబు.

వ॥ మఱియు ననేకంబు లగు వాపీకూపతటాకంబులు నిర్మించె; నిట్లింద్రుండు కల్యాణసంభారంబు లొనఁగూర్పుచుండఁ; గట జని భటజనంబులు ముచికుం దాది భూపాలకబృందంబును దిక్పాలకాదిబృందారకసందోహంబును స్కందోత్సవంబుం జూడ రమ్మనవుడు, 35

ము॥ ముచికుందుండు మహోత్సవంబు విని స♦మ్మోదాంబుధిం దేలుచున్
సచయాలంకృతు లిచ్చి తబ్భటులకున్ ♦ శీఘ్రంబ దంతావళ
ఖచయంబుల్ రథఘోటకపతితతుల ♦ పాదాతముల్ వెంటరాఁ
బ్రచురైశ్వర్యము మీఱి బంధుజనముల్ ♦ బారావళు ల్లొల్వఁగన్. 36

వ॥ నిజపురంధ్రీజనసమేతంబుగా నానాలంకారయుక్తుం డగుచు ననవద్యవాద్యఘోషంబులతోడ షణ్ముఖనివాససంశోభితం బగు సహ్యారంబున కరుదెంచె; నట్లన శిబికాందోళికారూఢులై సకలభూపాలకు లఖలదిగంతరులనుండి వచ్చి; రప్పుడు,

క॥ అనలుండు దండి దనుజా, గ్రణియుఁ బాశోవిభుండు ♦ గంధవహుండున్
ధనదుం డీశానుండున్, జనుదెంచిరి పెండ్లిఁజూడ ♦ సంతోషమునన్. 38

సీ॥ పత్నీసమేతులై ♦ పరఁగించి రప్పుడు సప్తర్షివుంగవుల్ ♦ సరభసముగ,
సంభోజబాంధవుం ♦ డమృతకరుండును, జనుదెంచి రతులితో♦త్సాహమొప్ప

సకలబృందారక ♦ సందోహ మరుదెంచె, నీప్సితఫలసిద్ధి ♦ యొసకమెనఁగ
సప్తమరుత్తులు ♦ సాధ్యులు సిద్ధులు, బితరులు వచ్చిరి ♦ ప్రేమదనర
గరుడగంధర్వకిన్నర ♦ గణము లురగ, యక్షవిద్యాధరశ్రేణి ♦ యఖలబంధు
సముదయంబును నేతెంచె ♦ సత్వరముగ, నిబుధసేనాని కల్యాణ ♦ విభవ మఱయ.

వ॥ ఇట్లు సనుదెంచి సకలజనంబులు నహరాచలబహిర్దేశంబుల సరిమద్యానపర్వ
మంటపంబులఁ గిక్కిరిసి; రంత, 40

మ॥ అనురాధ్యక్షుఁడు ప్రేమమీఱ ముచికుం ♦ దాది క్షమాధీశుల
గ్రిమమొప్ప సురమానిపంక్తి నుపచా ♦ రపక్రియం దేల్చి యో
గ్యగుణీమందిరసీమల న్నిడుదుల ♦ గావింప వారెల్లరుఁ
బ్రిమదం బంది తగ న్వసించి రచట ♦ న్భవ్యప్రభావంబుల. 41

క॥ సురభూతతతుల యువతులు, సురరాజపురంధ్రిఁ జేరి ♦ సాంపలరఁగఁ ద
ద్వరసుతను దేవసేనను, వరికించి ప్రణమ్రులైరి ♦ భక్తి దలిర్పఁ. 42

వ॥ ఇట్లు ప్రణమిల్లి యక్కామినీజనంబులు గజగామినీమతల్లి యగు న య్యమృత
వల్లినిం బెండ్లికూతుం జేసి రప్పుడు. 43

క॥ పాటలుబాడిరి ముగ్దగ, పాటలగంధులు నినాద ♦ పాటవ మొప్పఁ
బాటవకావారవములు, పాటిల్లెను శ్రుతిపుటైక ♦ బంధురలీలఁ. 44

ఆ॥ గరిమ ముగ్గుపెట్టి ♦ కల్యాణవేదికఁ, బద్మనయన లపుడు ♦ భద్రపీఠి
పై బ్రమ్మళంబుగాఁగ ♦ ప్రణతిని గూర్చుండఁ, బెట్టి వేడ్క నలుఁగు ♦ బెట్టి రెలమి. 45

చ॥ కరముల కంకణధ్వనులు ♦ ఘల్లు రనంగ నటింప వేణి ని
బ్బరపుమెరుంగు చన్నుగవ ♦ భారమునన్ నడుమ్ము వణంక వి
స్ఫురితవిలాస మొప్ప నొక ♦ సుందరి సంపెఁగనూ నె నమ్మినో
హరశుభగాతి కప్డు తల ♦ యంచె పికధ్వని పాటఁ బాడుచున్. 46

క॥ గందపుటటుకలిచే నొక, యిందునిభాననప్రమోద ♦ మెసఁగఁగ సమదిం
దిందిరవేణికిఁ జలకము, పొంపుగఁ గావించి విమల ♦ పుణ్యాంబువ్రులన్. 47

క॥ తడి యొత్తె నోర్తు కోమలి, పడతికి మృదుపటిమచేత ♦ బాగుగ చిక్కన్
నడలించి దువ్వి కుసుల, జడవేసెను చానయొప్పు ♦ చందానకునన్. 48

సీ॥ దివ్యాంబరంబును ♦ తెరవయొక్కఁ తె దెచ్చి, కమలాయతాక్షికిఁ ♦ గట్ట నిచ్చె
యెలనాగయొప్పు కం ♦ గులపైటసీరవి, కొ దోడుగనిచ్చెను ♦ సుదతి కెలమి
కలికియొక్కఁ తె వేడ్క ♦ తిలకంబు దిద్దె క్రొ, న్నెలడాలు తిలకించు ♦ నెలతనుఁగట
మంజువాణియొకర్తు ♦ నంజనంబును దీర్చె, గంజాస్యలోచన ♦ కంజములకు
కంబుకంఠికి చెలువొంద ♦ కర్ణయుగళి, రత్నతాటంకములు పెట్టె ♦ రమణియొకతె
నవనవాఘనవేణికి ♦ నాసనిడియె, నాణిముత్యంబుముక్కఁ ♦ నతివ యొకర్తు.

క॥ హారంబు లునిచె గళమున, సారసనేత్రికు నొకర్తు♦ సతియొక్కఁ డె సిం
గారించెను గరముల చెలు, వారఁగ మణికంకణంబు ♦ లంబుజముఖికిన్. 50

క॥ చంచలనేత్రికు నొకఁ డె స,మంచితనవరత్నకాంచి, మధ్యంబునఁ గీ
లించెను మగువయొకఁ డొరా,ణించఁగ నూపురము లునిచె ♦ నలతపదములన్. 51

క॥ యూవనపంకం బొకయిం,దీవరదళనయన యలఁదె ♦ దివ్యపౌష్పి
లావణ్యవతీమణికి శు,భావహముగ పాదయుగళి ♦ నంచితలీలన్. 52

వ॥ ఇట్లలంకరించిన యనంతరంబ, 53

ఆ॥ పద్మసంభవుండు ♦ పౌష్టిమ జనుదెంచి, త్రిదశవల్లభునకుఁ♦ దెలియఁ బలికె
గరిమ నిశ్చయించి ♦ కళ్యాణలగ్నంబు, సమయ మిది యటంచు ♦ సంతసమున. 54

వ॥ ఆసమయంబున తద్వచనంబులు విని యిందుర్యుండు హరిప్రముఖనిఖలసురగణం
బులతోడ సురాగ్నిగణ్యా డగు సుబ్రహ్మణ్యభవనంబున కరుదెంచి తత్పాదార
విందంబుల కెఱఁగి కృతాంజలి యగుచు నిట్లనియె. 55

—* కుమారస్వామి యింద్రాభిషేకమును పంక్తియాచి తులలి చెప్పుట *—

క॥ దేవా! మద్గృహమునకున్, రావలయు విలాసవతిని ♦ రమణీయాంగిన్
భావని నాతనయను బ్రే,మావహమున పెండ్లియాడ ♦ ననుపమలీలన్. 56

వ॥ అని పలికిన పురందరుం గని యిందుధరనందనుండు మందస్మితవదనారవిందుం
డగుచు నానందంబు డొందఁ బునరంగీకారంబు భాషింపఁ బ్రహర్షోత్ఫుల్లుఁడై సింహా
సనంబునుండి లేచి యతిరయంబున, 57

సీ॥ అంజలిపాణులై ♦ యమరులు సేవింప, నజముకుఁడులు పర్యుపాసింప జల్ల,
గంధర్వకిన్నరల్ ♦ గానంబు లొనరింప, వల వాద్యరవములు ♦ బరిఢవిల్ల
విపసాదోహంబు♦వేదఘోషము సేయ, మునిపుంగవసంస్తోత్ర♦ములు ఘటింప,
వృషదస్యవస్త్రులు♦వింజామరలు వీవ, రవిచంద్రు లాతప♦త్రములు దాల్ప,
దండధరుఁడు ఖడ్గముఁ బట్టి ♦ దండనిలువ, లలి నవాప్తకలక్షపీ♦ఠులును గొల్వ
రమ్యతరమగు సునమయూ♦రంబు నెక్కి, వెడలె నిర్జరసేనాని ♦ వేడుకలర. 58

వ॥ ఇట్లు వెడలి వొడియు నిజధ్వజవిరాజమానచరణాయుధభీషణనిర్ఘోషముఖరిత
హరిన్ముఖుండును, విద్యాధరవీణాగానవినోదమోదితాంతరంగుండును, రంభో
ర్వసీమేనకాద్యప్సరోజనలాస్యకేళీవిలాసవిలోకనోత్సుకుండును, పూర్ణకుంభ
సముజ్జృంభమాణ కరాంభోరుహ కలిత మునిగణసేవితుండును, లక్ష్మీవాణీ
పద్మిముఖ బృందారక సుమంగళ నీరాజన దీపికావిరాజితుండును, విబుధజనసమ
ర్పితసకలోపచారుండును నై మణ్ముఖుఁడు రాజవీథులు గడచి యిందిమందిర
ద్వారంబుఁ జేరి మయూరంబు డిగ్గి శుద్ధాంతంబుఁ బ్రవేశించె; నాసమయంబున,

సీ॥ తన విలోచనలస♦న్నాళధళ్యద్యుతుల్, నలుదెస పండువె♦న్నెలలు నింప,
తన సమున్నతపయో♦ధరకుంభయుగళంబు, గరిమ కొండంతవై♦ఖరిని మెరయ,

తన పాదమంజీర♦ఘనకింకిణీధ్వను, ల్లిలుకుమ్మోయలతో ♦ గలిసి మోయ,
తన కబరీమిళ♦త్కల్పసూనావళుల్, ఘుమఘుమనువాసనల్ ♦ గుమ్మరింప,
శతమఖునిరాణి యప్సర♦శతముగొలువ,గా నెదుర్కొని తద్వాద♦కమలయుగము
క్షీరధారలఁ గడిగి య♦ర్చించి వినుల, నొసఁగె నీరాజనంబు సొం♦పెసఁగ మిగుల.

వ॥ అంత నభ్యాగవంతుం డగు నాఁబికేయుండు నవరత్నఖచితంబు లగు సువర్ణపాదు కలు మెట్టి మందగతులం గల్యాణమండపంబుఁ జేరి యందు దివ్యసింహాసనా సీనుం డయ్యె నయ్యెడ; వారిబ్రహ్మాదిసకలదేవతలు తదనుమతి యథార్హాసనం బుల వసించిరి; ముచికుందాదులు కృతపరిణాములై యంజలిబంధంబులు జేసిరి; వీరభాహుపర్వముఖులగు వీరులు నుపచారంబు లొనర్చుచుం బరివేష్టించి; రంత.

మ॥ సుతుకల్యాణమహోత్సవంబు నరయన్ ♦ శుభ్రాశుకోష్ణీషధరుం
డతులప్రౌఢిమ ల్లజాసహితుఁడై ♦ హార్దోన్నతిన్ రత్నచి
త్రితమైనట్టి మహావిమానమునయిం ♦ దేఁబుతో నచ్చ న
పతిమానం బగువాద్యఘోషములు ది♦గ్భాగంబునన్ మోయఁగన్ 62

వ॥ అప్పు డమ్మహాదేవునిం జూచి సకలగీర్వాణులు లేచి కృతపరిణాములగుచు నత్యం తభక్తిబద్ధాంజలులై నిలిచిరంత, 63

క॥ గిరితనయతోడఁ బరమే, శ్వరుఁడు విమానంబు డిగ్గఁ ♦ జయ్యన నపుడున్
శరజన్ముఁడు తలిదండ్రుల, చరణాంభోజముల కెఱఁగి ♦ సంతోషమునన్. 64

వ॥ వినయంబుగా సంస్తుతించిన నమ్మహామునిం గంగాధరుం డాలింగనంబుఁ జేసి మాటిమాటికి శిరంబుమూర్కొని తృప్తిం బొందఁడయ్యె. 65

క॥ హరిసరసిజగర్భాదులు, పరమేశుపదాబ్జములకుఁ ♦ బ్రణమిల్లి నిరం
తరభక్తితోడ సంస్తుతు, లుపుతరముగఁ జేసి రసద్భ♦క్తోత్సాహమునన్. 66

వ॥ ఈశ్వరుండును వారలఁ గరుణావిలోకనంబునం గనుంగొనుచు వారితోడం గళ్యా ణమండపంబున కరుదెంచి నిజాధ్యాసమాగతదివ్యసింహాసనాసీనుండై తనూజు నంకంబున నిడుకొని సంతోషంబునంజెలఁగునప్పుడు సకలనిలింపులుం గుమార సమేతుండ డగు నుమానాథునిం గని పరిణమిల్లి రంత పద్మభవుం డిట్లనియె;

కీ॥ స్వామి! పరమేశ! భవదాజ్ఞ ♦ మన్ముఖుఁడు దేవతాద్రోహులైనట్టి ♦ దితిజవరులఁ
బ్రభనమునఁగూల్చివిక్రమ♦పటిమమమ్ము, బాధముప్తులఁ గావించె ♦ బరమకృపను.

వ॥ అప్పు డమ్మహానుభావుండు హరాచలంబున కరుదెంచిన నతని సంప్రీతుండయి వాఁడై యిద్రుండు నిజతనూజ నిచ్చి పాణిగ్రహణంబు సేయం బూనె ననితద్వృ త్తాంతంబంతయు శశాంకశేఖరున కెఱింగించిన 69

మ॥ శశిఖండాభరణుండు శంకరుఁడు శ♦శ్వత్ప్రేమ నాలించి చా
ల శిరఃకంపముచేయు చిట్లనియెఁ గ♦ళ్యాణోత్సవం బీ తిలో

కళరణ్యం డగు మత్కుమారునకు వేఁడ్క స్నీరు సేయంగ నీ
దృశసంతోషము జూడ వచ్చితిమిగా♦దే యిప్డు వాణీశ్వరా! 70

వ॥ అని పలికె; న త ముకుందుండు పురందరుదిక్కుం జూచి సుందరీరత్నం బగు భవ
న్నందనిం గళ్యాణావేషంబుతోడం దోడ్కొనిర మ్మనవుడు, 71

క॥ బృందారకపతి నందని, నందం బలరార మిగుల♦ నట దోడ్కొని తె
చ్చెం దనపియసుందరితో, నిందిర వాణియును గొలువ♦ నిరుదెసలందున్. 72

వ॥ అప్పుడు, 73

శా॥ బంగారందెలుమోమియ పాదయుగళిం, ♦ బల్గబ్బిపాలిండ్లపై
రంగుల్గుల్కెడు కంచుకంబు సెలగ♦ రాణించు వాల్చూపులం
సింగారం బెసఁగంగ మందగతితో♦ శీతాంశుబింబాస్య వ
చ్చెం గల్యాణవితర్డికిం బయిపయిన్♦ సిగ్గున మునం బారఁగన్. 74

సీ॥ కలికికెడదమీలా♦కలువరేకులలీల, టురణించు చెలికన్ను♦ లరసి యరసి
కనకకుంభంబుల గంతు♦కంబులమించు, కామినిపాలిండ్లు♦ గాంచి కాంచి
యెలదేటిపింపును♦ జలదమండలిగేరు, సుందరీమణివేణి♦ జూచి చూచి
తొలుకారుమించును♦ తళుకుబంగరుమించు, నెనయుగోమలిమేను♦ నెంచి యెంచి
యుత్సహించునుమదిలో♦నబ్బుచెలగు,మూర్ధషట్కంబుగంపించు♦మోహమంటి
భవుతనూభవుఁ డాకర♦పంచశరుని, బాహుపటిమకుఁగోనయ్యెఁ♦బలుకనేమి? 75

క॥ శ్వశురు లగు శైలకన్యా, శశిమౌళులకుం బ్రీపుల్ల♦జలజాక్షిసతిం
గుశలత ఘటించి లజ్జా,వశతం దలవంచుకొనియె♦ వల్లభునెదుటన్. 76

వ॥ అప్పుడు నిఖలగీర్వాణులు లేచి యద్దేవికి నమస్కరించి; రంత గిరిశోదండపాణి
యక్కరవాణిం గృపావీక్షణంబునం గనుంగొనియె; గౌరియు నశోకడలిని నిజ
కరంబున స్పృశించి యమ్ముగ్ధియనిద్దంపుచెక్కుటద్దము ముద్దిడియె. 77

క॥ మానుగ నాజగదంబిక, యూనెయ్యపుఁగోడలి న్మ♦హాదర మెసఁగన్
సూనుమణి పీఠమున నెం, తేనియుఁ గూర్చుండఁ బెట్టెఁ♦ దివ్యప్రీతిన్. 78

ఉ॥ ఎన్నదరంబె యింతిసొబ♦గెంతయు సిగ్గున మోము వంచి యా
కన్నులకల్క కంబునిభ♦కంధరచారువిలాసమొప్పఁ గో
గన్నుల దాయి నించి నిజ♦కాంతు మదాననదివ్యమూర్తిపై
చెన్నుగ నల్లగల్వవిరి♦సేసలు జల్లఁగ జల్లె నయ్యెడన్. 79

క॥ అబాహులేయ వదనం, బేబదినాల్గయ్యె నూట♦యెనిమిది యయ్యెం
బో, బాహువులం జిత్రం, బాకెడ నవరత్నహార♦ మపు డేసిరిచోన్ 80

వ॥ ఇట్లు దేవసేనాసేనాను లేకసింహాసనాసీనులై చెలంగుటం గని సురలు ప్రమోక్ష
సంతోషభరితాంతరంగులైరి. 81

ఉ॥ అంత సురేంద్రుఁ డిందుమకు♦టాత్మజదివ్యపదారవిందముల్
స్వాంతము రంజిలంగ విల♦సన్మణిపాత్రికఁ జేర్చి చొంగటం
గాంత పసిండిగిండి గొని♦ కొతుక మొప్ప జలంబు నింప న
త్యంతము భక్తితోఁ గడగి♦ యాచరణాంబుజతోయ మొత్తియ్. 82

—* ఖండ్యుఁడు కుమారస్వామికి కన్యాదానము సేయుట *—

వ॥ అనంతరంబ గ్రహించుటకు నొక్కచో నునిచి; మఱియు గంధపుష్పధూపదీపాది సకలోపచారంబులం బూజించి, 83

సీ॥ నవరత్నఖచితక♦నకకిరీటంబుల, నాయుశిరంబుల ♦నలరఁ బెట్ట
మాణిక్యమయములౌ♦ మరకతకుండలాల్, కర్ణభాగంబుల ♦గరిమ నిడియె
పచ్చరానిగ్గుల♦పతకముల్ ముత్యంపు, సరులును గంఠదే♦శముల నునిచె
నతులితవజ్రకీ♦లితకంకణంబులు, ద్వాదశకరముల ♦ వరుసఁ జేర్చి
పద్మరాగాంగుళీయక♦పతతి వేళ్ల, నిండ సంధించె భూషణ♦నివహ మిట్లు
వేడుకనలంకరించె న♦వ్వేల్పుచేఁడు, ప్రీతిమీఱఁగ మూర్మి జా♦మాత కెలమి. 84

క॥ దివ్యాంబరము లొసంగెను, భవ్యంబుగఁ దిగ్దివవిభుఁడు ♦ బ్రహ్మాదిసుర
స్తవ్యపదాంబుజయుగళుని, కవ్యయునకు సకలదేవ♦తాధ్యక్షునకున్. 85

క॥ మధుపర్కమిచ్చి కన్యను, విధిపూర్వకమొప్ప దివిజ♦విభుఁ డురుకరుణాం
బుధికిఁ గుమారునకున్ జగ, దధికర్తకు నిదియ భార్య ♦ యనియెడి ధారన్. 86

వ॥ అంత నిచ్ఛామాత్రంబునఁ బద్మగర్భుండు మంగళసూత్రంబు సృజించి కుమారుని కరంబునం దిడిన, 87

క॥ అంగనగళమునఁ గట్టెను, మంగళసూత్రంబు భువన♦మండలి కెల్లన్
మంగళము నొందనరగ న, య్యంగజహరసుతుఁడు హర్ష ♦మాత్మఁ జెలంగన్. 88

వ॥ మఱియు సుగంధికుసుమమాలికల నద్దేవికంఠంబు నలంకరించె. 89

సీ॥ తెరలఁ బట్టిరి వేగ ♦ దివ్యదుకూలముల్, క్షీరవారాసివీ♦చికలకరణి
దీపాలపళ్ళెరాల్ ♦ దెచ్చిరి చెల్లొంద, సుందరీజనములు ♦ సొంపుగులుక
మంగళాష్టకములు ♦ మానుగ నుడివిరి, మూనివరేణ్యులు ♦ మంజుఫణితి
గీతము ల్బాడిరి ♦ కిన్నరకామిను, ల్మనమదకోకిలకల♦స్వనము లొప్ప
నమితతూర్యమృదంగవా♦ద్యములు మ్రోసె, నిందిరాభారతీపతిము♦ఖోదుముఖులు
ఘుమఘుమామోదమందార♦కుసుమములును, సేసలునుజల్లి రెంతయుఁ♦జెలువు వెనంగ.

మ॥ నెలఁతా! దోయిట నింపు ముద్దియపుఁ బాల్ ♦ ల్నీదేవుమూర్ధంబులన్
బలుసి గ్లేటి కటంచుఁ బాణిసఖుఁడున్ ♦ బల్మారు భాషింపఁగా
లలి మందస్మిత మొప్ప నీమదుదయ♦ల్లజ్జోన్న తాస్యబ్జమై
తలఁబాల్ ద్రిప్పించెను కాంత కంకణరుణ♦త్కారంబు తోరంబుగన్. 91

వ॥ మఱియు సుగంధికుసుమమాలికలు నడ్డివ్రుకంబుసఁదు నలుకరించె. 92

క॥ ధవళంబులు స్వచ్ఛానులు, ధవళాక్షులు బాడి రపుడు ♦ దైవతగణముల్
దివినుండి పుష్పవర్షము, నవిరళముగ గురిసి రతుల ♦ హర్షం బెసఁగన్. 93

క॥ కమలభవుఁ డపుడు వహ్నిని, సమిధాద్యాహుతుల వేల్చె ♦ చతురత విధ్యు
క్తముగా దంపతు లగ్నికిఁ, బ్రమ మొప్పఁ బ్రదక్షిణంబుఁ ♦ గావించి రొగిన్. 94

క॥ లలనాలలామ మృదుపద, జలజముఁ దనకేలఁ గొనుచు ♦ శంభుతనూజుం
డెలస వ్వాలయఁగఁ జెంగట, శిలయుం దాకించె వేడ్క ♦ చిగురొ త్తంగన్.

క॥ ఆనంద మలర మది నెం, తేనియు దంపతు లరుంధ♦తీదర్శనముల్
మానుగఁ గావించిరి స, న్మానితవిభవాఢ్యు లగుచు ♦ మహిమ సెలంగన్. 96

క॥ సురలోకాధ్యక్షుఁడు భా, సురముగ నై వేద్యమొసఁగె ♦ సుధయు ఫలంబుల్
వరపేమపాత్రి నునిచెను, బరగ వధూవరుల కపుడు ♦ పరమప్రేమన్. 97

వ॥ అంత జగజ్జనకజనకులైన యప్పార్వతీపరమేశ్వరులకుఁ బ్రదక్షిణత్రయపూర్వ
కంబుగ నమస్కరించిన వారు గోడలిం గుమారునిం గారవమున గాఁగిలించి
కృపావలోకనంబుల నాదరించి; రంత, 98

సీ॥ పార్వతీశంకరులతోడ ♦ భద్రపీఠిఁ, బరగ వసియించి రవ్వధూవరులు ప్రేమ
నేత్రీవర్షంబుగా నంత ♦ నిఖలసురలు, వారలను జూచి మ్రొక్కిరి♦వాంఛలూర.

సీ॥ ఈజగద్బాంధవు ♦ రాజత్కరస్పర్శ, మెనసి యీపర్వ్వని ♦ యింపెసంగె
యిమ్మహాఘనుతోడ ♦ నింపొందగాఁ గూఁటి, యీతటిన్నిభగాత్రి♦ఖ్యాతిగాంచె
ఈకళానిధితోడ ♦ నేకీభవించుచు, నీచంద్రికాహాస ♦ యెంచఁదనరె
నీసుధామందారు ♦ నీప్సితం బరయంగఁ, బొందియీనగబోడి ♦ పొలుపెసంగె
నీకుమారుని వీయించి ♦ మురుకుమారి, సౌకుమార్యంబు రహిమీఱి♦చారులీల
ననుచుఁగొనియాడి రెల్లరు♦నతిశయముగ, దంపతులఁజూచిరా♦నందమునగ.

వ॥ అంత సకలదేవత లాశ్చర్యంబు నొంద నుమాశంకరు లంతరానంబు నొందిరి. 101

ఉ॥ అంత వధూయుతంబుగ మ♦డాస్యుఁడు మంగళవాద్యఘోషముల్
స్వాంతము రంజిల స్వనుచు ♦ సర్వసుపర్వులఁ బంచి యిచ్ల క
త్యంతము ద్వారపాలకుల ♦ ద్వారముల న్నియమించి నెమ్మదిన్
సంతసమొప్ప కేళిసద♦నంబును జేరి విలాసధుర్యుఁడై. 102

—* కుమారస్వామి దేవసేనలో కేళీగృహము సుఖించుట *—

చ॥ చికిలిపసిండికాంతిగల ♦ చిలుకలకొప్పును దీర్చినట్టి మే
ల్బుకి నెలపట్టెమంచమున ♦ జాజులపానుపుపై గుహుండు కో
రిక కుచచంచరీకచికు♦రన రమణీమణి దేవసేనఁ గో
రికచిగురొ త్తఁ గూడి చెల♦రేగ మనోహరకేళిఁ దేలుచున్. 103

సీ॥ అతివకు నొకకేల ♦ హారంబు లునిచెను, కలికికై నొకకేల ♦ గంధ మలదె
కొమరొప్ప నొకకేల ♦ కొప్పును సవరించె, పొందుగ నొకకేల ♦ పూలుముడిచె
నొకకేల తాంబూల ♦ మొసఁగెను పణతికి, చెక్కి లి నొకచేత ♦ నొక్కి మిగుల
మకరికాపత్రము ♦ లొకచేత లిఖియించె, కళ లంటి యొకచేత ♦ గడుఁజెలంగ
రవికముచియును నొకకేల ♦ ర క్షి విడిచి, నీవి సడలించె నొకచేత ♦ నెలత కెలమి
యొక్కచేతను, గిలిగింత ♦ లొనర సలిపి, కాంతి నెంతయు నొకకేలఁ ♦ గాఁగిలించె.

వ॥ ఇట్లంతఃపురంబున దేవసేనావిభుండు ప్రియాంగనతోడ కేళీవినోదంబున నుండె; నంత పురందరుండు ముచికుందాది భూపాలకులను, బృందారకులను, ఋషివర్యులను యథాయోగ్యంబుగా కల్పవృక్షసముద్భవంబు లగు నానర్ఘ్యమణిభూషణాంబరాగుల సంభావించి వారలనాదరా యథాస్థానంబుల కనిచి తానును శచీసుందరితోడ గృహంబున సంతోషంబున వసించె; నంత, 105

క॥ కతిపయకాలం బచ్చట, సతితోఁ గ్రీడించుచుండి ♦ శరసంభవుఁ డా
శతమన్యునకుం గరుణా, మతితోఁ బట్టా బు నిట్టు♦నదిఁ దలఁచె వెసన్. 106

క॥ భూతగణంబులు వీర, వ్రాతంబులు గొలువ వివిధ♦వాద్యంబులతో
ఖ్యాతిగ గృహంబు వెడలెను, గాతుకమున నిందునగర♦గమనోత్సుకుఁడై. 107

వ॥ అప్పు డవ్వాద్యధ్వనులు విని హరి బ్రహ్మాదిదేవతలతోడ దేవసేనానిదండకుం జనుదెంచె; నంత మనోజవం బగు రథం బభిరోహించి షణ్ముఖుండు కృతస్తోత్రపరిణాము లగు నిఖలవిబుధులఁ దనుతమవామాన బు లధిరోహింప నియోగించిన,

క॥ వారందరు వాహనముల, నారోహణముఁ ఘటించి ♦ యరిగిరి వెంటఁ
వారాసిఘోషమట్లను, వారక మోరిసెఁ సమస్త♦వాద్యస్వనముల్. 109

క॥ అరుదెంచి రపుడు కొండలు, వరధవళచ్ఛత్రశతులు ♦ ధ్వజచామరముల్
కర మర్థి గొనుచు వెంబడి, సరసీరుహబాంధవబింబ♦సంరోధముగన్. 110

వ॥ ఇవ్విధంబున విబుధసేనావిభుం డమరావతిపురంబున కరిగి యగ్నిదగ్ధంబును శూన్యంబును నగు దానిం గనుంగొని సురతక్షకునిం బిలిచి యిది పూర్వపరిచారంబుగా రచియింపు మనవుడు నతఁడు నిమిషమాత్రంబున నట్లన నిర్మించె; నయ్యవసరంబున, 111

క॥ మురవైరిముఖ్యదివిజులు, సురవర్షికి శిల్పిసహితమం ♦ జూచి ప్రియోక్తిఁ
గర మాదరించి యతనిని, నరుదెంచిరి వానితోడ ♦ హరసుతుకడకున్. 112

వ॥ ఇట్లరుదెంచి యదియు విన్నవించిన, 113

సీ॥ వారివచనంబు లాలించి ♦ తారకారి, వాహనము డిగ్గి భాసురో♦త్సాహ మొప్ప
నతిమనోహరమైనట్టి ♦ యాత్మగృహము, జేరి యందు సింహాసనా♦సీనుఁడయ్యె.

క॥ సురుచిరమణినిర్మితమై, నిరుపమ మగునట్టియాత్మ♦నిలయం బపుడున్
సురరాజవధూమణి శచి, పరమామోదమునఁ జేరె ♦ పణతులతోడన్ 115

వ॥ అప్పుడు షణ్ముఖుండు పార్శ్వవర్తి యగు చతుర్ముఖుం గని శతమఖునకుం బట్టాభిషేకంబుఁ జేసి శీఘ్రంబ రమ్మని యానతిచ్చినం గమలాసనుండు తదాజ్ఞ శిరంబున నిడికొని యపేక్షితంబులైన ద్రవ్యంబుల సంపాదించి యింద్రసదనంబున కరిగె; పుణ్యతరంబు లగు స్వచ్ఛోదకంబుల జంభభేది నభిషిక్తుం జేసి పట్టంబుఁగట్టి వాసిచేతఁ బూజితుండై మఱుడ గుహసవిధంబున కరుదెంచె; నంత,

మ॥ చెలువొందఁ సకలర్షిబృంద మొగి యాశీర్వాదముల్ సేయ, రం
భ లసత్సౌధి నటింపఁ, గిన్నరవరు ల్బాడంగ గీర్వాణులుం
గొలువంగా నిభసోపచారములతో ఁ గోతారి కొల్వుండ సాం
కులరం గొండొకకాల మంత మదిలో ఁ హర్షంబు రంజిల్లఁగన్. 117

వ॥ దేవదేవుం డగు గుహుం జేరి తత్పాదారవిందంబుల కెఱఁగిన సంక్రందనుం గరుణించి యప్పార్వతీనందనుం డి ట్లనియె. 118

క॥ పూర్వపరికారమునను న,ఖర్వశ్రేయంబుఁ దనరఁ ఁ గాంచును మిగులఁ
స్వర్వైభవ మని పలికి సు,పర్వాధిపు ననిచె నపుడు ఁ భవనంబునకున్. 119

వ॥ మతీయు హరిబ్రహ్మాదులను యథాస్థానముల కరుగ నియోగించి, నిజభవన ద్వారంబుల పీరుల నిలిపి, కాంతాసమేతుం డగుచు, తారకాంతకుండును శుద్ధాంతంబును జేరి, యత్యంతసంతోషంబున నుండె; నిట్లు చిరకాలంబు స్వర్లోకంబున వసియించి, యంత స్కంధాచలంబున కరుగ నిశ్చయించి, 120

క॥ వైకుంఠాదులఁ దమతమ, లోకంబుల కనిచె సకలలోకేశ్వరుఁ డా
శ్రీకంఠసుతుఁడు కరుణా,లోకనమున వారల న్విలోకించి యొగిన్. 121

వ॥ ఇట్లు పనిచి షణ్ముఖుండు దేవీసమేతంబుగా నతిసుందరం బగు రథం బధిరోహించి మహాబలుం డగు వీరబాహుండు సారథ్యం బూనరింప వీరసేనాధిపులతోడ నగ్నిలాసంబున కరిగి యందు రథంబు డిగ్గి యాత్మజననీజనకు లగు పార్వతీపరమేశ్వరుల పాదపద్మంబులకుఁ బరమభక్తితోఁ బ్రణమిల్లి వారలచేత నుపలాలితుండై తదనుజ్ఞ నిజపరివారంబుతోడ స్కంధాచలంబుఁ జేరి యందు దివ్యసింహాసనాసీనుం డయ్యె. పరమశ్రేయంబును, పుణ్యతరంబును నైన యగ్నిరిజాకుమారునివాహం బెవ్వఁడేనియు శ్రద్ధాసమన్వితుండై వినిన, పఠించిన నతండు దీర్ఘాయుష్మంతుండును, పశుపుత్రికళత్రాదిసకలభోగధురీణుండును నగుచు వర్ధిల్లు; నిది సత్యం బీయర్థంబునకు గుహుండు సాక్షి యగుచుండు; సందియంబు లే దని చెప్పి సూతుండు మొండియు నిట్లనియె. 122

ఆ॥ హరకుమారు నాజ్ఞ ఁ నబ్జజహరిముఖ్య,సురవరేణ్య లరిగి ఁ సుఖము దనర
నిజపదంబులందు ఁ నివసించి రెంతయు, గుహుని మదిఁ దలంచు ఁ కొనుచు నెలమి.

క॥ శూరుఁడు పెట్టిన బాధలు, సారెకు మదిఁ దలఁచి తలఁచి ఁ శకుండు మహా
వైరాగ్య మొంది నిందిత,నారీసంభోగుఁ డగుచు ఁ నతవదనుండై. 124

వ॥ మానంబున షణ్ముఖచరణకమలధ్యాననిష్ఠాగరిష్ఠుం డగుచు నుండె. 125

మ॥ అపు డాభావ మెఱింగి గీష్పతి సుపర్వాధ్యక్షునిం జేరి తా
నుపదేశించె రహస్యమందు రమణీపోత్తుంగవక్షోజకుం
భపరీరంభసుఖైకకారణము విభాజిత్పక్షినూనాస్త్రశా
స్త్రపరిజ్ఞానము సర్వము న్బటువచఃపాగల్భ్య మింపారఁగన్. 126

వ॥ ఇట్లుపదేశించిన విని పంచశరకళావిజ్ఞానధురంధరుండై పురందరుం డాత్మలోన,

చ॥ కలికిమెరుంగుచన్నుగవఁ గాఁగిటఁ జేర్చుచు వాంఛ లూరఁగాఁ
బలుచనిమోవికిం జిగురుపానక మాని విలాసినీమణిన్
గలయుట సౌఖ్యమెన్న మఱి కామినిఁ బాసిన సౌఖ్య మున్నదే
యిల నది గాన జన్మఫల మిందునిభాననపొందుఁ జూడఁగన్. 128

క॥ జ్ఞానైశ్వర్యబలంబులలో నెన్నఁగ పరమసుఖము లోకంబందున్
మానినిభోగమె సత్యము, మానిని నెడబాయ న్యాయమా ధన్యులకున్?

క॥ కొందఱు ధనలోభంబును, బొందుచు కామినులపొందు పొసఁగ దని వృథా
నిందింతురు నీరసులై. సుందరిభోగంబుకన్న సుఖముం గలదే? 130

వ॥ అని యివ్విధంబున వితర్కింపుచు, నిజగురుం డగు గురుని గృహంబున కనిచి
స్వారాజ్యంబునకు జయంతుని బట్టభిషిక్తుం గావించి యహోరాత్రంబుల సురేం
ద్రుండు సుందరీసురతక్రీడాపరాయణుండై యుండె; నప్పుడు, 131

క॥ స్వారాజ్యభరణమందు ను, దారనయపోషి మెఱయఁ దనరుచు సానా
సీరియు నశేషవిద్యా, పారగు సురగురుని జూచి పలికె నాకతటిన్. 132

మ॥ హరిపద్మాసనముఖ్యులౌ సురల నుద్యచ్ఛౌర్యధైర్యోన్నతుల్
దురితాత్ముం డగు శూరుఁ డాత్మకృషియందుం బంచి బాధించుటల్
ధర నేకర్మఫలంబుఁ జెప్పు మఖిలార్థజ్ఞానపారీణ! కాం
తురె యీమత్పలమేమియుం బురుషు లెందుఁ గర్మముం జేయకే. 133

వ॥ అని యిట్లు జయంతుండు వినయనమ్రుం డగుచుఁ బ్రణమిల్లి యడిగిన సురగురుం
డి ట్లనియె. 134

—* దేవతలకష్టములకుఁ గారణము సురగురుఁడు చెప్పుట *—

మ॥ మును దక్షాధ్వరమందు యజ్ఞవిభు శంభున్ సర్వలోకైకనా
థుని వర్జించి ముకుందుతోడ మనముల్ దుర్బుద్ధి హవ్యంబుల
గొని భక్షించిన తత్ఫలంబు నమరోగ్రంబైన యవ్వీరభ
ద్రునిచే గంటిమిగాదె నాఁడె యది వాకుల్వంగ ఘోరంబుగన్. 135

వ॥ తత్కర్మశేషంబు శూరపద్మవ్యాజంబున నిట్టిబాధం గావించెఁ; గర్మగతి నెవ్వా
రికిం గడవ నశక్యం బగు ననిన విని జయంతుండు మగుడ సురాచార్యున
కి ట్లనియె. 136

క॥ నలువకుఁ బ్రథమతనూజుం, డల దక్షుఁడు హరుని బిలువ ♦ కధ్వరదీక్ష
జెలఁగె నతఁడ పొందక త,త్సల మమరులు వొంద నేల ♦ తత్త్వజ్ఞనిధీ! 137

వ॥ ఈయర్థంబునందు నాకు సంశయం బయ్యె. దీనిం బరిహరింపు మని యడిగి నిలింపరాజసుతుండు తద్వృత్తాంతంబు క్రమంబున గురుముఖారవిందంబున నెఱింగి సంతుష్టాంతరంగుండై హృదయకమలంబున మహాదేవుం దలంచి శివనిం దకుల నిరసింపుచు నానందంబున రాజ్యపరిపాలనంబుఁ జేయుచుండె నని సూతుండు సెప్పిన మిగి శౌనకాదు లిట్లనిరి. 138

క॥ స్కందగిరిఁ జేరి గిరిజా,నందనుఁ డట నేమి చేసె ♦ నవ్యసుధాని
ష్యందం బిటు గులుక వచిం,పం దగు నోసూత! యదియు ♦ మాకు వినంగన్. 139

వ॥ అనుఁడు రోమహర్షణి యిట్లనియె 140

గీ॥ వినుఁడు ఋషులార! శక్తిస్థానీ, విష్ణులగుచు, వరగుణమతల్లి సౌందర్య♦వల్లి లవలి
కన్యకను గాఁ జేయుండు ♦ గాతుకమునఁ, బరిణయించినకథఁ దేట♦పరతు మీకు. 141

వ॥ అనిన శౌనకాదు లిట్లనిరి. 142

క॥ అచ్చెలువజనకుఁ డెవ్వం, డెచ్చట దానిఁ వరించె ♦ నీశతనూజుం
డచ్చపలాక్షికి నెందున, వచ్చిన లవలీసమాఖ్య ♦ పల్కుము సూతా! 143

వ॥ అనిన మునిపుంగవులకు సూతుం డిట్లనియె. 144

మ॥ పరగు న్యాయి గాంచి కాంచి నగర♦పాలితంబున న్వింతగా
బరిపూర్ణాఖ్యపురంబు కాంచనమణి♦ప్రాకారసౌధావళీ
స్ఫురదుద్యానవనీసరోవరమహా♦భూభృన్మనోహారియై
యురుపుణ్యాస్పదమై శుభప్రదమునై ♦ పోలెద్యదర్మావాసమై. 145

మ॥ ఒనరన్ త్వష్ట యనంతరత్న మగు ఖ♦ద్యోతున్ బ్రియత్నంబుతో
ఘనకాంతిన్ దగ సానదీర్పఁ గరిమం ♦ గల్పించుచక్రిభ్రమం
బున సాలంబు దనర్చు నప్పరమునం ♦ దభ్యున్నతస్ఫూర్తిన
ట్లను గాకుండిన దానితో నొరయ నేలా ♦ భానుఁ డశ్రాంతమున్. 146

చ॥ అనుగతపుణ్యసత్వసము♦దంచితమై ఘనపత్రితామరా
జనమునఁ బూని ఖేటవిల♦సద్విటపాలికి నాటపట్టునై
యనిశము చూడ్కికిన్ సఫల♦మై కనుపట్టుచు భూరిశాఖలన్
జననుతిఁ గాంచు నప్పరము ♦ సాలము సాల మనంగఁ జెల్లదే? 147

చ॥ పరగఁగఁ దత్పురీపరిఖఁ ♦ బద్మముఖుల్ జలకేళి సల్పు త
గ్గురుకుచకుంభసంకుమద♦కుంకుమపంకఘుమంఘుమాతివి
స్ఫురచురుసౌరభోన్నతులఁ ♦ బొందుచు సారె రసాతలంబునం
దురగలు భోగు లంచుఁ జెలు♦వొందఁగఁ బేరు వహింతు రెంతయున్. 148

సీ॥ బహుమనోహరములౌ ♦ పద్మాకరంబుల, పద్మాకరంబులౌ ♦ భవనములును
భవనగపతిమాన♦భవ్యసౌధంబుల, సౌధాశనద్రిమా♦సారవళుల
సారవనిఖలవా♦ద్యోరుమార్గంబుల, మార్గగగణముల ♦ మనుచు ధనుల
ధనురుదారపోషిఁ ♦ దనరు ధార్మికులను, ధార్మికగోష్ఠికిఁ ♦ దగినఘనుల
ఘనసమీరసదృశ♦కరినారిరాజుల, రాజులకును మనసు ♦ రంజిలంగఁ
జేయు నప్పురంబు ♦ శేషాహికైనను, భూగడనలవియగునె ♦ భూతలమున. 149

సీ॥ అరయ జడాత్మిత ♦ నంబుదావళిలంద, దోషాకరాస్తి♦తోవలయంద
ఖలసంపత్తియోగంబు ♦ కలమరాళులయంద, యపరిష్టయుఁ బంక,జాళులంద
బహుతరభంగాప్తి ♦ పాథోనిధులయంద, పరగ ద్విజిహ్వాత ♦ ఫణులయంద,
పాటింప వక్రిత ♦ బాలచంద్రునియంద, స్నేహాక్షయము దీప♦శిఖలయంద,
యురుతమోయోగ మద్రికం♦దరములంద, కార్శ్యమితయుఁదిలకింప♦గగనమంద
కానఁబడుగాని యొక్కింత♦యైన కొదువ, గనఁబడనుసువ్వె తత్పురీ♦జనములందు.

వ॥ ఆనగరంబున కనతిదూరంబున, 151

క॥ నానాతరుశోభితమై, మానివరేణ్యులకు నాశ్ర♦మపదం బగుచుఁ
భానుపద మంటి పోన్నతి, మానుగ లవలీసగంబు ♦ మహిమఁ జెలంగన్. 152

క॥ ఆనగము సమీపంబున, మానితధనధాన్యపూర్ణ♦మందిరుఁ డలరున్
భానునిభభుజవిరాజిత, నానారిపుతముఁడు శిబర♦నాయకుఁ డొకఁడున్. 153

క॥ నిరపత్యుండై యాతఁడు, నిరపాయవిపాదమునను ♦ నిరతము సుగుణా
కరమైన వధూమణితో, జిరకాలము పుత్రివాంఛ ♦ జేయుచు నుండెన్. 154

మ॥ అతిరమ్యం బగు నమ్మహానగవన♦పాంతంబునందున్ జగ
న్నుతచారితుఁడు బ్రహ్మబోధపురిపూ♦జ్యుండున్ మహాసత్వసం
యుతుఁ డీశార్చనసక్తచిత్తుఁడు శివా♦ఖ్యుం డొక్కమూనీంద్రుఁ డం
చితనిష్ఠ బరమాద్భుతంబుగఁ దప♦శ్శ్రీధుర్యుఁడై యుండఁగన్. 155

క॥ అత్తరి మునిచెంగటికిం, జిత్తము రంజిల్ల వింత♦చెలువు దలిర్పం
గొత్తపసిండినగల్ దగ, కొత్తిడు మేన సొకహరిణి ♦ గొబ్బున వచ్చెన్. 156

మ॥ ఇట్లు వచ్చిన యక్కురంగిని మునిపుంగవుం డంగజానలపరిప్లుతాంగుండై కనుం
గొనియెఁ; దదవలోకసమాత్తంబున నచ్చేణి గర్భంబు ధరించి యాశ్చర్యంబుగా
లవలీకుండమధ్యంబున బాలికామణిం గనియె. 157

గీ॥ కని విజాతీయమైనట్టితనయ నపుడు గాంచి భయవిహ్వలత నొంది ♦ గానఁ బఱచె
నంత నబ్బాల లవలీకుం♦డాంతరమున, రోదనం బిడఁ గలకంఠ♦నాద మొప్ప. 158

—* లవలీకన్య యరణ్యనిపాటునింటఁ బెరుగుట *—

మ॥ అసమయంబున నిషాదపుంగవుండు వీ్రయంగు కేదారంబుఁ గనుంగొన వచ్చుటకై

వచ్చి రోదనధ్వనిం జేయు హేమరుచిరాంగి యగు నబ్బాలికం గనుంగొని కుతూహలాశ్చర్యభరితుండై. 159

గీ॥ దానిఁ గొనిపోయి వేగంబ♦దయదలిర్ప, నిజవధూమణికై నిడి♦ నెయ్యమునను
పుత్రికోత్సవమొనరించెఁ♦బొలతితోడ, పుత్రికనుభామపోషించెఁ♦బొల్పెసంగ.

క॥ బాలామణి నానాఁటికి, లీలాగతి వృద్ధిబొందె ♦ లేదీవ వలెఁ
బాలేందురేఖ చందము, లాలితలావణ్యసుగుణ♦లక్షణనిధియై. 161

మ॥ చెలులం గూడును, బంతులాడు, పదమం♦జీరధ్వనుల్ మ్రోయఁగా
జెలగుం బాటలు పాడు, ముగ్గులకుఁ♦సింగారము ల్సేయు, బొ
మ్మలకుఁ గుజ్జనగూళ్ళవండు, లతలం ♦ బల్మారు పోషించు నా
కలకంఠీమణి తల్లిదండ్రి లలరం♦గా బాల్యలీలారతిఁ. 162

వ॥ ఇట్లు బాలక్రీడల ద్వాదశవత్సరంబులు చెరిగె. 163

ఉ॥ అంతఁ బురిందమాలితనయ♦న్నయనద్వయనిర్జితాంబుజఁ
జెంతకుఁ జేరఁబిల్చి కృపఁ ♦ జేసి మృదూక్తుల బుజ్జగింపుచుఁ
సంతస మొప్పఁ గొమ్మమడి♦చక్కఁదీఁ గావలిబంచె, బంపినం
గాంత వయస్యతోడ నటు ♦ గ్రక్కునఁ బోయి విలాస మొప్పఁగఁ. 164

శా॥ మంచం బెక్కి ఝణంఝణారవరణ♦న్మంజీరియై కంకణో
దంచన్నిక్వణము ల్సెలంగ విలస♦ద్ఫుల్లమ్మల్లముల్ వీడఁగాఁ
జంచల్లోచనచంద్రికల్ చెలయ నా♦ చందాస్య చాతుర్యముల్
మించం జారువిపంచికాధ్వనుల నెం♦తే దోలె నప్పట్టులఁ. 165

క॥ మునులార! వినుఁడు సెప్పెద, ననుపమలవలీనగంబు♦నందు జనింపఁ
వనితకు లవలీనామము, దనరెఁ వినుతింప మూని♦దైవగణంబుల్. 166

క॥ నవవికచపద్మనయనను, లవలీకన్యాలలామ ♦ లావణ్యవతిఁ
భువిఁ బరిణయింప శరవణ,భవుఁ డాస్కందాద్రినుండి ♦ పరమప్రేమఁ. 167

క॥ పరిపూర్ణపురనగంబున, కరుదెంచెఁ జెలువెసంగ ♦ నాసమయమునఁ
సురమౌని యగ్నేచ్ఛాసం,చరుఁ డగుచు న్వచ్చి లవలి♦శైలంబునకుఁ. 168

వ॥ లావణ్యవతి యగు లవలిం గనుఁగొని గుహుఁడత్తి యని మనంబునఁ దలంచి పరమభక్తి నద్దేవికి నమస్కరించి యప్పర్వతంబుననుండి పూర్ణాఖ్యనగరమహీధరంబున కరుదెంచి యందు దేవదేవుండైన స్కందునిం గని కృతవందనుండగుచు బృందారకమునిపురందరుండు తారకాంతకునకు నత్యంతసంతోషంబుగా లవలీకాంతవృత్తాంతంబునంతయుఁ దెలిపి యంతరిక్షపథంబునఁ గ్రమ్మఱి యథేచ్ఛం జనియె; నంత, 169

—* కుమారస్వామి లవలీకన్యను వివాహమాడి యత్నించుట *—

క॥ సుకుమారమూర్తి గుహుఁడా,సుకుమారతనూవిలాస♦నుదతీమణినిర్
వికచాబ్జముఖిని లవలీ,శుకవాణి వరింపఁ దలఁచి ♦ సురుచిరలీల. 170

సీ॥ బాలేందుసంకాశ♦ఫాలభాగంబుతో, కర్ణాంతనేత్రయు♦గ్మంబుతోడ,
కంబురేఖను గేరు ♦ గళవిలాసంబుతో, చంద్రికాచారుహా♦సంబుతోడ,
శ్రీవణకుండలిమణి♦చ్ఛవిసముత్కరముతో, సురుచిరకాంచనాం♦బరముతోడ,
ధృతబాణకార్ముక♦తతభుజలతలతో, నతులవిస్ఫురదలం♦కృతులతోడ,
మదనశతకోటిసౌందర్య♦మహిమతోడ,కొనుకుప్రాయంపురాజ♦కూపమునుబూని,
లవలిగిరికిని జనుదెంచి ♦ లవలిఁ గాంచి, శరభవుఁడు వల్కెఁ వరసుధా♦సరసఫణితి. 171

ఉ॥ ఎవ్వతె నీవు చంద్రిముఖ ♦ యెవ్వనిపుత్రివి నామ మెద్ది ని
న్నివ్వని కొప్పజేరుకడ ♦ నీగతి కావలియుండఁ బంచువా
డెవ్వఁడు తేనెలూర వచి♦యింపుము లజ్జ దొలంగి నీదు లే
నవ్వు ముఖాబ్జ మెట్టి లల♦నా! ననుఁ జూడుము సుప్రసన్నత. 172

వ॥ నీవు విజనం బగు కాననంబున నుచితం బెఱుంగుదువు గాన, 173

క॥ మృగయాయాసముచేతను, మగువా! శ్రమపడితి నీదు♦మధురాధరబిం
బగతం బగు సమ్మతం బా,నఁగ నిమ్ము రహస్య మగు వ♦నస్థలి నిచట. 174

వ॥ అని యిట్లు కుహనారాజకుమారుం డగు కుమారుండు నర్మాలాపంబులు పలుకు
సమయంబున, 175

మ॥ పరిమదం బొప్పఁగ వాద్యముల్ మొఱయ దర్పస్ఫూర్తిమై సారమే
యములుగా వెంబడి రా ధనుర్ధరులు కూర్♦రాకారులై భిల్లులె
ల్ల మహాభీకరలీలఁ గొల్వ మృగఖే♦ల వ్యాధనాథుండు వ
చ్చె మదిం గూర్మి దలిర్ప ♦ నాత్మజను వీక్షింపంగ నచ్చోటికిన్. 176

ఉ॥ అత్తఱిఁ గార్తికేయుఁ డఖ♦లామరనందనుఁడు దానిఁ జూచి యు
ద్యత్తరలీలఁ జింత శమి♦తాతపమై తగ నీడఁ జేయుచున్
గొత్తగ వేగివృక్షమయి ♦ గొబ్బున నిల్చె మహాద్భుతంబుగన్
నత్తరుశాఖలెల్ల నభ♦లాగమజాలము లయ్యె జయ్యనన్. 177

క॥ వచ్చిన యాశబరాగ్రణి, మచ్చిక దనరంగ తనకు♦మారీమణికిం
దెచ్చిన మధుఫలపిష్టము, లిచ్చి సుధాఫణితి ననున♦యించెఁ గూర్మిన్. 178

కం॥ వానిభటబలము చెంగట, మానుం గని చోద్య మంది ♦ మన మెన్నఁడు మ్రొ
గానము గద యీతరు వని, దానిన్ ఖండింప మదిని♦దలఁచిన యంతన్. 179

వ॥ వారల వారించి యప్పుళిందవరుండు పుత్త్రినిం గనుంగొని యిట్లనియె. 180

క॥ ఈతరువర మిచ్చటి కే,రీతిం జనుదెంచె నమ్మ! ♦ ప్రీతిసెలంగఁ
శీతలతఁ జేయునే యిది, శీతాంశునిభాస్య! నీడ♦చే నీ కెపుడన్? 181

ఆ॥ అనుడు తండ్రిఁజూచి ♦ యాచంద్రముఖి పల్కెఁ, నీమహీజ మన్నఁ ♦ డటుఁగ నిచట
నేమిమాయయొకొ్క ♦ యిప్పుడు సూపట్టె, భానుకిరణపంక్తి ♦ బారకుండ. 182

ఫ॥ అనిన తినయపలుకులు నిని నిష్పాదనర్యుం డి ట్లనియె. 183

మ॥ వనమధ్యంబున నిమ్నశృంపుహము భవ్యప్రోన్నతిఁ మించి నీ
కనపాయంబుగ నీశఁజేయుచు సహాయంబై యభీష్టార్థముల్
దనరం జేయుట పల్లనాథ్యతర దగఁ ♦ తన్వంగి! చిత్తంబునం
దు నొకింతేని భయంబు దీసివలదం ♦ దోహంగ నీ కేటికిఁ? 184

వ॥ అనపాయం బగు నీశఁజేయుచు, సహాయంబై యుండ ని మ్మని యిట్లు భిల్లవల్ల
భుండు వల్లీదేవియుల్లంబు రంజిల్లఁ బలికి యంత వనాంతరంబునకుం జనియె;
న ట్లతండు సపరివారంబుగాఁ జనిన యనంతరంబ, 185

ఉ॥ ఆనగజాత్మజుండు గుహుఁ ♦ డాతరుమూషము మాని తోడనే
మానవనాథరూపమయి ♦ మంజుళలాస మెసంగ పూర్వము
ట్లానలినాయతాక్షిఁ గని ♦ యవ్యభ్రతచాటువచోధురీణతఁ
మానిని గాంగిఁ లివ్మనుచు ♦ మాటికిఁ బ్రార్థనఁ జేసె నర్మిలిఁ. 186

వ॥ ఇట్లు ప్రార్థించిన యిందీవరనయన నయవినయభరితాంతరంగయై నదనారవిం
దంబు వాంచి మరందంబులు గ్రమ్మ నిట్లనియె. 187

మ॥ జగతీమండలి నేను హీనకులజ ♦ న్మంబొంది నాతండ్రి పం
పఁగ నిచ్చోట ప్రియంగుసస్యచయమున్ ♦ బాలింతుఁ బ్రీతిమిం
చఁగ నీ పుత్తమరాజనందనుఁడ వస్మత్తారతమ్యంబు లోకిం
త గణింప వ్వలదే వచింప నగునట్లు ♦ ధర్మంబె నీ కీయెడఁ? 188

క॥ బలగర్వోన్నతి మీఱఁగ, వెలయుచు రిచ్చట పుళిందపతులు నిను వా
రలు గాంచిరేని నోర్వరు, బలువడి దండింతు రవల ♦ బరుషింపుము వడిఁ. 189

వ॥ ఇవ్విధంబున నక్కలకంఠి కిరాతరాజకుమారుం డగు నక్కమారునితోఁ బలుకు
నంతలోన, 190

క॥ నానామృగములఁ బొరిగొని, మానితవాద్యములు మొఱయ ♦ మగుడి యచటికిఁ
సేనాన్వితుఁడై వచ్చెను, భూనుతవిక్రముఁడు శబర ♦పుంగవుఁడు వడిఁ 191

వ॥ తదాగమనం బెఱింగి, 192

శా॥ కేలం దండముఁ బూని తొగ్గలము నం ♦ఘోద్వింద్వముల్ ప్రావసల్
వేలాడఁ బలితోన్నతాంగము సము ♦ద్వేలంబు కంపింపఁగా
మ్రోలఁ వృద్ధకిరాతరూపుఁడు నిం ♦పుగ మీఱఁగాఁ జాల్చి వ
ల్లీలావణ్యవతీమనోహరుఁడు నిం ♦ల్చెన్ విస్మయం బొప్పఁగన్. 193

వ॥ ఇట్లు వృద్ధకిరాతవేషంబున నావల్లీనల్లభుండు మెల్లమెల్లనం జనుదెంచి భిల్లవల్ల
భునకు విభూతి యాశీర్వదించి యిచ్చిన నతం డావృద్ధునిం గని బ్రాహ్మణా!

నీ వెందుఁ బోనలయు నపేక్షితం బెయ్యది యని యడిగిన, 194

—* కుమారుఁడు వృద్ధభూసురుఁడై లసలని చూచుటయుఁ బలుకుట *—

ఆ॥ అనియె వృద్ధవిప్రుఁడు ♦ డా నిషాదునితోడ, వాఁడు పుట్ట చెట్టై♦నస్తువాఁడు
కూర్మిఁ దీర్థమునకుఁ ♦ గుఱికఁగ వచ్చితి, నిన్నఁ గే దృముఁకు ♦ సన్నుతగుణ! 195
క॥ అనవుఁడు విని శబరాగ్రణి, యనియెఁ ద్విజవర్య! కుఱికు ♦ ముఖలుఁగత్వా
వన మగు నీతీర్థంబున, ననుదినము సహాయ మగుము ♦ నస్మత్సుతకుఁ. 196
క॥ అని పలికి కూర్మితనయకు, మునుపలెను ఫలాను లొసఁగి ♦ మోదం బెసఁగఁ
దనభటసము దాయనుతోఁ, జనియెఁ బులిందాధ్యుఁ డాత్మ♦సదనంబునకున్. 197
ఉ॥ అంతట వృద్ధభూమిసురుఁ ♦ డంగజతాపయుతాంతరంగుఁడై
కాంతను జూచి, యోవికచ♦కంజదళాక్షి ! బహుతకుధాగ్రతఁ
శాంతి జనింప నన్నిపుడు ♦ సత్కరుణాయతి బోలు మన్న న
త్యంతకృపామతిఁ ముఖ్య♦లాములు వల్కి యొసంగ వేడుకఁ 198
వ॥ తాను భుజియించి పానీయం బఱిగిన, 199
ఆ॥ వనిత యనియె విప్ర♦నన్యునితోడ నీ, యబ్జినస్థకంబు ♦ నవలఁ బోవ
వికచపద్మయు ♦ మొకసరోవర మొప్పు, నందు మధురజలము ♦ లాని రమ్ము.
వ॥ అనిన వృద్ధుం డిట్లనియె. 201
ఆ॥ మార్గ మెఱుఁగ నేను, మధుకరనిభవేణి, ముసలివాఁడ నాకు ♦ మోదమెసఁగ
త్రోవఁ జూపు మిపుడు ♦ తోడను జనుదెంచి, తరుణి! నీకు చాల♦ధర్మమగును.
చ॥ అన విని కీరవాణి కరు♦ణార్ద్రమనస్కత నృద్ధవిప్రుఁ దో
డ్కొని చని చూపెఁ జెంగటను ♦ గోమలఫుల్లసరోరుహోల్లస
ద్ధ్వనమకరందబిందునవ♦గంధధురంధరతుందతుందిల
ధ్వనదళిపుంజమంజురవ♦ధామము నల్ల సరోలలామమున్. 203
క॥ జరఠద్విజుఁ డాకమలా, కరమున నాకంరపూర్ణ♦గా సలిలంబుల్
గర మర్థిఁ గోరి కర్మ్మఱి, నరుదెంచి సరోజనేత్రి ♦ కనియెఁ బ్రీతిఁ. 204
మ॥ కమలాక్షీ ! జలతృష్ణ దీరె నిపు డింక♦ నీకు సంభోగరూ
పమహాతృష్ణ జనించె మాస్పఁగదవే ♦ బాలన్ననీయోష్ఠబిం
బమరందంబులు గ్రోల నిమ్ము కరుణన్ ♦ బర్వేందుబింబాననా!
పరిమదారత్నమ ! నీపదాబ్జమునకుం ♦ బల్మారు నే మ్రొక్కెదన్. 205
గీ॥ మారుఁ డలరుతూపులు బలు♦మాఱు మీఁద
నేయఁ దొడఁగఁ గనుపేక్షింప ♦ న్యాయమగునె?
కాంత! కౌఁగిటఁ జేర్పు మే♦కాంతమందుఁ
గొమ్మ! విడనాడ కిపుడు ♦ కొమ్మ సన్న.

శా॥ ఏలే సిగ్గు కురంగలోచన! పరా ♦ కేలే సరోజాననా!
యేలే నిర్దయబుద్ధి నాపయి చ♦లం బేలే కటాక్షింపవే
యేలాతాలరసాలసాలవనిలో ♦ నె ట్లోర్తు నీమన్మథ
జ్వాలాపాలికి నన్నగాలికిని కూ♦జన్మత్తభృంగాళికిన్. 207

వ॥ అని యివ్విధంబున నవనంగశరసంఘాతజర్జరితాంగుండై జరద్ధరామరుండు వలికిన విని యక్కలికి యి ట్లనియె. 208

క॥ భూసురుఁడ వీవు వృద్ధుఁవు, భాసురవిజ్ఞాననిధివి ♦ పలుమరు పరిణతిగా
జేసెద వని పలెక్కదు నా,తో సరసములాడ నీకుఁ ♦ దోసము చనుమా. 209

క॥ అదిగాక యస్మదీయులు, పదపడి నినుఁ జూచిరేని ♦ భర్జింతురు నే
నిదె ముందరిత్రోవను బో,యెద నీవును వెనుకరమ్ము ♦ స్వేచ్ఛ జెలంగన్. 210

వ॥ అని యిట్లు వలికి యలరవిలుకానిములికి యగు నక్కలికి రాయంచనడ లడర పిరియంగుకేదారంబు సేరె నని సూతుండు వలికిన శౌనకాదులు విని యవ్వలి వృత్తాంతం బడుగుటయు. 211

మ॥ మరుదారాధ్యపదాబ్జభక్తిజనతా♦మందార! కారుణ్యసా
గర! కాల్యాణనిధానమూర్తి! భుజగ♦వ్రాతీవేయభూషోజ్జ్వలా!
మురభిత్పూజిత! దానశౌర్యవిలస♦న్మాహాగలక్ష్మీంద్రి భా
సురచిత్తాంబుజపద్మబాంధవ! భవా! ♦ సూచ్యర్జత్ప్రభావాన్వితా! 212

క॥ చందాల్పాకుందశారద, చందారక్మణిపరికాశ ♦ చారుశుభాంగా!
చందారక్వహ్నిలోచన!, చందరికాభరణ! మోక్ష♦సంపత్కరుణా॥ 213

మాలిని॥ దృహిణముఖదురాపా♦ స్తోకదివ్యస్వరూపా
బహుళజనితకోపా♦పాస్తనైత్యావలేపా
తుహినశృణికలాపా♦దూరితాశేషపాపా 214
మహితకుధరచాపా ♦ పూనిచిత్తప్రదీపా!

గద్య:

ఇది శ్రీమదిందుధరసుందరపాదారవిందార్పితహృచ్ఛుతపతి సకలసుకవి జనానుగ్రహపాత్ర సుగుణస్తోత్రపవిత్రచరిత్ర కాశ్యపసగోత్ర కోడూరి యెల్లనార్యపౌత్ర శంకరామాత్యలక్ష్మ్యంబికాతనయ వినయ విధేయ బాలసరస్వతీనామాంక వేంకటాచలకవి పరిణీతమైన శ్రీస్కాందమహాపురాణాంతర్గత శ్రీశంకర సంహితయందలి శివరహస్యఖండంబున దేవ కాండంబునందుఁ బంచమాశ్వాసము.

శ్రీశివాయ గురవే నమః.

శ్రీ స్కాం ద మ హా పు రా ణా ం తి ర్గ త

శివరహస్యఖండము

దేవకాండము.

ద్వితీయాశ్వాసము



దేవాంబానందన
మోదపద్మద భక్తలోక♦ముక్తిధానా!
వేదాంతవేద్య కలుష
చ్ఛేద శశాంకామలాంగ ♦ శ్రీశివలింగా! 1

వ॥ అవధరింపుము శౌనకాదిమహామునులకు సూతుం డి ట్లనియె. 2

శా॥ ఆలీల లవలీలతాంగి జన నె♦య్యం బొప్పగా వెంటనే
యాలోకైకశరణ్యుఁ డీశతనయుం ♦ డంచద్గతిం బోయి పో
న్మీలత్తామశరాగ్నికీలములకుఁ ♦ మే నోర్చకే జ్యేష్ఠు నా
స్థాలిత్యాణిక్యపాగరిష్టుని గజేం♦ద్రాస్యుం దలంచె న్మదిన్. 3

వ॥ ఇట్లు తలంచినమాత్రంబున, 4

సీ॥ మధుసారభరిమ ♦ మధుకరఝుంకార, కమనీయగండభా♦గములతోడ
కులమహీధరకూట♦కుట్టాకపటుతర, ధవళాంశుదంతకుం♦తములతోడ
గగనకల్లోలినీ♦కమలనాళోచ్ఛేద, చటులపరిశ స్తహ♦స్తంబుతోడ
భుజగలోకాధీశ♦భూరిస్ఫుటాహార, కరపాదవిన్యాస♦గరిమతోడ
పరిభయకాలాంబుదనినాద♦భాసమాన, భీషణోదారఘీంకార♦ఘోష మొప్ప
మత్తవేదండమూపై♦ మహిమ నిలిచె, నెదుట గజముఖుఁడద్భుతం♦బొదవనపుడు.

మ॥ కరిరాజాననుఁ డవ్విధంబున మహా♦గంధద్విపాకారమై
యురువేగంబున రాగ పద్మముఖ యా♦యుద్దండవేదండవి
స్ఫురణం గాంచి భయంబునన్ గుహుఁ గృపాం♦భోరాశినిం జేరి సిం
ధురభీతిం దొలఁగింపు దేవ! యిదె నీ♦తుల్ తావకాఙ్ఘ్రిద్వయుల్. 6

—* కుమారుఁడు నిజరూపమున లవలీతో సుఖించుట *—

వ॥ అని శరణాగతయై దరిఁజేరినం గటాక్షించి యకాంతకభయప్రదాతయై వృద్ధ

భూసురుఁడైన యాషణ్ముఖుఁడగణనాథునకునమస్కరించి వేడినసద్గజవదనుండు
తదూర్ధ్వపుండ్రంబుపసుపాఱించి యంతర్ధానంబు నొందె; నంత నిజభూషణంబులఁ దాల్చి,

ము॥ తరుణీయం బగు నవ్వనాంతరమునఁ ♦ రాజీవపత్రేక్షణ.
గొంతురొప్ప న్నెరిగొప్ప దువ్వి నగుచెక్కుల్నొక్కి సీతాకరనా
దములం గేల్కఁగ ఫల్లవాధరమునం ♦ దంతక్షతల్ జేసి నె
య్యాము విూఱంగను గౌగిలించె గుహుఁడా♦హ్లాదంబునం దేలుచున్. 8

వ॥ ఇట్లుండు షణ్ముఖుఁడగు నవ్వనదేవునిం గని భయంపడి లేచి పరమామోదంబునం బ్రణమిల్లి యు జలిహస్తయగుచు నమ్మంబువాణి యిట్లనియె. 9

క॥ కందొవవిందుగ నీదృశ,సుందరరూపంబు మున్న ♦ చూపక నీవి
ట్లిందుకు వంచించితి నను, నిందుకళాధరకుమార! ♦ యిట్టార్భకరా! 10

వ॥ అనుమానింపకు; భవద్విలాసంబు గనుంగొన నాశ్చర్యకరంబైనయది యని సుధారసంబులొలుకఁ బలికి లవలీదేవి శరవణోద్భవుని సంస్తుతించిన స్కందుండు మందస్మితవదనారవిందుఁడగుచు నిట్లనియె. 11

గీ॥ తరుణి! వినుము విష్ణు♦తనయవు మును నీవు! నన్నుగూర్చి తప మొ♦నర్ప భక్తి
యేను మెచ్చి నీయ♦భీష్ట మీఁడేర్పఁగఁ, గూర్మితోడ నిన్నుఁ♦గూడి తిపుకు. 12

క॥ రమణీ! ప్రియంగుకేదా,రమునకుఁ బో మ్మిప్పుడు నీవు ♦ రయమున నేనున్
గ్రమమున వచ్చెద ననవుము, కమలానన యీలకించి ♦ కడురాగమునన్. 13

వ॥ ప్రియవల్లభునకు నమస్కరించి యతనికిము న్నాకేదారంబుఁ జేర నచట, 14

ఉ॥ కాంతను దద్వయస్య కని ♦ కంజవిలోచన! యెంత బోయితే?
యింత విలంబ మేల? మది♦కీక్షణ! సెప్పఁగదే యటన్న నా
యింతి వచించె నోసకియ! ♦ యేను వినోదముగా తటాకమం
దెంతయుఁ గ్రొంకు వాంఛ జని♦యింపఁగఁ బోయితినమ్మ నావుఁడున్. 15

సీ॥ చక్కఁ అ లూనుసీ♦చక్కిరనిమ్మోవి, పరిమార్చి బా గయ్యెఁ ♦ బద్మగంధి
నిండుచందురుఁబోలు ♦ నీమోమునందున, స్వేదబిందువులొప్పఁ ♦ జిగురుబోణి
వెన్నెల వెఱజల్లు ♦ వెడదకన్నులగవ, కెంపుసొంపు వహించు ♦ కీరవాణి
ఘనసీలరుచు లొప్ప ♦ కప్పువె న్నెరిగొప్ప, వదలవింతగ యయ్యె ♦ వారిజాక్షి

గీ॥ యెంతఁ బడలితివో బాల! ♦ యేకతంబ, యరిగి యక్కో కాసార♦వరమునకును,
అధికసాహసమును బూని ♦ తబ్బునయన! యనుచు నర్మోక్తు లాడె♦యస్యయంత.

వ॥ ఇట్లాడిన చెలికత్తెపల్కులు విని వల్లీపల్లవాధరి నిజకృత్యంబు శంకించుచు నట్లనియె. 17

క॥ ఇందునిభానన! నాపై, నిందారోపణము సేయ ♦ నీతి యగునె? నీ
గంపోయికి నకట! నా,యుదము వెగటయ్యెనే న♦వాంబుజనయనా! 18

వ॥ ఇవ్విధంబున నన్యోన్యంబు నానుందరులు వివాదించు నవసరంబున, 19

కం॥ మృగయావ్యాజ బలరగ, జగదీశుఁడు మణ్ములుగు ♦ శరచాపధరుం
డగుచుఁ జనుదెంచి యట న,మ్మగువల గని యిట్టు లనియె ♦ మంజులఫణితిన్.

ఉ॥ బాలికలార! యిచ్చటికి ♦ భద్రగజం బరుదెంచె మద్భుజా
భీలశరా సముక్త శర♦బృందవిరాజితసర్వగాత్రమై
చాల పరాభవంబునను, ♦ జాడ నెటింగితిరేని మీర లి
వ్వేళ వచింపుఁ డన్న నలి♦వేణి వయస్య వచించె నెంతయున్. 21

క॥ నీసరిశూరునితోడను, భాసురముగఁ బల్కఁ బొమ్మ ♦ భవదీయభుజో
ద్భాసితశౌర్యం బోటికి, మాసన్నిధియందు నుడువ ♦ మాటికి నీకున్. 22

వ॥ అని పల్కఁ సఖీతనమనంబున, 23

మ॥ ఇతఁ డేఁ తే యిభరాజమార్గణమునం ♦ బెంపొంద నేతెంచి యీ
యతివం జూచుచు నున్నవాఁడు మదిమో♦హం బొప్ప యిక్కాంతయున్
గుతుకం బొప్పఁగఁ జూచుచున్న దితనిం ♦ గోరెఁ దగ స్వీయం
దతిసందేహము దోచుచున్న దని రో♦షావేశము న్నీఱఁగన్. 24

వ॥ అంత యాసఖి నిజకేదారంబునకుం జనియె; మయూరధ్వజుండు దానివెంటం
జని మృదూక్తుల ని ట్లనియె. 25

క॥ వలవదు కోపము♦పడిరో, చెలువా! మీయిరువురకును ♦ జిత్తం బలరన్
వలయు నభీష్టము లొసఁగెద, నలినాక్షీ కటాక్షదృష్టి ♦ ననుఁ జూడఁగదే! 26

వ॥ అనిన నద్దేవదేవునివచనంబులు విని వనజలోచన యి ట్లనియె. 27

క॥ లోలుఁడవో లే మృగాక్షిని, చాలా చూచెద వ దేల ♦ జనపాలక! యీ
బాలిక సిపాదకన్యక, నేలాగున దీని నిశ్చ♦యించెదు మదిలోఁ? 28

క॥ బహుతపము సేసె వ్యాఘ్రం, డహిశయనునిసత్కృపాక♦టాక్షముచేతన్
రహిమీఱఁ గనియె దీనిన్, మహిపతికిగాగ నృపకు♦మారకతిలకా! 29

వ॥ అనిన పార్వతీనందనుం డి ట్లనియె. 30

క॥ భిల్లకులోద్భవ యనుచున్, వల్లిం జులకంగ నాడ♦వచ్చునె మగువా?
ముల్లోకంబులకామిను,లెల్లం జెలికాలిగోరి కె♦నయేఁ? వినుమా. 31

ఉ॥ అనయనాంబుజాతయుగ ♦ మామధురాధరబింబవిభ్రమం
బానగుమోముచక్కఁదన ♦ మాకుచకుంభవిలాసవైభవం
బానదు మాకటీవిభవ ♦ మావడ యాజడ యాయొయారమా
వా నుతియింపఁగాఁ దరమె ♦ యాచతురాస్యునకైన ధారుణిన్. 32

చ॥ పలికెడి దేమి యింక విను ♦ ఫుంకజలోచన శాళిజాలఁ బూ
విలుతుశరాళి కేను, వలి♦వేణిని శీఘ్రమె యొప్పి మార్పు మా

జలరుహగంధి, నిర్దయత ♦ జవ్వని నాకును గూర్పవేని సొం
కలరఁగఁ జూపు చిత్రపట♦మందున నైన లిఖించి యిచ్చెలిఁ. 33

వ॥ అనిన యతనిపలుకులు విని సఖులలామంబు నీవంటి యభిమానశాలి కిది యుచి
తంబుగా దని యి ట్లనియె. 34

—* కుమారుఁడు రాకుమారరూపమున లవలిం గలియుట *—

చ॥ వదరగనేల నీ విటుల ♦ భామినిఁ దోడ్కొని తెత్తు సిప్పిం
బొదవఁగవేగ నీకడకు ♦ నుండుము వేడుకమీఱ నివ్వనిఁ
సుదతిని నన్ను జూచినను ♦ శూరులు భిల్లులు బాధసేతు రీ
పదియు నెఱింగి సారసద♦శాక్షిని బోవుము సావధానతఁ. 35

వ॥ అని యిట్లు కర్ణరసాయనంబు లైన వచనంబులు బలికి నిమిషమాత్రంబున
నాసఖులలామంబు లవలీసవిధంబున కరిగి పరిణమిల్లి యి ట్లనియె. 36

క॥ నీరూపురేఖఁ గనుఁగొని, యీరాజవతంసతనయుఁ ♦ డారామమునఁ
మారుని బారికిఁ జిక్కెను, గూరిమి విభు నతని నేలు♦కొమ్మా కొమ్మా! 37

వ॥ అని యిట్లు తదభిలాషంబుల విశేషించి యక్కామినికిం దెల్పి యాసుందరిం
దోడ్కొని తెచ్చి యారామంబున నొక్కచో నిలిపి వయస్య పుష్పోపహారవ్యా
జంబున నవ్వలకుం జనియె; నంత, 38

మ॥ చెలువు న్మీఱ గుహుండు వచ్చి లనలిం ♦ జెంతఁ బిలోకించె, నా
జలజాక్షియు, దేవదేవుఁ గని ల♦జ్జానమ్రయై లేచి యం
జలిఁ గావింపుచు మ్రొక్కి మ్రోల నిలిచెఁ ♦ సౌందర్య మింసొంద చం
చలతఁ మాని ధరావతీర్ణ యగు నా♦సౌదామినీవల్లి నాఁ. 39

మ॥ అపు డాయిందుకళావతంససుతుఁ డ♦య్యారామమం దొక్కచో
క్కలులేమావికురంగటఁ సమదభృంగ♦స్వానము న్గుల్కు నం
దపుఁబూజపరమందు సొంపుదనరఁ ♦ దన్వీమణిం గూడి నె
య్యపుఁ బల్కుం జెలివీనుదోయిని మరం♦దాసారముల్ గుప్పుచున్. 40

సీ॥ కసిడికుంభములతోఁ♦బ్రతిఘటించు నురోజ,యుగళిని నెలవంక♦లునిచియు నిచి
చక్కనినిద్దంపు ♦ చెక్కుటద్దంబులఁ, బ్రేమమీఱఁగ ముద్దు♦పెట్టిపెట్టి
తమి జిగుర్పుఁగఁ జాల ♦ తలిరుడా లెసఁగు తి,య్యనిమోవి తేనియ♦లానియాని
నంపెంగ లేదీవ♦సొం పెసంగెడు మేను, చెలువందఁ గాఁగిటఁ♦ జేర్చిచేర్చి
జడను నిండార క్రొవ్విరి♦సరులు జుట్టి, మట్టి మీరిన మోహంబు ♦ చిట్టకములఁ
గలిసి రతికేళిఁ దేలించె♦కాంత నెలమి, కుసుమశయ్యను సేనాని♦కొక్కెఁ లెసఁగ. 41

చ॥ ముదిత వయస్య యంత మది ♦ మోద మెసంగ వనాంతసీమ శా
రదవనసాంద్రకల్పతరు♦రాజిని సారెకు నిల్చినిల్చి పూఁ



కుమారస్వామి రాకుమారసంబుస
లవలించగలీయుట.

బొదలను దూరిదూరి తెలిపుప్పొడితిన్నియ లెక్కి-యెక్కి సొం
పొదవఁగ వచ్చి నవ్వెలఁదియొద్దకుఁ బువ్వులు గొంచుఁ గ్రమ్మఱఁ. 42

క॥ కొనితెచ్చినయూనిమల, వనజేక్షణజడను ముడిచి ♦ వైఖరిమీఱఁ
కనకాంగి నంతఁ దోడ్కొని, జనియెఁ గేదారమునకు ♦ సఖ వేగమునఁ. 43

వ॥ ఇట్లు నక్కి-దార బుఁ జేరి వల్లీదేవి గుహునిపొందు డెందంబునఁ గోరుచు విర
హాకుల యగుచు నుండెఁ; దదనంతరము ప్రియంగులపంట యుడుగుటయు నంత
భిల్లులు వల్లీదేవిని మాదిరంబునకుం దోడ్కొనిపోయిరి; తత్సఖయు నిజగృహం
బు సేరె. 44

మ॥ లవలీకాంత గుహుం దలంచి సుమ♦శ్చల్లజ్వాలసంతప్తమై
యువతీసంగతిఁ గూడ దెంతయును, బా♦యు న్గందుకక్రీడ, మా
ను విహారాసనభోజనక్రియలయం♦దు న్వాంఛ, నెంతేని భ్రాం
తివచింపుఁ మృగపక్షిశైలతరుపు♦ష్పి జూచి యశ్రాంతముఁ. 45

గీ॥ మాఁయు నిశ్చార్వులు జనింప ♦ మహిని వ్రాలు
కన్నఁగవ బాష్పము ల్రించు ♦ గడుభ్రమించు
నాఁకిచే గుంకు కళవళం♦బందు సారె,
చింతరోఁదును మూర్ఛను ♦ జెందు మిగుల.

వ॥ ఇట్లు విగతహాకుల యగుతనయాఁగని జననీపరిభృతిజనంబు లావేశం బని శంకించి
తన్నివృత్తికొఱకు కులదైవతగణంబుల భూపదీపనైవేద్యాద్యుపచారంబులం
బూజించిరి. 47

క॥ ఆవేళ వల్లిజననికి, నావేశము వచ్చి గుహుని♦యందలి యనురా
గావిర్భావము కోమలి, కీవగఁ గావించె ననుచు ♦ నెంతయుఁ బలికెఁ. 48

వ॥ ఇట్లు నిజవల్లభునిం జేరొక్కనిన విని యావల్లీదేవి మాఁయు బహువిధంబుల విర
హావిహ్వల యగుచు నుండె; నంత వల్లీనల్లభుండు పంట యుడిగిన యక్కి-దా
రంబుచెంతకుం జనుదెంచి, 49

క॥ అం దెల్లెడలఁ వల్లీ, సుందరినిం గానలేక ♦ స్రుక్కుచు గుహుఁడుఁ
డెందమున చింత నొందుచు, కందర్పశరౌఘదళిత♦గాత్రుం డగుచున్. 50

సీ॥ తిలకంబ కానవే ♦ తిలకభాసురఫాలఁ, గాంచన కానవే ♦ కాంచనాంగి
నబ్జంబ కానవే ♦ యబ్జసన్నిభనేత్రఁ, గుందంబ కానవే ♦ కుందరదనఁ
బున్నాగ కానవే ♦ పున్నాగనిభయానఁ, గనకంబ కానవే ♦ కనకనాసఁ
బాటలి కానవే ♦ పాటలిగంధిని, లికుచంబ కానవే ♦ లికుచకుచను
సిద్ధవసులార ! లోకక్ర♦సిద్ధులార !, నగమ్ములార ! విహంగప♦న్నగములార !
సరసనదులార ! కేళీకా♦సరసులార !, మెఱుఁగుఁబోణిని గానరే ♦ మీర లిపుడు. 51

చ॥ తళుకుమెఱుంగుచెక్కులును ♦ ధాలధళుల్ దులకించు తమ్మిరే
కులసరిబోలు కన్నులును ♦ కుందనపుఁబనటుల్ హసించు బల్
కులుకుచనుంగవం దనరు ♦ కోమలి మీయెడ డాగియుండినన్
జెలువుగఁ జూపరే మఱుగుఁ ♦ జేయక పూఁబొదలార! యిత్తఱిన్. 52

వ॥ ఇట్లనేకవిధంబుల నుమాకుమారుండు రమణిం గానక విరహాంబునం బొగులు
నాసమయంబున, 53

చ॥ కువలయపాలనక్రియకు ♦ గొబ్బున పట్టముఁ గట్ట యామినీ
ధవునకు సాంధ్యకింకరుఁడు ♦ తత్క్షణ మబ్ధిజలంబు దేర ముం
చు విపులహేమకుంభ మన ♦ సూర్యుఁడు గ్రుంకె పరాంబుధిన్ దదు
త్సవమునఁ గట్ట మూర్తికవి♦తానమునా నుడుపంక్తి భాసిలన్. 54

క॥ పరగె నుదయాచలంబునఁ, బరిపూర్ణకళావిలాస♦భాసురుఁ డగుచున్
సరసిరుహావైరి పాచీ,తరుణీమణిచేతి వజ్ర♦దర్పణ మనఁగన్. 55

మ॥ అపు డుర్వీస్థలి ఖండువెన్నెలలు పో♦ద్యజ్జ్వాలలై మించ గాం
చి పురారిప్రియనూనుఁ డిట్లనియె రా♦జీవారి! పాంథావళిన్
విభులక్లేశము బొందఁజేయుఁ దగునే? ♦ వేమారు నుద్వృత్తి మిం
చి భయిం రావల దెంతయు న్గటకటా! ♦ జీవారి వీ వెన్నఁగన్. 56

ఉ॥ నీరజవైరి! నీనడత ♦ నే నిఁక నే మని చెప్పఁ? దండ్రికిన్
సారెకు భంగముల్ సలుప ♦ సాగితి వెప్పుడు సత్సమూహముల్
వారక తేజమొందెనో భ♦వద్గతి చంచలవృత్తి జొప్పడన్
శూరులఁ గొట్టి యెంతయును ♦ సోదరిమందిరము న్బ్రసిద్ధిగన్. 57

ఉ॥ దూరవిమోగినుల్ మధువు ♦ దూర విశేషముఁ జెందఁ బూపొదల్
దూరుచు నేపుమీ రిపుడు♦దూరుచులన్ మయి దూసరంబుగా
నీరజకైరవవ్రజవ♦నీరజముల్ నెఱయంగ నించుచున్
మారుతబంధరప్రియత♦మారుతసంగతి వీరి కెంతయున్. 58

క॥ మదనాదర మెద యేటికి, మదనాదరకరుఁడ వగుచు ♦ మార్గణతతులన్
గదనాస్థ నీకుఁ జెల్లుం,గద నానాభువనములను ♦ ఘనశౌర్యనిధీ! 59

వ॥ ఇట్లు విరహభరంబున నిందు మందపవమానుల నిందించి, కందర్పుని భుజాపరా
క్రమంబు భంగించి, యగ్గిరిజానందనుండు సని మందగమనంబున లవలీసుందరీ
మందిరంబువెనుకం జేరి, 60

ఉ॥ ఇందునిభాస్య యిల్వెడలి ♦ యెప్పుడు వచ్చునొ, వచ్చి పోవు నా
ముందర లేనియల్ గులుక ♦ ముగ్గుగ నెప్పుడు బల్కుఁ, బల్కి సొం
పొందఁగఁ గూడు నెప్పు డని ♦ యువ్విళులూరుచు బొంచియున్నచో
భం దరుదెంచె సుందరివ♦యస్య ప్రియంబు జనింప నెంతయున్. 61

గీ॥ పెన్నిధానంబుఁగాంచిన ♦ పేదవోలె
దానిగనుఁగొని గుహుఁడుమో♦దమునఁజెలఁగి
యనియె నోకొమ్మ ! నీనేర్పు♦దనర నిపుఁడు
వాంఛితంబును జేకూర్పు♦వలయు నాకు. 62

వ॥ అనిన యతనిముఖంబు గని సఖు యిట్లనియె. 63

చ॥ సురుచిరలీల నాలవలి♦సుందరి నీనముఖంబు సేయ్ర నే
వెరవున్ననైన, నీవు విను ♦ విన్నప మొక్కటి, భిల్లవర్యులఁ
బరగఁ జరింతు రెల్లెడల, ♦ భావజకేళికి నిందుఁ గూడ దో
పురుషవరేణ్య ! దవ్వుఁగొని ♦ పోయి విలాసినిఁ బొందు మెంతయుఁ. 64

వ॥ అని యిట్లుపాయంబుఁ దెలిపి శీఘ్రంబ లవలీగృహంబున కరిగి కవాటంబుఁ దెఱచి
జననీజనకాదులు నిదాఘసక్తులై యుండ మెల్లన వల్లీలతాంగినిం దోడ్కొని
యాసఖిని షణ్ముఖసన్నిధికిం దెచ్చి మెచ్చులుగులుకఁ నిట్లనియె. 65

శా॥ బోయల్ జూచిన బాధ సేతురుసుమీ ♦ పూఁబోణి నివ్వేళ నిం
తేయత్నంబునఁ గాచియుండవలె నా ♦ నీనెయ్యమున్ దియ్యమున్
మాయజ్ఞేయమయందు నుంచవలెను♦మ్మా యంచుఁ దత్పాణియుం
దా యేణాక్షికరంబు లుంచె సఖు యత్యంతప్రియం బొప్పఁగన్. 66

వ॥ ఇట్లనిచి సకలోపచారంబులుఁ జేసి శరజన్మునకుం బ్రణమిల్లి వల్లిం గాఁగి
లించుకొని తదనుమతి వడసి వయస్య నిజగృహంబున కరిగె నంత. 67

క॥ వల్లీదేవియు గుహునకు, నుల్లము రంజిల్ల మ్రొక్కి ♦ యొప్పుగఁబలికెన్
వల్లభ ! నిశీథమున రా, జెల్లునె ? నామీఁది కరుణ ♦ చేతను గాదే ? 68

—* కుమారస్వామి లవలీదేవితోఁ గేళికారామంబుల సుఖించుట *—

వ॥ అనుపిన్నయురాలిపలుకులు విని మోమున చిఱునవ్వుఁ జెలంగఁ గ్రామపాలకులు
గానకుండ నాసుందరిం దోడ్కొని చని, దూరంబున నొక్కకేళికారామంబుఁ జేరి
యందు యమ్మందయానతోడ నిందుధరనందనుండు కందర్పకేళీవినోదంబుల
నుండెఁ; నంత, 69

ఆ॥ సకలభువనజయము ♦ సాధించి రహిఁ గెక్క, కాముఁ డిట్టుధనువ్రు♦కడకుఁ జెక్క
గగనరమకు నొక్క ♦ ఘనకాంతి పెంపెక్క, వేగఁబొడమె చక్క ♦ వేగుఁజుక్క. 70

మ॥ రమణుం బాసి మహాపదం బొగులు నా♦రాజీవనీకాంతకుం
బ్రియమం బొప్పఁ బ్రిభాకరాగమము శుం♦భల్లీల కాలజ్ఞసం
జ్ఞముల్ గాన త్రివాచకుం బలరఁగా ♦ చాటించునట్లుగ్ దిగ్భం
గి మహిఁ గూసెను తామ్రచూడవితతుల్ ♦ గేహగ్రిభాగంబుల. 71

మ॥ కమలాప్తుండు విపద్దశావశత వే♦గం బోవుచో యామినీ
దమయం దెంతయు దాచియున్న వసువుల్ ♦ దా గ్రమ్మఱి బొంద రా

గముఖంబుల్ గడువెల్లనైన యటులల్ ♦ గిన్నట్టి దీపంబులల్
విమలచ్ఛాయపరస్వముల్ నిలుచునే ♦ వేమారు గాఁ జింతించిన? 72

సీ॥ దోషాకరస్ఫూర్తి ♦ దండధరాజునుబోగ, పశ్చిమముఖముగాఁ ♦ బారదోలి
యపరిమితస్థ నగాంచు ♦ యలకైలవావరి, మునుమున్న మోములు ♦ ముడువఁజేసి
జగదజ్ఞతాపాది♦చటులతమోదైత్యు, నెఁజేసి గిరిగుహా♦లందుఁ దరిమి
దివిజాశనంబైన ♦ ధవళాంశురుచులను, దివిజాకెల్లను ♦ దిగులుపరచి
చక్రిముల నేలి యిందిరా♦సదనములను, బోంచి దిశలను బోధంబుఁ♦బొందఁజేసి
యవనిసురలనుసత్క్రియ♦లందుఁజేర్చి, ధర్మపథమొప్పుబద్మభాం♦ధవుఁడువోడిచె.

సీ॥ కస్యపమునిగర్భ♦కలశాబ్ధిరత్నంబు, నిగమభూరుహశిఖా♦నియతి ఫలము
పాకృవరంధ్రిమణి♦ఫాలకాశ్మీరంబు, మూర్తిత్రయవిలాస♦ముకురతలము
గగనకాంతాహస్త♦కాంచనవలయంబు, పద్మినీకామినీ♦భాగ్యలేఖ
ఛాయావిలాసినీ♦చారుమాంగళ్యంబు, ధ్వాంతమహాటవీ♦దావవహ్ని
కాలపురుషుని పద్మరా♦గంబు తాళి, సకలపుణ్యపరంపర♦జన్మభూమి
కలువజనరాలితలఁపురు♦కర్మసాక్షి, యుదయనగమునటులన♦భ్యుదయమగుట.

వ॥ అంత గృహాభ్యంతరంబున వనితామతల్లి యగు నల్లిజనని లేచి, పార్శ్వంబున తనూజం గానక భయంపడి తత్సఖు జూచి లవలి యెందు నని యడిగిన నతియుఁ బ్రభాతంబుననుండి నే నెఱుఁగ ననియె; నంత శబరాలయంబున నాహాకారంబుల విని విషాదపుంగవుండు రోషభీషణుం డగుచు, మదీయతనూభవను జోరత్వంబునఁ గొంపోయి యొక్కండు జీవింపనేర్చునే యని శీఘ్రంబ ఘోరాకారు లగు నాత్మీయభటుల ననేకుల నఖలమార్గంబుల నన్వేషింపం బంచి తానుం జనియె, నప్పుడు, 75

మ॥ చని భిల్లుల్ వెస ఘోరకాననసరి♦చ్ఛ్రేణిపర్వతోదేశంబులల్
గనుఁగొంచుఁ గ్రమమొప్పనచ్చి యొకచోఁ ♦ గాదంబజాంబూలస
ర్జనసాశోకమధూకకాంచనసము♦ద్యద్భూజవిభ్రాజితమూ
వనమందుఁ గని రావధూవరుల భా♦స్వద్భూపలావణ్యుల్. 76

ఉ॥ అత్తరి పూర్ణచంద్రిసదృ♦శానన వల్లి మనస్సరోరుహం
బుత్తలమొంద లేచి కరు♦ణోదధి! దేవ! శరాసపాణియై
మొత్తముగాఁ బ్రళింపు లిడె ♦ మోల్లను వచ్చిరి పోవు మంచు బల్
తత్తరపాటుతో విభుప♦దంబుల వ్రాలినఁ జూచి నవ్వుచున్. 77

క॥ వల్లభుఁ డిన నే నుండఁగ, పుల్లసరోజాక్షి! యేల ♦ పొందెదు భీతిన్
భిల్లులగర్వం బణఁచెద, నుల్లం బలరఁగఁ జూచు♦చుండుము వెనుకన్. 78

వ॥ అని యివ్విధంబున వల్లీదేవి కభయంబుఁ దెలిపి శివకుమారుండు పడంతిని వేడుక వెనుక నిడికొనియె; నాసమయంబున, 79

శా॥ పుత్త్రిచోరుఁడు వీఁడె యంచు శబరుల్ ♦ భూరిధ్వనుల్ సేయుచున్
పత్నీవ్రాతము నింప, వల్లి మదిఁ గంపం బొంది వే లేచి, యీ
శత్రుశ్రేణులఁ జక్కడంచి భుజభాస్వత్ప్రౌఢిఁ జూపట్ట నా
ర్తత్రాణైకధురీణ! పోవగదవే ♦ తన్నుం గటాక్షింపుచున్. 80

వ॥ అని యిట్లు లవలీదేవి వేఁడిన శంభుసూనుం డప్పు డాత్మచూడంబుఁ దలంచెఁ; దలఁచినంతన నదియు నతిరయంబున నరుదెంచి పరిభయాంబుదనినదంబులం బోలె నతిభయదంబు లగు మహాధ్వనులు సేసె; తదాకర్ణనంబున నిర్గతప్రాణులై సకలశబరులు ధరణిం బ్రియ్యిఁ బడిరి. 81

ఆ॥ ఇట్లు శబరవరుల ♦ నిలఁగూల్చి హరిసూనుఁ, డాత్మహర్షమునఁగ ♦ నరిగె నపుడు
జనకఖేదమునను♦సంతాప మడరంగ, వెలఁది చనియెఁ బ్రాణ♦విభునివెంట. 82

వ॥ అప్పుడు మార్గంబున బ్రహ్మోత్పత్తిసంభవుం డగు నారదుం డరుదెంచి గుహునకుఁ బ్రణమిల్లి దేవా! నిఖలశబరనరుల మగుడ సంజాతచేతన్యులం జేసి యీమంజువాణిని విధ్యుక్తంబుగాఁ బరిణయింపవలయు నని ప్రార్థించిన తద్వచనంబు లంగీకరించి సురసేనావల్లభుండు సురసుని వీడ్కొని వల్లీసుందరిం గనుంగొని యిట్లనియె. 83

క॥ ఓదేవి! వినుఁ భవజ్జన,కాదులఁ బ్రీతికింతు మగుడి ♦ యస్మదనుజ్ఞా
ఖేదంబు మాను మనవుఁడు, మోదము జగురొత్త చిత్త♦మున సతి యపుడున్.

వ॥ జనకాదులఁ గృపావీక్షణంబునం గనుంగొనిన వారలు నిద్రామేల్కొనినతెఱంగున లేచి; రపుడు లీలామానుషవిగ్రహుం డగు గుహుండును ద్వాదశలోచన విభాసమానంబును, మందారకుసుమమాలికాలంకృతమహోరస్కంబును, మహాగ్రీవంబును, ద్వాదశబాహుపరిశోభితంబును, మణ్మఖాలంకృతంబును నగు నిజస్వరూపంబు సూపిన నప్పుళిందులు పరమానందంబుం బొంది భయభక్తులు దనర తత్పాదారవిందంబుల కెఱఁగి కృతాంజలులై సంస్తుతింపుచు నిట్లనిరి.

—* భిల్లుఁడు లవలిని కుమారుని కిచ్చి వివాహము చేయుట *—

శా॥ దేవా! విన్నప మాలకింపుము ధరిత్రీ మాకులాచారమున్
బోవం జేసి బలాత్కృతిం దసరి సంభోగాక్షి మాకన్నియన్
నీ విట్లుం గొనిపోవ యుక్త మగునే? ♦ నిందింప రే బాంధవుల్?
మావంశమ్మున నిట్టి లేనినడతల్ ♦ బ్రాపించె మమ్మాటికిన్. 86

వ॥ అదిగావున నీవు విధానకర్మంబున నీకన్యను వివాహంబు గమ్మని నమస్కార పూర్వకంబుగాఁ బ్రార్థించిన జగత్ప్రభుం డగు శివకుమారుండు తద్వచనంబు లకు వల్లె యని నారదసహితుండై వల్లీదేవితోడ శబరపురంబుఁ జేరె; నంత,

శా॥ అంచద్భక్తిఁ బులిందనాథుఁ డపుడున్ ♦ వ్యాభూజనం బొప్ప న
క్కాంచీరాతికి నాసవం బిడి సపర్యల్ సేసె నుత్తేనియన్

గాంచెఁ సర్వజనంబు లప్పుడు నరాకారంబు సూపట్టఁగఁ
గాంచె న్వల్లి విముక్తకంచుకభుజంగం బట్ల దివ్యాకృతిఁ. 88

వ॥ అప్పు డవ్వల్లీదేవిని భిల్లీపల్లవాధరులు పెండ్లికూతుంజేసిరి. 89

సీ॥ తాళగతు ల్లుల్క ♦ తలయంచె నొకకొమ్మ, కలికికి కంకణక్వణములొప్ప
పసుపునిగ్గులు దేర ♦ పొసగంగ నొకజాణ, చెలువకు నలుగిడె ♦ చెలువుమీఱ
బాగుగా పన్నీట ♦ పద్మలోచన యార్తు, మగువకు జలకం బమర్చెఁ బ్రేమ
మ్మెనుచుకూలంబుచే ♦ ముదితయొక్కఁ తె వేగ, వెలఁదికి తడియొత్తె ♦ వేడుకలర
కాంత కొకకోమలి మడుంగుగట్టనిచ్చె, కురులుజడవేసియొక లేమ♦విరులుదురిమె
హారములువేసె నొకతన్వియతివకెలమి, తిలకమునుదిద్దె నొకభామ♦జలజముఖికి.

క॥ కొమ్మినుకులు దులకింపఁగ, సొమ్ములు మేనెల్ల నిండ ♦ సుదతి కలంకా
రమ్ములు జేసిరి వింతగ, కొమ్మలు హృదయాబుజములఁ ♦ గుతుకం బలరఁ. 91

క॥ మానవతీమణి యిప్పుడు, మానుషమణి దివ్యరూప♦మహిమ జెలఁగుచుఁ
సానఁ దిద్దిన నిద్దా, మానికపున్బొమ్మకరణి ♦ మహిఁ జూపట్టెఁ. 92

సీ॥ రంగుగా ముంగిళ్ళ ♦ రంగవల్లుల దీర్చి, రంగనాజనములు ♦ హర్షమెసఁగ
మెచ్చులు గులుకంగ ♦ పచ్చతోరణములు, గట్టిరి వాకిళ్ళు ♦ గరిమమెఱయ
చప్పరంబుల వింత ♦ చొప్పడ మేల్కట్లు, సవరించి రెంతయు ♦ సంభ్రమమున
కదళికాస్తంభముల్ ♦ ఘనలీల నాటిరి, విశదము జ్జేసిరి ♦ వీథులెల్ల
పరగఁగూర్చిరిపెండ్లిసం♦భారములను, తూర్యవాద్యంబులునుమోసి♦దోరముగను
బంధుజనములు వచ్చిరి ♦ భవ్యలీల, పద్మగంధులు పాటలు ♦ బాడి రెలమి. 93

తే॥గీ॥ వేడుకలరంగ కల్యాణ♦వేదియందు, భిల్లవర్యుండు దివిభువన♦వల్లభునకు
తనకులంబెల్ల ధన్యత ♦దనర సుతను, ధారఁబోసెను శాస్త్రవి♦ధానమొప్ప. 94

క॥ నారదముని యపు డగ్ని ను, దారత లాజలును వేల్చె ♦ ధరణీసురలుఁ
భూతరాశీర్వాదము, లారూఢిగఁ జేసి రమిత♦హర్షం బెసఁగఁ. 95

వ॥ ఇవ్విధంబున మహోత్సవంబుఁ జెలంగ సకలకల్యాణగుణాకరుం డగు దివిజసేనా
వల్లభునకు భిల్లపుంగవుండు వల్లీదేవికి విధ్యుక్తంబుగా వివాహంబు సేసి యంత, 96

మ॥ ఫలబృందంబులు పానకంబులు నపూ♦పంబుల్ దగన్ శాయసం
బులు క్షీరాజ్యదధిప్రవాహములు సొం♦పు న్మీఱు శాల్యోదనం
బులు శాకంబులు సూపముల్ మదికి మె♦ప్పుల్గొల్పఁగా భాంధవా
వళితో విందు లొనర్చి నల్లునకు భా♦స్వత్ప్రౌఢి భిల్లుండొగిన్. 97

వ॥ మఱియుఁ గర్పూరతాంబూలగంధమాల్యాది దివ్యాభరణంబు లొసంగెఁ బర
మాదరంబున. 98

ఉ॥ ఆ సమయంబునన్ హరియు ♦ నబ్జజుఁడాదిగ దేల్పులందఱున్
భాసురలీలఁ గొల్వ దివి ♦ పార్వతితోడను జందశేఖరుం

డాసుకుమారమూర్తులగు♦నట్టి నభూవరుల✓ మనోంబు జో
ల్లాసమెసంగఁ జూచె శుభ♦లక్షణముల్ గనువిందుఁజేయఁగన్. 99

క॥ దంపతులు లేచి యాదిమ, దంపతులకు మ్రొక్కిరపుడు♦దంచితభక్తిన్
సొంపుగ సుమవర్షంబు ని,లింపులు గురిసిరి ప్రమోద♦లీల లెనంగన్. 100

క॥ హరిపద్మాసనముఖు లగు, సురలుం బ్రణమిల్లి రోలి ♦ శుభవేషములం
బరగెడి లవలీగుహులకుఁ, బరమదయాళుల కభీష్ట♦ఫలదాతలకున్. 101

వ॥ అంత మహాదేవుండు దేవగణంబుతోడ నంతర్హితుండయ్యె; నిషాదవర్యుండు వసం
తోత్సవంబుఁజేసె; త్రిభువనచింతామణి యగు లవలీకాంతునకుఁ బ్రణామ
పూర్వకంబుగా మనోహరవస్తుజాలంబులు నరణంబు లొసంగి తనూజకుం దివ్యాం
బరాభరణకోటికలను, గంధకస్తూరికాపరిమళద్రవ్యంబులను, దాసదాసీ
జనంబులను నిచ్చి, ప్రియం బలర నన్యభూవరుల ననిచె; నానమయంబున. 102

—* భిల్లుఁడు లవలిని కుమారునివెంట యత్తవారింటి కంపుట *—

సీ॥ గట్టురాకూతురు♦ కంజాక్షి! నీయత్త, చిత్తమెట్టు గఱంగఁ♦జేసె దమ్మ
యంగిట విష మున్న ♦ దతివ! నీమానుకు, ప్రియమొప్ప నెట్లు వ♦ర్తించె దమ్మ
మారుమోమును బెట్టు ♦ మానిని! నీభావ, మెచ్చంగ నేరీతి ♦ మెలఁగ దమ్మ
కలహంబునకు వచ్చు ♦ కాంత! నీసవతియు, దానికి నెబ్బంగి ♦ తాఁ దె దమ్మ
పుట్టినింటికి నీవును ♦ మెట్టినింటి, కీర్తుల కీర్తిని దెచ్చెదో ♦ యింతి! యనుచు
బుద్ధిఁదెల్పెను మధురో♦క్తి ♦ బుజ్జగించి, తనయ కెంతయు వనితామ♦ణిల్లి తిల్లి.

వ॥ అంత వల్లీమనోవల్లభుండు నత్తమామ లగు నిషాదదంపతులయనుజ్ఞ వడసి
యచటి బంధుజనంబుల కందఱికిం జెప్పి వారల వీడ్కొని కిమ్మఱి దేవీసహి
తుండై శబరాంగనలు గొలువ శోభనం బగు పరిపూర్ణపురస్థనగంబుం జేరి
యందు నానారత్నవిచిత్రితంబును, విశ్వకర్మనిర్మితంబును నగు దివ్యసింహాసనం
బధిరోహించి కాంతతోడ వినోదగోష్ఠి నుండె; నప్పుడు, 104

గీ॥ వల్లి గుహునకుఁ బ్రణమిల్లి♦పలికె నున్న, తముగఁగనుపట్టు నిష్పర్వ♦తంబు నామ
మెట్టి సుహిమ యెట్టిది నాకు♦నెఱుఁగఁదెల్పు, మనుడుసేనానియిట్లనె♦నతివతోడ.

వ॥ దేవీ యిమ్మహీధరేంద్రమ్ము లక్ష్మీనివాసం బగుటను బరిపూర్ణాఖ్యం బెలంగు
చుండు; నాతో సమరంబునకుం దొడంగి సకలశత్రుపుళిందులు హతులగుటం
జేసి యుద్ధాద్రియనం బేరువడసె; మతియు నిది కాంచీపురసమీపంబగుటం జేసి
యత్యుత్తమంబై తనరు; కాంచీసమీపంబులైన పుణ్యస్థలంబులలోన పర్వ
తంబులలోన కైలాసపర్వతంబునుం బోలె నిష్పర్వతంబు బ్రహ్మాశీర్వచనుండు;
వీణావేణుమృదంగాదివాద్యంబులు మ్రోయ నిం దేను నిరంతరంబు విహా
రింపుచుందు. 106

మ॥ అమలాంభఃపరిపూరితంబయిన కల్హారాఖ్య కాసార మిం
దమకేందుండు సృజించి పూర్వము త్రిసంధ్యంబుల్ ననుం బూజసే
సి మనోభీష్టము బొందె నీసరసిలోఁ జెంగల్వలుల్ మూఁడుకా
లములందుఁ వికసించుఁ బ్రత్యహము గుల్కుం దివ్యసౌరభ్యముల్. 107

క॥ ధారుణి నీగిరిఁజూచిన, వారలకు నఘంబులెల్లఁ బాయును నీకా
సారజలస్నాతులకును మఁదారాధనపరుల కిత్తు నస్మత్పదముఁ. 108

క॥ విజితేంద్రియుఁడై యెవ్వఁడు, భజియించెడు నన్ను నిచటఁ బరిచడినంబుల్
నిజముగ నాతఁడభీష్ట,వ్రజములు భువిఁ బొందు ముక్తి వడయును బిదపఁ.

క॥ గిరివర మిది కనుఁగొనియే, నరులేనియు భక్తి దనర నతిఁ జేయగు త
ద్గురుధనసంచితపుణ్యో,త్కరములు దురితైకఫలవిధాయకము లగుఁ.

గీ॥ ఎట్టిపాపాత్ములేనియు నీనగంబుఁ, జూచి మ్రొక్కిన పాతకస్తోమ పడఁగు
వారు బ్రహ్మాదిదివిజులు వాంఛసేయు,తత్పదంబును గాంతురు తథ్యముగను.

గీ॥ ఇచటఁ జేసిన పుణ్య మెక్కింతయైన, నది యనంతఫలప్రద మగుచు దనరు
నఘము లెట్టిఘోరములైన నవియు నెల్ల,నణఁచివైచును నీయద్రి యబ్జనయన!

వ॥ అని యిట్లుపనికిన విని వల్లీదేవి మందస్మితవదనారవింద యగుచు నానందాం
బుధిం దేలె; శివకుమారుండు నందు శివలింగప్రతిష్ఠంజేసి శివుని బూజించి శివ
ప్రసాదంబు శిరంబ వడసె; నట్టి మహానగంబున నానగజాతనూజుండు కతి
పయకాలంబు నివసించి తదనంతరంబ కాంతాసహితంబుగా దివ్యవిమానా
రూఢుండై యతిసుందరం బగు స్కందాచలంబుఁ గ్రిమ్మఱంజేరి యందు విమా
నంబు డిగ్గి యంతఃపురంబుఁ బ్రవేశించె; నప్పుడు, 113

ఆ॥ దేవసేన దేవదేవు నెదుర్కొని, పాణియుగము మోడ్చి ప్రణతిఁజేయ
సురచమూవిభుండు సుదతిని వీక్షించి, కరుణఁజేసి చాలఁ గారవించె. 114

వ॥ అప్పుడు లవలియుం గుహూహాలభరిత యగుచు, దేవసేనపదంబుల కెఱగిన
నయ్యింద్రతనయ లవలీదేవిం బరమాదరంబునఁగౌఁగిటంజేర్చి మత్సహాయార్థంబు
వచ్చితి వని స్మితపూర్వకంబుగా మృదుమధురభాషణంబుల గారవించె. 115

మ॥ గిరిజానందనుఁ డంత భూరిమహిమాం గేవీనోదంబుగా
సిరులఁ గుల్కు విలాసినీయుగముతో సింహాసనాసీనుఁ డ
య్యె రహిం నీగ్రఁగ నప్ప డాత్మవిభునిఁ వీక్షించి యద్దేవసే
న రసోదారచమత్కృతిం బలికె నానందబుమందంబుగఁ. 116

—* కుమారస్వామి లవలీదేవసేనలు విష్ణుపురుత్పత్తికలగుట తెల్పుట *—

ఉ॥ తులలనాలలామ వసిధియించెడు నిచ్చోట నీ నామ మెద్ది? యీ
బాలకు తండ్రి యెవ్వఁ డగు? పద్మదళాక్షి వరించులావు నే

లీల? వచింపు కర్ణయుగళీమకరందముగాగ నావుఁడుఁ
బాలశశాంకఫాలఁ గని ♦ పల్కె మడాస్యుఁడు వేడ్కమీఱఁగన్. 117

క॥ మీరిరువు రుపేందునికుం, గారాబుతనూజ లెన్నఁ♦గాఁ బూర్వమునన్
సారమతి నను వరింపఁగ, ధారుణి సలిపితిరి భూరితపమున్ నిన్నన్. 118

వ॥ అమ్మహాతపంబునకు మెచ్చి మీయభీష్టంబులు ఘటింప నమృతవల్లియైన నిన్ను నిందుసినందు జనింప నియోగించిన నీ వతనికి పుత్రివై మత్పాణిగ్రహణంబు చేసితి; సౌందర్యవల్లి యగు నిదియును నగ్నియందు శరీరంబు విడిచి కాంచీపుర సమీపంబున రమ్యా బగు లవల్యాఖ్యనగంబున జనించి నన్ను వరియించె; నది యెట్లనిన, 119

క॥ ధరకణ్వాశాపవశమున, హరి యాపర్వతవనిఁ శి♦వాభిదమునియై
పరమతపంబును సలుపఁగ, హరిణీరూపమున♦ లక్ష్మి యటు జనుదెంచెన్. 120

వ॥ ఇట్లు చనుదెంచిన యమ్మృగిని మునీంద్రుఁడు మదనాతురుండై చూడ నప్పుడదియుఁ దద్విలోకనమాత్రంబున గర్భంబు ధరించి లవలీకుండమధ్యంబున నిక్షాంతను గని చనియె; నది గావున నీ సుందరికి లవలీసమాఖ్య జగత్ప్రసిద్ధంబయ్యె.

ఆ॥ కణ్వశాపమునను ♦ గరుడధ్వజుం డల, శబరకులమునందు ♦ జనన మొందె
వ్యాధవర్యుఁ జూతఁ ♦ డాలవలిని గాంచి, కూర్మిమీఱ నె♦త్తికొనుచుఁబోయి. 122

వ॥ అనపత్యయగు నిజాంగనకొసంగ నదియు వాత్సల్యంబునం బెంచె; యక్కోమలిని దీని విధ్యుక్తంబుగా భిల్లుండు నాకు వివాహంబు చేసిన నిక్కాంతతోడ పరిపూర్ణపు రస్థనగంబునం గొన్నిదినంబులు సుఖగోష్ఠిఁ గీడింపుచుండి మగుడి భవత్సవిధంబు సేరితి ననిన విని దేవసేన పరిహృష్టాంతరంగ యయ్యె; నంత లవలి దేవసేనం గని భవదనుజను నన్ను రక్షింపు మని శరణంబుల నొఁగిన, 123

క॥ ఆదేవసేన లవలిఁ, మోదంబునఁ గౌఁగిలించి ♦ ముద్దియ నాకుఁ
సీదగు స్నేహమ్మునఁ బతి, యాదరణం బినుమడించె ♦ నైతిఁ గృతార్థన్. 124

వ॥ అని పలికి యివ్విధంబున, 125

గీ॥ మగువ లాయిరువు రనోన్య♦మైతిసెలఁగ, హరతనూభవుసత్కృప♦కర్ష్మలగుచు
విభునియిరుపార్శ్వములయందు♦వెలసి రపుడు, పూవువిల్తునిజతరిపు♦బొమ్మలనఁగ.

వ॥ మఱియు సవిధంబున మయూరతామ్రచూడంబులు మనోవేగం బగు రథంబును నిజశక్తివిమానంబులును వెలయ సకలవీరులును సేనాధిపులును భూతగణంబులును నిఖలోపచారంబులఁ గొలువ, గుహుండవ్విధంబున పత్నిద్వయంబుతోడ సింహాసనంబు నధివసించె. 127

క॥ మీ రడిగిన గుహుచరితం, బారూఢి వచింపఁబడియె ♦ నఖలము మీకున్
సారమతి మతియు నడుగుడు, వారక నేమైన నడుగ♦వాంఛిత మున్నన్. 128

వ॥ అనుడు, మును లిట్లనిరి. 129

క॥ పరమాత్ముఁడైన మణ్ముఖు, పరిణయముం జూడనచ్చు ♦ బాంధవతతితో
గరిమ ముచికుందధరణీ, వరుఁ డెవ్వం డతని దెల్పు ♦ వసునుతి సూతా! 130

వ॥ అనిన సూతుండు మునుల కిట్లనియె. 131

చ॥ వినుఁ డొగి సావధానమున ♦ విప్రకులో త్తమ లార! చెప్పెదన్
మును రజితాద్రిశృంగమున ♦ మోదముతో గిరిజామహేశ్వరుల్
ఘన మగు కేళికాననము ♦ గాంచి విలాస మెసంగ హల్లవిం
చిన యొకబిల్వభూరుహము♦చెంగట సొంపుదలిర్ప నున్నచోన్. 132

వ॥ ఆసమయంబున శ్యామవక్త్రుం బగు నొక్కవానరంబు వృక్షం బధిరోహించి ఫలపత్రంబులు డుల్చి, పరమభక్తి నగ్గిరిజామహేశ్వరులపై రాల్చినఁ బార్వతీ శాఖామృగంబును గని కోపంబునఁ దచ్చేష్టలు మహాదేవునకు విన్నవించిన,

క॥ హరుఁడు కనుంగొని దేవిం, బరమం బగు భక్తసేయు ♦ మన కిది దీనిన్
బరిపాలింపఁగఁ దగు నని, కరుణానిధి కపినిఁ బిలిచెఁ ♦ గౌతుకమొసఁగన్. 134

వ॥ ఇట్లు పిలిచిన కపిశ్రేష్ఠం బరుదెంచి మహేశ్వరుని చరణకమలంబుల కెఱఁగినఁ బార్వతీనాథుండు దానిం గటాక్షించి యిట్లనియె. 135

చ॥ ప్రియ మొనరించి తీ విపుడు ♦ బిల్వదళార్చనచేత నాకు ని
శ్చయముగ నిందువల్ల మహి ♦ నర్వినృపాలకిరీటరత్నసం
చయఘృణీరాజితాంఘ్రి వయి ♦ సన్నుతికెక్కఁగ సార్వభౌమతన్
నయముగఁ గాంచు మెల్లభువ♦నంబుల కీర్తిసలంగ నెంతయున్. 136

వ॥ మఱియు దేహాంతంబున కైలాసంబు నొంది మహాదుర్లభం బగు గాణాపత్యంబు గాంచి పరమామోదంబున నుండు మని పలికిన విని శాఖామృగం బీశ్వరుం బార్థించె నివ్విధంబున, 137

క॥ జననంబు గలిగెనేనియు, తన కష్టనము జనించు ♦ ధర నది లేకుం
డను నీదృశవదనముతో, గనఁబడు నాకార మిమ్ము ♦ కరుణానిధివై. 138

వ॥ అని యిట్లు పార్థించిన శీఘ్రంబుగా నలీముఖంబు మహాదేవు ప్రసాదంబు వడసి హరిశ్చంద్రాన్వయంబున ముచికుందుఁడై జనించె; నాఁడాజన్యవర్యుండు గుహు కల్యాణంబుఁ గనుఁగొని, గుహుచరణారవిందంబుల భక్తి బూడిమి, సర్వలోకం బులఁ బ్రసిద్ధుం డగుచు, మహాధనుం డగు వసిష్ఠువలన దివ్యంబులైన గుహువ్రీ తంబులు విని కృతుంబున నన్నియు నాచరించె భూపలయంబున, 139

క॥ అనవుడు మానులు సూతున కనిరి, గుహువ్రతము లెవ్వి ♦ యవి యెవ్వరిచే
త ననుష్ఠితంబు లుర్వర, వినుపింపఁగదయ్య మాకు ♦ విశదముగాగన్. 140

వ॥ అనిన సూతుం డిట్లనియె. 141

—* కుమారవ్రతముల సూతుఁడు శౌనకాదులకుఁ జెప్పుట *—

చ॥ క్షితి మును ధర్మశీలుఁడు భగీరథనాముఁడు రాజవర్యుఁ డ
పతితమబలుండు ఘోరుఁ డను ♦ రాక్షసుఁ జె సమరంబులోఁ బరా
జితుఁడయి దేశము విడిచి ♦ చేర కుటుంబముతోఁ బనస్థలిఁ
దపంబుఁ జరించు లోకనియె ♦ తేజ మెసంగఁగ వానిరాజ్యమున్. 142

వ॥ అంత భగీరథుఁడు వనగతుం డగుచు మునివర్యుం డగు భృగువులన దివ్యంబు లగు స్కందవ్రతంబులు పరమభక్తి విని భృగువారంబున విధానోక్తంబుగా సంకల్పించి సంవత్సరత్రయంబు తద్వ్రతం బాచరించెఁ; దదనంతరంబ కాలవశం బున ఘోరరాక్షసుండు గుహుశక్తిచే నిహతుఁ డగుటయు, 143

గీ॥ అల భగీరథుఁ డత్యంతహర్షమునను, పూర్వమట్లను రాజ్యంబు ♦ బొందె గాన
గుహుని కిష్టతమం బగు ♦ కువలయమున, రమ్యతరమైన శుక్తివారవ్రతంబు.

వ॥ మఱియు నారదుండు కృత్తికయందు నేతద్వ్రతం బాచరించి ఋషిశ్రేష్ఠుం డయ్యె; భూసురుం డొకం డీవ్రతంబున సత్ఫలంబు నలిపి మను వగుచు రాజ్యభారంబు దాల్చె; వేఱొకవిప్రుం డీవ్రతంబుఁ జేసి త్రిశంఖుం డను రాజై పృథ్వీం బాలించె; వెండియు ద్విజులిరువురు యథాశాస్త్రంబుగా కృత్తిక యందు వ్రతోత్తమం బిది గావించి రాజ్యసుఖం బనుభవించి గుహుప్రసాదం బున దేహాంతంబున ముక్తిం బడసిరి. 145

క॥ మునులార! వినుడు మఱియును, జనుఁగ్రు సలుపంగవలయు ♦ షష్ఠివ్రతమున్
మును నిదియుఁ జేసి దివిజులు, మునులును సకలేప్సితార్థములు గాంచిరిలన్.

వ॥ ఇవ్విధంబున గుహుప్రవ్రతమాహాత్మ్యంబు వినుపించిన విని రాజవర్యుం డగు ముచికుందుండు స్కందచరణారవిందంబులయందు మనంబు నిలిపి తదేకనిష్ఠ నుండె. 147

క॥ అంత గుహుం డుచితకరుణాస్వాంతత పరిత్యక్తమగుచు ♦ వర మదుగు మహీ
కాంత! యొసంగెద ననవుఁడు, సంతుష్టమనస్కుఁ డగుచు ♦ జనపతి యపుడున్.

వ॥ పరమదయాళుం డగు నగ్గుహునకు సాష్టాంగదండప్రణామం బాచరించి వివిధ స్తోత్రంబుల ని ట్లని ప్రార్థించె. 149

మ॥ నవసంఖ్యాధికలక్షవీరవరులన్ ♦ నాథోత్తమవర్గంబు దా
భువి జన్మింప వరం బొసంగవలయున్ ♦ భూరిప్రసాదంబునన్
వివిధారివ్రజదర్పహారి నగుచున్ ♦ విఖ్యాతిగా వారిచే
భువనంబుదును, దేవదేవ! కరుణాంభోధీ! సుపర్వాగ్రణీ! 150

వ॥ అనిన విని కరుణాంభోనిధియైన కార్తికేయుం డట్లన యంగీకరించి వీరబాహుప్ర ముఖవీరులం గని యి ట్లనియె. 151

ఆ॥ మామకాజ్ఞఁ బూని ♦ మహిమీఁద నితనికీ, ననుజులై జనించు ♦ డనుడు గుహుని
వచన మాలకించి ♦ వారలు భయకంపితాంగు లగుచు ♦ పలికి రతనితోడ. 152

చ॥ దనుజమదాపహారులము ♦ ధారుణి మేము మహాపరాక్రమం
బున జరియింతు మిట్టి తమ ♦ భూరిభుజాబలమెల్ల మానుచుఁ
మనుజశరీర మెత్తి యొకమానవనాథుని భాగ్యవర్గమై
మను టది యెట్లు? నీచ మది ♦ మాకు దరంబె వహింప నీదశ? 153

వ॥ అనిన నవ్వచనంబులు విని గుహుండు కోపోద్దీపితచిత్తుండై వారల కిట్లనియె.

క॥ పాయనిగరోన్నతిచే, నాయాజ్ఞ నతిక్రమించి ♦ నడువం దగునే?
యీయపరాధమ్మున మీ, రాయువనీపతికి ధరణి ♦ ననుజులు గండి. 155

వ॥ మునుడి కొంతకాలంబునకుం దపోమహిమంబున విగతకల్మషులై నా సవిధంబు సేరుదు రని పలికి తద్వచనమాత్రంబున వారును మనుజరూపంబులొంది దేవా, మదపరాధంబు సైరింపు మని పాదంబుల కెఱిగి యతనియనుజ్ఞ నింద్రునకు నుపేంద్రుడునుం బోలె నమ్మహీపతి కనుజులై దివ్విధంబున గుహుండు ముచికుందు ననుగ్రహించి యంతర్హితుం డయ్యె; నంత, 156

క॥ అనుజన్ములకానరపతి, తనసైన్యముఁ బంచిపెట్టి ♦ తగ వేశ్వేర్య
ఘనమతి రాజ్యం బేలెను, మనమున గుహుఁడలచుకొనుచు ♦ మహిమదలిర్ప.

వ॥ అంత నమ్ముచికుందుండు స్వర్గవిరోధులగు రాక్షసమోధుల సమరంబునం జయించి యింద్రునకు మిత్రుండయ్యె. 157

క॥ అనుజులకు నెల్ల నచ్చర,ననబోణుల బెండ్లిజేసి ♦ నరవరుఁ డంత
ఘనబలుఁడు వీరబాహుఁడు, ప్రణయంబునఁ బుష్పగంధి ♦ పరిణయమగుచున్.

వ॥ దానియందు కనక గానకసంజ్ఞల నిద్దఱపుత్త్రులను చిత్రవల్లియను నొకపుత్త్రినిం గనియె; తక్కినవీరులును తమతమభార్యలందు సంతానంబు వడిరి. 160

గీ॥ చిత్తరువుబొమ్మకైవడి ♦ చెలువెసంగు, చిత్రవల్లివివాహంబుఁ ♦ జేసె వేడ్క
వీరబాహుండు ముచికుండ♦విభున కెలమి, నగ్రజత్వంబు కల్పిత ♦ మంచు నెంచి.

వ॥ అంత నొక్క నాఁడు, 162

క॥ అల దండధరుని కోమలి, చెలు వలరెడి చిత్రవల్లి♦చేతిశుకంబున్
దిలకించి తనకుఁగోరిన, చెలువ యభీష్టంబుఁ దీర్చ ♦ శీఘ్రం బపుడున్. 163

వ॥ యముండు భటుల ననిచిన వారలు జనుదెంచి యక్కీరంబును బలాత్కారంబునం గొనిపోయి యమపత్ని కొసంగిన యవ్వృత్తాంతంబు వీరులు విని కోపవిహ్వలు లగుచు సమవర్తితోడ సమరంబు సేసి మగుడి యాశుకంబునుం దెచ్చి చిత్రవల్లి కిచ్చిన నదియు దాన సంప్రీతమనస్క యయ్యె. 164

క॥ ఆనృపకామిని కృమమున, దా నంతర్వర్తి యగుచుఁ♦దలఁ చెను మది నెం
తేనియు కేరళదేశక,మైన వనీఫలము నొకటి ♦ నాత్సుక్యమునన్. 165

వ॥ తదపేక్ష నెఱింగి వీరవరు లక్కేరళవిభునికడకు దూత నపుగం బంచిన యతం డవియు వారల కొసంగక నుపేక్షించిన, తదనంతరంబ క్రోధవిహ్వలులై య వ్వీరులంద ఱప్పు డతిరయంబునం జని కేరళపతిని గణాంగణంబునం జయించి తత్సలంబుఁ దెచ్చి చిత్రవల్లి కొసంగి రంత, 166

క॥ నానాదేశస్థితరిపు, భూనాథుల దర్ప మణఁచి ♦ భువి నేలిరి స్వా
ధీనము గాగను వీరులు, మానితవిభవమున నీతిమార్గము దనరన్. 167

ఆ॥ మోదమెసఁగ మదిని ♦ ముచికుందనృపకాంత, చిత్రరూపిసదృశ♦చిత్రవల్లి
యగ్నివర్ణసంజ్ఞ ♦ నాత్మజఁ గనియెను, వివిధవిమతవంశ ♦ విపినదహను. 168

వ॥ ఆసమయంబున మహాబలుం డగు బలాసురుండు గరోద్యుక్తుం డగుచు స్వర్గ పురందరు నిరోధించి దుర్బలుం డగు నిందునిం జయింప నద్దివిజవరుండు దాన వునితో సమరంబున కోడి ముచికుందుని సహాయంబుగాఁ బిలువ దూతలం బని చిన నమ్మహావిభుండు నను దెంచి, 169

క॥ దురమున బలసైన్యంబును, బరిమార్చె భుజప్రతాప♦పటిమ జెలంగన్
ధరపతి కిట్లోడి బలుం, డురుతరగర్వంబు మాని ♦ యొక్కెడ నిలిచెన్. 170

వ॥ సురేంద్రుం డప్పుడు వజ్రాయుధంబున వానిం బొరిగొనియె; నది మొదలు పురందరుండు బలారి యనఁ బ్రసిద్ధి వడసె. 171

క॥ సురపతి ముచికుందమహీ, వరుని సహాయమున నిట్లు ♦ బలదనుజ సమి
ద్ధరణిం గూలిచి శీఘ్రమ, పరమానందముగ నాత్మ♦భవనము సేరెన్. 172

—* శ్రీమహావిష్ణ్వాదిదేవతలు శివపూజ యొనర్చిన విధము *—

క॥ సురపతి నరపతు లంతన్, సురుచిరశుద్ధోదకములఁ ♦ శుచితము లగుచుం
బురహరుపూజాగేహము, బరగఁ బ్రవేశించి రాత్మ♦భక్తి దలిర్పన్. 173

మ॥ అవనీపాలుఁ డొగిన్ సుఖాసనమునం ♦ దాసీనుఁడై చెంత వా
సవుఁడున్ బూజయొనర్చుచో నగసుతా♦షడ్వక్త్రియుక్తుం శివున్
భవు మందస్మితచారువక్త్రి నభవున్ ♦ భర్గున్ మహేశున్ మహో
త్సవమొప్పం గని సంస్తుతించె పరమ♦ధ్యానైకపారీణుఁడై. 174

వ॥ అంత భగవంతుం డగు పరమేశ్వరుఁడు పురందరుం డెఱుంగకుండ ముచికుందు నకుఁ బ్రసన్నుండై పూర్వం బేను హరిచేత నారాధింపఁ బడితి; నిపు డిందుని చేతఁ బూజితుండ నగుదు మద్భక్తులలో నీవుఁ గృతార్థుండ వగుటం జేసి నన్నుఁ బూజింపు మని రహస్యంబు సెప్పిన విని భూపాలుండు సంతోషంబున నితరవ్యా పారరహితుండై యీశ్వరపూజనంబు విలోకింపుచుండె; నయ్యెడ, 175

గీ॥ అమరనాథుఁడు పూజాసమాప్తిఁ జేసి, జనవిభునితోడ భోజనశాల కరిగి
కామధేనువుఁ బింతింప ♦ గరిమనదియు, నభిమతార్థంబులొసగూర్చె ♦ నవనిపతికిన్.

వ॥ అప్పు డాభూవిభుని కామధేనుభముద్భవంబులైన భక్ష్యభోజ్యాదుల సంతుష్టిం జేసి దివ్యమాల్యాంబరాభరణంబు లొసంగి పురందరుండు మతియు నభీష్టంబు లడుగు మనిన మహీపాలుండు సంతోషంబున సురేంద్రున కిట్లనియె. 177

క॥ సురనాయక! నీచేతను, నిరతముఁ బూజింపఁ బడిన ♦ నిరుపమవరు నీ
శ్వరు సాంబుకృప నొసఁగును, బరగఁ బూజితు నేను ♦ భక్తిదలిర్పఁ. 178

వ॥ అనిన ముచికుందుని వచనంబులు విని పురందరుండు మహావిచారమనస్కుండై యిట్లనియె. 179

క॥ ఈ యిందుధరుఁడు భూప మ,దీయుఁడు గాఁ డబ్ధిశాయి ♦ ధీరత నితనిఁ
బాయక నారాధించు త,దీయార్చనకారణంబు ♦ దెలిపెద వినుమా. 180

క॥ నిరపత్యుఁ డగుచు బూర్వము, హరిశంకరు సంస్మరించి ♦ యాంచితభక్తిం
బరగ తపం బొనరించిన, పరమేశుఁడు మోలి నిలిచెఁ ♦ బ్రత్యక్షముగాఁ. 181

వ॥ అప్పుడు మాధవుండు మహాదేవునకుం బ్రణమిల్లి, దేవా! నీచేత యుత్తనుభవం బుఁ బొందితి; ననంతసంఖ్యాకం బగు నాయువుం బడసితి; భవత్కటాక్షంబునఁ గొఱంత యిసుమంతయు లేదు; నా కిప్పుడు పుత్త్రుండు గావలయు; నిరపత్యత్వంబు మనస్సంతాపకరంబైనదియని యత్యంతంబు హరి పరమేశ్వరుం బ్రార్థించె; నప్పుడు, 182

క॥ పురహరుఁడు కృపాదృష్టిని, మురవైరికిఁ బుత్త్రి నొసఁగె ♦ మోదం బలరఁ
గిరితనయ సర్వ మదియును, బరికించి నితాంతకోప♦భావముతోడఁ. 183

ఆ॥ నను భజింప డాత్మ♦నారాయణుఁ డితఁడు, నిన్నఁ బూజ సేసె ♦ నిష్ఠమీఱఁ
తత్ఫలంబు నతఁడు ♦ తగ బొందకుండునె, యధిప! జూడు మ♦స్మదాజ్ఞ నిపుడు.

క॥ తనయుండు గలిగి చను నీ,తనికిఁ నీసేత్రవహ్ని♦దగ్ధుం డగుచుఁ
దిను వంచకుండు హరి యను,దినమును మాయావియగుచు♦ దిరుగును జగతిఁ.

వ॥ పరబ్రహ్మం బగు నీముందఱ తాను పరబ్రహ్మ నటంచు నఖలాత్మలను మోహింపఁ జేయుచు దుర్మార్గంబునఁ దోయునది గావున, నితనిముఖంబు వీక్షింపయుక్తంబు గా దని పలికి పార్వతి జగత్పతియగు శంభునితోడ నంతర్ధానంబు నొందె; తదనంతరంబ, 186

క॥ హరి బహుదు♦ఃఖాకులుఁడై, గిరిజామడ్వక్త్రిసహితు ♦ గిరిశు మహేశున్
గర మర్థిఁ బ్రతిష్ఠింపుచు, చిరకాలము బూజసేసెఁ ♦ జెన్నొసఁగంగన్. 187

వ॥ ఇట్లు భక్తిం బూజించిన యంబికాషణ్ముఖులతోడఁ బరమేశ్వరుండు హరికి ప్రత్యక్షమయ్యె; నయ్యెడ, 188

క॥ సాంబున్ గుమారసహితుఁగ్, పాంబునిధిఁ శంభుఁ బొగడి♦ హరి మదినిబ్రమోదంబున నపుడు మహేశుం, డంబుజదళనయనముఖము ♦ నవలోకించెన్. 189

వ॥ అప్పు డయ్యాగితం బెఱింగి, వారి పార్వతికిఁ బ్రణమిల్లి, యంబా! యజ్ఞానంబున నిను నర్చింపక, కేవలం బామహేశ్వరు నర్చించితి; నీ యపరాధంబు సహింప వలయు; బహుకాలంబు పుత్రార్థినై తపం బొనరించితి; పుత్రదానంబు గాకుండ రక్షింపు మని యిట్లధోక్షజుండు మహేశ్వరిం బ్రార్థించె; నంత, 190

ఆ॥ శంభురాణి సుప్రసన్నత దనరంగ, వారికి ననియె చక్రి! ♦ యీ ర్తి యేల
దగ్ధుఁడైన నీదు ♦ తనయుండు జీవించు, మగుడి యీశువలన ♦ మాకాజ్ఞ. 191

వ॥ అని పలికి యీశ్వరి యీశ్వరుతోడ నంతర్ధానం బయ్యె; నంత, 192

క॥ సంతోషంబున లక్ష్మీకాంతుఁడు హృదయమున సుతుని ♦ కాముని గనియెఁ
గంతుఁడు నంతట హరిచే, సంతతముఁ బ్రవృద్ధుఁ డగుచు ♦ జగతీస్థలిలోనన్. 193

క॥ సురకార్యార్థముగా జని, పురహరుచే దగ్ధుఁడయ్యె ♦ బునరుద్భవితిం
బరగెను శీఘ్రం బాతఁడు, కరుణానిధియైన మేరు♦కాన్మకువలనన్. 194

వ॥ అదిగావున నయ్యుమామహేశ్వరుం బూజించి వరంబు వడసి యురంబున నిమ్మ హాదేవు నిడుకొని యిందిరారమణుండు క్షీరార్ణవంబున శేషశాయియై యోగ నిద్రానుం బొందిన 195

క॥ ఆమాధవుపక్షస్థలి, సోమాస్కందుండు శంభుఁ ♦ డురునిశ్వాస
స్తోమాందోళితుఁ డయ్యెన్, వేవురు పవనాహతద్రు♦విధమున మిగులన్. 196

వ॥ ఇట్లు సైకుంఠుండు వక్షంబున గిరిజావల్లభు నిడుకొని నిదాఘతుం డగు; నయ్య వసరంబున. 197

క॥ బాలాకాఖ్యుఁడు దైత్యుం, డాలంబున కరుగుదెంచె ♦ నాతనివలనన్
చాలభయంపడి యేనుం, బాలకడలి పవ్వళించు ♦ పద్మదళాక్షున్. 198

గీ॥ చేరి దానవవృత్తంబు ♦ చెప్పనపుడు, మురహరుఁడు లేచిననుగని ♦ పరమకరుణ
భయమువలదని మధురో♦క్తిబలికెమొసఁగె, వక్షముననుండుపార్వతీ♦వరునినాకు.

వ॥ ఇట్లాసంగి యంత మాధవుఁడు దాను భూలోకంబునఁ బుండరీకపురంబునుం జేరి యందు చిన్మయుండగు సదాశివుంగని యానందాశ్రుకణపూరిత నయనారవిందుండగుచు తదేకనిష్ఠ మానసచతుష్టయంబు యోగంబుననుండి, పనుద్ధితుండై యద్భుతంబగు నీశ్వరానుగ్రహంబు వడసి యచ్చట వెడలి సమరంబున ఘోరుండగు నబ్బాలకాఖ్యమహాసురునిం బరిమార్చి, క్షీరార్ణవంబునకుం మరల చనుదెంచి, నన్ను మదీయపురంబున కనిచి, పూర్వంబట్ల శేషతల్పంబున శయనించి సుఖంబున నుండె నంత; 200

ఉ॥ ఏను పురంబుజేరి పర♦మేశు తిలోచను నంబికామహా
సేనులతో తదాది దృఢ♦చిత్తుఁడ పూజలొనర్చు భక్తినో
మానవనాథ! నే నిపుడు ♦ మాధవు నాజ్ఞను గాక నిమ్మహే
శానుఁ గపర్ది శంకరు నొ♦సంగఁగ శక్తుఁడఁగా నొకింతయున్. 201

—* ముచికుందుఁడనురాజు శివలింగప్రతిష్ఠ యొనర్చిననిధము *—

గీ॥ అమితతేజస్కునావిష్ణునాజ్ఞవడసి, యీవు గొనిపొమ్ము యెసఁగెదనీశుననుడు
నమరవల్లభువచనంబునాలకించి, చనియె ముచికుందుఁడుముకుందు ♦ సన్నిధికిని.

వ॥ అట్లుచని పురందరోదితంబులగు వచనంబులు వచించి గోవిందుచేత ననుజ్ఞవడసి
మగుడి నరేందుస్థుండు సంకర్షిందనుం జేరి, 203

క॥ హరి యాజ్ఞనడసి వచ్చితి, సురనాయక యెసఁగుమింక ♦ సోమునిశంభుఁ
గరుణామతి నా కనవుఁడు, సురరాజు విచారమాన♦సుండై మిగుల. 204

వ॥ విశ్వకర్మ నిర్మితంబులైన సోమాస్కంద విగ్రహంబు లూరుకొమ్మని ఇంద్రుండు
కిమంబున నరేందునికొసంగిన యవియు భూపాలుండు చూచి నవీనకల్పితంబు
లని యిందుకపటం బెఱింగి పూర్వవిగ్రహంబు నాకొసంగవలయునని మగుడి
సురేందు్ర నడిగిన. 205

ఉ॥ అంత సురేందు్రఁ డిచ్చె శివు ♦ నానృపమౌళికతండు దాన న
త్యంతము మోదమంది కమలాలయముఁ బాసి జేరి పార్వతీ
కాంతుఁ బ్రతిష్ఠఁ జేసె కుతుకంబున శాస్త్రవిధాన మొప్పఁగా
సంతతము న్మహోత్సవ మెసంగ సపర్య లొనర్చె భక్తితోఁ. 206

వ॥ మఱియు నితరవిగ్రహంబుల తత్పురోపపురంబులం బ్రతిష్ఠించి ధరణీందు్రండు
పూజించె నంత; 207

మ॥ సురలోకేందు్రఁడు స్వాత్మపూజితు మహేశున్ బాయుదోషంబునఁ
ధరచండాలతఁ బొంది యంత నృపుఁడున్ ♦ తజ్జన్మమున్ మాని, భా
సురలీలఁ గమలాలయంబున నుమేశుం గాంచి తద్దివ్యవా
ద్యరవంబుఁ విని స్వర్గము బడసె వీతాఘవ్రజుండై కడున్. 208

వ॥ అంత ముచికుందమహీవల్లభుండు మహేశ్వరునకుఁ బ్రాకారమంటపాట్టాలక
గోపురాదు లనేకంబులు నిర్మించి, నిరంతరపూజోత్సవంబు సల్పుచు నిష్కం
కంబుగ రాజ్యభారధౌరేయుండై యంత యాసృపాలుం డాత్మజుం డగు నగ్ని
వర్ణునకు పట్టంబు గట్టి దేహాంతంబునఁ గైలాసంబుఁ జేరె; వీరబాహుప్రముఖు
లును స్వాత్మజుల నగ్నివర్ణునికటంబున నిలిపి మహాతపంబుఁ జేసి మానుష
దేహంబులు విడిచి నిజరూపంబులతోడ స్కందశైలంబున కరిగి స్కందునకుఁ
బ్రణమిల్లి తదనుగ్రహంబున సంతోషభరితులై యుండిరని సూతుండు శౌన
కాదిమహామునులకుం జెప్పిన, 209

మ॥ విలసచ్ఛారద చంద్రికాధవళ దోర్విభ్రాజభూభృచ్ఛరా
సలతాంబక కుంజలీశ్వర విభూషా భాసమానాంగ నిం
ర్వలితోద్యత్పర గర్వనర్వజగదా♦ధారా, చిదాత్మా, శివా
బలభిన్నీల విసీలకంధర దయాపాథోనిధీ, కింకరా! 210

క॥ భైరకుఠీలింగ ధరి,తీర్థమణితనూజసేవ్య♦దివ్యాంఘ్రియుగా !
పారావారనిమంగ ! యు,దారదయాపాంగ ! ♦ మదనదర్పవిభంగా !

పుష్పమాలికాబంధము.

మహాస్రగ్ధర॥ సారాచారాసురాఢ్యా♦స్మరహరగరళా♦స్వాదమోదప్రిదక్షా
పోర్విపత్తాపదర్తిచ్ఛ♦భ్యుదయదనదనా♦యోగభోగప్రిగల్భా
ఘోరాకారాసురారీ♦టుకులవిలయలస♦త్కోపరూపప్రిసన్నా!
ధారాస్థైర్యస్ఫురత్సా♦దర చిరతరసం♦తాతభూతిప్రిశస్తా!

గద్య:

ఇది శ్రీగురుచంద్రధరసుందరపాదారవిందార్పిత హృచ్ఛ్రుతపతి సకలసుకవి
జనానుగ్రహపాత్ర సుగుణస్తోత్రపవిత్రచరిత్ర కాశ్యపసగోత్ర కోడూరి
మల్లనాఖ్యపౌత్ర శంకరామాత్యలక్ష్మ్యంబికాతనయ వినయ
విధేయ బాలసరస్వతీనామాంక వేంకటాచలకవి
విరచితమైన శ్రీస్కాందమహాపురాణాంతర్గత శ్రీశంకర
సంహితాయందలి శివరహస్యఖండంబున దేవ
కాండంబునందుఁ ద్వితీయాశ్వాసము
సర్వంబును సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ

శివరహస్యఖండము.



ఆంధ్రమహాశయులారా!

ఈ శివరహస్యఖండము తాళపత్రములయం దొకకొంత జీర్ణమగుచున్న సద్గ్రంథము. శ్రీస్కాందమహాపురాణాంతర్గతమును, సంభవ అసుర వీరమహేంద్ర యుద్ధ దేవ దక్ష ఉపదేశ కాండములను గలిగినదియు నై విశాజిల్లెడు సద్గ్రంథము. కొన్నియుగములకిందట నీ పృథివిం చెనో యట్టినృత్తాంతములఁ దెలియఁ జేయుచరిత్రాత్మకము.

చరిత్ర యేది యన—శ్రీ శివకుమారజననము, బాల్యక్రీడలు, పరితాపము, రాయబారము, విజయము, వివాహము, పరబ్రహ్మతత్త్వనిర్ణయము, శ్రీ వీరభద్రవిజయము, శ్రౌతధర్మములు, శ్రీ మహావిష్ణ్వాది మహాపాశుపతుల చరిత్రలు, స్థలపురాణములు తెలియఁజేయు సద్గ్రంథము. అశ్వత్థము, నవసరసభరితము, నీతిదాయకము, విజయదాయకము, భోగదాయకము నై విరాజిల్లు సద్గ్రంథము.

ఈగ్రంథము గీర్వాణభాషయందుండి పలుపురకుఁ దెలియుట కసాధ్యమగుటచేఁ గొన్నివందలవత్సరములకిందట బ్రహ్మశ్రీ బాలసరస్వతీ కోడూరి వేంకటాచల మహాకవివరేణ్యులచే పద్యగద్యములతో మృదుమధురశైలిని లోకోపకారార్థముగ నాంధ్రీకరింపఁబడినట్టి గ్రంథము. ఈ సద్గ్రంథము పుణ్యాత్ములగు కొందఱిచే నుద్ధరింపఁబడియు జలగోళములచేఁ గప్పఁబడు చందమునివోలెఁ గొన్నికారణములచేఁ బ్రకాశింపదయ్యె.

కాన నో యాంధ్రమహాశయులారా!

ఆంధ్రభాషాభివృద్ధికై యాంధ్రమహాకవులచే నాంధ్రీకరింపఁబడిన యాంధ్ర గ్రంథముల నుద్ధరింప సహాయపడి యాంధ్రమాతను సేవించి యాంధ్రభారతీ ప్రసాదమున యైహికాముష్మికసుఖముల ననుభవించెదరుగాక!

తాళపత్రములయం దెన్నియో యిట్టిసద్గ్రంథములు నిమిషమున కెన్నియో యక్షరములచొప్పున జీర్ణింపుచుండ, పూర్వమహాకవుల కష్టము లడుగంటుచుండ మనము సూచుచుండుట పాడిగా దని యింతగాఁ బ్రార్థించుచున్నాఁడ.

ద్వితీయ సంపుటము (చిత్రపటములతో)	రు 2-0-0
క్యాలికో బైండు	2-8-0
,, గిల్టు	3-0-0

తక్కిన మూఁడుసంపుటములు, సంస్కృతమూలము అచ్చగుచున్నవి.

ప్రచురణకర్త:—


నిగమాగమవిశారద ముదిగొండ వీరమల్లికార్జునారాధ్యులు అయ్యవారు,
తాలూకా నందిగామ - కృష్ణాజిల్లా. అని వ్రాయఁబడెను.



లవలీకుమారవిలాస.

శా॥ ఏలే సిగ్గు కురంగలోచన! పరా♦కేలే సరోజాసనా!
యేలే నిర్దయముద్ద [illegible] చ♦లం బేలే కజాకీంపవే
యేలా తాలదసాలసాలవలయో ♦ నె ల్లోర్తు సీమస్థళ
జ్వాలాపాలికి నస్మ [illegible] కా♦జస్మత్తళ్ళంగాళికిన్. —వీరకాండము. అ 1

నవరసభరితమగు నీగ్రంథము నుద్ధరింప యత్నింపఁగలరు. ఇది శృంగారరసభరితము.



ట్టణము.

శ్లో॥ కాశ్యాం క్షేరవదండపాణిగణరాట్క్షేత్రాస్య పుర్ణ్యోత్తరే
శివాసజనావక్షేత్రనిపుణ: క్షైవల్యముక్తిప్రద:
యస్య పాత్యత్తి కిరోలి లలి సుఖరల ... ప్రయం
... ... మాల పాతు కాశీపురం.

—...

ఇట్టి పుణ్యక్షేత్రమహిమల బోధించు కథలెన్నియో గల్గియుండి కాశవత్సరముల ... మమున్న యీ శివరహస్యఖండము నుద్ధరింప సహాయులు కాగలరు.

వలయు...యు—

నిగమాగమవిశారద, ముదిగొండ వీరమల్లికార్జునారాధ్యులు అయ్యవారు,

... ...రండిగామ, కృష్ణాజిల్లా.

అని ...ర్థియవలెను.